
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
సపరివారపత్రిక
₹ 20
8.12.2017
టచ్ పవర్


అందమైన వివాహ బంధానికి
అపురూపమైన ఆభరణాలు


Himalaya
SINCE 1930
ప్యూరిఫయింగ్
నీమ్ ఫేస్ వాష్
ఇక పింపుల్స్ మీద
ప్రయోగాలు చేయద్దు
హిమాలయ ప్యూరిఫయింగ్ నీమ్ ఫేస్ వాష్ వాడండి. దీనిలో గల నీమ్ మరియు పసుపు యొక్క సహజ సద్గుణాలు మీ చర్మాన్ని పింపుల్స్ నుంచి కాపాడి, మీకిస్తాయి పింపుల్-ఫ్రీ అయిన శుద్ధమైన చర్మం.
Himalaya
HERBALS
Purifying
Neem Face Wash
Prevents Pimples
Neem • Turmeric
Net Vol. 100ml

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్
వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 8.12.2017 | సంచిక 23
అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Strong will and optimism are the greatest capital

ముఖచిత్రం కీర్తి సురేష్

తప్పు ఒప్పుకో!

మీరు తప్పు ఒప్పుకోకుండా అదే సరైనదని వాదిస్తూ వుంటారా? అది ఎంత అపాయకరమైనదో మీకు తెలుసా? మనిషన్నాక తప్పుచేయడం సహజం. ఐతే, తప్పని తెలిశాక ఆ తప్పును ఒప్పుకుంటున్నారా లేదా అన్నదే, మిమ్మల్ని ఎదుటివాళ్ళకన్నా వేరు అని చాటిచెబుతుంది.

చేసింది తప్పా,కాదా అన్నది కాదు, దాన్ని ఒప్పుకోవడమా! అన్న అహంకారం మాత్రమే ఈ గొడవలన్నిటికీ కారణం.

మీరు పెరిగేకొద్దీ మీ మనసు, శరీరం రెండూ బిరుసెక్కిపోతాయి. సమాజంలో మీకంటూ ఒక స్థానాన్ని, గుర్తింపును ఏర్పరచుకున్నారు. వాటిని దక్కించుకునే తపనలో మీ నిజాయితీని బలిపెట్టేశారు. అందువల్లే తప్పును అంగీకరించే అతి ప్రాథమిక విషయాన్ని వదిలిపెట్టారు.

"క్షమించు! తెలీకుండా పొరపాటున జరిగింది. చూసుకోకుండా అలా చేశాను! అనుకోకుండా అయింది! మరోసారి జరగకుండా చూసుకుంటాను" అని వినయంగా మాటలాడితే ఏం తగ్గిపోతారు? తప్పని తెలిశాక దాన్ని ఒప్పుకోకుండా అదే సరైనదని వాదించడమే పెద్ద తప్పు.

మీరు ఎలాంటి తప్పుచేసినా, దాన్ని నిజాయితీగా ఒప్పుకోండి. అందువల్ల మీకు మర్యాద దొరుకుతుంది. మీ తప్పును మీరు అంగీకరించినప్పుడే గెలుపుకు దగ్గరవుతారు.

అలా ఒప్పుకోనంతవరకు, మనసులో శిలువలా ఆ అపరాధభారాన్ని మీరు మోయాల్సివస్తుంది. తప్పు ఒప్పుకోవడమన్నది,శత్రువుల్ని మిత్రులుగా మార్చగల బలాన్నిస్తుంది.

అది ఎదిరించి ఓడించలేని బలం, మిమ్మల్ని మరింత ఎత్తుకు చేర్చే బలమవుతుంది.

సద్గురు జగ్గీవాసుదేవ్

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సరచందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433



Himalaya
SINCE 1930
సరైన
శ్రద్ధ
పొడిబారిన పెదవులకు.
Himalaya
SINCE 1930
HAPPINESS through WELLNESS
Lip Balm
Nourishes lips.
Prevents drying and chapping.
తయారు చేయబడింది
CARROT SEED OIL
WHEAT GERM OIL
పెదవులకు పోషణ | పొడిబారటం నిరోధిస్తుంది | పగిలిన పెదవులకు చికిత్స



అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

సాక్షి

24.11.2017

ఋగ్వేదంలో...రైతుల ఎడల కన బరిచిన ఆసక్తి గురించి తెలియపరిచి, రైతు, ఆనాటినుండి నేటివరకు ప్రజా బాంధవుడు... అనే సత్యాన్ని మరోసారి తెరమీదికి తెచ్చారు.

'భయం-అభయ(ం)-నిర్భయం' కథలో భయస్థుడయిన చరణ్, తన సంస్కారంతో అభయను గెలుచుకున్న తీరు కొనియాడదగినది.

అభయ చరణ్‌ను చటుక్కున పట్టుకుని, చిటుక్కున కౌగిలించుకుని గుసగుసగా 'ఐ లవ్ యు' చెప్పిన తీరుకు చరణ్ షాక్‌తో అరవడం సహజమే!

'జీవనపోరాటం' కథ చాలా బాగుంది. అశ్రద్ధకు గురి అవుతున్న గిరిజనుల బతుకులకు నిలువెత్తు అద్దం.

పి.నరసయ్య హైదరాబాద్

అన్నదాతల ఆవశ్యకతను ఋగ్వేద కాలంనుండి నేటిదాకా అందరూ ఒప్పుకుంటున్నారంటే ఆ వృత్తికున్న ఘనత అటువంటిది.ఆ గొప్పదనాన్ని గ్రహించి నడుచుకోవడం మానవ కర్తవ్యం.

'గ్రహాంతరవాసులు' గురించి రచయిత పొందుపరిచిన సమాచారం తెలుసుకోదగ్గదిగా ఉంది.

పినిశెట్టిగారి కథ 'వైఫై' కొత్త వేలో రయ్‌మని దూసుకుపోయి, రెండో మారు చదివించిన కథ.

డా॥ శివభూషణం కర్నూలు

పరమేశ్వరుడు జీవితాంతం మనిషి పొట్ట నింపటానికి, ధాన్యం పండించటానికి తన ప్రతినిధిగా రైతును నియమించాడనే విషయాన్ని 'అన్నదాతాసుఖీభవ'లో చక్కటి సందేశాన్ని తెలిపారు.

ఈ వారం ప్రారంభమైన 'జై భారత్' సీరియల్ మొదటివారమే ఆసక్తికరంగా, ఉత్సాహంగా చదివించింది.

జి.వి.మురళీమోహన్ ముచ్చుమిల్లి

> 'ఏదైనా అడగండి! ఏమీ అనుకోడు!!' తనికెళ్ళ భరణి శీర్షికను ప్రస్తుతానికి ప్రచురించలేకపోతున్నాం. మన్నించగలరు. -ఎడిటర్

వచ్చేవారం స్పెషల్

బెస్ట్ సెక్స్ టిప్స్

'మనిషిలో మనిషి' కొత్త సీరియల్ ఆరంభంనుండీ ఆకట్టుకుంది.

'అఆఇఈ', 'వసంతసేనా చారుదత్తం' సీరియల్స్ బాగున్నాయి.

'వైఫై', 'జీవన పోరాటం', 'భయం-అభయ(ం)-నిర్భయం' కథలు బాగున్నాయి.'ఈ శీర్షికమీదే' నవ్వించింది.

రైతే మన అన్నదాత, పరమేశ్వరుడు అన్న ఋగ్వేద వాక్యం నిజంగా వేద వాక్యమే. చదువుతుంటే హృదయం ఆర్ద్రమయింది.

డి.జయప్రద హైదరాబాద్

ఇది మంచి సమయం



30.11.2017 నుండి 6.12.2017 వరకు శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, శుక్లపక్షం. 4.12.2017 నుండి కృష్ణపక్షం.

30.11.2017 గురువారం

తిథి: ఏకాదశి ప. 9.26 వరకు
నక్షత్రం: రేవతి సా. 4.12 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : ప. 9.52-10.38 వరకు. మ. 2.27-3.13 వరకు
రాహుకాలం: మ. 1.12 నుండి 2.38 వరకు
మంచి సమయం: ప. 11.30 నుండి 12.00 వరకు
సూర్యోదయం: 6.17కి
సూర్యాస్తమయం: 5.25కి

1.12.2017 శుక్రవారం

తిథి: ద్వాదశి ఉ. 7.13 వరకు. త్రయోదశి తె. 4.20 వరకు
నక్షత్రం: అశ్విని మ. 2.28 వరకు
వర్జ్యం : ప. 10.46-12.15 వరకు. రా. 10.28-12.34 వరకు
దుర్ముహూర్తం: ప. 8.31-9.16 వరకు. మ. 12.14-12.59 వరకు
రాహుకాలం: ప. 10.28-11.52 వరకు
మంచి సమయం: ఉ. 5.20 నుండి 7.20 వరకు
సూర్యోదయం: 6.18కి
సూర్యాస్తమయం: 5.26కి

2.12.2017 శనివారం

తిథి: చతుర్దశి రా. 12.58 వరకు
నక్షత్రం: భరణి మ. 12.07 వరకు
వర్జ్యం: రా. 10.43 నుండి 12.08 వరకు
దుర్ముహూర్తం: ఉ. 6.18 నుండి 7.47 వరకు
రాహుకాలం: ఉ. 9.05 నుండి 10.39 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.18కి
సూర్యాస్తమయం: 5.26కి

3.12.2017 ఆదివారం

తిథి: పూర్ణిమ రా. 9.17 వరకు
నక్షత్రం: కృత్తిక ప. 9.21 వరకు
వర్జ్యం: రా. 11.20 నుండి 12.44 వరకు
దుర్ముహూర్తం: సా. 3.58 నుండి 4.42 వరకు
రాహుకాలం: సా. 4.03-5.26 వరకు
మంచి సమయం : ప. 11.25 నుండి 12.20 వరకు
సూర్యోదయం: 6.19కి
సూర్యాస్తమయం: 5.26కి

4.12.2017 సోమవారం

తిథి: పాడ్యమి సా. 5.30 వరకు
నక్షత్రం: రోహిణి ఉ.6.21 వరకు. మృగశిర రా. 3.20 వరకు
వర్జ్యం: ప. 11.15 నుండి 12.39 వరకు
దుర్ముహూర్తం : మ. 12.15-12.59 వరకు. మ. 2.29-3.13 వరకు
రాహుకాలం: ఉ. 7.43-9.06 వరకు
మంచి సమయం: ప. 10.25 నుండి 11.10 వరకు
సూర్యోదయం: 6.20కి
సూర్యాస్తమయం: 5.27కి

5.12.2017 మంగళవారం


తిథి: విదియ మ. 1.47 వరకు
నక్షత్రం: ఆర్ద్ర రా. 12.28 వరకు
వర్జ్యం : ప. 10.45-12.09 వరకు
దుర్ముహూర్తం : ప. 8.33-9.18 వరకు. రా. 10.36-11.21 వరకు
రాహుకాలం: మ. 2.40 నుండి 4.04 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 6.21కి
సూర్యాస్తమయం: 5.27కి

6.12.2017 బుధవారం

తిథి: తదియ ప. 10.19 వరకు
నక్షత్రం: పునర్వసు రా. 9.57 వరకు
వర్జ్యం: ప. 11.13-12.39 వరకు
దుర్ముహూర్తం : ప. 11.32 నుండి 12.16 వరకు
రాహుకాలం: ప. 11.54-1.17 వరకు
మంచి సమయం: ప. 9.22 నుండి 10.20 వరకు
సూర్యోదయం: 6.21కి
సూర్యాస్తమయం: 5.27కి

* మీ పట్టుదల, మీ ఆత్మవిశ్వాసం మీ పనులకు మూలం.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము



ద్వారకాతిరుమల

(చిన్నతిరుపతి), ప॥గో॥జిల్లా-534426. ఫోన్ : 08829-271427

శ్రీ స్వామివారి విమానగోపుర స్వర్ణమయ పథకము

ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి) క్షేత్రములోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ విమానము (గుడి గోపురము)నకు బంగారు తాపడము చేయించాలని శుభసంకల్పం చేయటం జరిగింది. శ్రీ ద్వారకా తిరుమలేశుని బంగారు తాపడంచేయటానికి వదాన్యులైన భక్తశిఖామణులనుండి, దాతలనుండి భూరివిరాళములు బంగారం రూపేణ, ధనరూపేణ కోరబడుచున్నవి. కావున భక్తులు యధాశక్తి ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగపరచుకొనగలరు.

దాతలు రూ.1116/-లు ఆపైన విరాళములు చెల్లించి ఈ బృహత్కార్యమునందు తమవంతు సహకారాన్ని అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము. డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కులు/పే ఆర్డరులను కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానము. ద్వారకాతిరుమల, ప.గో.జిల్లా పేరున, ఆన్ లైన్ ద్వారా నగదు పంపించుటకు కరెంట్ A/c No.010710100058873, IFSC Code : ANDB0000107. Online Donations through website http:/www.dwarakatirumala/org/ols.html ద్వారా మరియు ఆంధ్ర ప్రదేశ్‌లో ఎక్కడైనా ఎ.పి. ఆన్‌లైన్ కౌంటర్స్ ద్వారా ఈ స్కీమునకు చెల్లించవచ్చును.

గమనిక : దాతలు బంగారము రూపంలో కూడా శ్రీ స్వామివారి విమాన గోపుర స్వర్ణమయ పథకమునకు విరాళముగా ఇవ్వవచ్చును.

శ్రీ స్వామివారి ఆర్జిత కళ్యాణం రూ.1,500/- ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభించబడును.

దాతకు శేషవస్త్రములు, శ్రీస్వామి వారి ప్రసాదములు, అన్నప్రసాదములు ఏర్పాటుచేయబడును.

గో సంరక్షణ పథకము ట్రస్ట్

గోపూజ గోప్రదక్షిణ చేయండి...! సమస్త శుభఫలితాలను పొందండి!! 1116/- రూ, ఆ పైన విరాళములు చెల్లించగోరు దాతలు కార్యనిర్వహణాధికారి, గోసంరక్షణ పథకం ట్రస్ట్, శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం, ద్వారకా తిరుమల పేరున చెక్ లేదా డి.డిల ద్వారా చెల్లించవచ్చును.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రాణదాన ట్రస్ట్

దేవస్థానం ఆధ్వర్యంలో కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా ఉచితముగా వైద్యసేవలు అందించుటకు సంజీవిని ట్రస్టు నెలకొల్పబడినది. కావున దాతలు తమవిరాళములను 'కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, ప్రాణదాన ట్రస్ట్' పేరున ద్వారకాతిరుమలలో చెల్లు విధముగా బ్యాంకు/డిడి/చెక్కు/ఎమ్.ఒ. ద్వారా పంపవచ్చును.

శాశ్వత అన్నదాన పథకము ట్రస్ట్

శాశ్వత అన్నదాన పథకము

1. మహా అన్నదాత : రూ.3,65,000/-లు మరియు ఆ పైన
2. మహారాజ పోషకులు : రూ.1.00,000/-లు మరియు
3. రాజపోషకులు : రూ.50,000/-లు నుండి 1,00,000/-లోపు
4. పోషకులు : రూ.10,000/-ల నుండి 50,000/- లోపు
5. దాతలు : రూ.10,000/-లోపు

చెల్లించువారు ఆలయ ప్రాంగణంలోని అన్నదాన భవనములో సంప్రదించగలరు.

పై రెండు పథకములకు విరాళములు ఇచ్చు దాతలకు ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80(జి) క్రింద మినహాయింపు కలదు.

శ్రీ ఎన్.వి.సుధాకరరావు
అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త

వేండ్ర త్రినాథరావు
కార్యనిర్వహణాధికారి మరియు సంయుక్త కమీషనరు

ఆలయ కార్యాలయం : 08829-271469, ఫ్యాక్స్: 08829-271766 website : www.dwarakatirumala.org/email: eo_dwarakatirumala@yahoo.co.in

ఒక చిన్నమాట

ప్రజల మాటే భగవంతుని మాట" అనే సూక్తి కాస్త అలౌకికమనిపిస్తుంది లేదా అతిశయోక్తి కావచ్చు కాని 'ప్రజ' అంటే 'సంతతి','పిల్లలు' అనే అర్థం ఉందని ఎంతమంది జ్ఞాపకం పెట్టుకుంటారు? 'కౌసల్యా సుప్రజారామ' అనే మాట సుప్రభాతంలో తరచూ వింటున్నా దానిగురించి పెద్దగా ఆలోచించిన సందర్భాలు ఉండకపోవచ్చు.

"దేవునికి సాధారణంగా కనిపించే ప్రజలంటేనే ఇష్టం. అందుకే అంతమంది సాధారణ ప్రజలను సృష్టించాడు" అని అబ్రహాం లింకన్ ఒక ప్రసంగంలో చెపుతాడు. మనం తరచూ వింటున్న ప్రజాస్వామ్య నిర్వచనం కూడా లింకన్ చెప్పినదే. ప్రజాస్వామ్యం "ప్రజలచే, ప్రజలకోసం ఏర్పడిన ప్రజల ప్రభుత్వం. ఇది భూమి నుండి నశించదు"

న్యాయబద్ధమైన పరిపాలన విషయానికి వస్తే, మానవ హక్కులు, ఇతర స్వాతంత్ర్యాలు పరిగణన లోనికి తీసుకుంటే అన్ని ప్రభుత్వాలలోకెల్లా ప్రజాస్వామ్యం ఉత్తమమైనదని భావించేవారు చాలా మంది ఉన్నారు. 'పబ్లిక్' అంటేనే ప్రజలు. మనం దానికి ప్రభుత్వ సంబంధమైన అనే అర్థంలో ఎక్కువగా వాడుతాం.

పబ్లిక్ పార్కు, పబ్లిక్ గార్డెన్, పబ్లిక్ హౌస్ (పబ్) అనే పదాలనే చైనా వంటి దేశాలలో పీపుల్స్ పార్క్‌లా పీపుల్ (ప్రజలు) అనే విశేషణం ఎక్కు వగా వాడతారు. పబ్లిక్ కంటే ప్రజలు అనేమాట పౌరులనెక్కువ ఆకట్టుకుంటుందేమో! ఈ మధ్యనే పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్ట్ దినాన్ని ప్రజాసేవ ప్రసారణకున్న ప్రాముఖ్యాన్ని స్మరించుకుంటూ జరుపుకున్నాం.

ప్రసార భారతి ప్రసారాలు టెలివిజన్ అయినా, రేడియో అయినా ప్రజాసేవకే అంకితం. నవంబరు 12 ప్రత్యేకదినంగా జరుపుకోవటానికి కారణం జాతిపిత మహాత్మాగాంధీని స్మరించుకోవటమే.

ప్రజలకోసం ఆ మహానుభావుడు తన జీవితాన్ని అంకితంచేసుకోవటం మనందరికీ తెలుసు.

కాని ఆయన ఒకే ఒకసారి రేడియోస్టేషన్ (ఆకాశవాణి భవన్, న్యూఢిల్లీ)కు వచ్చి ప్రజలనుద్దేశించి ముఖ్యంగా పాకిస్తాన్ నుండి తమ సర్వస్వం పోగొట్టుకుని ఏదో విధంగా ప్రాణాలు నిలుపుకుని శరణార్థులుగా వచ్చిన లక్షలాదిమందిని ఉద్దేశించి ప్రసంగించారు.

అందుకే ఆ రోజును ప్రత్యేకంగా 'ప్రజాసేవ ప్రసారణ దినం'గా లేదా 'ప్రజాప్రసారణ దినం'గా గుర్తించారు. ప్రభుత్వంలో, మంచి పరిపాలనలో ప్రజల భాగస్వామిత్వం చాలా అవసరమౌతుంది. అది సరైన సమాచారంగా అందినప్పుడు, వారి జీవితం మెరుగవటానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు సహకరిస్తూ ముందుకు సాగమని అనునయించి చెప్పినప్పుడు సాధ్యమవుతుంది. ఈ సమాచారం ప్రజలకు చేరటానికి, వారిని కార్యోన్ముఖులను చేయటానికి వివిధ మాధ్యమాలను వివిధస్థాయిలలో తగినంతగా వాడుకోవలసివుంటుంది.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in









భారతదేశం ప్రారంభదశలోనే తనని 'సంక్షేమ రాజ్యం'గా ప్రకటించుకుంది. ఇప్పటికీ ఆ దిశలోనే పయనిస్తోంది. చాలామంది ఆర్థిక సంస్కరణలు వచ్చాక సంక్షేమమనేది మన విధానం కాదనే భ్రమలో ఉన్నారు. కాని ఎన్ని సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయి! ఎన్ని సంక్షేమ పథకాలు దినదినమూ రూపుదిద్దుకుంటున్నాయి!

పాత పథకాలుపోయి కొత్తవి వస్తుంటాయి.ఎన్ని కేంద్ర పథకాలున్నాయో,ఎన్ని రాష్ట్రపథకాలున్నాయో, వాటి లక్ష్యమేమిటో, ఏ వర్గాలకు అవి వర్తిస్తాయో ఒక్కసారిగా ఎవరైనా చెప్పగలిగితే 'హ్యాట్స్ ఆఫ్ టుయు, జీనియస్' అనవచ్చు.

ఒకప్పుడు చాలాపథకాలకు గీటురాయి 'దారిద్ర్య రేఖ'గా ఉండేది. దానిని ఎన్నోవిధాలుగా నిర్వచించేవారు. ఇప్పుడు ఆ మాటను ఎవరూ ఎక్కువగా వాడటం లేదు. ఒక మాట మాత్రం తథ్యం.

దేశం చాలా ప్రగతి సాధించింది. జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. తలసరి ఆదాయం పెరిగింది.ఎంతమంది ఎన్ని గణాంకాలు మన ముందుకు తెచ్చినా ఈ నిజం కాదనలేరు.

ప్రస్తుతం 'పీపుల్ ఫస్ట్' అనే నినాదం లేదా దీక్షా వాక్యం ఊపందుకుంటోంది. 'అన్నిటికంటే ముందు దేశం' అనే మాటా జనరంజకమే. కాని 'పీపుల్ ఫస్ట్', అన్నిటికంటే ముందు 'ప్రజలు' అనే సిద్ధాంతంతో పరిపాలన సాగితే అదే రామరాజ్యం (ఆహ్లాదకరమైన రాజ్యం) అవుతుంది.

సరైన కార్యనిర్వహణకు మేనేజ్‌మెంట్ కొత్త కొత్త మార్గాలు కనుక్కుంటూ సత్ఫలితాలను ఆశిస్తుంది. 'పీపుల్ ఫస్ట్' అనే మాటకూడా మేనేజ్‌మెంట్‌లో పుట్టినదే.ఇక్కడ ప్రజలంటే కంపెనీ దృష్టిలో అక్కడ పనిచేసే ఉద్యోగులా, వినియోగదారులా, కంపెనీ వస్తువులు సరఫరాచేసేవారా లేక అందరూనా అని నిర్వచించుకోవలసివుంటుంది.

వారి మేలుకోసం ప్రత్యేకమైన కృషిచేయవలసి ఉంటుంది. వారి స్పందనకూడా తెలుసుకోవల్సి ఉంటుంది. పీపుల్ ఫస్ట్ అనే వారికి సాధికారత కల్పించటం, భద్రత కల్పించటం, శ్రద్ధ చూపించటం, సత్సంబంధాలు పెంపొందించుకోవటం అని కూడా అర్థం చెప్పుకోవచ్చు.


ఇదే ప్రజా సేవల విషయానికి వస్తే ప్రభుత్వరంగంగాని, ప్రైవేట్ రంగంగాని ప్రజలకు సంబంధించిన పనులు ఎలాంటి పేచీలూ లేకుండా సక్రమంగా జరిగేటట్టు చూడవలసివుంటుంది.

ప్రభుత్వ ఉద్యోగి అంటే పబ్లిక్ సర్వెంట్, ప్రజాసేవకుడు. కాని ప్రజలతో వ్యవహరించే చిన్నా పెద్దా ఉద్యోగులందరూ సేవాభావంతో పనిచేసేది తక్కువ. కార్యాలయాల చుట్టూ,

కాగితాలు పట్టుకుని రోజుల తరబడి తిరగాలంటే ప్రజలు భయపడిపోతుంటారు. దేశంలో సివిల్ సర్వీసెస్ (ప్రజాసేవలు)కు సంబంధించిన ప్రభుత్వ శాఖ 'పీపుల్ ఫస్ట్' అనే దృక్పథంతో ఉద్యోగులు ప్రజలపట్ల సానుభూతితో, ముఖ్యంగా వెనుకబడిన వర్గాలపట్ల శ్రద్ధతో వ్యవహరించాలని సూచనలిచ్చింది.

బ్యాంకింగ్ సర్వీసులు కూడా ప్రజలపట్ల స్నేహ భావంతో మెలగాలని చెపుతుంటాయి. కాని అమలు చేయవలసింది ఆ యా స్థానాలలో ఉన్న సిబ్బందే కదా! ఏ సాంకేతిక వసతినయినా పరిపాలనకోసం, అభివృద్ధి కోసం తక్షణమే.
వాడాలనుకునే ఔత్సాహికులలో ప్రథమంగా నిలిచే ఆంధ్రప్రదేశ్ కూడా 'పీపుల్ ఫస్ట్' నినాదాన్ని స్వంతం చేసుకుంది. ప్రజా స్పందనకు ఎదురుచూస్తోంది. మొబైల్ యాప్‌లు సిద్ధంగా ఉన్నాయా?

క్యాన్సర్... అంటువ్యాధా... వంశపారంపర్యమా....?



Dr. Ch. Mohana Vamsy
Chief Surgical Oncologist
Omega Hospitals, Hyderabad.
Ph : 98480 11421
Kurnool : 08518 273001

తాతయ్యకో, అమ్మమ్మకో, నాన్నమ్మకో లేదా అమ్మ, నాన్నలకో లేదా దగ్గరి కుంటుంబ సభ్యులకో 'క్యాన్సర్' అని తెలిస్తే విల విల లాడిపోతారు. అదీ లేట్ స్టేజ్ ఎమి చేయలేని పరిస్థితులు అని తెలిస్తే కుటుంబ సభ్యులకు ఆ సందర్భం నుండి ఆ షాకింగ్ న్యూస్ నుండి తేరుకోవటానికి కొంత సమయం పడ్తుంది. జీవితం మీద వైరాగ్యమూ కల్గుతుంది అ తర్వాత డాక్టర్ల కౌన్సిలింగ్‌తో వారి సలహాలతో ఎమి చేయాలో తెలుసుకుని ఇంక మిగిలిన కొంత కాలము క్యాన్సర్‌కు గురయిన వ్యక్తి కొంత సౌకర్యవంతంగా, కొంత ఆనందమయంగా జీవితం గడపాలని శతవిధాల ప్రయత్నిస్తారు. కాని ఆక్రమంలో వారి మనస్సులలోను కొన్ని సందేహాలు బయలుదేరుతూ ఉంటాయి. మరీ ముఖ్యంగా క్యాన్సర్‌కు గురయిన వ్యక్తి పడే బాధలు, ట్రీట్‌మెంట్స్ ఆ ట్రీట్‌మెంట్స్‌తో తలెత్తే ఇతర ఆరోగ్య సమస్యలు, ఇంకా వయస్సు పైబడిన వారయితే వారికి ఇంతకు ముందు నుండి ఉండే ఆరోగ్య సమస్యలు తీవ్రమవ్వటం వీటన్నిటితో రోజురోజుకి ఆ వ్యక్తి ఆరోగ్యం క్షీణించటంతో పాటు మనిషి కూడా బక్క చిక్కి ఎముకలగూడులా తయారయి మరణం ఒడిలో ఒదిగిపోవటం చూసాక కుటుంబ సభ్యులకు వారి జీవితంలో భాగమయిన వ్యక్తిని కోల్పోయ్యామన్న బాధతో పాటు అనేక రకమయిన ప్రశ్నలు, సందేహాలు వాటికి తోడు ఒకింత ఆవేదన కల్గుతూ ఉంటాయి. ఒక్కొక్కసారి ఆహారం, పథ్యాలగురించి లేద ఇతర అలవాట్లు, వ్యవహారాల గురించి అర్థంపర్థం లేని సందేహాలతో సతమతమవుతూ ఉంటారు.

ఆ ప్రశ్నలపరంపర ఇలా కొనసాగుతూ ఉంటుంది. దగ్గర ఉండి ఎంతో సేవ చేశాను, అన్నీచూసుకున్నాను, ఏ విధంగానయినా అంటు వ్యాధి కావచ్చా? ఇలా మా కుటుంబాలలో ఇద్దరు, ముగ్గురు క్యాన్సర్ బారిన పడ్డారు, ఈ వ్యాధి వంశపారంపర్యంగా వచ్చే ప్రమాదం ఉందా? సర్జరి తర్వాత కొంతకాలానికి మరణించారు, క్యాన్సర్‌కు కత్తి తగలటం వలన అలా జరిగిందా? వారు ఎక్కువ కాలం బతకరని తెలిసినప్పుడు ట్రీట్‌మెంట్స్ ఎందుకు ఇచ్చారు? వారు చేసే వృత్తి ఏమయినా కారంణం అయ్యిందా? లేక ఆహారంలో పత్యం పాటించలేదు అందుకని ఇలా జరిగిందా? ఇలా అంతులేకుండా వారి మదిని ప్రశ్నలు, సందేహాలు కొన్ని అనుమానాలు దాడి చేస్తూ ఉంటాయి.

క్యాన్సర్‌కు ఖచ్చితంగా కారణం ఇది అని తెలియదు కాని ఎన్నో కారణాలకలయిక అని చెప్పుకోవచ్చు. వారి జీన్స్ వాటికి తోడు పర్యావరణ పరిస్థితులు, ఇంకా స్మోకింగ్, ఆల్కహాల్ వంటి అలవాట్లు తోడవ్వటం తీవ్రమయిన మానసిక ఒత్తిడికి గురవుతూ ఉండటం, వయస్సు పైబడటం, శరీరంలో సహజమైన హార్మోన్స్ దీర్ఘకాలికంగా ఉండటం లేదా దీర్ఘకాలకంగా కృత్రిమమైన హార్మోన్స్ తీసుకోవటం, పొగాకు, పొగాకు ఉత్పత్తులు, రబ్బరు ఆస్‌బెస్టాస్ వంటి కంపెనిలలో పనిచేయటం, వృత్తిపరంగా లేదా ఇతర కారణాలవలన రేడియేషన్‌కు గురికావటం ఇలా ఎన్నో కారణాలలో ఒకటి లేదా రెండు తోడయితే క్యాన్సర్ రావచ్చు. కాని బాధాకరమయిన విషయము ఏమిటంటే ఆరోగ్యంగా ఉంటూ, మంచి జీవన శైలి కలిగి ఉండి, చిన్న వయస్సువారైనా ఎటువంటి రిస్క్ ఫ్యాక్టర్ లేకపోయినా ఈ మహమ్మారి బారిన పడవచ్చు. అందుకనే ఈ వ్యాధికి గురయిన వారు కాని వారి కుటుంబ సభ్యులు ఎవ్వరినో లేక పరిస్థితులనో నిందిస్తూ కుంగిపోవటం కంటే ధైర్యంగా అవగాహన పెంచుకుని ఎదుర్కోవటం మంచిది. క్యాన్సర్‌కు జవాబు కావాలంటే మనం చేయగలిగిందల్లా తొలిదశలో కనుక్కోవటమే. అంటే కణితి 1 సెం.మి కంటే చిన్నగా ఉండి వచ్చిన భాగానికి మాత్రమే పరిమితయి శరీరంలో ఇతర ఏ భాగానికి ఆకణాలు వ్యాప్తి చెందని దశ అన్నమాట.

క్యాన్సర్ వంశపారంపర్యమా....? కానే కాదు అని చెప్పలేము. మరి ముఖ్యంగా స్త్రీలలో రక్త సంబంధికులలో ఇద్దరి ముగ్గురిలో రొమ్ము క్యాన్సర్ బయట పడిందంటే వారి కుటుంబాలలో ఆ జీన్స్ ఉండే ప్రమాదం ఎక్కువ అని గుర్తించుకోవాలి. ముందే తెలుసుకోవాలంటే BRCA1, BRCA2 వంటి జీన్ మ్యుటేషన్ పరీక్షలున్నాయి, ఈ పరీక్షలు పాజిటివ్‌గా వచ్చాయంటే ఆ అమ్మాయిలో రొమ్ము క్యాన్సర్ కణం ఉన్నట్లుగా పరిగణించాలి. వీరికి చాలా కౌన్సిలింగ్ అవసరమవుతుంది. క్యాన్సర్‌కు గురికాకముందే రొమ్ములను మాస్టెక్టమి చేసి తీసివేసి రొమ్ములను ప్లాస్టిక్ సర్జన్ సహాయంతో కృత్రిమంగా ఏర్పరచటం ఒక పద్ధతి, లేదా వారికి స్వయంగా ఎలా పరీక్షించుకోవాలో తెలియచేయటం తో పాటు, క్రమంతప్పకుండా, అల్ట్రాసౌండ్ స్కానింగ్, మామోగ్రఫీ వంటి పరీక్షలు చేయించుకుంటూ ఉండమని, ఏ మాత్రం కణితి ఉన్నట్లు అనుమానం వచ్చినా బయాప్సి చేయించుకోమని సలహాలు ఇవ్వటం జరుగుతూ ఉంటుంది.

క్యాన్సర్ అంటువ్యాధా...? కానేకాదు. క్యాన్సర్ అంటువ్యాధి అస్సలుకాదు. ఏరకమయిన క్యాన్సర్ అయినా అంటువ్యాధి కాదు. వారి తుమ్ములు, దగ్గుల ద్వారా లేదా ఆ వ్యక్తికి దగ్గరగా ఉండి సేవలు చేయడం ద్వారా ఈ వ్యాధి సోకే అవకాశమే లేదు. అయితే కొన్ని రకాల వైరస్‌లకు గురయితే కొన్ని రకాల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. ఒకరి నుండి ఒకరికి ఆ వైరస్‌లు శారీరక సంబంధాలు అంటే శృంగారం ద్వారా లేదా రక్త మార్పిడి ద్వారా సోకుతాయి. హ్యూమన్ పాపిలోమా వైరస్ (HPV), హెపటైటిస్ B, హెపటైటిస్ C, HIV వైరస్‌లు ఇలా సంక్రమిస్తాయి. HPV వైరస్‌లో కొన్ని రకాలు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు. హెపటైటిస్ B and C ల వలన కాలేయం దెబ్బతిని 'సిర్రోసిస్'కు అంటే గట్టి పడిపోయి క్యాన్సర్ కు గురవుతుంది. HIV వైరస్ వలన రోగ నిరోధక శక్తి పూర్తిగా తగ్గిపోయి శరీరంలో ఏ భాగమయినా క్యాన్సర్‌కు గురికావచ్చు. HPV, హెపటైటిస్ B వైరస్‌లకు గురికాకుండా వ్యాక్సిన్స్ ఉన్నాయి. పెళ్లికాక ముందే ఈ వ్యాక్సిన్స్ మూడు డోసులు 6 నెలలవ్యవధిలోపు వేయించు కోవటం చాలా మంచిది. పెళ్లి అయిన వారు కూడా ఆ జబ్బుకు గురయ్యారా లేదా అనే పరీక్షలు చేయించుకుని, గురికాకుండా ఉంటే 3 డోసులు తీసుకోవచ్చు. తల్లి ఈ వైరస్‌లకు పాజిటివ్ ఉంటే గర్భధారణ సమయం నుండి డెలివరి అయిన వెంటనే బిడ్డకు కొన్ని ఇంజక్షన్స్ ఇప్పించటం ద్వారా ఆ బిడ్డ ఈ వైరస్‌ల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిస్తూ ఉంటుంది. లేటుదశలో వచ్చినప్పుడు కొంత వరకు నొప్పి తగ్గటానికి, ఆహారం తీసుకోవాటినికి, లేక మలమూత్ర విసర్జనలకు పాలియేటివ్ కేర్ కింద కొన్ని ట్రీట్‌మెంట్స్, అవసరమయితే సర్జరిలు చేస్తారు. కాని అప్పటికే కణాలు శరీరమంతా వ్యాపించి ఉండటం వలన క్యాన్సర్ అదుపులోకి రాక మరణానికి గురవటం జరుగుతుంది కాని కత్తి పెట్టటం వలన అస్సలు కాదు.

(సశేషం)

ముహూర్తం కుదిరింది

కాంగ్రెస్ పార్టీ నేతలు, అభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రకటన ఎట్టకేలకు వెలువడింది. ఆ పార్టీకి నూతన అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ నియామకానికి ముహూర్తం ఖరారైంది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా చేసిన తీర్మానంప్రకారం కొత్త అధ్యక్షుడి ఎన్నికకు షెడ్యూల్ ఖరారు చేశారు. డిశంబరు 1న అధ్యక్ష స్థానానికి నోటిఫికేషన్ వెలువడుతుంది. ఆ తర్వాత నామినేషన్ల స్వీకరణ, అవసరమైతే ఓటింగ్, ఓట్ల లెక్కింపువంటి లాంఛనాలు ముగించి గుజరాత్ ఎన్నికలు ముగిసేలోగానే రాహుల్ గాంధీకి పార్టీ పగ్గాలు అప్పగించే ప్రక్రియ ముగుస్తుంది.

కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా ఎన్నిక అవటం కేవలం ఒక లాంఛనం మాత్రమే. మిగిలిన రాజకీయ పార్టీలకు ఆదర్శంగా వారసత్వ రాజకీయాలను అందించిన కాంగ్రెస్‌లో తదుపరి అధ్యక్షుడు ఎవరనేది ఎప్పటికీ బహిరంగ రహస్యమే.

కాబట్టి కాంగ్రెస్‌పార్టీకి ఎన్నటికీ నెహ్రూ కుటుంబ వారసులే అధ్యక్షులు అయ్యేంత పకడ్బందీగా పార్టీ వ్యవస్థను ఆ పార్టీ వ్యవస్థాపకురాలు ఏర్పాటుచేసింది. కాంగ్రెస్ నేతలు తమది 130 ఏళ్ళ పార్టీ అని చెప్పుకోవటమేగాని ఆ వయసుకు ప్రస్తుతమున్న పార్టీకి సంబంధం లేదు.

ప్రస్తుతమున్నది 1969లో చీలిక తర్వాత ఏర్పడిన ఇందిరా కాంగ్రెస్ లేదా కాంగ్రెస్ (ఐ). ఆ తర్వాత 1978లో మరొకసారి చీలినా, పార్టీ కాంగ్రెస్ (ఐ) అధికార కాంగ్రెస్‌గా నిలిచింది. ఇక నాటినుండి మధ్యలో పి.వి.నరసింహారావువంటివారు అధ్యక్షులుగా వ్యవహరించిన కాలం పదేళ్ళలోపే.

ఇక మిగిలిన కాలమంతా కాంగ్రెస్ (ఐ) ఇందిర, రాహుల్, సోనియాల ఆధ్వర్యంలో నడిచింది. ఇప్పుడు రాహుల్‌గాంధీ చేతిలోకి వెళుతున్నది.

2014 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన కాంగ్రెస్‌కి నాటినుండి నాయకత్వలేమి స్పష్టంగా కనిపిస్తున్నది. లోక్‌సభ ఓటమితరువాత వరసగా పలు శాసనసభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఓడిపోయింది.

తాజాగా గెలుపు సాధించిన పంజాబ్, నేటికి అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లతో కలుపుకుని ఆ పార్టీ చేతిలో ఉన్నది మొత్తం 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు మాత్రమే.

హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపి గెలుస్తుందని సర్వేలు చెపుతున్నాయి. ఎన్నికలకు ముందు గుజరాత్‌లో బి.జె.పి. గెలుపు నల్లేరుమీద నడక అనుకున్నారు. కాని ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ కొత్త ఉత్సాహంతో పనిచేస్తున్నది.

పలు సామాజిక వర్గాలను పార్టీకి అనుకూలంగా మలచుకున్నది. దీనికితోడు కేంద్రప్రభుత్వ పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలువంటి నిర్ణయాలమీద మొదలైన ప్రజావ్యతిరేకతను తమకు అనుకూలంగా కాంగ్రెస్ మలచుకోగలిగింది.

రాహుల్‌గాంధీ బహిరంగసభలకు ఓటర్లు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీకి శుభసూచనలే. రాహుల్‌గాంధీతో ఇటీవలి కాలంలో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది.

గతంలోకన్నా రాహుల్ మాట్లాడే తీరు మెరుగైంది. తడుముకోకుండా సమాధానాలు ఇవ్వగలుగుతున్నాడు. ప్రత్యర్థులపై, ముఖ్యంగా నరేంద్ర మోడీపై విమర్శలలో పదును వచ్చింది. చిన్న వ్యాఖ్యలతో ఆకట్టుకోగలుగుతున్నాడు. హావభావాల విషయంలోనూ జాగ్రత్తగా వుంటున్నాడు.

ఇదివరలో సులభంగా తేలిపోయిన రాహుల్‌గాంధీ ఇప్పుడు రాజకీయాలలో కుదురుకున్న నేతగా కనిపిస్తున్నాడు. రాజకీయాలు నేడు 24×7 నడపాల్సినవి. దానికి భిన్నంగా కీలక సందర్భాలలో విదేశాలకు వెళుతూ, మీడియాకి దూరంగా ఉంటూ రాహుల్ గాంధీ పార్టీవారినే మెప్పించలేకపోయేవాడు.

అటువంటి స్థితినుండి పార్టీని ముందుండి నడిపిస్తాను అనే నమ్మకం కాంగ్రెస్ కార్యకర్తల్లో కల్పిస్తున్నాడు. దేశవ్యాప్తంగా కాకపోయినా గుజరాత్ ప్రచారంలో ఆ మార్పు స్పష్టంగా వుంది.

కాంగ్రెస్ పగ్గాలు రాహుల్‌గాంధీకి అప్పగించేందుకు ఇంతకన్నా సరైన ముహూర్తం లేదని కాంగ్రెస్ పెద్దలు భావించటం సరైన ఎత్తుగడే. గుజరాత్‌లో అధికారంలోకి రాలేకపోయినా 2012 కన్నా ఎక్కువ సీట్లు సంపాదించినా ఆ ఖ్యాతి మొత్తం రాహుల్‌గాంధీ ప్రచార నేర్పు ఖాతాలో పడుతుంది.

పూర్తి గెలుపు సాధించగలిగితే రాహుల్‌గాంధీ నాయకత్వం గెలిపించిందని ప్రచారం చేయగలరు. తద్వారా 2019లో నరేంద్రమోడీని ఢీ కొనేందుకు తగిన అభ్యర్థి రాహుల్‌గాంధీనే అని ప్రచారం చెయ్యగలుగుతారు. రాహుల్‌గాంధీని అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టటానికి ఇతర కారణాలు ఉన్నాయి.

ఒకటి సోనియాగాంధీ అనారోగ్యం. తరచుగా వైద్యపరీక్షలు అవసరమవుతున్నది. కాబట్టి పార్టీ నడపటంలో ఉండే ఒత్తిడిని, ప్రచారం నడిపించాల్సిన శ్రమను భరించగలిగిన స్థాయిలో సోనియాగాంధీ ఆరోగ్యం లేదు.కాబట్టి తప్పనిసరి పరిస్థితిలో రాహుల్ గాంధీకి పట్టాభిషేకం చెయ్యకతప్పదు.

2019 ఎన్నికల్లో నరేంద్రమోడీని ఒంటరిగా ఎదుర్కొనగలిగిన స్థితిలో కాంగ్రెస్ పార్టీ నేడు లేదు. ఇతర పార్టీల మద్దతు కాంగ్రెస్‌కి అవసరం.

బి.జె.పి.ని వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీల నాయకులందరూ తామే తదుపరి ప్రధాని అభ్యర్థి అనే ఆలోచనలో ఉన్నారు. మోడీకి ధీటైన నేతలుగా ఎవరికివారు ప్రకటించుకున్నారు. అయితే ఈలోగా మారుమనసు పొందిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తిరిగి నరేంద్రమోడీకి మిత్రుడయ్యాడు.

2014 ఎన్నికల్లో వారణాసిలో మోడీ మీద పోటీ చేసినవాడు ఆమ్ ఆద్మీపార్టీ నేత కేజ్రీవాల్. ప్రతి అంశంలోనూమోడీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తుండేవాడు. కాని ఢిల్లీలో అద్భుతమయిన విజయం సాధించి, ముఖ్యమంత్రి అయినతర్వాత అరవింద్ కేజ్రీవాల్ కష్టాల్లో పడ్డాడు.

వనం-మనం కార్యక్రమంలో ఎంతో విస్తృతంగా మొక్కలు నాటారు... కాని వాటిలో 20% మించి బతకటంలేదు.

-కోడెల శివప్రసాదరావు, ఎ.పి స్పీకర్



క్రానిక్ పాంక్రియాటిటిస్ అంటే ఏమిటి?

క్రానిక్ పాంక్రియాటిటిస్ అనేది నయం చేసేందుకు లేదా మెరుగుపరిచేందుకు వీలు కాని పాంక్రియాస్ మంట (నొప్పి) - కాలం గడుస్తున్న కొద్దీ పరిస్థితి మరింతగా క్షీణిస్తూ శాశ్వత నష్టానికి దారి తీస్తుంది.

అక్యూట్ పాంక్రియాటిటిస్ మాదిరిగానే క్రానిక్ పాంక్రియాటిటిస్ కూడా జీర్ణ రసాలు పాంక్రియాస్ మరియు సమీప కణజాలాలపై దాడి చేయడంతో జరిగి, అది తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. క్రానిక్ పాంక్రియాటిటిస్ ఎక్కువగా 30 నుంచి 40 ఏళ్ల లోపు వయస్సు వ్యక్తులకు వస్తుంటుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్ అత్యంత సాధారణ కారణం ఎన్నో ఏళ్ళుగా మద్యపానం చేయడం. దీని తీవ్ర రూపం పాంక్రియాటిక్ డక్ట్ (వాహిక / నాళం)ను నష్టపరిచే అక్యూట్ అటాక్‌తో మరింత అధికం కావచ్చు. దెబ్బతిన్న వాహిక / నాళం, పాంక్రియాస్ (క్లోమగ్రంథి) మంటకు కారణమవుతుంది. మచ్చల కణజాలం వృద్ధి చెందుతుంది. పాంక్రియాస్‌ను నెమ్మదిగా ధ్వంసం చేస్తుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు ఇతర కారణాలు

- వారసత్వపరమైన పాంక్రియాస్ లోపాలు
- సిస్టిక్ ఫైబ్రొసిస్ అనేది క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు దారి తీసే అత్యంత సాధారణ వారసత్వపరమైన రుగ్మత
- హైపర్‌కాల్సేమియా లేదా రక్తంలో కాల్షియం యొక్క అధిక స్థాయిలు
- హైపర్‌లిపిడెమియా లేదా హైపర్‌ట్రైగ్లిసెరిడెమియా లేదా బ్లడ్ ఫ్యాట్స్ యొక్క అధిక స్థాయిలు
- కొన్ని ఔషధాలు
- నిర్దిష్ట ఆటోఇమ్యూన్ పరిస్థితులు
- అంతుచిక్కని కారణాలు

వంశపారంపర్య పాంక్రియాటిటిస్ అనేది 30 ఏళ్ళలోపు యువతలో కూడా ఉన్నప్పటికీ, ఏళ్ళ తరబడి అది బయటపడకపోవచ్చు. పొత్తికడుపు నొప్పి మరియు డయేరియా చాలా రోజుల పాటు ఉండి తగ్గుతుంటాయి. ఇది క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు దారి తీసే అవకాశం ఉంది. ఒక వ్యక్తి గనుక ఒక తరంలోనే ఈ వ్యాధి కలిగిన ఇద్దరు లేదా ముగ్గురు కుటుంబసభ్యులను కలిగి ఉంటే వంశపారంపర్య పాంక్రియాటిటిస్ నిర్ధారణ చేయించాల్సిన అవసరం ఉంటుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్ యొక్క లక్షణాలేవి ?

క్రానిక్ పాంక్రియాటిటిస్‌తో బాధపడేవారు చాలా మంది పొత్తికడుపు పై భాగంలో నొప్పికి గురవ తుంటారు. కొంతమందికి మాత్రం అసలేమాత్రం నొప్పి ఉండకపోవచ్చు. ఈ నొప్పి వెన్ను వైపు కూడా విస్తరించే అవకాశం ఉంటుంది. తినడం, తాగడం అధ్వాన్నం కావచ్చు. కొందరి విషయంలో, పరిస్థితి క్షీణిస్తున్న కొద్దీ, పొత్తికడుపు నొప్పి ఇక ఉండకపోవచ్చు. బహుశా ఇందుకు పాంక్రియాస్ ఇక క్లోమ రసాలను ఉత్పత్తి చేయకపోవడం కారణం కావచ్చు.

దిగువ లక్షణాలు ఉంటాయి:

- వికారం
- వాంతులు
- బరువు తగ్గడం
- డయేరియా
- జిడ్డు విరోచనాలు


క్రానిక్ పాంక్రియాటిటిస్‌తో బాధపడేవారు తరచూ ఆకలి, తినే తిండి బాగానే ఉన్నప్పటికీ, బరువు మాత్రం తగ్గుతుంటారు. ఈ విధంగా బరువు తగ్గడానికి ప్రధాన కారణం ఆహారం జీర్ణమయ్యేందుకు అవసరమైనంతగా క్లోమరసాలు ఉత్పత్తి కాకపోవడం. దీంతో పోషకాలు సాధారణ రీతిలో జీర్ణం కాకుండా పోతాయి. సరిగా జీర్ణం కాకపోవడం అనేది కొవ్వు మలవిసర్జనలో బయటకుపోవడానికి తద్వారా పోషకలోపానికి దారి తీస్తుంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్‌ను ఏ విధంగా నిర్ధారించవచ్చు ?

రోగ లక్షణాలు ఒకే విధంగా ఉండదంతో, క్రానిక్ పాంక్రియాటిటిస్ అనేది తరచూ అక్యూట్ పాంక్రియాటిటిస్‌గా పొరబడేందుకు అవకాశం ఉంటుంది.

అక్యూట్ పాంక్రియాటిటిస్‌లో, డాక్టర్ పూర్తి మెడికల్ హిస్టరీని పరిశీలిస్తారు మరియు శారీరక పరీక్ష చేస్తారు. క్లోమగ్రంథి ఇప్పటికీ తగినంతగా జీర్ణ రసాలను ఉత్పత్తి చేస్తుందా లేదా అనే విషయాన్ని వై ద్యులు తెలుసుకునేందుకు రక్తపరీక్షలు తోడ్పడే అవకాశం ఉంది.

పాంక్రియాటిటిస్ బాగా ముదిరిపోయిన దశల్లో, మాల్ అబ్‌సార్‌ప్షన్, మధుమేహం చోటు చేసుకోవచ్చు. క్రానిక్ పాంక్రియాటిటిస్‌ను నిర్ధారించడం మరియు అది ఏస్థాయిలో ఉందో తెలుసుకునేందుకురక్త, మూత్ర, మలపరీక్షలు చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచిస్తారు.



పొత్తికడుపు ఎక్స్-రేలు తీయించుకున్న తరువాత వైద్యులు, అక్యూట్ పాంక్రియాటిటిస్‌ను నిర్ధారించేందుకు గాను పొత్తికడుపు అల్ట్రాసౌండ్, సిటి స్కాన్, ఈయూఎస్, ఎంఆర్‌సీపీ - లాంటి ఒకటి లేదా అంతకు మించిన పరీక్షలు చేయించే అవకాశం ఉంది.

క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు ఏవిధంగా చికిత్స చేస్తారు?

క్రానిక్ పాంక్రియాటిటిస్‌కు చికిత్స పొందడంలో భాగంగా నొప్పి నిర్వహణ,IV హైడ్రేషన్ మరియు పోషక మద్దతు కోసం ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం కూడా రావచ్చు. రోగి గనుక బరువు తగ్గడం మొదలైతే పలు వారాల ఆటు నాసోగ్యాస్ట్రిక్ ఫీడింగ్స్ అవసరం కావచ్చు.

సాధారణ ఆహారం తీసుకోవడం పునరుద్ధరించబడిన తరువాత, క్లోమగ్రంథి గనుక సొంతంగా అవసరమైన పరిమాణంలో పాంక్రియాటిక్ ఎంజైమ్‌ల (జీర్ణరసాలు)ను విడుదల చేయకపోతే, సింథటిక్ పాంక్రియాటిక్ ఎంజైమ్‌లను వైద్యులు సిఫారసు చేయవచ్చు. ఆహారం తీసుకున్న ప్రతిసారి కూడా ఈ ఎంజైమ్‌లను తీసుకోవాలి. ఆ వ్యక్తి ఆహారాన్ని అరిగించుకునేందుకు మరియు కొంత బరువును తిరిగి పొందేందుకు అవి తోడ్పడుతాయి. ఇక తరువాత తీసుకోవాల్సిన చర్య, కొవ్వు తక్కువగా ఉండే పోష కాహారాన్ని తీసుకోవడం. ఈ ఆహారాన్ని చిన్న చిన్న పరిమాణాల్లో ఎక్కువ సార్లు తీసుకోవాలి. ఆహార ప్రణాళికను రూపొందించుకోవడం డైటీషియన్ తోడ్పడగలరు. ద్రవపదార్థాలు బాగా తీసుకోవడం మరియు కెఫైన్ ఉండే పానీయాలను తక్కువగా తీసుకోవడం కూడా ముఖ్యమే.

క్రానిక్ పాంక్రియాటిటిస్ కలిగిన వారు, అది కొద్దిగా లేదా ఆరంభదశలోనే ఉన్నప్పటికీ, పొగ తాగడం, ఆల్కహాల్ పానీయాలు తీసుకోవడం మానివేయాల్సిందిగా ఎంతగానో సూచించడమైంది.



డా॥ ఆనందకుమార్

MS, FRCS,DLS (France), FSGE (NIMS)
MD (Liver Transplant, SNUH Korea)
Consultant Surgical Gastroenterologist,
Laparoscopic, Hepato-Biliary,
Pancreatic & liver transplant surgeon

స్టార్ హాస్పిటల్స్, రోడ్ నెం.10,
బంజారాహిల్స్, హైదరాబాద్.

సర్జరీ

మెడికల్ మరియు ఎండోస్కోపిక్ థెరపీలు ఆశించిన ఫలితాలు ఇవ్వడంలో విఫలమై రోగికి రిఫ్రాక్టరీ నొప్పి రావడం అనేది సర్జికల్ అవసరాన్ని సూచిస్తుంది. రిఫ్రాక్టరీ నొప్పి సందర్భంలో ఇతర సాంకేతిక అంశాలకు తోడుగా పాంక్రియాటిక్ వాహికను 6 మి.మీ. లోపు పెద్దగా చేయడం ద్వారా సర్జికల్ డికంప్రెషన్‌ను పరిశీలిస్తారు.

పొత్తికడుపు నొప్పి ఉండి, క్రానిక్ పాంక్రియాటిటిస్‌గా ఆధారాలుంటే, పాంక్రియాటిక్ వాహికను వెడల్పు చేయడాన్ని సూడోసిస్ట్ డికంప్రెషన్ లేదా డక్టల్ డికంప్రెషన్ (ప్యూస్టో పాంక్రియాటికొజెజునొస్టొమి (ప్రొసీజర్) ద్వారా చక్కగా నిర్వహించుకోవచ్చు. వాహిక వెడల్పు అవసరం లేని రోగులకు రిసెక్షన్ (తొలగింపు) ద్వారా చికిత్స అందించవచ్చు.

క్రానిక్ పాంక్రియాటిటిస్ మరియు బైల డక్ట్ అబ్‌స్ట్రక్షన్ ఉన్న రోగులకు బైలియరీ-ఎంటెరిక్ డికంప్రెషన్ కూడా అవసరం కావచ్చు.

ఎక్సోక్రిన్ మరియు ఎండోక్రిన్ విధుల నిర్వహణకు పాంక్రియాటిక్ కణజాలం సంరక్షణ అవసరమే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో పాక్షిక పాంక్రియాటిక్ రిసెక్షన్ (డిస్టల్ పాంక్రియాటెక్టొమీ, పాంక్రియాటికొడ్యుడెనెక్టమీ లేదా డ్యుయోడెనల్ ప్రిజర్వింగ్ పాంక్రియాటిక్ హెడ్ రిసెక్షన్ / డికంప్రెసన్ (బెగెర్ లేదా ఫ్రె ప్రొసీజర్) లాంటివి)ను ఎంచుకోవాల్సి రావచ్చు.

ఎండోస్కోపిక్ స్పింక్టెరొటొమీ, ప్రధాన పాంక్రియాటిక్ వాహికలో షార్ట్ - టర్మ్ స్టెంట్ ప్లేస్‌మెంట్ లేదా పాంక్రియాటిక్ స్యూడోసిస్ట్ లాంటివి ఆయా వ్యాధిలక్షణాలకు తాత్కాలిక ఉపశమనం అందించినప్పటికీ, దీర్ఘకాలిక ఫలితాలు ఎలా ఉంటాయన్నది మాత్రం తెలియదు.

కేంద్రం నిత్యనీడన ఢిల్లీని నడపటం ఎంత కష్టమో అర్థమైంది. పైగా గోవా, హర్యానా, పంజాబ్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి తగిలిన దెబ్బలకు తన సొంత సి.ఎమ్. సీటు కాపాడుకోవటంమీద ఎక్కువ దృష్టి పెట్టాల్సివస్తున్నది. దాదాపుగా అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని రేసునుండి తప్పుకున్నట్టే.

పోటీలో ఉండే అవకాశం ఇక మిగిలింది పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి. కాని ఆమె కూడా పశ్చిమబెంగాల్ పాలనమీద పట్టుకోసం, పార్టీలో తలెత్తిన అసమ్మతివర్గం అణిచివేతకోసం ఎక్కువ సమయం కేటాయించాల్సివస్తున్నది.

ఇక మిగిలిన ప్రాంతీయ నాయకుల్లో నవీన్ పట్నాయక్(ఒరిస్సా ముఖ్యమంత్రి) ఒక్కడికే అవకాశం వున్నా ఆయనకు జాతీయ రాజకీయాల మీద మక్కువ లేదు. ఫలితంగా ప్రతిపక్షాలను నడిపించగలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్.

ఆ పార్టీ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీని ఈ సమయంలో చెయ్యటంవల్ల మిగిలిన ప్రాంతీయ పార్టీ నేతలనుండి ప్రతిఘటనకు అవకాశం ఉండదు.

రాహుల్‌గాంధీ ఆ పదవిలో కుదురుకుని కాంగ్రెస్‌కి కొత్త దిశ చూపించే అవకాశం వస్తుంది. ఈవిధంగా చూసినపుడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న రాజకీయ నిర్ణయం సరయినదే. కాని రాహుల్‌గాంధీ సమర్థత విషయంలో సందేహాలు నేటికీ నిలిచేవున్నాయి.

కాంగ్రెస్ పార్టీలోని నేతలతో కూడా ఈ సందేహాలు ఉన్నాయి. రాహుల్‌గాంధీతో కలిసి పనిచేసేందుకు గతంలో ఉత్సాహం చూపిన అఖిలేష్ యాదవ్, ఎమ్.కె.స్టాలిన్, తేజశ్వని యాదవ్-

ఓమర్ అబ్దుల్లాలతో సంబంధాలను మెరుగుపరుచుకోవాలంటే ఏదో ఒక రకమయిన విజయాన్ని రాహుల్‌గాంధీ చూపించాలి. మిగిలిన పార్టీల నేతలకు రాహుల్‌గాంధీకి వున్న సౌలభ్యం లేదు.

ఎన్నికలలో ఓడిపోయిన తర్వాతకూడా పదవిలో వుండగలగటం వారసత్వ రాజకీయాలను అంగీకరించిన పార్టీలలో మాత్రమే వుంటుంది.

మిగిలిన పార్టీలలో నేతలు పార్టీ ఓటమి తర్వాత కనుమరుగు అవకతప్పదు. బి.జె.పి.లో 2004 ఓటమి తర్వాత వాజ్‌పేయ్, 2009 ఓటమి తర్వాత ఎల్.కె. అద్వానీ వెనకపడిపోయారు.

2019లో ఓడిపోతే అమిత్‌షా, నరేంద్రమోడీల పరిస్థితీ అంతే. కాని రాహుల్‌గాంధీకి కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం ఓటములకు అతీతమైనది.

2004లో రాహుల్‌గాంధీ రాజకీయాలలో ప్రవేశించినతర్వాత వారి వంశానికి కంచుకోటయిన అమేధీ నుండి గెలిచాడు.ఆ తర్వాత 2009, 2014లో కూడా తన సీటును నిలబెట్టుకున్నాడు. కాని ఇతరత్రా రాహుల్‌గాంధీ సాధించిన విజయాలు ఏమీలేవు.

ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు 2007లో రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ వెళ్ళింది. రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేశాడు.

ఆయన ఒక ప్రభంజనం సృష్టిస్తున్నాడని కాంగ్రెస్ ప్రచారం చేసింది. కాని ఆ ఎన్నికల్లో బి.ఎస్.పి. నేత మాయావతి అఖండ విజయం సాధించింది.

2012లో తిరిగి యు.పిలో పార్టీని ఆయనే నడిపించాడు. ఈసారి సమాజ్‌వాది పార్టీ విజయం సాధించింది. పట్టువదలని విక్రమార్కుడిలా 2017లోనూ యు.పి.లో ప్రచార సారథ్యం రాహుల్‌గాంధీ తీసుకున్నాడు. ఫలితం భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మెజారిటీ వచ్చింది. ఏ ఒక్క రాష్ట్రాన్ని రాహుల్‌గాంధీ తన ప్రచారంతో గెలిపించలేకపోయాడు.

పలురాష్ట్రాలలో కాంగ్రెస్ మూడు,నాలుగవ స్థానానికి పడిపోయింది. రాహుల్‌గాంధీ ఆశలు గుజరాత్, ఆ తర్వాత జరిగే కర్ణాటక ఎన్నికలమీదున్నాయి. ఆ రెండింటినీ గెలుచుకుంటే రాహుల్ స్టార్ తిరిగినట్టే.

→ పార్టీ పీఠంపై రాహుల్‌గాంధీ
→ గుజరాత్ గెలుపు ఆశతో పార్టీ పగ్గాలు
→ రాజకీయంగా తగిన సమయం ఇదే
→ రాహుల్ భవిష్యత్తు భద్రం... పార్టీదే ప్రశ్నార్థకం

ఒకవేళ ఆ రెండు రాష్ట్రాలలో ఓడిపోయినా కాంగ్రెస్ పరిస్థితి అధ్వాన్నమవుతుందేమో కాని రాహుల్‌గాంధీ స్థానానికి ఎటువంటి ఢోకా వుండదు.

2007 ఎన్నికల ప్రచారానికి యు.పి. వెళ్ళే ముందు రాహుల్‌గాంధీకి పార్టీలో ఎటువంటి పదవి లేదు. కాని ఆ ఎన్నికల్లో పార్టీ ఓడిపోగానే రాహుల్‌గాంధీని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

2012లో యు.పిలో రెండోసారి ఓడిపోయింది కాంగ్రెస్.కాంగ్రెస్ పార్టీ పెద్దలంతా ఫలితాలను సమీక్షించి రాహుల్‌గాంధీని పార్టీ ఉపాధ్యక్షుడిని చేశారు. 2014లో పార్టీ ఓడిపోయింది. ఆ తరువాత పార్టీకి గెలుపులే లేవు. కాని ఇప్పుడు రాహుల్‌కి ఏకంగా పార్టీ అధ్యక్ష పదవి దక్కింది.

పార్టీకి ఒడుదుడుకులు ఎదురవుతాయి. పార్టీ పుట్టి మునగవచ్చు. కాని పార్టీని నడిపిన రాహుల్‌గాంధీ మాత్రం క్షేమం. ఓటమికి బాధ్యుడు రాహుల్ కాదు. కాని ఎక్కడయినా ఒక జిల్లాలో లేదా ఒక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఆ విజయంతాలూకు దండ రాహుల్ మెడలో వేయాలంటుంది పార్టీ.

బాధ్యత లేని పెత్తనం రాహుల్‌గాంధీకి ఇచ్చినందుకే ఆయన రెచ్చిపోతున్నాడన్నది పరిశీలకుల భావన.తన పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం తెచ్చిన ఒక ఆర్డినెన్స్ ప్రగతిని బహిరంగంగా మీడియా ముందు చింపివేయటం అనే దానిని కాంగ్రెస్ పార్టీ ఎలా సమర్థించుకుంటుందో అర్థంకాదు.

రాహుల్ ఆగ్రహించటంతో ఆ ఆర్డినెన్స్‌ని వెనక్కి తీసుకున్నాడు ప్రధాని మన్మోహన్‌సింగ్. తద్వారా ప్రధానికన్నా రాహుల్‌గాంధీనే గొప్పవాడని కాంగ్రెస్ అనుకోవచ్చు. కాని ఆ అవమానం దేశ ప్రజలందరిది. మన్మోహన్‌సింగ్ ఈ దేశానికి నాడు ప్రధాని. ఇటువంటి బాధ్యతారహిత నాయక ప్రవర్తన, యు.పి.ఎ.లో పెరిగిన అవినీతికలిసి నాడు కాంగ్రెస్‌ని ముంచాయి.

ఘోరపరాజయంలో మునిగిన పార్టీని బయటకు తెచ్చే బాధ్యత రాహుల్‌గాంధీ భుజాలమీద పడ్డున్నది. రాహుల్‌గాంధీ నాయకత్వం ప్రస్తుతానికి దేశానికి అవసరంలేదేమో. కాని కాంగ్రెస్‌పార్టీకి అవసరం ఉంది.

నెహ్రూ కుటుంబ వారసుల్ని పార్టీకి కేంద్రబిందువుగా వుంచి ఆ చుట్టూ చేరిన నేతలు నడుపుతున్న పార్టీ అది. వ్యవస్థాపరంగా అంతకన్నా కొత్త నిర్మాణం కాంగ్రెస్ నుండి ఆశించలేం. కాని రాహుల్‌గాంధీ మాత్రం తన సొంత జట్టును తయారుచేసుకుంటున్నాడన్న వార్తలు వినిపిస్తున్నాయి.

పలు సందర్భాల్లో పార్టీకి ప్రచార సారథ్యం వహించిన సోదరి ప్రియాంక వాద్రాకి ప్రధాన కార్యదర్శి పదవి ఇస్తారన్నది ఒక ఊహాగానం. వయసుమళ్ళిన నేతలను పక్కన పెట్టియువనేతలను తన జట్టులో నియమించుకోవాలన్నది రాహుల్ కోరిక. ఆ కోరికను పార్టీ పెద్దలు అనుమతించి, పూర్తిగా తన ఇష్టంవచ్చిన రీతిలో పార్టీని నడిపేందుకు అవసరమయిన స్వేచ్ఛను కాంగ్రెస్ పెద్దలు ఇస్తారా! అన్నది ప్రశ్న.

రాజకీయ వారసత్వం రాహుల్‌గాంధీకి పార్టీ అధ్యక్ష పదవిని సులభంగానే అందించింది. కాని జాతీయస్థాయి నాయకుడు అనిపించుకునేందుకు స్వయంకృషి అవసరం. తనకంటూ వున్న స్పష్టమయిన లక్ష్యాన్ని ప్రజలముందు ఆవిష్కరించి దానితో ప్రజలను మెప్పించి, ఒప్పించగలగాలి.

2014లో నరేంద్రమోడీ విజయానికి మూలం ఆయన నేరుగా ఓటర్లతో మాట్లాడి ఒప్పించిన తీరు. ఆ స్థాయికి రాహుల్‌గాంధీ ఎదిగితే తప్పించి మోడీ లాంటి మాటకారిని ఢీకొనలేడు.

మాది పాలిత కుటుంబం. మేము ఈ దేశాన్ని పాలించటానికే పుట్టాము అనే భావం కాంగ్రెస్ నేతల్లో వుంటుంది. తాత్కాలికంగా తిరస్కరించినా తిరిగి ఓటర్లు తమకే పట్టంకడతారని భావిస్తారు.

అధికారంలోకి వచ్చిన ప్రత్యర్థిచేసే తప్పులు తిరిగి ఓటర్లను తమవైపు తిప్పుతాయన్న భావన నుండి బయటపడి, తన నాయకత్వంలో దేశానికి మేలు జరుగుతుందన్న నమ్మకం కల్పించకపోతే అమిత్‌షా-మోడీ ద్వయాన్ని ఎదుర్కొనటం చాలా కష్టం.

బిజెపి రాజకీయం, పాలనకన్నా మెరుగైన పాలన, విధానాలు కాంగ్రెస్ రూపొందించుకుంటేనే విజయం సాధ్యమవుతుంది. లేకుంటే 2014లో రాహుల్‌గాంధీ ప్రధాని అనే నినాదం 2019కి ఇంకా అపై వాయిదా వేసుకుంటూ వెళ్ళాల్సివస్తుంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

హోమియోటుడే

బంపర్ ఆఫర్...త్వరపడండి




- 'హోమియోటుడే' మాసపత్రిక 6 సం॥లు పూర్తిచేసుకొని 7వ ఏట అడుగు పెట్టిన సందర్భంగా ఒక బంపర్ ఆఫర్ అందిస్తున్నాం.
- రూ.1000/- చందాకట్టినవారికి- రూ.300/- విలువైన పాత సంచికలు,
- రూ. 500/- చందా కట్టినవారికి- రూ. 150/- విలువైన పాత సంచికలు వెంటనే ఉచితంగా పంపిస్తాము.ఈ ఆఫర్‌ని సద్వినియోగంచేసుకోండి
- రూ. 1000/- చందా కట్టినవారికి 50 నెలలపాటు, రూ. 500/- చందా కట్టినవారికి 25 నెలలపాటు ప్రతినెలా ఒక కాపీ పంపుతాము.

ఈ ఆఫర్ స్టాక్ ఉన్నంతవరకు మాత్రమే

2011 సం॥ నుండి వెలువడిన పాత సంచికలు లభిస్తాయి

హోమియోటుడే,
డోర్ నెం. 8-3-281,
సెకండ్ ఫ్లోర్,
హైదరాబాద్ రెస్టారెంట్
పక్కన,
యూసుఫ్‌గూడ బస్తీ,
హైదరాబాద్-500045

ఆంధ్రా బ్యాంక్
కరెంట్ అకౌంట్
RDS Publications :
1712 111 00 000 566
IFSC Code :
ANDB 0001712

ఇతర వివరాలకై ఫోన్ చేయండి
98480 28655, 9030 272 338

E.mail: homoeotodaymonthly@gmail.com



ఆర్.డి.ఎస్.ప్రకాష్
ఎడిటర్ & పబ్లిషర్
98480 28655

ఖజానా

సోమవర్ఝుల నాగేంద్రప్రసాదు

"ఏంటి సందీప్ నువ్వు చూసిన ఆఅమ్మాయి అంత అందంగా ఉంటుందా!" ఫ్రెండ్ రాజా పెళ్ళికి సందీప్‌తో పాటుగా వచ్చిన అతని మిగతా మిత్రబృందం ఆశ్చర్యంగా అడిగారు.

"నిజమే నామాట నమ్మండి ప్లీజ్" అన్నాడు.

"సరే గురూ నువ్వు చెప్పింది మేం నమ్ముతున్నాం. మన రాజాగాడిపెళ్ళి అయ్యేలోపు ఆ ముద్దుగుమ్మని కలసి నీమనసులో మాటచెప్పెయ్. నీకుమాత్రం ఏం తక్కువని" సలహా ఇస్తూ అన్నారు స్నేహితులు.

"ఏమో నాకు అంత అదృష్టం ఉందంటారా! ఆ అమ్మాయేకనక నన్ను కరుణిస్తే మీ అందరికీ గ్రాండ్ పార్టీ ఇస్తాను" భావోద్వేగంతో అన్నాడు సందీప్.

"ప్రయత్నించు గురూ, సిన్సియర్‌గా ప్రయత్నిస్తే దొరకనిదికూడా ఏదీ ఉండదు. ప్రేమకు ముఖ్యంగా ఉండాల్సింది సిన్సియారిటీనే కదా, ఆల్ ది బెస్ట్..." అని అన్న ఫ్రెండ్స్ అందరూ పేకాట ఆడుకోవడానికి కూర్చోవడంతో ఏం చెయ్యాలో తెలియని సందీప్ ఒంటరిగా మేడమీదకు వెళ్ళాడు.

అందమైన వెన్నెల రేయి, చల్లని గాలితోడైంది, మనసుకి ఎంతో హాయిగా ఉంది... సందీప్‌కి ఆ అమ్మాయి ముఖమే మాటిమాటికీ గుర్తుకువస్తోంది. ఆహా ఏమి అందం. ఎవరో శిల్పి మలచిన పసిడిబొమ్మలా ఎంత బావుంది.

ఆ పండువెన్నెల్లో ఇంకా ఆమెఅందాలనే తల్చుకుంటూ ఆమె గురించే ఆలోచిస్తున్న సందీప్‌ను "ఏవండీ! సందీప్ అంటే మీరేనా. మిమ్మల్ని బావగారు రమ్మంటున్నారు" అంటూ అతని వెనుకనే నుంచున్న ఆ మెరుపుతీగ తన అందమైన కోకిల స్వరంతో అంది. ఆమె స్వరం విన్న సందీప్ సర్వం మరిచి ఆమె వంకే కన్నార్పకుండా చూశాడు.

ఇది కలయా లేక వైష్ణవమాయా. తల్చుకోగానే ఎదురుగుండా దేవతలాప్రత్యక్షమైంది.

"ఏవండీ మిమ్మల్నే, సందీప్ మీరేనా" మరోసారి రెట్టించి అడిగింది ఆ అమ్మాయి.

"ఎస్... నేనే... మీరు మీరు..." ఏం మాట్లాడాలో తెలియక కన్నార్పకుండా విస్మయంగా అన్నాడు సందీప్. "నేను మీ ఫ్రెండ్ రాజాగారికి కాబోయే మరదల్ని" నవ్వుతూ చెప్పింది. ఆహా! ఆమె నవ్వితే ఎంతో హాయిగా పన్నీరు జల్లినట్లుగా ఉంది.

"ఏవండీ మా ఫ్రెండ్ రాజా చాలా అదృష్టవంతుడు. చక్కగా మీలాంటి ఓ అందమైన మరదలు దొరికింది" ఆమెవంక కొంటెగా చూస్తూ నవ్వుతూ అన్నాడు సందీప్.

"చూడండి సందీప్‌గారు. మీరు నన్ను అనవసరంగా మునగచెట్టు ఎక్కిస్తున్నారు. ఈ లోకంలో నాకన్నా అందగత్తెలు చాలామందే ఉన్నారు తెలుసా" ఆమె తిరిగి నవ్వుతూ అంది.

"ఏమోనండీ! నేను చూసిన అందగత్తె మాత్రం మీరే. ఇంతకీ మీ పేరు తెలుసుకోవచ్చా" అడిగాడు సందీప్. "ప్రవల్లిక. అవును నా పేరుతో మీకేం పని" అడిగింది. 'ఆహా! ప్రవల్లిక ఎంత అందమైన పేరు. ఆమె రూపానికి తగ్గట్టుగానే ఆమె పేరు కూడా చాలా అందంగా ఉంది' అని మనసులోనే అనుకున్న సందీప్ ఆమెకేసి చిరునవ్వుతో చూశాడు.

"ప్రవల్లికగారూ మీకోమాట చెప్పనా" అడిగాడు.

"ఊ... ఏంటో చెప్పండి" అంది ప్రవల్లిక.

"అబ్బే ఏంలేదు, ఇంత అందంగా ఉన్న మిమ్మల్ని ఎవరు పెళ్ళిచేసుకుంటారోగానీ చాలా అదృష్టవంతుడు. అతనికి ప్రతిరాత్రి శివరాత్రే. మిమ్మల్ని మీ అందాన్నిచూస్తూ జాగరణచెయ్యాలి. అవును.ఇప్పుడు మీ అక్కగారిపెళ్ళిఅయిపోతేతర్వాత మీ పెళ్ళేకదా"

"సారీ అండీపెళ్ళిగురించి ప్రస్తుతానికి ఏమీ ఆలోచించలేదు. ముందు జాబ్, ఆపైనే ఏమైనాను. అవును నన్ను అడిగారు సరే మరి మీ పెళ్ళెప్పుడు" సడన్‌గా అడిగింది ప్రవల్లిక.

"ఏమోనండి, అయినా నాకు మీలాంటి అందమైన అమ్మాయి దొరకాలి కదా" అని అతను అనడంతో మనసులోనే ఆనందపడ్డ ప్రవల్లిక సిగ్గుగా అతనికేసి చూస్తూ ముందుకు నడిచింది.

"ఏంటి సందీప్ ఎక్కడికి వెళ్ళిపోయావు. నీ కోసం మేమంత వెదికామో తెలుసా" అడిగారు అతని ఫ్రెండ్స్. "ఏం లేదురా మన రాజా గాడు రమ్మంటేవెళ్ళాను" చెప్పాడు సందీప్. ఐతేవాడు ఎవర్ని పంపాడు, అలా వచ్చినవాళ్ళకు నువ్వే సందీప్ అని ఎలా తెలుసు, నవ్వుతూ అడిగాడు గోవింద్.

"గోవింద్ నువ్వింక నీ ఓవర్‌యాక్షన్ ఆపు. నువ్వే కదా ఆ అమ్మాయిని మేడమీదకు పంపావు" అన్నాడు సందీప్. "ఓహో అయితే నువ్వన్న ఆ మెరుపు ఆ అమ్మాయేకదా. నువ్వు అదృష్టవంతుడివిరా. ఏంటి మాటామాటా కలిపావా, ఏమందా ముద్దుగుమ్మ" అతన్ని ఆటపట్టిస్తూ అన్నాడు గోవింద్.

"అవునురా ఆ అమ్మాయే, పేరు ప్రవల్లిక, ఎమ్‌బియే చేసింది" సిగ్గుగా చెప్పాడు సందీప్.

"సో... వెతకబోయిన తీగ కాలికి తగిలిందన్నట్లు ఆ అమ్మాయే నిన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఇంకేం మెల్లిగా ప్రొసీడ్ అయిపో. రాజాగాడి పెళ్ళి అయ్యేలోగా ఆ అమ్మాయి అభిప్రాయం కనుక్కో" అన్నాడు.

"నా మనసులోని కోరికకూడా అదే. ఆమెఒళ్ళంతా వంపుసొంపుల ఖజానా. ఎవరికి దక్కుతుందో అదృష్టవంతుడు. అతని శృంగారజీవితానికేం ఢోకాలేదు" అన్నాడు సందీప్.


"ఏమో ఆ అదృష్టవంతుడివి నువ్వే ఎందుకు కాకూడదు. పెళ్ళిళ్ళు స్వర్గంలో ఏనాడో జరిగిపోతాయంటారు" అని గోవింద్ ఇంకాఏదో అనబోతుండగా-

ఎదురుగుండా వచ్చిన ప్రవల్లికను చూసి "ఏంటి ప్రవల్లికగారూ మళ్ళా రాజా మా సందీప్‌ని తీసుకుని రమ్మన్నాడా" నవ్వుతూ సందీప్ వంక చూస్తూ అన్నాడు గోవింద్.


"అబ్బే అదికాదండీ, భోజనాలు రెడీ అయ్యాయి. మిమ్మల్ని భోజనాలకు పిలుద్దామని వచ్చాను" అని చెప్పిన ఆ అమ్మాయి కళ్ళతోనే సందీప్‌ని పలకరించి మెరుపుతీగలా మాయమయ్యింది. "నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. అచ్చు దేవకన్యలా ఉంది" గోవింద్‌ఆమెవెళ్ళిన వైపే చూస్తూ అన్నాడు.

ఆమెలోని పొంగిన అందాలు చూసి ఇంక ఆగలేని అతడు ఆమెను మెల్లగా పొదివిపట్టుకుని పాన్పుమీదకు చేర్చాడు. ఆమెలోని కన్నెవయసు అందాలు అతని స్పర్శకు పులకించిపోయాయి. అంతే ఆమెలో హార్ట్ బీట్ పెరిగి ఒళ్ళంతా వెచ్చగా అనిపించింది. ఆమె అతని చేతిమీద ముద్దుపెట్టింది. ఇంతలో...

"మరి నేను చెబితే మీరు నమ్మలేదు, ఇప్పుడు మీరే చూశారు కదా! నిజంగా ఆమె అప్సరసలాగే ఉంటుంది అంటే నన్ను వేళాకోళం చేశారు కదా ఇప్పుడేమంటారు" అడిగాడు సందీప్.



"నిజం చెప్పాలంటే ఆ అమ్మాయి నువ్వు చెప్పిన దానికంటే ఇంకా అందంగా ఉంది. పైగా ఆ అమ్మాయి మన రాజాగాడి మరదలు, ఇహ లాభంలేదు, మన రాజాగాడిని కాకాపట్టి ఎలాగైనా ఆ అమ్మాయితో నా పెళ్ళి జరిగేలా చూడమంటాను" అన్నాడు ఇంకో ఫ్రెండ్ బ్రహ్మాజీ.



"ఒరేయ్ నీ ముఖం ఎప్పుడైనా అద్దంలో చూసుకున్నావా? బాబూమోహన్‌కి అన్నలా, జబర్దస్త్ అప్పారావుకి తమ్ముడిలా ఉంటావు. కాకిముక్కుకి దొండ పండులా ఉంటుంది మీ కాంబినేషన్, అందుచేత పగటికలలు కనకు" అని గోవింద్ అనడంతోహాయిగా నవ్వుకున్నవారందరూ భోజనాలకి బయలుదేరారు.

"అవును సందీప్. మన రాజాగాడి ఫ్రెండ్స్ మనం ఇంతమంది ఉండగా వాడు నిన్ను మాత్రమే ఎందుకు రమ్మన్నాడు, ఏంటి సంగతి. మాకు తెలియకుండా ఇక్కడ ఏదైనావ్యవహారంకానీ జరగడంలేదు కదా" అడిగాడు బ్రహ్మాజీ. "సందేహం లేదు ఇక్కడ ఏదో గూడుపుఠాణి జరుగుతోంది" అతనికి వత్తాసు పలుకుతూ అన్నాడు ఇంకో ఫ్రెండు శ్రీధర్.

"అబ్బా ఆపండిరా బాబూ మీ గోల. నేనే మన రాజాకి చెప్పాను ఇక్కడ మేమంతా పేకాట ఆడుకుంటుంటే పాపం మన సందీప్ ఒక్కడే ఏమీ తోచక బోరవుతున్నాడని. అందుకే రాజా మన సందీప్‌ని తన దగ్గరకు పిలిచాడు" చెప్పాడు గోవింద్.

"అయినా మన సందీప్‌కి ఏం తక్కువని మీరలా మాట్లాడుతున్నారు. ఒరేయ్ సందీప్ ఇప్పుడు చెప్పు నిన్ను సీరియస్‌గా అడుగుతున్నాను. నువ్వు నిజంగా ఆ అమ్మాయిని ఇష్టపడుతున్నావా? ఇప్పుడే చెప్పువెళ్ళి మన రాజాగాడితో మాట్లాడతాను.మీ ఇద్దరిదీ ఈడు జోడూ కూడా బావుంటుంది" అన్నాడు గోవింద్.

"ఒరేయ్ గోవింద్ నీకు పుణ్యముంటుంది ఊరుకోరా బాబూ. మన గోల వింటే అందరూ నవ్వుతారు" అని గోవింద్‌కి సర్దిచెబుతున్న సందీప్, ఎదురుగా మరలా ప్రవల్లిక రావడంతో వెంటనే సైలెంటు అయిపోయాడు.

"ఏంటండీ భోజనాలు చెయ్యకుండా ఏం చేస్తున్నారు. అవతల ముహూర్తానికి టైమవుతోంది వాళ్ళని తొందరగా తినమని బావగారు చెప్పమన్నారు" అని నవ్వుతూ అన్న ప్రవల్లిక మెల్లగా-

సందీప్ వంక చూస్తూ విల్లులాంటి తన అందమైన పైపెదవిని క్రిందిపెదవిని నాలుకతో తడుపుతూ అతనికేసి కొంటెగా చూస్తూ అదోలా నవ్వడం చూసిన సందీప్ మనసులోనే ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

"ఒరేయ్ సందీప్ ఇది ఆ అమ్మాయి నీకిచ్చిన గోల్డెన్‌అవకాశం, కోరివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకు. వెళ్ళు ఆ అమ్మాయితో సమయం చూసి నీ మనసులోమాట చెప్పెయ్. ఆ అమ్మాయి వాలకం చూస్తూఉంటే నువ్వంటేఇష్టంలాఉంది" అన్న గోవింద్ అందరితోపాటు భోజనానికి కూర్చున్నాడు.

పైనున్న తథాస్తు దేవతలు సందీప్ మనసులోని కోరికను తెలుసుకుని 'తథాస్తు' అని దీవించడంతో అక్కపెళ్ళి జరిగిన మరుసటి సంవత్సరం సందీప్,ప్రవల్లికల వివాహంకూడా ఆనందంగాజరిగిపోయింది.

"ఏంటి ప్రవల్లికా అక్కడే ఉండిపోయావు" అంటూ తలుపుదగ్గర పాలగ్లాసుతో నుంచున్న ప్రవల్లిక చేతిని చనువుగా పట్టుకుని మంచం దగ్గరకు తీసుకుని వచ్చాడు సందీప్.

'.....' "ఏంటి సిగ్గుగా... అవునులే అందమైన అమ్మాయి సిగ్గుపడితే ఇంకా అందంగా ఉంటుంది" ఆమె చేతిలో పాలగ్లాసు తీసుకుని టీపాయ్ మీద పెడుతూ అన్నాడు సందీప్. అతని మాటలు విన్న ప్రవల్లిక పెదవులు విప్పకుండా మెల్లగా నవ్వింది.

అలా నవ్వుతున్నప్పుడు ఎర్రని ఆమె పెదాలు సందెపొద్దు వర్ణంలా ఎర్రగాఉంటే, ఆమె నవ్వు వెన్నెల కాంతిలా హాయిగా ఉంది. తెల్లని చీరకు ఎర్రంచు బోర్డర్‌తో ఆమె ఎంతోఅందంగా, ముగ్ధ మనోహరంగా ఉంది. ఆమెలోని పొంగిన అందాలు నిత్యవసంతంలా

బావుందండోయ్!

చిన్న పర్సనాలిటీతో, మెరిసే నవ్వులతో, నటనతో ప్రేక్షకులనుకట్టిపడేస్తున్నది అనుపమా పరమేశ్వరన్.

ఇటీవల విడుదలైన 'ఉన్నది ఒక్కటే జిందగీ'సినిమాలో కూడా అనుపమనటన హైలెట్ అన్న టాక్ వచ్చింది.

ఈమధ్య ఓ పెద్ద బ్యానర్‌లో నటించే అవకాశం రాగా, అనుపమా పరమేశ్వరన్ నో చెప్పేసిందట. ఎందుకిలా?అని ఆరాతీస్తే సదరుసినిమాలో ఆమెది మధ్యలో చనిపోయే పాత్ర అట. వరుసగా అటువంటి పాత్రలే చెయ్యకూడదని వదిలేసుకుందట. ఎంతయినా తెలివైన అమ్మాయి!



ఉన్నాయి. ఇంక ఆగలేని సందీప్ ఆమెను మెల్లగా పొదివిపట్టుకుని మెత్తటి పాన్పుమీదకు చేర్చి ఆమె నుదిటిమీద ముద్దుపెట్టాడు.

ఆమెలోని కన్నెవయసు అందాలు అతని స్పర్శకు పులకించిపోయాయి. ఆమెలో హార్ట్ బీట్ పెరిగింది. ఒళ్ళంతా వెచ్చగా అనిపించింది.

ఆమె అతని చేతి మీద ముద్దుపెట్టింది. అతను ఆమె బుగ్గమీద ముద్దుపెట్టాడు. అతన్ని తన గుండెల కేసి గట్టిగా హత్తుకుని, తన్మయత్వంతో తన మీదకు లాక్కుంది ప్రవల్లిక. పున్నమినాటి సముద్రపు కెరటంలా అతను ఆమెను చుట్టేశాడు. అలా ఎగసిపడిన వారి కోరికల అలలు ఆ రాత్రి ఎప్పటికో శాంతించి మెల్లగా చల్లబడ్డాయి.

కాలగర్భంలో ఓ రెండేళ్ళు ఆనందంగా గడిచిపోయాయి. అలా హాయిగా నడుస్తున్న వారి సంసార సాగరంలో అనుకోని 'సునామీ' వచ్చి పడింది.

"ఏవండీ రోజురోజుకీ మన సందీప్, ప్రవల్లికల వ్యవహారం శృతిమించుతోంది. మనం ఉన్నామన్న జ్ఞానం కూడా లేకుండా ఇద్దరూ ప్రతిరోజూ దేనికో ఉత్తపుణ్యానికే గొడవపడుతున్నారు.

వీళ్ళ వ్యవహారం చూస్తుంటే ఇక్కడికి నేరక వచ్చామనిపిస్తోంది" మేడమీద వెన్నెల్లో భర్త పక్కన కూర్చుంటూ అంది సందీప్ తల్లి దుర్గాదేవి.

"నిజమే దుర్గా, నాకూ చాలా ఇబ్బందిగానే ఉంది. ఏమిటో చక్కటి అందమైన పెళ్ళాంతో హాయిగా కాపురం చేసుకోకుండా లేనిపోని ఇగోలతో చక్కటి కాపురాన్ని నాశనం చేసుకుంటున్నాడు.

యవ్వనం ఒక 'ఖజానా'లాంటిది. ఖజానాలోని డబ్బులాగే వయసు కూడా కాలంతో పాటే కరిగిపోతుంది. గడిచిన కాలాన్ని ఎలా వెనక్కు తీసుకుని రాలేమో, కరిగిన యవ్వనం కూడా అంతే.

దురదృష్టం ఏమిటంటే నేడు చాలామంది భార్యాభర్తలు సంపాదన పేరుతో ఓ టైమూ పాడూ లేని ఉద్యోగాలు. వాళ్ళు ఎప్పుడైనా తీరిగ్గా కూర్చుని ఆకాశంలోని నిండు చందమామని చూస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారా? ఇంట్లో ఉన్నంతసేపూ టీవీలు, లేపీలు లేక మొబైల్స్‌తోనే ఉంటూ ఏదో యాంత్రిక జీవితాన్ని గడుపుతున్నారు.

భర్త గుండెలమీద తలపెట్టుకుని హాయిగా, ప్రశాంతంగా నిద్రపోతే ఆ భార్య పొందే ఆనందమే వేరు. తలగడకు బదులు భర్త కైదండను దిండుగా చేసుకుని అతన్ని గట్టిగా వాటేసుకుని పడుకున్న ఆ భార్య ఆనందాన్ని ఏ కవీ వర్ణించలేడు.

ఎందుకంటేఅది మాటలకు అందని ఓ మధుర భావన. అనుభవించాలే గాని అక్షరాల్లో చెప్పడం చాలా కష్టం.

ఇంక భర్త విషయానికొస్తే భార్య ఒడి ఓ పూల పానుపులాంటిది. మరి అటువంటి వలపు పానుపు మీద ఈనాడు ఎంత మంది భర్తలు ఆనందంగా పవళిస్తున్నారు? అసలు భార్య అంటే ఎవరు? శృంగారాన్ని చిలికించే ఓ వలపు కిన్నెర అన్న విషయాన్ని ఈనాటి కుర్రాళ్ళు తెలుసుకోలేకపోతున్నారు" భార్య దుర్గతో బాధగా అన్నాడు సందీప్ తండ్రి రామారావు.

మరైతే మన అబ్బాయి, కోడలి పోట్లాటకు అంతం లేదా. వాళ్ళిద్దరూకలిసి ఆనందంగా ఎప్పుడు కాపురం చేస్తారో ఏమిటో" భర్తతో అంది దుర్గ.

"దుర్గా నువ్వేమీ కంగారుపడకు. ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం అన్నది ఉంటుంది. మనవాడి సమస్యకు మనమే పరిష్కారం చూపించాలి. అందుచేత నువ్వొక పని చెయ్యి. రేపే అమ్మాయితో మాట్లాడు. నేను అబ్బాయితో మాట్లాడతాను.

వాళ్ళు మనల్ని అర్థం చేసుకుంటారన్న నమ్మకం నాకుంది" అంటూ భార్య చెవిలో ఏంచెయ్యాలో నవ్వుతూ చెప్పాడు రామారావు.

"ఆహా ఏం ఐడియా చెప్పారండి. మీరన్నట్లుగా జరిగితే ఇంక వాళ్ళ ఆనందానికి హద్దులు ఉండవు" అంటూ ఆ పండు వెన్నెల్లో అతని బుగ్గల మీద ముద్దుపెడుతూ అంది దుర్గ.

"ఏంటి దుర్గా నీకు సడన్‌గా ఏమైంది. అనుకోని ఈ వరాలు ఏంటి" ఆమెను మెల్లగా దగ్గరగా తీసుకుంటూ అన్నాడు రామారావు.

"ఆహా! ఎందుకో మీకుతెలియదా.ఐనా ప్రతిరోజూ మీరు కోరుకునే వరాలు ఇవేగా. మరికోరిస్తే ఎందుకు అని అడుగుతారేంటి" అతన్ని ఇంకా గట్టిగా వాటేసుకుంటూ నవ్వుతూ అంది దుర్గ.

"నిజమే దుర్గా, మనవాడిని చూసిన దగ్గరనుండి మన మనసులు మనసుల్లో లేవు.

అందుకే మనకా కోరికలు ఉన్నా మనసు సంతోషంగా లేకపోవడంతో ఇద్దరం ఒకే రూములో ఉన్నా దూరంగానే ఉన్నాము. లేకపోతే ఏరోజైనా నా కోరిక తీర్చకుండా నువ్వు ఉన్నావా చెప్పు" ఆమె ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఆమె పెదవుల మీద ముద్దుపెడుతూ అన్నాడు రామారావు.

"అవునండీ మీరు ఏరోజైనా ప్రక్కలోకి రాకపోతే నాకు ఏదోలా ఉంటుంది. మీరు క్యాంపులకు బయటకు వెళ్ళినప్పుడు, ఆ తలపుల్లోనే విహరిస్తూ,రోజులు గడుపుతూ మీ రాకకోసం ఎదురుచూసేదాన్ని.

అలా మీరు తిరిగొచ్చాక నా ఒళ్ళు ఎలా హూనమయ్యేదో తల్చుకుంటుంటే ఇప్పటికీ ఎంతో ఆనందంగా ఉంటుంది. ఇన్నేళ్ళు వచ్చినా మీలో ఆ హుషారు, కోరిక ఏ మాత్రం తగ్గలేదు" అని అన్న దుర్గ "ఆ అన్నట్లు సందీప్‌కి నైటు డ్యూటీకి వెళ్ళే టైమయ్యింది. నేను వాడికి అన్నం పెట్టి వస్తాను" అంటూ అతని బుగ్గలమీద మరోసారి ముద్దుపెట్టిన దుర్గ క్రిందకు దిగడానికి లేచింది.

అయితే అంతకుముందు కొద్దిసేపటి క్రితం ఏం జరిగిందంటే... ఆరోజు భర్త సందీప్‌కి నైటు డ్యూటీ లేదు. వంట ఏం చెయ్యమంటారని అత్తగారిని అడగడానికి మేడమీదకు రాబోతున్న ప్రవల్లిక అత్తగారు



తన పిల్లలకోసం అమ్మచేసే త్యాగాలు డబ్బుకు సంబంధించినవి కావు. ప్రేమ, గౌరవానికి సంబంధించినవి. అందుకే అమ్మతనమే ప్రపంచంలో అన్నింటికన్నా గొప్పది.
-మానుషి చిల్లర్, మిస్ వరల్డ్ 2017

మావగారి మాటల్లో తమ ప్రస్తావనరావడంతో అక్కడే ఆగి వారి మాటలు వింటూ వారిచేష్టలను చూసింది ప్రవల్లిక. ఈ వయసులో కూడా వారు అంత ఆనందంగా ఉండడానికి గల కారణాన్ని తెలుసుకుంది.

అత్తగారు మావగారికి ఎంతో ప్రేమగా ఆప్యాయంగా ఆయన బుగ్గమీద ముద్దుపెట్టడం చూసి సిగ్గుపడింది. నిజమే తను, సందీప్ లేనిపోని ఇగోలతో ఎంతో ఆనందంగా గడపాల్సిన రోజులను ఎంతో నిస్సారంగా గడుపుతున్నారు.

దీనికి కారణం తన ఉద్యోగమే. ఆయనది నైట్ డ్యూటీ అయితే తనది డే డ్యూటీ అవుతుంది. అలాగే ఆయనది డే డ్యూటీ అయితే తనది నైట్ డ్యూటీ అవుతుంది. అందుచేత ఇద్దరూ ఒక్క సండే తప్ప ఏనాడూ ఇంట్లో కలసి ఉండరు. తను డ్యూటీనుండి వచ్చేసరికి అతను డ్యూటీకి రెడీ అవుతాడు.

వారంలో ఒక్కగానొక్క సండేనాడు కూడా ఇద్దరికీ ఏదో వర్క్‌తో ఇద్దరూ బిజీగానే ఉంటాము.

అత్తమామల మాటలు విన్న ప్రవల్లిక ఓ నిర్ణయానికి వచ్చినదానిలా ఎంతో ఆనందంగా క్రిందకు వెళ్ళిపోయింది.

"ఏవండీ ఈరోజు మీరు సెలవు పెట్టకూడదా" భర్తకు రాత్రి టిఫిన్ పెడుతూ అంది ప్రవల్లిక. వంటింట్లో చపాతీలు చేస్తున్న దుర్గ వాళ్ళ మాటలు వింటోంది. "ఏంటి ప్రవల్లికా ఎప్పుడూ లేంది ఇవాళ నన్ను శలవు పెట్టమంటున్నావు ఏంటి సంగతి" అని అడిగాడు సందీప్.

"సెలవు పెట్టండి మీకే తెలుస్తుంది" అతనికి ఇంకో చపాతీ వేస్తూ అంది ప్రవల్లిక.

ఎప్పుడూ లేంది ఇవాళ ప్రవల్లిక సెలవు పెట్టమంది అంటే ఏదో విశేషమే ఉండి ఉంటుంది అని అనుకున్న "సందీప్ సరే అలాగే, అవును ఇంతకీ విషయమేంటో చెప్పలేదు" మరోసారి అడిగాడు సందీప్.

సస్పెన్స్ "రాత్రి మీకు బెడ్‌రూములో చెబుతాను" అని కొంటెగా నవ్వింది ప్రవల్లిక. వంటింట్లో చపాతీలు చేస్తున్న దుర్గ కోడలి మాటలు విని ఎంతో ఆనందపడి అదే విషయాన్ని భర్తతో చెప్పింది.

"ఏంటి విశేషం, ఎందుకు సెలవు పెట్టమన్నావు" అని మంచం మీద ఆమె పక్కనే కూర్చుంటూ అన్నాడు సందీప్.

"ఏం లేదండీ మీకో విషయం చెబుదామని" అతనికి ఇంకా దగ్గరగా జరుగుతూ అంది ప్రవల్లిక.

"ఏంటా విషయం" ఆమెచేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు సందీప్.

"ఏం లేదండి, ఇందాక మేడమీద అత్తగారు వాళ్ళు మన గురించే మాట్లాడుకున్నారు. నేను వాళ్ళ మాటలు వింటున్నానన్న సంగతి వాళ్ళకు తెలియదు" చెప్పడం ఆపింది ప్రవల్లిక.

"ఇంతకీ వారి మాటలకు, ఈరోజు నీ చేష్టలకు ఏంటి సంబంధం" నవ్వుతూ అడిగాడు సందీప్.

"అక్కడికే వస్తున్నాను, మనకు తెలియదు కాని వాళ్ళు మనల్ని ఓ కంట కనిపెడుతూనే ఉన్నారు. అలాగే మనం అప్పుడప్పుడు ఎడ మొహం పెడ మొహంగా ఉండడం చూసి వాళ్ళు చాలా బాధపడుతున్నారు కూడాను.

మీకు ఇంకో విషయం చెప్పనా, వాళ్ళిద్దరూ ఈ విషయం గురించి త్వరలో మనతో మాట్లాడాలని కూడా అనుకుంటున్నారు.

మావయ్యగారు అత్తయ్యగారి చెవిలో ఏదో చెబితే అత్తయ్యగారు నవ్వుతూ మావయ్యగారి బుగ్గమీద ముద్దుపెట్టారు. మావయ్యగారు కూడా అత్తయ్యగారి బుగ్గమీద తిరిగి ముద్దుపెట్టారు. అబ్బా అది చూసిన నాకు భలే సిగ్గేసింది. ఏవండీ వాళ్ళిద్దరూ ఈ వయసులో కూడా ఎంతో ప్రేమగా ఉండడం చూస్తుంటే నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది.

వాళ్ళ మాటలు విన్న నాకు ఒక విషయం బాగా అర్థమైంది. అది ఏంటంటే మనిద్దరం ఉద్యోగం చేస్తున్నాం, ఎవరికెవరు తీసిపోమని లేనిపోని ఇగోలతో మన సంసార జీవితాన్ని ఆనందించకుండా ఎన్నోరాత్రులను వృథా చేసుకుంటున్నామని తెలిసింది.

అందుకే నేనొక నిర్ణయానికి వచ్చాను. రేపే నా ఉద్యోగానికి రాజీనామా చేసేస్తాను. కావల్సొస్తే వర్క్ ఫ్రమ్ హోమ్‌లాగా ఏదైనా ప్రాజెక్టుచూసుకుంటాను.

మనకి 'ఆ' కోరికలు తీరకపోవడం వల్లే చీటికి మాటికి కోపాలు వస్తున్నాయి.

తాపాలుతీరినవారికి కోపం తక్కువగా ఉంటుందని తెలుసుకున్నాను" అంటూ అతని బుగ్గమీద ముద్దుపెడుతూ అంది ప్రవల్లిక.

"నిజమే ప్రవల్లికా, నువ్వు చెప్పింది అక్షరాలా నిజం. నా కోపానికి సగం కారణం నా కోరికలు తీరకపోవడమే. నాకేకాదు లోకంలోని సగం మంది మగాళ్ళకోపానికి ఇదే కారణం కావచ్చును.

రోజూ ఉదయం డ్యూటీ నుండి వచ్చిన నాకు ఎన్నెన్నో కోరికలు ఉంటాయి. కానీ నువ్వు డ్యూటీకి వెళ్ళిపోతావు. అందుకే ప్రతిరోజూ 'ఛ' ఎంతో అందమైన నా భార్య అందాన్ని ఆస్వాదించకుండా అడవి కాచిన వెన్నెల చేసేస్తున్నానని నాలో నేనే ఎన్నో రోజులు కుమిలిపోయాను.

పోనీలే ప్రవల్లికా ఇప్పటికీ మించిపోయింది లేదు. అమ్మానాన్నలు మన సమస్యకొక చక్కని పరిష్కార మార్గం చూపించారు.

నిజమే వయసులో ఉన్న ఆడది ఓ అందమైన ఖజానాలాంటిది. ఆ ఖజానాను దోచుకోవడంలోనే మగవానికి అందం, తృప్తి ఉంటుంది" అంటూ ఆమె వంటి ఖజానాలోని ఏడు వారాల నగలతో సమానమైన ఆమె ఎదమీద చేతులు వేస్తూ అన్నాడు సందీప్.

"ఏవండీ నా వంటి ఖజానాలో ఇంకా ఎన్నెన్నో విలువైనవి ఉన్నాయి. ఇవాళ్టి నుండి అవన్నీ మీ సొంతం. వాటిని ఎలా దోచుకున్నా కాదనను" అతన్ని తన మీదకు లాక్కుంటూ అంది ప్రవల్లిక.

"ప్రవల్లికా, నీ మనసు ఖజానాతో పాటు నీ వంటి ఖజానాని కూడా ఇకపై ఎలా దోచుకుంటానో నువ్వే చూడు" అంటూ ఆమెను అమాంతం ఆక్రమించుకున్న సందీప్ ప్రతిరోజూ ఆమె ఖజానాను కొల్లగొడుతూనే ఉన్నాడు.

ఆప్టే ఆగ్రహం

లైంగిక వేధింపులు గురించి ఇంతకు ముందు ఓసారి నోరువిప్పిన రాధికాఆప్టే మరోమారు ఘాటుగా స్పందించింది.

"ఈ వేధింపులు కేవలం ఒక్క గ్లామర్ ఫీల్డులోనే కాదు. అన్ని రంగాల్లోనూ ఈ తరహా వేధింపులు వున్నాయి.

గృహహింస ప్రపంచవ్యాపితంగా వుంది. చివరకు ఇంట్లో ఉండే వ్యక్తులు కూడా వేధింపులకు గురవుతున్నారు.

వీటిని అరికట్టాల్సిన అవసరం ఎంతయినా ఉంది" అంటున్న రాధికా ఆప్టే తెలుగులో సినిమాలు చెయ్యనే చెయ్యదట.





రాజధాని పేరిట అమరావతిని కాంక్రీట్ జంగిల్‌గా నిర్మించాలని మేము భావించటంలేదు.

-ఈశ్వరన్, సింగపూర్ మంత్రి

అంతా రాజకీయమే

1 దొందూ దొందే

గుజరాత్ ఎన్నికల్లో గెలిచితీరాలన్న పట్టుదలతో పనిచేస్తున్న బి.జె.పి, కాంగ్రెస్‌పార్టీల ప్రచార తీరులో ఉన్న ప్రత్యేకత గమనించారా!

ఆ రెండు పార్టీలు తమ పార్టీలకు సంబంధించిన ,అతిముఖ్యమైన పదాలను అత్యంత చాకచక్యంగా పక్కనపెట్టాయి.

గుజరాత్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలెవరూ సెక్యూలరిజం పేరు ఎత్తటంలేదు. 2002 నాటి మతకల్లోలాలు, నాటి ముస్లిమ్ బాధితుల పోరాటంగురించి పెదవి కదలించటంలేదు.

రాహుల్‌గాంధీ గుజరాత్‌లోని దేవాలయాలన్నింటినీ దర్శిస్తూ 'నాది హిందూత్వమే' అని ప్రస్తుతానికి సెక్యులరిజాన్ని పక్కకు నెట్టాడు.

ఇక బి.జె.పి అయితే గుజరాత్ అభివృద్ధినమూనా అనే మాటను ప్రచారంలో అస్సలు ఎత్తటంలేదు. 2014 ఎన్నికల్లో గుజరాత్ మోడల్ మంత్రంతో గెలిచిన నరేంద్రమోడీ ఆ రాష్ట్రంలో గుజరాత్ మోడల్ విషయం ప్రస్తావించటంలేదు.

ఇలా రెండు పార్టీలు తమ బలమయిన అంశాలను ఎందుకు వదులుకుని అవతలివారి బలహీనతల గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారనేది ఎవరికీ అంతుపట్టని విషయం. ◆

2 మాటల గొప్పలు

'తెలంగాణ రాష్ట్రం అన్నింటా ప్రత్యేకం, దేశానికే మోడల్' ఇది. కె.సి.ఆర్ కుటుంబ ముఖ్యులు సంయుక్తంగా చాలాకాలంగా ఆలపిస్తున్న రాగం. అందులో తాజాగా వినిపించిన రాగం 50 రోజులు ఏకబిగిన అసెంబ్లీ సమావేశాల నిర్వహణ.

అందరూ 'అబ్బో' అనుకున్నారు. అయితే పది రోజుల్లో అసెంబ్లీ ముగించి నిరవధిక వాయిదా వేయించారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాల అంశం సినీరంగ ప్రముఖుల డ్రగ్ కేసు, అంతకు ముందు జరిగిన నయీమ్ ఎన్‌కౌంటర్‌వంటి వాటి సరసన చేరిపోయాయి.

ఆ రోజుల్లో ఆయన చెప్పిన మాటలు గుర్తున్నాయా! దోషులను కఠినంగా శిక్షించితీరతాం. అవన్నీ గతంలో చెప్పిన వెయ్యి నాగళ్ళతో స్టూడియో స్థలాన్ని దున్నేస్తానన్న మాటల్లో కలిసిపోయాయి.

వ్యక్తిగతంగా లబ్ధి లభించే అంశాలమీదతప్పించి రాష్ట్ర ప్రజలందరికీ మేలుచేసేవిమాత్రం మాటల వరకే పరిమితం చెయ్యటం కె.సి.ఆర్. స్టైల్ అనే ప్రతిపక్షాల ఆరోపణలో అబద్ధం లేదేమో! ◆

3 పాపం శరద్

జె.డి.(యు.) అధ్యక్షుడిగా ఉన్న శరద్ యాదవ్ క్రమంగా ఒక్కొక్క మెట్టు కిందికి పడిపోయి చివరికి ఒంటరివాడవుతున్నాడు.

ఒకనాడు పార్టీమీద పూర్తిపట్టున్న శరద్‌యాదవ్ ఏ కారణంచేతనోగాని పార్టీ అధ్యక్ష పదవిని నితీష్ కుమార్‌కి ఇచ్చాడు. అక్కడనుండి ఎత్తుగడలలో నితీష్‌ది పై చేయి అయింది.

నితీష్ తిరిగి బిజెపితో కలిసి తన సి.ఎమ్. పదవిని కాపాడుకున్నాడు. ఆ విషయంలో విభేదించిన శరద్ యాదవ్‌వెంట కాంగ్రెస్, వామపక్షాలు మేమున్నాం అని ముందుకు నడవమన్నాయి.

సరేనని నడిస్తే జె.డి.(యు.) పార్టీ గుర్తు శరద్ యాదవ్‌దే అని కేసు వేయించి, ఆ కేసులో ఎన్నికల కమిషన్ ముందు కాంగ్రెస్ నేత కపిల్ సిబాల్ వాదించాడు. కేసు పోయింది. నితీష్‌కుమార్‌కే పార్టీ, గుర్తు రెండూ దక్కాయి.

ఇక ఇప్పుడు రాజ్యసభ సీటు పోతుంది. మళ్ళీ గెలిచే మార్గం లేదు. ఢిల్లీలో ఎమ్.పి. బంగళా ఖాళీ చేయాల్సివస్తుంది. ఇలా వరసదెబ్బలు తింటున్న శరద్ యాదవ్‌తో మనకు అనవసరం అని ఇప్పుడు కాంగ్రెస్, సి.పి.ఎమ్.లు దూరంగా జరిగాయి. ◆

4 గో పోరాటం

ముల్లును ముల్లుతోనే తియ్యాలన్నది పాత సామెతను ఇప్పుడు గోవును గోవుతోనే ఎదుర్కొనాలిగా మార్చింది మమతాబెనర్జీ. బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీమీద యుద్ధం ప్రకటించిన అమిత్‌షా పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న గోవుల అంశాన్ని రాజకీయంగా మలుచుకున్నది బిజెపి.

గో సంరక్షణ ప్రచారంగా ప్రజలలోకి వెళ్తున్నది. బెంగాల్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో వున్న అధిక ముస్లిమ్ జనాభాద్వారా గోవులను వధించేందుకు అక్రమ రవాణా చేయిస్తున్నారు. దీనిని నిలవరించటం బెంగాల్ ప్రభుత్వానికి కుదరటంలేదు.

గోవుల సంఖ్య తగ్గిపోతున్నది అంటూ బి.జె.పి. చేస్తున్న ప్రచారం వాస్తవమేనని బెంగాలీ హిందువులు అనుకుంటున్నారు.కాబట్టి ఇప్పుడు మమతా బెనర్జీ ఇంటింటికీ ఉచిత గోవుల పంపిణీ పథకాన్ని మొదలుపెడుతున్నది.

రానున్న పంచాయితీ ఎన్నికల్లో ప్రజలనుఆకట్టుకునేందుకు ఈ గోవుల పంపకానికి బీర్భుకుజిల్లాని ఎంపికచేశారన్నది వినికిడి. అలా అధికారికంగా గోవు రాజకీయ అంశమవుతున్నది బెంగాల్లో. ◆

5 కార్తీక కుల భోజనాలు

అన్ని సాంప్రదాయాలు వెర్రితలలు వేస్తున్నట్టే కార్తీక వనభోజనాలు, కుల భోజనాలుగా మారిపోయాయి. దురదృష్టం ఏమిటంటే దీనికి రాజకీయపార్టీలు మద్దతు పలికాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కార్తీకమాసమంతా కుల సమారాధనలే జరిగాయి. ఏ కులంవారిని ఆ కులం నాయకుడు ఒకచోట చేర్చి, దానిని ఒక పార్టీకిఅనుకూలమైన వర్గంగా చిత్రీకరించి, తన పలుకుబడిని ఆ పార్టీలో పెంచుకునే యత్నం చేశాడు.

అందుకోసమయ్యే ఖర్చును ఎ.పి.లోని అధికార, ప్రతిపక్ష పార్టీలు భరించాయి.

ఈ స్పాన్సర్డ్ కుల సమారాధనలు, కుల భోజనాలకు ఏ ఒక్క కులం అతీతం కాదు. అతీతంగా ఏ కులాన్నీ ఉండనివ్వలేదు. ఏదో ఒకరకంగా ఆ కులం వారందరూ తమ పార్టీ ఓటు బ్యాంక్ అనే ప్రచారం చేయించుకోవటమే ఉద్దేశ్యం. టాప్ లీడర్స్ దూరంగా వుండి మధ్యస్థాయి నేతలతో కార్తీక కుల భోజన సమారాధనలు నడిపించారు. ◆

6 ఎవరి రంగులు వారే

ఏ చెడ్డ సాంప్రదాయమయినా కాంగ్రెస్ మొదలుపెడుతుంది. దానిని తిట్టితిట్టి అధికారంలోకి రాగానే వారు కాంగ్రెస్‌ని అనుకరిస్తారు.

ఇందిరమ్మ ఇళ్ళకు కాంగ్రెస్ పార్టీ మూడు రంగులు పూయ్యాల్సిందేనన్నాడు నాటి సి.ఎమ్. వై.ఎస్. ఇప్పుడు తెలంగాణలో కొత్తగా కట్టేవాటికి గులాబి రంగులు పూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పసుపురంగు పులుముతున్నారు.

బెంగాల్‌లో వామపక్షాలు అధికారంలో ఉండగా అధికార భవనాలన్నింటికీ ఎర్రరంగు వేయించారు. ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అధికార భవనాలకు వారి పార్టీ రంగు అయిన ఆకుపచ్చ, తెలుపు రంగులు పూయించింది. ఇప్పుడు బి.జె.పి. యు.పి.లో అధికారంలోకి వచ్చింది.

కొత్తగా కేంద్రం నిధులతో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పథకం అమలుచేస్తున్నారు. దీని కోసం కొత్తగా విద్యుత్ స్తంభాలు పాతాల్సివచ్చింది. అలా కేంద్ర పథకంకింద పాత, కొత్త స్తంభాలన్నింటికీ కాషాయరంగు వేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉత్తర్వులు ఇచ్చాడు.

ఇలా ఎన్ని రకాల రంగులు ఎన్ని రాష్ట్రాలలో కనిపిస్తాయో ఇకముందు.

వారఫలం

నవంబరు 30 నుండి డిశంబరు 6, 2017 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064

మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారంలో మీదైన తరహాలో వ్యవహరించుకోగలరు. ఇతరులతో సర్దుబాటు ధోరణితో సాగలేక కొన్ని వివాదాల్ని ఎదుర్కోవలసిరావచ్చును. ఖర్చులు, శ్రమ ఒకింత ఎక్కువ ఉండగలవు. నూతన పనులను పూర్తిచేసుకుంటారు. విద్యార్థులు, నిరుద్యోగులు టార్గెట్ విధానాల్ని పాటించవలసిరావచ్చును. అవసరంలేని కొన్ని వస్తువుల్ని కొంటారు. శుక్ర, శని, బుధ వారాలు అనువైనవి.

వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా. మీకై మీరుగా కొన్ని రూల్స్‌ను ఏర్పరచుకుని పాటించగల్గుతారు. నిర్దిష్టమైన ఆలోచనలను అమలుచేయగలరు. శారీరకంగా, మానసికంగా అనుకూలతలుంటాయి. ఖర్చులున్నా పరవాలేదను భావాలతో సాగుతారు. కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దుకోగలరు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు కలిసిరాగలదు. ఇతరులకు సహకరించుట, వారిచే కృతజ్ఞతలు పొందుట వంటివి ఉంటాయి. గురు, ఆది, సోమ వారాలు అనువైనవి.

మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. స్థిరచిత్తములు అవసరం. ఊగిసలాటలచే కాలహరణాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. కుటుంబసభ్యుల సహకారాలు తీసుకోండి. ఆత్మీయుల ప్రేమాభిమానాలు పొందగలరు. ఆర్థిక పరిస్థితి మీకనుకూలంగా ఉంటుంది. మాట చెల్లుబాటుతనముకై యోచించక లౌక్యంతో సాగాలి. సంతానపు విద్య, వివాహ యత్నాలు అర్థవంతంగా సాగగలవు. దుర్గారాధనలు ఉపకరించగలవు. శుక్ర, శని, మంగళ వారాలందు ఖర్చులెక్కువ.

కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. బాధ్యతాయుతంగా వృత్తి, ఉద్యోగములందు సాగగలరు. ప్రతికూలభావాలు ఉన్నవారుకూడా మీపట్ల ఇష్టతలు ప్రదర్శించగలరు. ఆర్థికంగా కొన్ని సర్దుబాట్లు అవసరమవ్వగలవు. సంతాన విద్యా, వివాహ యత్నాలు చురుకుగా సాగక చికాకులు ఏర్పరచగలవు. సహాయక గుణం మీకు ఉపకారాలను ఏర్పరచగలదు. చెల్లింపులు సకాలంలో పూర్తిచేసుకోగలుగుతారు. దైవకార్యాలలో పాలుపంచుకోగలరు. ప్రయాణాలలో స్వల్ప జాగ్రత్తలు పాటించుట మేలు. వీరికి గురు, శుక్ర, శని, బుధ వారములు అనువైనవి.

సింహం: మఖ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. వృత్తి, వ్యాపార కార్యరంగాలు చికాకుగా సాగుతాయి. కొన్ని అంశాల కారణంగా దిగులుచెందవచ్చు. ధనార్జనలు పరవాలేనివిగా ఉంటాయి. కుటుంబ సభ్యులకు కాని, మీకు కాని స్వల్ప అనారోగ్యాలు ఉండగలవు. పెట్టుబడుల విషయాలందు నిశ్చితమైన అభిప్రాయాలకు రాగలరు. భ్రాతృవర్గమున కొన్ని వివాదాలను ఎదుర్కోవలసిరావచ్చును. సంతానమునకు కొన్ని అదనపు సౌకర్యాలు ఏర్పరచగలరు. ఆది, సోమ, బుధవారాలు అనువైనవి.

కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. మీ ప్రయత్నాలు అనుకూలంగా పూర్తవుతాయి. మీ నిత్యకృత్యాలను ఉపయోగాలు కలిగించేవిధంగా ప్రయత్నాలను చేపట్టుకోగలరు. తల్లిదండ్రుల బాధ్యతలను స్వీకరించవలసిరావచ్చును. విధి నిర్వహణలందు ప్రశంసలు, ప్రోత్సాహాలు పొందుతారు. ఇతరుల ఆంతరంగిక విషయాలకు దూరంగా ఉండుటచేతనే మీకు మేలు జరగగలదు. నిరుద్యోగులకు మంచి అవకాశాలు వస్తాయి. శుక్ర, శని వారాలందు అన్నిటా మెలకువలు పాటించుకోవాలి.

తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. ఈ వారంలో కొన్ని ఒత్తిళ్ళువంటివి తగ్గి తేలికభావం పొందే సూచనలున్నాయి. ఆరోగ్యం బావుంటుంది. ఖర్చులు కొన్ని అనవసరమైనవి ఉంటాయి, జాగ్రత్తలు పాటించుకోవాలి. వృత్తిధర్మాలకు ఎక్కువ సమయం కేటాయించుటచే కుటుంబంపై శ్రద్ధచూపలేకపోతున్న భావాలు పెరగగలవు. జీవిత భాగస్వామి సహకారాలు మానసిక శాంతిని ఇవ్వగలవు. చెల్లింపులకు ప్రాధాన్యతాక్రమంలో సాగాలి. కొన్ని బకాయిలను వసూలుచేసుకోగల్గుతారు. వీరికి గురు, శుక్ర, శని వారములు అనువైనవి.

వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారంలో అన్నిటా ఆసక్తిగా వ్యవహరించుకోవాలి. సమస్యలున్నా సర్దుబాటు చేసుకోగల్గుతారు. చివరవరకు పట్టుదలలు చూపాలి. ఖర్చులలో సామాన్యతలుంటాయి. ప్రయాణాలందు ఒంటరిపోకడలు పనికిరావు. వస్తు జాగ్రత్తలు అవసరం. సంతానమునకు మేలుచేయగలరు. స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలను కదపకుండుట మేలు. కుటుంబ వ్యవహారాలలో సమిష్టి నిర్ణయాలు ఉండేటట్లు చూసుకోండి. నవగ్రహారాధనలకు ప్రాధాన్యతనీయండి. వీరికి శని, ఆది, సోమ వారములు అనువైనవి.

ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో మిశ్రమ ఫలితాలుంటాయి. అవసరాలకు తగినట్లుగా ఆదాయాలు వుంటాయి. కుటుంబ వ్యక్తులచే సహకారాలు ఉంటాయి. వాగ్వివాదాలలో మౌనం పాటించుకోండి. పెట్టుబడులు, రుణములు ఇచ్చుటకు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోండి. విమర్శలకు దూరంగా ఉంటూ కర్తవ్యాలకు అంకితమవ్వండి. ఆహార, విరామాదులలో కాలాతీతములు ఏర్పడకుండా జాగ్రత్తలు అవసరం. ప్రయాణాలు ఉపకరిస్తాయి. ఆది, సోమ వారములందు ముఖ్యమైన పనులను చేపట్టుకోండి.

మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. ఈ వారంలో కార్యసిద్ధి ఉండగలదు. ముఖ్యం అనుకున్న పనులను చేపట్టి పూర్తిచేసుకోగలుగుతారు. కుటుంబ వ్యక్తులతో సరదాలు పంచుకోగలరు. స్థిరమైన ఆలోచనలతో సాగగలరు. మిత్రులతో వ్యవహారాలందు సంయమన ధోరణిలతో సాగాలి. స్థిరాస్తుల విషయాలలో స్పష్టత లభించగలదు. ఉద్యోగాలందు సంతృప్తిని పొందుటయేకాక ప్రశంసలు పొందగలరు. ఆర్థికంగా మంచి కాలం. మొహమాటాలకు, పనులందు తొందరపాటు ఉండకుండా జాగ్రత్తలు వహించండి. ఈ రాశివారికి గురు, సోమ, బుధ వారములు ఎంతో అనువైనవి.

కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఈ వారం అన్నిటా మీది పైచేయిగా ఉండుటయేకాక మీ మీ బాధ్యతలను సక్రమంగా పూర్తిచేసుకోగలరు. ప్రభుత్వతరహా పనులను పూర్తిచేసుకునేందుకు, ఉద్యోగములు ఏర్పడేందుకు అనుకూల సమయం. అధికారులను మెప్పించగలుగుతారు. నూతన వ్యాపార, వ్యవహారాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు సౌకర్యవంతంగా సాగి ప్రయోజనాలను ఇస్తాయి. ఆచరణ సాధ్యమయ్యే పనులనే చేపట్టుకోండి. ఈ రాశివారికి శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.

మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. కుటుంబసభ్యుల సహకారంతో అనుకూలతలు పెంచుకోగలుగుతారు. వైరిభావాలు వున్నవారికి దూరంగా ఉండండి. ఒత్తిడికి గురికాకుండా ఎప్పటి పనులను అప్పుడు పూర్తిచేసుకోండి. ఆర్థిక అవసరాలను ముందుగా ఊహించుకుని తగు ఏర్పాట్లు చేసుకోండి. ఇతరులను విసిగించక మీ పనులను తగునట్లుగా పూర్తిచేసుకోండి. ప్రయాణాలలో తగు జాగ్రత్తలు పాటించుకోండి. పెట్టుబడులకు దూరంగా ఉండండి. ముఖ్యమైన పనులను చేపట్టుటకు గురు, ఆది, సోమ వారములు అనువైనవి.



టచ్ పవర్

కౌగిలికి అపారమైనశక్తి వుంది. ఎంత శక్తి వుందంటే- కేరళకు చెందిన మాతా అమృతానందమయి చేస్తున్న సేవలగురించి ఒక్కసారి చూడండి. ఆవిడ దగ్గరకు ఎందరెందరో తమ సమస్యలతో వస్తుంటారు.

వారిసమస్యలను తీర్చగలిగేందుకు ఆమె ఏ మంత్రాలనూ ఉపయోగించదు.కేవలం దగ్గరకు తీసుకుంటుంది. అక్కున చేర్చుకునేసరికి బాధలు తొలగకపోయినా మనసు తేలికపడుతుందని ఆమెను ఆశ్రయించేవారంతా చెపుతారు. అదంతా అబద్ధంఅని, కౌగిలికి లేదా మనిషిస్పర్శకు అంత శక్తి వుందంటే నమ్మం అనేవారంతా తాజాగావస్తున్న స్పర్శశక్తి పరిశోధనా ఫలితాలను తప్పనిసరిగా చదవాలి.

అంతేకాదు తమ సొంత జీవితంలోని ఇతర సంఘటనలను గుర్తుకుతెచ్చుకునే యత్నంచెయ్యాలి. అయినవారిని కోల్పోయినప్పుడు వచ్చేదుఃఖం ఆపుకోలేక వెంటనే దగ్గరగావున్నవారు భుజంమీద తలవాల్చి ఏడవటం చాలామంది చేసేపని.

అలా బాధపడుతున్నవారిని మరెవరో దగ్గరకుతీసుకుంటే వారి ఏడుపు వెంటనే పెరిగినట్టు కనిపించినా వాస్తవంలో వారి బాధ ఆ భద్రతాస్పర్శతో తగ్గిపోతుంది. స్పర్శకున్న శక్తి మనం అర్థంచేసుకోకపోయినా బాల్యంనుండి పలుమార్లు అనుభవించినదే.

భయం కలిగినప్పుడు పిల్లలు ఎవరైనా పరిగెట్టుకుంటూ వచ్చి పెద్దలను గట్టిగా కౌగిలించుకోవటం తెలిసిందే. అలా భయపడుతున్న పిల్లలను ఎత్తుకుని, గట్టిగా దగ్గరకు తీసుకుంటే ఆ భయం తగ్గిపోయి తిరిగి నెమ్మదిగా వారు ఆటల్లోకి వెళ్ళిపోతారు.

తల్లి కాకపోయినా పిల్లలను పెంచే అమ్మమ్మ,



బామ్మ, ఇతర పెద్దలు ఎవరు దగ్గరకు తీసుకున్నా ఏడుపు ఆగిపోతుంది, భయం తొలగిపోతుంది. అది స్పర్శకున్న శక్తి. వయసు పెరిగిన తర్వాత యువతీ, యువకులు ఒకరి చేయి ఒకరు పట్టుకుంటారు.

ఆ కరచాలనం అనేది ఒక రకమైన సందేశం అందించే మార్గం. అందుకే వివాహాన్ని 'పాణిగ్రహణం' అన్నారు. అమ్మాయి చెయ్యి పట్టుకుని అబ్బాయి 'సప్తపది' చేస్తాడు.అది 'నీవెంట నీకు తోడుగా నేనుం టాను ఇకనుండి' అనే భద్రతను అందించటం.

స్పర్శే తోడూ నీడా

అటు కన్నవారి చేయి వదులుతూ, ఇటు కొత్త చేయిని తాకే సమయంలో అమ్మాయి ఉద్వేగానికి గురై కళ్ళనీళ్ళు వస్తాయి. అప్పగింతల సమయంలో అమ్మాయిలు ఏడ్చేది అందుకే. నాటివరకు కన్నవారి స్పర్శ, వారిచ్చిన భద్రత ఎటువంటిదో అమ్మాయికి తెలుసు. దానిని వదిలి కొత్తనీడలోకి వెళుతోంది. ఆ భద్రత ఎటువంటిదో తెలియదు. తనను సరిగా నడిపిస్తుందో లేదో తెలియదు. ఆ భయమే ఆమెలో ఆ సమయంలో ఏడుపును తెస్తుంది.

శోభనం గదిలో కూడా తొలిగా ఆమె కోరుకునేది చిరుస్పర్శను.ఆ స్పర్శ,కౌగిలి తన మనసులో భద్రతా భావాన్ని ఇవ్వగలిగితే, తన మనసులోని ఆందోళనలను పోగొట్టగలిగినదిగావుంటే ఆమె భర్తనుఅల్లుకుపోతుంది. ఆ స్పర్శతో ఆమెను మెప్పించగలిగితే తొలిరేయి అనుభవాలు మధురంగా వుంటాయి.

ఈ ఉదాహరణలన్నీ స్పర్శకున్న ప్రాముఖ్యతను వివరిచేందుకు చెప్పినవి. స్పర్శద్వారా సాధించగలిగినవి ఎన్నో వున్నాయి. పిల్లల ఎదుగుదలలో స్పర్శ ప్రభావంవుందని చెపితే నమ్మరేమో కాని అది వాస్తవం. మనుషుల ప్రవర్తనను ప్రభావితంచేస్తుంది స్పర్శ. అనాథలుగా పెరిగిన వారిలో, ఇంటినుండి పారిపోయి వచ్చి బస్టాండ్‌లలో, రైల్వేస్టేషన్లలో జులాయిగా తిరిగేపిల్లలలో హింసాత్మక ధోరణి అధికంగా కనిపిస్తుంటుంది. అలాంటివారి ప్రవర్తనకు మూలం ప్రేమతోకూడిన అమ్మస్పర్శ అందుకోకపోవటమే.

పిల్లలు స్పర్శను ఎంతగా కోరుకుంటారనేది పెద్దలు అంతగా గమనించరు. పసిపిల్లలు అమ్మను అతుక్కుని పడుకునే యత్నంచేస్తారు. ఎంతదగ్గరకు వీలైతే అంతదగ్గరగా తల్లిచర్మాన్ని తాకుతూ పడుకోవాలనుకుంటారు.

కోతిపిల్లలు తల్లిని ఎలా పట్టుకుని వేళ్ళాడతాయో గమనించే వుంటారు. ఇతర జంతువులు నాలుకతో తన సంతానాన్ని స్పర్శిస్తాయి. ఇదంతా స్పర్శద్వారా సందేశాలను అందించే యత్నం.

అది ఒక ఔషధం

ఇతర జంతువులకన్నా మనిషిమరింత ముందుకు పరిణమించివుండవచ్చు. కాని ప్రాథమికంగా వారి లక్షణాలు, కోరికలు ఇతర జంతువులవంటివే. కడుపులో నొప్పి అని పిల్లలు ఏడుస్తున్నప్పుడు తల్లిదండ్రులలో ఎవరో ఒకరు ఆ పొట్టమీద చెయ్యివేసి నిమురుతుంటే ఆ పిల్లలు ఏడుపు ఆపి నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటారు. స్పర్శ ఒక ఔషధంవంటిది. అది పిల్లల ఇబ్బందులను తగ్గిస్తుంది.

అయితే ఇక్కడ ఒక విషయం అర్థంకాకుండా మిగిలిపోయింది. చర్మం స్పర్శాంగంగా అందరిలోనూ ఒక్కటే. మరి ఇతరుల స్పర్శకు స్పందించినట్టుగా తమ సొంతస్పర్శకు ఎందుకు స్పందించరు.

ఎవరికి వారు చక్కిలిగిలిపెట్టుకుని నవ్వలేరు. ఇతరులు ఇలా తాకితే అలా నవ్వు వస్తుంది. శరీర భాగాలను ఎవరికి వారు తాకినప్పుడు కలగని కోరికలు మరెవరో తాకితే ఎందుకు కలుగుతాయి.

చర్మ లక్షణాలను, స్పర్శకున్న గొప్పతనాన్ని అధ్యయనం సరిగా చెయ్యలేదు. ఆ లోపం సవరించేందుకు స్పర్శకున్న విశేష శక్తి ఏమిటో అర్థంచేసుకునేందుకు కొద్దిసంవత్సరాలుగా పరిశోధనల స్థాయిని పెంచారు. చర్మనాడులు, గ్రాహకాలు, నాడీ తంతువుల కొనలు అవి స్పర్శద్వారా అందుకుని మెదడుకు చేరవేసే సమాచారం, విధానం చాలా సంక్లిష్టమైనవి.

సాధారణ స్పర్శను గ్రహించే కేంద్రాలతోపాటుగా, భావోద్వేగమిళిత స్పర్శలను గ్రహించేందుకు చర్మం మీద ప్రత్యేక తంతువులున్నాయని తేలింది. ప్రేమతో తాకినవి,నిమిరినవి, నెమ్మదిగా వదిలించిన ఆ భావోద్వేగ స్పర్శలను గ్రహించేందుకున్న ఆ నాడీ తంతువులు ఒక ప్రత్యేక ఉష్ణోగ్రత దగ్గరే స్పందిస్తాయి. అదే మానవ శరీర ఉష్ణోగ్రత కావటం విశేషం.

మిగిలిన తంతువులు వాతావరణంలోని అన్ని రకాల ఉష్ణోగ్రతల దగ్గరా గ్రాహకశక్తిని కలిగి వుంటాయి. కాని ఈ ప్రత్యేక తంతువులు మానవ శరీర ఉష్ణోగ్రత దగ్గరే స్పందిస్తాయి. అందుకే మానవుల స్పర్శకు అంత ప్రత్యేకత.

స్పర్శతో సందేశాలు

ఎదుటివారు మనసులో ఎటువంటి భావంతో తమను తాకుతున్నారోకూడా ఆ తంతువులు అర్థం చేసుకుంటాయి. అది ప్రేమతో, ఇష్టంతో ఇస్తున్న స్పర్శా లేక కోపం, కసి, పగ, కుట్రతో చేస్తున్నదా అనేది కూడా అర్థంచేసుకుని స్పందించగలిగిన శక్తివంతమైనవి ఆ నాడీతంతువులు.

కొందరు తాకగానే మనసు తేలిపోవటానికి, మరి కొందరి స్పర్శకు ఒళ్ళు గగుర్పాటుకు గురికావటానికి వున్న తేడా తాకినవారి భారాన్ని చర్మంలోని ఆ ప్రత్యేక తంతువులు అర్థంచేసుకోవటమే.

తల్లి తాకిందో, మనసుపడిన ఆమె తాకిందో నిద్రలోకూడా తెలుసుకోగలిగిన శక్తి చర్మానికి వుంది. భావోద్వేగాన్ని పసికట్టే ఆ ప్రత్యేక తంతువులకు సి.టి. తంతువులు అని పేరు పెట్టారు.

ఆ తంతువులు ఎవరిలో అయితే సరిగా పని చేయవో వారిలో స్పర్శలోపం వుంటుంది. అటువంటి వారు తమని ఎవరూ తాకటానికి వీలులేదంటారు. ఎవరైనా తగిలినా చిరాకుపడతారు. అవతలివారు పొరపాటుగా తాకారా లేదా ఇంకేదైనా భావోద్వేగంతో తాకారా అనేది వారిచర్మం అర్థంచేసుకోలేదు. దీని వలన తాకినవారిని అవమానించి, అల్లరిచేస్తారు.

వయసుతో స్పర్శానుభవం తగ్గుతుంది అనుకుంటారు.అది సాధారణ స్పర్శల విషయంలోనేమో కాని భావోద్వేగస్పర్శలలో కాదంటారు పరిశోధకులు. అందుకే 'పెద్దలను తాకండి.వారుకోరిన కౌగిలింతలు ఇవ్వండి' అని పిల్లలకు చెపుతున్నారు. అటువంటి స్పర్శలు వారి వార్ధక్య సమస్యలను తగ్గిస్తాయి.

ఇప్పుడు స్పర్శను చికిత్సలో భాగంగా చేస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్యాలకు,ఇబ్బందులకు స్పర్శబాగా పనిచేస్తుంది. అంతటి శక్తివంతమైన స్పర్శను అర్థం చేసుకునిఆనందించమన్నది పరిశోధకులసందేశం.

ఎమ్.సాత్విక్

నేనెవరో తెలుసా!

24.11.2017 సంచికలో ప్రచురించబడిన
'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. బేగం అఖ్తర్, 2. అఖ్తరీబాయి ఫైసలాబాది
₹ 500/- బహుమతి పొందిన విజేత :
టి.వి.యస్.శర్మ, ఇంటి నెం. 7-2-983, శ్రీనివాసనగర్,
బాలాజీ నగర్, నెల్లూరు-524 002

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 9 డిశంబరు 2017 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతి ద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

హైస్కూల్ స్థాయిలోనే అన్ని విద్యలు నేర్పే రోజులు ఉండేవి అంటే ఈ కాలం పిల్లలు నమ్మలేరేమో! ఆటలు ఆడేవారు ఆటలు ఆడుకునేవారు. నాటకాలు వేయాలనుకుంటే వార్షికోత్సవంలో వేయించేవారు. టీచర్స్ దగ్గరుండి రిహార్సల్స్ చేయించేవారు. నాటికను, నటించే వారిని కూడా టీచర్స్ ఎంపికచేసేవారు.

ఎవరిలోనైనా పద్యం రాసే లక్షణం వున్నా, రచన చేస్తామన్నా టీచర్స్ వారికి తగిన ప్రోత్సాహం ఇచ్చేవారు. ఇది బహుశా ఒక మూడు దశాబ్దాల నుండి మన పాఠశాలల్లో కనిపించటంలేదు.

హైస్కూల్ విద్య ప్రభుత్వరంగంలో వున్నంత కాలం, హెడ్మాస్టర్ అంటే భయం, పాఠాలు చెప్పే వారంటే గౌరవం వున్న కాలంలో నేర్చుకున్నవారికి నేర్చుకున్నంతగా సాగింది విద్య. ట్యూషన్లు చెప్పటం టీచర్స్ చిన్నతనంగా భావించేవారు.

మంచి విద్యార్థిని దగ్గరకు తీసి అదనంగా బోధించి పైకి తెచ్చేవారు. ఆ రోజులలో హైస్కూల్ స్థాయి టీచర్స్‌లోనే పేరెన్నికగన్న రచయితలు, కథకులు, కవులు వుండేవారు. అటువంటి టీచర్స్‌లో ఒకరిగా రాజమండ్రిలో గుర్తింపు పొందినవారు హాస్యబ్రహ్మ భమిడిపాటి కామేశ్వరరావు.

ఆ రోజుల్లో ఆయన ముందు నిలబడి నాటకం వెయ్యాలంటేనే భయపడేవారు పిల్లలు. అటువంటిది ఒక హైస్కూల్ స్థాయి విద్యార్థి స్వయంగా నాటిక రాసుకుని వచ్చి, దాని రిహార్సల్స్‌కోసం భమిడిపాటిగారి ముందు నిలబడే సాహసం చేశాడు.

ఆ నాటికలో తీసుకున్న అంశం భమిడిపాటి గారికి నచ్చలేదు. ఆ రోజుల్లో క్లాస్‌కి లీడర్ లేదా మానిటర్ అనేవాడిని ఎన్నుకునేవారు.

ఆ అంశం నాటికలో ఇమిడ్చి విద్యార్థులకు పెన్సిళ్ళు, బలపాలు ఇచ్చి చదువు అంతగా వంట పట్టనివాడు, చదువు బాగా వచ్చినవాడిమీద నెగ్గినట్టు రచించారు. ఆరంభంలో అభ్యంతరం చెప్పినా బహుశా రాబోయే రోజుల్లో రాజకీయాన్ని వీడు మనకు ముందే చూపిస్తున్నాడు సరే కానివ్వు అంటూ ఆ నాటక ప్రదర్శనకు ఓ.కే. చెప్పారట.

అలా పిల్లలకోసం తొలిసారిగా ఒక నాటికను విద్యార్థిదశలోనే రాసి, హాస్యబ్రహ్మగారిచేత మెప్పు పొందిన ఆయన ఆ తర్వాతి కాలంలో ఇంకా ఎన్నెన్నో ప్రయోగాలు ముఖ్యంగా పిల్లలకోసం, బాలసాహిత్యం కోసం తన జీవితమంతా కృషిచేశాడు.

రేడియోద్వారా ఆయన నిర్వహించిన బాలల కార్యక్రమాలకు ఎంతో ఆదరణ వుండేది.

చిట్టి చిట్టి పిల్లలు రేడియోస్టేషన్‌లోకి భయం భయంగా అడుగులు పెడితే, అక్కడ తమతోపాటు ఆడుతూ, పాడుతూ తమకంటూ ఒక కొత్త బాల ప్రపంచం సృష్టించి, అందులో విహరించేలా చేసిన ఆయన్ను అలా చూస్తూవుండిపోయేవారు.

అప్పటికి ఇంకా అంకుల్, ఆంటీ సంస్కృతి రానందున ఆయన పిల్లలపాలిట 'అన్నయ్య' అయ్యారు.

అలా ప్రజలచేత రేడియో అన్నయ్యగా జీవితం అంతా పిలిపించుకున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో ఒక సాంప్రదాయ కుటుంబంలో పుట్టాడు. ఇంటిలో అన్నిరకాల కళలకు అవకాశం వుండేది. ఉమ్మడి కుటుంబంలోనివారంతా ఒక్కొక్కరు ఒక్కో కళలో ఆరితేరినవారే.

బాలుడిగా శాస్త్రీయ సంగీతం నేర్పించారు. అవి సాధన చేయించేవారు. పాడించేవారు. అయితే ఎప్పుడూ ఒకే పాట, ఒక తరహా పాటలు ఏమిటనేది ఆ బాలమనసుకు కలిగిన సందేహం.

కొత్త పాట కావాలంటే నువ్వే రాయి అన్నారు అంతా కలిసి. మనసులో వున్న ఉత్సాహం దసరా పండుగ బొమ్మలకొలువు అంతా కలిపి నాటి పెళ్ళి తంతు, పెద్దల పెళ్ళి మాటలు, బేరసారాలు అవన్నీ కలిపి పాట రాసి, పెళ్ళి ఊరేగింపువరకు అన్నీ హుషారుగా పిల్లలచేత ప్రదర్శింపచేయించారు.

అలా దీపావళి, సంక్రాంతి ఇలా ఏ పండుగవచ్చినా, ఆ పండుగనాటి హడావుడికి తగినట్టుగా ఆయనదగ్గర పాటలు రెడీ అయ్యేవి. అలా తనకోసం, ఇతరుల కోసం, స్వాతంత్ర్య పోరాట సందర్భాలకోసం పాటలు రాసిన ఆయన నాటి పోరాటస్ఫూర్తితో చదువుమానేసి తన 17వ ఏట ఉద్యమంలోకి దిగి, బ్రిటీష్ పోలీసుల లాఠీదెబ్బలు తిని, జైలుకు వెళ్ళాడు.

ఆంధ్రలో నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులుకు అంతరంగిక కార్యదర్శిగా, ఆపైన ఆయన నడిపిన 'స్వరాజ్య' పత్రికలో, 'గృహలక్ష్మి', 'ప్రజామిత్ర', 'మాతృభూమి' వంటి రాజకీయ, సామాజిక పత్రికలలో పనిచేశారు.

మద్రాసులో ఆలిండియా రేడియో ప్రారంభించి, అందులో పిల్లలకు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు అనుకున్నప్పుడు వారికి బాగా గుర్తుకు వచ్చింది ఈయన పేరే.

విజయవాడ చేరి అక్కడ బాలసంఘం ఆ రోజుల్లోనే ఏర్పాటుచేసి పిల్లలకు ఆటపాటలు నేర్పటంలో ఎంతో ఉత్సాహంగా జీవితం గడిపారు. విజయవాడలో ఆకాశవాణి ప్రారంభంకాగానే తిరిగి పిల్లల కార్యక్రమ నిర్వహణకు ఆయననే పిలిపించారు.

ఒకవైపు పిల్లల కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆ కార్యక్రమానికి ప్రజాదరణ సంపాదించటమే కాక కేవలం ఆ కార్యక్రమంకోసం, బాలలు పాడుకునేందుకు వీలైన గేయాలు 600, బాలబాలికలు నటించేందుకు వీలయినవి 500 నాటికాలు రచించారు. ఆయన ఆ కార్యక్రమాలకోసం రాసిన బాలల నృత్య నాటికలు అనేకం.

పిల్లలచేత నాటికలు వేయించటం ఒక సరదా. పిల్లలకు స్టేజ్ ఎక్కేందుకు, ప్రదర్శన ఇచ్చేందుకు అవసరమయిన ఒక శిక్షణా సంస్థను ఆయన విజయవాడలో నిర్వహించారు. 'బాలభారతి' పేరుతో బాల విద్యాలయం నిర్వహించినందున ఆ పట్టణంలో బాలరంగస్థలం రూపుదిద్దుకుంది.

ఆయన రాసిన 'పిలిచితే పలుకుతావట' అనే పాట ఎంతో ప్రాచుర్యం పొందగా ఆ తర్వాతికాలంలో దానిని ఒక సినిమాలో కూడా ఉపయోగించుకున్నారు.

ముందుతరంవారైన టంగుటూరి ప్రకాశంనుండి అందరితో కలవటం అనే అంశంలో, పింగళి-కాటూరి నుండి సాహిత్యం విషయంలో తాను పొందిన లబ్ధి, స్ఫూర్తిని ముందుతరాలకు అందించటమే లక్ష్యంగా తన జీవితాన్ని మలచుకున్నారు.

మన పూర్వ వైభవాన్ని పిల్లలకు అందిస్తే వారి జీవితాలు మెరుగవుతాయన్న నమ్మకం ఆయనది. అదే లక్ష్యంతో ఆయన పనిచేశారు.

వేమన పద్యాలకు కథలను రాశారు.

ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ బాల సాహిత్య ప్రచురణల విభాగానికి ఆయన సంపాదకులుగా వుండి 40కి పైగా పుస్తకాలను ప్రచురించారు.

ఒకటి, రెండు తరాల పిల్లలను ప్రతిరోజూ పిల్లల కార్యక్రమ సమయానికి రేడియో ముందుకు తెచ్చి కూర్చోబెట్టగలిగిన వ్యక్తిగా ఆయన్ని గుర్తుపెట్టుకోవాల్సిందే. ఇంతకీ...

1. బాలలను ప్రభావితం చేసిన ఆయన పేరు ఏమిటి? 2. ఆయన నిర్వహించిన నాటి పిల్లల కార్యక్రమాల పేరేమిటి?



ఎక్కడికి పోతావు

ఆత్మబలం

ప.

ఆ. ఎక్కడికి పోతావు చిన్నవాడా
నా చూపుల్లో చిక్కుకున్న పిల్లవాడా.. ॥2॥

చ. ఆ. కళ్ళు కళ్ళు కలిసినాక వెళ్ళలేవు
వెళ్ళినా మూణ్ణాళ్ళు వుండలేవు ॥2॥
మనసు మనసు తెలిసినాక మారలేవు
మారినా మనిషిగా బ్రతుకలేవు ॥ఎక్కడికి॥

చ. ఆ. నన్నిడిచి నీవెళితే నీవెంట నేనుంట
నిన్నిడిచి నే వెళితే నువు బ్రతుకలేవంట ॥2॥
ఇది నీ గొప్ప నా గొప్ప కాదు పిల్లోడా
ప్రేమంటే అంతేరా పిచ్చివాడా...

అ. ఎక్కడికి పోతావు చిన్నదానా
నా చూపుల్లో చిక్కుకున్న పిల్లదానా ॥2॥
పాడు.... ఊ.... పాడు...

ఆ. పాడమంటే పాడేది పాట కాదు
ఆడమంటే ఆడేది ఆట కాదు
ఇవ్వమంటే యిచ్చేది మనసు కాదు
పువ్వయినా నవ్వయినా నీకోసం పూయదు
ఎక్కడికయినా పోవోయి చిన్నవాడా
నీ చూపులను ఓపలేను పిల్లవాడా

అ. ఎక్కడికి పోతాను చిన్నదానా
నీ చూపుల్లో చిక్కుకొంటి పిల్లదానా
డాన్స్... ఊఁ... డాన్స్... ఐసే డాన్స్...

సంగీతం కె.వి.మహదేవన్ గానం ఘంటసాల, సుశీల

అరెరెరెరెరెరెరె



దసరా బుల్లోడు

ప.

అ. అరెరెరెరెరెరెరెరెరెరె
ఎట్టాగో ఉన్నాది ఓలమ్మి,
ఏటేటో ఔతుందె చిన్నమ్మి ఆర్ని ॥2॥

ఆ. అరెరెరెరెరెరెరెరెరెరె
అట్టాగె ఉంటాది ఓరబ్బి -
ఎట్టాగో ఔతాది చిన్నబ్బి ఓర్ని ॥2॥

చ. అ. మొలలోతు నీళ్ళల్లో మొగ్గల్లె నువ్వుంటే
నీ ఒంటి నిగనిగతో నీళ్ళూ మెరుస్తుంటే...॥2॥
పొదచాటున నేను మాటేసి చూస్తుంటే
నువ్వు తానాలు ఆడావు ఓలమ్మీ!
నా ప్రాణాలు తీసావె చిన్నమ్మి


చ.అ. మొగ్గలు ఒక్కొక్క రేకిప్పుకున్నట్టు ॥అరెరెరె॥
నీ చక్కదనాలు నేనొకటొకటె చూసాను ॥2॥
అ. జడచూస్తి ఆ. ....
అ. మెడచూస్తి ఆ. ఆహా
అ. జబ్బల నునుపు చూస్తి... ఆ. హా
అ. కనరాని ఒంపులన్నీ ఓలమ్మి,
కసి కసి కసిగా చూస్తినే చిన్నమ్మి ॥అరెరెరె॥

చ. అ. తడిసి నీ తెల్లకోక తపాతపామన్నది
తడబడి నా గడుసు మనసు దడాదడామన్నది
ఆ. హో ॥2॥
అ. కళ్ళు మూసుకొస్తినని ఘల్లున నువ్వు నవ్వితే
ఆ. అహ్హహ్హ
అ. చురకల్లె తగిలింది ఓలమ్మీ...
ఉడుకెక్కిపోయింది చిన్నమ్మీ... ॥అరెరెరె॥

సంగీతం కె.వి.మహదేవన్ గానం ఘంటసాల, సుశీల

సీరియల్

మనిషిలో మనిషి



Courtesy : MISIMI

పరిశీలించేకొద్దీ కృష్ణశాస్త్రి ముఖంలో ఆందోళన కన్పిస్తోంది. అది గమనించి రాజావారు కలవరపడుతున్నారు.

ఆత్రుతగా ఆయన చెప్పేదానికోసం ఎదురు చూస్తున్నారు. చాలాసేపటికి తలెత్తి చూశాడు మున్నలూరు కృష్ణశాస్త్రి. తను తెలుసుకున్న విషయాన్ని చెప్పాలా వద్దా అని తటపటాయిస్తున్నాడు.

అది గమనించి - "గురుదేవా! మా ముందు ఏదీ దాచ పనిలేదు. నిస్సంశయంగా చెప్పండి. పరిస్థితి ఏమిటి?" అనడిగారు రాజావారు.

సైతుండుతో నుదుటి స్వేదాన్ని తుడుచుకుని సాలోచనగా రాజావారి వంక చూశాడు రాజగురువు శివనారాయణ కృష్ణశాస్త్రి.

"ప్రభూ! యువరాణీ వారిది అతి విచిత్రమైన జాతకం. అవడానికి శతాయుష్కురాలు కాని... ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు. మఖా నక్షత్రం మూడోపాదంలో యువరాణివారు జన్మించారు. సింహరాశి జాతకురాలు.

పేరు బలాన్ననుసరించి ఎవరెలా పిలిచినా నాడు మనం వుంచిన నామం 'మేఘనా సౌందర్యానంద సహనాదేవి' జన్మలగ్నాధిపతి చంద్రుడు.

ఇక ప్రస్తుత గ్రహస్థితిని పరిశీలిస్తే రాజయోగాన్ని దూరంచేసే భగ్నయోగం కన్పిస్తోంది. రాజయోగాన్నిచ్చిన రవి ఏడింట శనిని చూస్తున్నాడు. శని దృష్టి శుక్రుని మీద వుంది. జ్ఞానయోగకారకుడు గురువు పాపగ్రహంబంధం కలిగి ఎనిమిదింట ఉన్నాడు.



జాతకురాలిని మారకం చేసేందుకు రాహువు సిద్ధమవుతున్నాడు. కలహప్రియుడు యుద్ధకారకుడైన కుజుడు మూడింట శత్రుస్థానంలో నీచంలో ఉన్నాడు కాబట్టి ఎలాచూసినా యువరాణివారికి రానున్నది చాలా గడ్డుకాలమని చెప్పవచ్చు!" అంటూ వణుకుతున్న కంఠంతో చెప్పటం ఆపాడు కృష్ణశాస్త్రి.

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు

ఆ మాటలు వింటున్న రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ ముఖమండలంలో విషాదరేఖలు పొడచూపాయి. కళ్ళలో ఆత్రుత తొంగిచూస్తోంది. అల్లారు ముద్దుగా తగు జాగ్రత్తల మధ్య పెంచిన తన కుమార్తె భవిష్యత్తు ఏం కాబోతోంది?

"గురుదేవా! మీ మాటలు మా హృదయంలో ఆందోళన కలిగిస్తున్నాయి. అయినప్పటికీ వివరంగా తెలియజేయగోరుతున్నాము. కాస్త సవివరంగా చెప్పండి" అని అర్థించారాయన.

"చెప్తాను ప్రభూ! ఇంకో నాలుగు మాసాల్లో యువరాణీవారు ఇరవై అయిదో ఏట అడుగిడనున్నారు. అప్పటి గ్రహస్థితి చూస్తే యువరాణీవారు బాహ్య



జరిగిన కథ

3

కార్తికేయ, సంజనా ఇద్దరూ అడవిబాట మీద ఓ జీపులో ప్రయాణిస్తుంటారు.వారికి ఓ అరడజనుమందిబందిపోట్లుతారసపడతారు.

అందులో ఒకడు. జీపులోంచి సంజనాను బయటకు లాగపోయేసరికి ఆడపులిలా విరుచుకుపడి కన్నుమూసి తెరిచేలోగా వారిని మట్టికరిపిస్తుంది. మరెప్పుడైనా పర్లాకిమిడి అడవుల్లో కనబడితే చంపేస్తానని వార్నింగ్ఇస్తాడు కార్తికేయ.(బ్రతుకుజీవుడాఅనిపారిపోతారువాళ్ళు).

రాజా విష్ణుచంద్రగజపతి మహదేవ్ కోరిక మేరకుఆయనకుమార్తె సౌందర్యానంద సహనా దేవి జాతకాన్ని పరిశీలిస్తాడు మున్నలూరి కృష్ణ శాస్త్రి. ఆ తర్వాత జరిగేది చదవండి.

స్థితిని కోల్పోతారు. అంటే ఇంకో మూడు మాసాల్లో ఏదో విపరీతం జరగనుంది. ఫలితంగా ఆమె కోమాలోకి వెళ్ళిపోయే ప్రమాదం కన్పిస్తోంది. ఆ స్థితిలో మరో ఆరుమాసాలు మాత్రమే ఆమె బ్రతికి తనువు చాలిస్తారు. ఇదెలా సంభవమో, ఎవరివల్ల జరగనుందో అంతుబట్టడం లేదు" అన్నాడు కృష్ణశాస్త్రి.

ఆ వివరణ కొద్దిక్షణాలు రాజావారి అంతరంగాన్ని అతలాకుతలం చేసింది. మిన్నువిరిగి మీదపడ్డా చలించని దృఢచిత్తుడయిన విష్ణుచంద్ర గజపతి మహదేవ రాజావారు కూడా కుమార్తె కోసం ఖిన్నుడైనాడు.

"గురుదేవా! ఈ గండం గడిచే మార్గమే లేదా?" ఎట్టకేలకు గొంతు పెగిల్చి దీనంగా అడిగారు రాజావారు.

"ఈ గండం గడిస్తే యువరాణీవారి జాతకానికి తిరుగులేదు ప్రభూ! నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో రాజయోగం అనుభవించగలరు. ఈ గండం తప్పించాలంటే మనం రెండు పనులు చేయాలి. ఒకటి ఆ శివదేవుని కరుణ కోసం మహామృత్యుంజయ యాగం జరిపించటం.

రెండోది ఇరవై నాలుగు సంవత్సరాలు నిండక ముందే యువరాణీ వారికి తగిన జాతకుడైన వరుని అన్వేషించి వివాహం జరిపించటం. ఈ రెండు పనులు ముగిస్తే యువరాణీవారి కష్టాలు తీరిపోయే అవకాశం ఉంది. నా అభిప్రాయం ప్రకారం లండన్ నుంచి యువరాణి సహనాదేవిని వెంటనే పిలిపించటం మంచిది" పరిష్కారం సూచించాడు కృష్ణశాస్త్రి. ఆ మాటలు విన్న రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్ కళ్ళలో అంతవరకు గూడుకట్టుకున్న విషాదం తొలగి ఆశ తొంగిచూసింది.

"అలా చేస్తే శుభం జరుగుతుందంటారా?" అడిగారు. రాజావారు "జరిగే అవకాశం 99శాతం వుందంటాను ప్రభూ!"స్థిరంగాపలికాడు కృష్ణశాస్త్రి.

"మరి అజ్ఞాతశత్రువు మాటేమిటి? శత్రువు కంట బడటం ఆమెకు క్షేమం కాదుగదా"తిరిగి సందేహం.

"ఓ పక్క పూజలు, హోమాలు, శత్రుపీడ నియంత్రణ జరిపిస్తూ మరోపక్క కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య వుంచితే శత్రువు ఎలాంటివాడయినా ఏమీ చేయలేడుగదా" అన్నాడు కృష్ణశాస్త్రి. ఆ మాటలకు సంతృప్తిగా తలపంకించారు రాజావారు.

అరగంటకు 12 కోట్లు!

బాలీవుడ్‌నుంచి హాలీవుడ్‌దాకా తనసత్తా చాటేస్తున్న ప్రియాంకచోప్రా న్యూయార్క్‌లోనే ఎక్కువరోజులు గడిపేస్తున్నది.

అక్కడో ఇల్లుకూడా కొనేసిందనేది విని కిడి. కాగా, డిశంబర్‌లో స్వదేశంలో జరిగే ఓ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈమె డ్యాన్సాడబోతున్నదట.

ఇందులో ఏముంది విశేషం అనుకుంటే విషయం పెద్దదే. ముప్పై నిమిషాల డ్యాన్స్‌కు ప్రియాంకకు నిర్వాహకులు అక్షరాలా 12 కోట్లరూపాయలు ఆఫర్ చేశారట!



"మీ వాక్కు ఈశ్వర వాక్కుగా భావిస్తాను గురువర్యా! అవశ్యం అలాగే చేద్దాం. లండన్ ఫోన్ చేసి వసంతోత్సవాల నాటికి రావలసిందిగా మా ముద్దులపట్టికి చెప్తాము. ఈలోపల వరాన్వేషణ కూడా ఆరంభించెదముగాక" అన్నారు.

మరో అర్థగంట చర్యల అనంతరం -

ఆ సమావేశం ముగిసింది.

బొబ్బిలి రాజవంశానికి బంధువైన యువకుడొకడు కార్తికేయకు మిత్రుడు. కొంత కాలం కలిసి చదువుకున్నారు. అతని పేరు వికాస్ చంద్ర. మూడురోజులక్రితం జరిగిన అతడి వివాహానికి హాజరుకావటం కార్తికేయకు వీలుకాలేదు.

ఈ రోజు రిసెప్షన్. ఇప్పుడయినా రాకపోతే ఊరుకోనంటూ ఫోన్‌చేసి గొడవ చేశాడు. దాంతో బొబ్బిలి ప్రయాణంగాక తప్పలేదు కార్తికేయకు. అందుకే సంజనను తీసుకుని బయలుదేరాడు.

ప్యాలెస్‌వంటి కళ్యాణమండపంలో అద్భుతంగా రిసెప్షన్ ఏర్పాటుచేశారు.ఆహూతులు, ఫ్రెండ్స్‌తో సందడిగా ఉంది అంతటా. తనతో చదివిన కొందరు మిత్రులు కూడా అక్కడ కన్పించటంతో కార్తికేయ ఆనందించాడు. అందరి దృష్టి చిలకాగోరువంకల్లా వున్న కార్తికేయ, సంజనా జంటమీదే ఉంది.

ఇక వికాస్‌చంద్ర సంతోషానికి అవధిలేకుండా పోయింది."ఒరే కార్తీ! ఎవరువచ్చినారాకపోయినా నీ రాకతో ఈ రిసెప్షన్‌కే కళవచ్చిందిరా"అంటూకార్తికేయను కౌగిలించుకునిఆనందాన్ని వ్యక్తంచేశాడు.

"ఇంతకీ నీ వెంట వచ్చిన కళ ఎవర్రా? కొంపదీసి ఎవరికీ చెప్పకుండానే పెళ్ళి చేసుకున్నావా?" అంటూ చెవిలో గుసగుసలాడి ఫక్కున నవ్వేశాడు.

"ఛఛ! ఎవరికీ చెప్పకుండా పెళ్ళా... అదేంలేదు. మా పెళ్ళికి కొంత టైమ్ పడుతుంది. షీ ఈజ్ సంజనా... నా లవర్. వుడ్‌బీ కూడా" అన్నాడు నవ్వుతూ కార్తికేయ. వికాస్‌చంద్ర తన భార్యకు ఇద్దరినీ పరిచయం చేశాడు.

అభినందించి గిఫ్ట్ అందించి వెంటనే తిరుగు ప్రయాణం కావాలనుకున్నాడు కార్తికేయ.

కాని వికాస్‌చంద్ర వదల్లేదు. రిసెప్షన్ ముగిసి పార్టీలో భోంచేశాకగాని కదలడానికి వీల్లేదంటూ పట్టుబట్టాడు. పార్టీలో రెండు పెగ్గులు స్కాచ్ తీసుకున్నాడుకార్తికేయ. ఆవిధంగా సంజనా, కార్తికేయలు భోంచేసి తిరుగు ప్రయాణం అయ్యేసరికి రాత్రి ఎనిమిది గంటలయింది సమయం.

"ఒరే కార్తీ! నీకో విషయం తెలుసా!" సాగనంపటానికి జీప్‌వరకు వచ్చిన వికాస్‌చంద్ర అడిగాడు.

"ఏ విషయంరా?" అడిగాడు కార్తికేయ.

"ఇప్పుడు నువ్వుఏంజాబ్‌చేస్తున్నావో నాకు తెలీదుగాని నీ పేరుమీద సైంటిస్ట్ ఒకడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైపోయాడు నీకు తెలుసా?"

"ఆ విన్నాను. పంచభూతాల్ని శుద్ధి చేస్తానంటూ ఏవో ప్రయోగాలు చేస్తున్నాట్ట. జర్నల్స్‌లోనూ చదివాను. మిస్టర్ కార్తికేయ గురించేగా?"

"అవున్రా బాబూ! అసలు మనం చదువుకునే రోజుల్లోనే ఖచ్చితంగా నువ్వో సైంటిస్ట్ అవుతావనుకునేవాళ్ళం. ఇంతకీ ఇప్పుడేం చేస్తున్నావ్‌రా?" అడిగాడు వికాస్‌చంద్ర.

"జీవితంలో ఎన్నో అనుకుంటాం. ఏదో చేయాలనుకుంటాం. అన్నీ జరుగుతాయా ఏమిట్రా! రాసిపెట్టుండాలి. ప్రస్తుతం పర్లాకిమిడి సంస్థానంలో ఏదో చిన్న ఉద్యోగం సంపాదించుకుని కాలక్షేపం చేస్తున్నాను. నువ్వయితే గోల్డెన్‌స్పూన్‌తో పుట్టావ్. నా పరిస్థితి వేరుగదా. ఏదో ఒక ఉద్యోగం బతకటానికి చేయాలిగదా" అన్నాడు కార్తికేయ.

"మరి సంజనా ఎవరు? చిన్న ఉద్యోగం చేస్తూ ఏంజిల్‌వంటి అమ్మాయిని పట్టేశావ్! ఆ కిటుకేమిటో మాకూ చెప్పరా బాబూ. ఫాలో అయిపోతాం"

"ఇప్పుడా కిటుకులు నీకు అవసరమా? సంసారివి. కొత్త పెళ్ళికూతురు నీ మాటలు వింటే వెంటనే డైవర్స్ అంటుంది" అన్నాడు కార్తికేయ.

అంతా నవ్వుకున్నారు. అందరివద్దా వీడ్కోలు తీసుకుని జీప్ స్టార్ట్‌చేశాడు కార్తికేయ. బొబ్బిలి పొలిమేరలు దాటేవరకు ఇద్దరూ మౌనంగానే ఉన్నారు.

తూర్పున చంద్రోదయమై ప్రకృతి ఆహ్లాదభరితంగా ఉంది. తన్మయంతో కార్తికేయ భుజంమీద తలాన్చుకుంది సంజన.



అల్లరి చేస్తున్న ఆమె ముంగురుల్ని సవరించి- "దేవిగారి మౌనానికి అర్థం ఏమిటి?" అడిగాడు.

"నీ వద్ద జాబ్‌లో చేరాక ఇంతకాలం బయటి ప్రపంచంతో సంబంధంలేకుండా ల్యాబ్‌లోనే గడిచిపోయింది. ఇప్పుడిలా నీతో జంటగా ప్రయాణం బాగుంది. ఈ మౌనం ఇంకా బాగుంది. మనం ఇలాగేఉండాలి" అంటూ ముఖం ఎత్తి పగడాల పెదవులాన్చి బుగ్గమీద వెచ్చని ముద్దిచ్చింది.

చేతులుచుట్టి మరింతగా హత్తుకుంది. ఆమె ఎదభారాల ఒత్తిడి ఉక్కిరిబిక్కిరి చేసి నరాలు జివ్వుమని తుంటరి ఆలోచనలకు తెరతీశాయి.

"మైగాడ్! నువ్విలా బల్లిలా హత్తుకుంటే యాక్సి



గడచిన కొన్నేళ్ళలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో భారతదేశం ఆర్థికంగా సుస్థిరంగా వుందని 'మూడీస్' గుర్తించగలిగింది.

-చందా కొచ్చర్, సి.ఇ.ఓ. ఐ.సి.సి.ఐ. బ్యాంక్

ఇటు కెరీర్‌ను, అటు వ్యక్తిగత జీవితాన్ని అందంగా మలుచుకోగలిగిన సమంత తన జీవితంలో మరో అధ్యాయం మొదలయిందని ఎంతో సంతోషంగా చెప్తున్నది.


"హీరోయిన్‌గా నా ఎదుగుదల ఓ అధ్యాయం.చేయాలని కోరుకున్నది చేసే అవకాశం ఎవరికోగాని రాదు. అయితే, నా ప్రతిభను బయటపెట్టాలనుకున్న ప్రతిసారీ నా ఆశలకు, ఆంకాంక్షలకు తగిన పాత్రలు, అవకాశాలు వచ్చాయి. అందుకే నా సినీ ప్రయాణం అంటే నాకెంతో ప్రేమ. దీనివల్లనేమో ఎప్పుడూ నటిస్తూనే వుండాలనిపిస్తుంటుంది" అని తెలిపింది సమంత.



డెంట్లయిపోతాయి. సంజూ! కాస్త దూరం జరగవా... ప్లీజ్" అర్థించాడు కార్తికేయ.

అదృష్టంకొద్దీ ఆ రోజు ట్రాఫిక్ పల్చగానే ఉంది. అప్పుడో లారీ ఇప్పుడో కారు ఎదురవుతున్నాయి.

"జరుగుతాను కాని జీవితాంతం మనం కలిసే



Courtesy : G2

ఉండాలి. ఉంటాం కదా!" గోముగా అడిగింది.

"ఉంటాం. సందేహమేల?"

"మన పెళ్ళెప్పుడు? వాళ్ళ పెళ్ళికి, వీళ్ళ పెళ్ళికి వెళ్ళటంకాదు. మనంకూడా పెళ్ళిచేసుకోవాలిగదా"

"అయ్యో... పెళ్ళికి తొందరెందుకు?"

"తొందరుండదా...? నీ పక్కనుంటే దేహం తాళలేకున్నది. విరహతాపం, వయసు పోరు వేధిస్తున్నవి ఏం చేయను! కోరికలు చంపేస్తున్నాయి. ఒకవేళ కోరిక తీరకుండానే చనిపోతానేమోనని భయంగా ఉంది" అంది సంజన.

"ఆ భయం అక్కర్లేదు డియర్. చావులో కూడా నీతో కలిసే ఉంటాను. సరేనా?"

"చాలు కార్తీ! ఈ వరం చాలు" అంటూ తృప్తిగా భుజంమీద తలాన్చింది. చల్లగాలికి నిద్ర పట్టేసింది. ఎంతసేపు గడిచిందోతెలీదు. జీప్ స్లో అవుతూంటే మెలుకువవచ్చింది. చూస్తే హెడ్‌లైట్ల కాంతిలో ఒక వ్యక్తి లిఫ్ట్‌కి సిగ్నలిస్తూ కన్పించాడు. అతడి రూపం, వేషధారణ విచిత్రంగా అన్పించింది.

సన్నగా, పొడవుగా ఉన్నాడతను. తెల్లగా జడలు కట్టి ఉంది జుత్తు. గడ్డం, మీసాలు పెరిగి పిచ్చుక గూడులా ఉంది. కాషాయవస్త్రాన్ని మోకాలివరకు దట్టీ బిగించి కట్టాడు. మెడలో రుద్రాక్షమాలలు, పాదాలకు పావుకోళ్ళు ధరించాడు. విశాలమైన ఫాలభాగంలో విభూదిరేఖల మధ్య ఎర్రటి కుంకుమబొట్టు మూడో నేత్రంలా మెరుస్తోంది. చంకన కృష్ణాజినం, చేతుల్లో దండకమండలాలున్నాయి.

ఆయన వయసెంతో చెప్పటం కష్టం. చాలా గంభీరంగా వున్నాడు. హెడ్‌లైట్ల కాంతిలోకళ్ళు రెండూ జ్యోతుల్లా ప్రకాశిస్తున్నాయి.చూడ్డానికి ఎవరో మహర్షి లేదా సిద్ధపురుషుడు కావచ్చునిపిస్తుంది. ఐనా ఈ టైమ్‌లో రోడ్డుమీద తిరగటం ఏమిటి!

"ఏంటి కార్తీ! ఎవరో బిచ్చగాడిలా వున్నాడు. తన కోసం జీప్ ఆపాలా?" అంది విసుక్కుంటూ సంజన.

"తప్పు సంజూ! ఆయన బిచ్చగాడు కాదు. చూడ్డానికి ఆశ్రమం విడిచి లోకం మీదకు వచ్చిన మహర్షిలా వున్నాడు. పెద్దలకు సాయంచేస్తే పుణ్యం ఊరికే పోదు. కాస్సేపు స్టీరింగ్ నువ్వు తీసుకో. నేనటు కూర్చుంటాను" అన్నాడు కార్తికేయ.

అప్పటికే జీప్ ఆయన్ని సమీపించి ఆగింది.

హెడ్‌లైట్ల కాంతిలో అంతదూరంలో అలాగే నిలబడున్నాడా విచిత్ర వేషధారి. ఆగిందికదాఅని జీప్

9 కథలకి 9 బహుమతులు



ఆగ్రహానుగ్రహ లక్షణం కలిగినవే నవగ్రహాలు. ఇవి జాతకరీత్యా అనుకూలత కలిగినప్పుడు ఉచ్ఛస్థితిలోకి తీసుకువెళ్ళగలవు. గ్రహస్థితి సరిగా లేకుంటే అధఃపాతాళానికి నెట్టివేయగలవు. అందుకే నవగ్రహాల అనుగ్రహానికి ప్రతిఒక్కరూ పాత్రులయ్యేందుకు వాటిని ఆరాధిస్తారు. నవగ్రహాల ముఖ్య లక్షణాలలో కొన్ని ఇవి: వాటిని దృష్టిలో వుంచుకుని కథల పోటీని ప్రకటిస్తున్నాం.

1. **రవి...** ఆరోగ్యాన్ని ప్రసాదించేవాడు
2. **చంద్రుడు...** మానసిక బాధలను తొలగించేవాడు
3. **కుజుడు...** అప్పులు తొలగించేవాడు
4. **బుధుడు...** వ్యాపారాభివృద్ధికి
5. **గురువు...** శుభాలనిచ్చేవాడు
6. **శుక్రుడు...** వివాహాలకు, దంపతుల అనుబంధాలకు
7. **శని...** అహంకారాన్ని తొలగించేవాడు
8. **రాహువు...** చంచల స్వభావాన్నిచ్చేవాడు
9. **కేతువు...** భక్తికి, ముక్తికి

పైన చెప్పిన నవగ్రహాల లక్షణాలను సబ్జెక్టులుగా చేసుకుని రచయిత(త్రు)లను కథలు రాయవలసిందిగా కోరుతున్నాం. రాయగలిగితే అన్ని సబ్జెక్టులపైనా రాయొచ్చు. పాఠకదేవుళ్ళకు అక్షర నైవేద్యంగా మీ కథలను అందించండి.

ప్రతి కథకి ₹10,000 బహుమతిగా అందజేస్తాం

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది : 9.12.2017

వద్దకు రాలేదు. కార్తికేయతోబాటు తనూ జీప్ దిగింది సంజన. ఇద్దరూ ఆయన ముందుకెళ్ళారు. అరుదుగా లభించే దైవసాక్షాత్కారంలా ఉంది ఆ మహాపురుషుడ్ని చూస్తుంటే. అప్రయత్నంగా జంటగా వంగి ఆయన పాదాలకు నమస్కరించారు.

"దీర్ఘాయుష్మాన్‌భవ" అంటూ దరహాసంతో ఆశీర్వదించాడాయన.

"స్వామీ! ఎవరు మీరు? ఈ రాత్రివేళ ఎక్కడికి వెళ్ళాలి" వినయంగా అడిగాడు కార్తికేయ.

"మీ వినయం నన్ను మంత్రముగ్ధుడ్నిచేస్తోంది నాయనా. ముక్కుమూసుకొని తపస్సు చేసుకునే మునివృత్తినాది. సన్యాసిని. దేశసంచారిని. నన్ను మణిసిద్ధుడంటారు. నన్ను ఒరిస్సా సరిహద్దుల్లోకి చేర్చగలరా?" గంభీరస్వరంతో అడిగాడు మణిసిద్ధుడనే ఆ యోగిపుంగవుడు.

"మేమూ అటే పోతున్నాం. రండి స్వామీ..." వినయంతో ఆహ్వానించాడు కార్తికేయ. కదలబోతూ ఆగి-సంజన ముఖంలోకి చూశాడు మణిసిద్ధుడు.

"గూడు వదిలి గోరువంకను చేరిన రాచిలుకవు. చల్లగా ఉండు తల్లీ. నీవనుకున్నట్టు నేను బిచ్చగాడ్ని కాను సుమా.... భగవద్భక్తుడ్ని" అన్నాడు.

అదిరిపడి ముఖముఖాలు చూసుకున్నారుసంజనా, కార్తికేయలు. యు.కె. నుంచి అయినవాళ్ళను విడిచి ఈమె తనవద్దకొచ్చినట్టు ఎలా తెలుసు? దూరం నుంచి చూసి సంజన ఆయన్ని బిచ్చగాడన్నది నిజం. ఈ విషయాలు ఎలాతెలిశాయి? మణిసిద్ధుడు సాధారణ సాధువు కాదని అర్థమైంది. అదే సమయంలో సంజన ఆలోచనలు వేరుగా ఉన్నాయి. కాని వాటిని బయటపడకుండా జాగ్రత్త పడుతూ - "నా అజ్ఞానాన్ని మన్నించండి స్వామీ" అంది వినయంగా.

"మనందర్నీ మన్నించి కాచి బ్రోచేవాడు పైనున్న ఆ దేవదేవుడు తల్లీ. ఆయన ఏదో విధంగా మంచి వాళ్ళని కాపాడుతాడు" అంటూ ముందుకు కదిలాడు. సంజన స్టీరింగ్ తీసుకుంది.

ఆమె పక్కన కార్తికేయ కూర్చున్నాడు. చివరిగా మణిసిద్ధుడు వ్యాన్‌లోకొచ్చి డోర్ మూశాడు. వ్యాన్‌ను ముందుకు దూకించింది సంజన.

"ఆకలిగా ఉందబ్బీ... తినడానికేమైనా పెట్టవూ" దారిలో అడిగాడు మణిసిద్ధుడు.

"అయ్యో! ఊరు పల్లెగానిచోటు. రాత్రివేళ... ఎగువన ఏదన్నా భోజనం హోటల్ వస్తే ఆగుదాం స్వామి" అన్నాడు కార్తికేయ.

"భోజనం అక్కర్లేదు నాయనా. కాయోపండో ఏమున్నాచాలు" అన్నాడు మణిసిద్ధుడు.

"సంజూ! ఏమన్నా వున్నాయా" అని సంజనను అడిగాడు కార్తికేయ.

"డ్యాష్‌బోర్డు తీసి చూడు. ఏవో వుండాలి" అంది సంజన. డ్యాష్‌బోర్డ్‌లో మూడు యాపిల్స్, అరటిపళ్ళు వున్నాయి. కాని ఒకేఒక ఆపిల్ మాత్రం తీసుకు తిన్నాడు మణిసిద్ధుడు. సుమారు గంట ప్రయాణం తర్వాత జీప్ ఆంధ్రా,ఒరిస్సా సరిహద్దును చేరుకుంది. ఒకచోట జీప్‌ఆపమని దిగాడు మణిసిద్ధుడు. ఊరు కాని, పల్లెకాని లేని నిర్మానుష్య ప్రాంతంలో సిద్ధయోగి మణిసిద్ధుడు జీప్‌దిగటం ఆశ్చర్యం కలిగించింది.

"సుఖీభవ. వెళ్ళిరండి నాయనాకాని ఒక్కమాట" అన్నాడు జీప్‌లోకి ఇద్దర్నీ చూస్తూ మణిసిద్ధుడు.

"చెప్పండి స్వామీ! ఆజ్ఞగా భావిస్తాం" అన్నాడు కార్తికేయ.

మణిసిద్ధుడి మెడలో రుద్రాక్షమాలలతోబాటు చాలా పూసల హారాలున్నాయి. వాటిలోంచి గురివింద గింజ ప్రమాణంలోని నల్లటి పూసలతో కూర్చిన ఒక దండను తీసి "చూడమ్మా! ఈ దండను నీ కంఠసీమనున్నంత వరకు ఎలాంటి కష్టాలు నీదరి చేరవు. ఈ దండను అమ్మాయి మెడలో వెయ్యి నాయనా" అంటూ కార్తికేయకు అందించాడు. కార్తికేయ దాన్ని కళ్ళకద్దుకొని సంజన మెడలో వేశాడు.

కార్తికేయా! ఆ షణ్ముఖుడి నామం ధరించావు. నీ శ్రమ ఫలించి మంచి ఫలితం దక్కుతుంది. కాని... వస్తావులే.. ఓరోజు తప్పకుండా నువ్వు నా వద్దకొస్తావు. మనం కలుస్తాం" అని చెప్పి పెద్దగా నవ్వుతూ మరో మాటకు అవకాశం ఇవ్వకుండా వెనుతిరిగాడు.

మణిసిద్ధుడు అక్కడ ఎడంపక్కన పెద్ద వటవృక్షం ఉంది. దాని పక్క నుంచి పడమరగా పోతున్న బాట మీద నడుచుకుంటూ వెళ్ళిచీకట్లలో అదృశ్యమయ్యాడు మణిసిద్ధుడు.

ఇంకా ఉంది



Courtesy WOW!

సాయిపల్లవి

'ఫిదా' సినిమాతో జన హృదయాలు దోచేసింది డాక్టర్ పిల్ల సాయిపల్లవి.

నటన, హావభావాల ప్రదర్శన, నాట్యంవంటివాటన్నింటిలోనూ పర్‌ఫెక్షన్ చూపడంలో ఆదిలోనే పండిపోయింది. ఆమె వ్యక్తిగత విషయాల్లోకి వెళితే....

▸ **తొలి బ్రేక్ :** 2015 నాటి 'ప్రేమమ్' సినిమాలో మలార్ పాత్ర నాది. సినీ ప్రేమికులు, విమర్శకులు ఇద్దరూ ప్రశంసించారు

▸ **విద్యాభ్యాసం :** జార్జియాలోని మెడికల్ యూనివర్సిటీనుంచి 2016లో మెడిసిన్ పూర్తిచేశాను

▸ **'ప్రేమమ్' సమయానికి :** చదువు పూర్తవలేదు. కాలేజీ సెలవుల్లో పనిచేసి సినిమా పూర్తవగానే, తిరిగి చదువుకోవడానికి వెళ్ళిపోయేదాన్ని

▸ **'ఫిదా' పాత్ర :** భానుమతి నా తత్వానికి విరుద్ధమైనది. చెయ్యడం కష్టమేమో అనుకున్నాను. ఇక్కడి వారికి నేను తెలియదు, ఇంతకుముందు నేను చేసిన పని తెలియదు. అదృష్టవశాత్తూ బాగా చెయ్యగలిగాను. తెలంగాణా యాసతో మాట్లాడగలిగాను

▸ **చేస్తున్న ప్రాజెక్టులు :** ప్రస్తుతం నానితో 'మిడిల్ క్లాస్ అబ్బాయి' చేస్తున్నా. తమిళంలో ఓ హారర్ చిత్రంలో నటిస్తున్నాను

▸ **భవిష్యత్ ప్రణాళికలు :** పెద్దగా లేవు. ఫ్లోతో వెళ్ళిపోతున్నాను. జరిగేది జరుగుతుందని నమ్మే తత్వం నాది

▸ **ముందుగా నేను :** ఓ డాక్టర్‌ని. సినిమాలు కూడా కొనసాగిస్తాను

▸ **నాకున్న ఆసక్తులు:** ప్రయాణాలు, మెడిటేషన్

▸ **నాగురించి తెలియని నిజం :** 2008లో ఈ టీవీలో రియాలిటీ డ్యాన్స్ ప్రోగ్రామ్ ఢీలో పాల్గొన్నాను

▸ **ముద్దు సీన్లకు :** అస్సలు ఒప్పుకోను. నా కలలకు నా తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పలేదు. ఓ నటిగా నా పనితో వారు సౌకర్యంగా ఫీలయ్యేలా చేయాల్సిన బాధ్యత నాపైన ఉంది



ప్లేబాయ్ హెఫ్నర్

ప్లేబాయ్ నిన్నా మొన్నటివరకు పురుషులకోసం వున్న ఏకైక అంతర్జాతీయ పత్రిక. అన్ని రకాల పత్రికలు ఆడవారిని దృష్టిలో పెట్టుకుని తయారు చేస్తున్న కాలంలో మగవారికి ఏం తక్కువనివారికి ప్రత్యేకంగా పత్రిక లేదన్న ప్రశ్న వేసుకుని, దానికి సమాధానంగా 'ప్లేబాయ్' పేరుతో పత్రికను ప్రారంభించి 'ప్లేబాయ్ ఇమేజ్'ని సొంతంచేసుకుని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందినవాడు హూ హెఫ్నర్.

అమెరికాకి చెందిన హెఫ్నర్‌ది సంపన్న కుటుంబం కాదు. అతను పుట్టిన సమయానికి ఇంకా మద్యపాన నిషేధం అమలులో వుంది. వారి కుటుంబం పూర్వీకులు ఐరోపానుండి అమెరికా వలస వెళ్ళినవారు.

తల్లి గ్రేస్ కెరోలిన్ స్వీడిష్ రక్తం కలిగినది. ఆమె అమెరికాలో టీచర్‌గా పనిచేసేది. తండ్రి గ్లెన్ ఒక సంస్థలో ఎకౌంటెంట్. అతనిది జర్మనీ-ఇంగ్లండ్ లతో సంబంధం కలిగిన వారసత్వం. అటువంటి కుటుంబానికి ఆర్థికంగా వుండే స్థోమత ఎటువంటిదో అర్థంచేసుకోవచ్చు. అలాంటి కుటుంబంలో తొలి బిడ్డగా 1926లో పుట్టాడు హెఫ్నర్.

పత్రికారంగంలో గొప్ప మలుపు

అతని మీద తల్లిదండ్రులకు వున్న ఆశలు వేరు. అతను బాగా చదువుకుని క్రైస్తవమత బోధకుడు కావాలన్నది తల్లి కోరిక. తండ్రికున్న కోరిక తమ కుటుంబ పరువుప్రతిష్ఠలను ఏమాత్రం తగ్గించని వృత్తిలోకి హెఫ్నర్ వెళ్ళాలనేది.

అయితే ఆ ఇద్దరి కోరికకు భిన్నంగా ఎదిగాడు హెఫ్నర్. స్కూల్ చదువు అవగానే తన 18వ ఏట అమెరికాలోని మిలటరీ పత్రికలో పనిచేసేందుకు చేరాడు. కేవలం రెండేళ్ళు అందులో పనిచేసి బయటకు వచ్చి చదువు కొనసాగించి సైకాలజీలో డిగ్రీ సంపాదించాడు. దానితోపాటుగా క్రియేటివ్ రైటింగ్ డిప్లొమా అందుకున్నాడు. కొంతకాలం సోషియాలజీ చదివే ప్రయత్నంచేసి మానేశాడు.

అతనిలో దాగున్న టాలెంట్ పత్రికారంగంవైపు మనసును మళ్ళించింది. ఎస్క్వైర్ పత్రికలో కాపీ రైటర్‌గా చేరాడు హెఫ్నర్. ఎక్కడ పనిచేస్తున్నా హెఫ్నర్‌లోని స్వతంత్ర భావాలు అతనికి అడ్డంకిగా వుండేవి. తనలోని టాలెంట్‌కి తగిన పారితోషికం పత్రికలనుండి డిమాండ్‌చేసేవాడు. అటువంటి సమయంలో అతను జీతం అయిదు డాలర్లు పెంచమని అడిగితే ఎస్క్వైర్ పత్రిక వారు తిరస్కరించారు.

తనను తాను తక్కువ చేసుకుని పనిచేయలేనంటూ ఆ ఉద్యోగంలోనుండి బయటకు వచ్చాడు. 1952 కొత్త సంవత్సరం నిరుద్యోగిగా నిలబెట్టింది హెఫ్నర్‌ని. అప్పటికే వివాహమైంది.

"అది కూడా తాను మనసుపడి, తొలిసారిగా ఏ అమ్మాయితో అయితే లైంగిక అనుభవం పొందానో, ఆ అమ్మాయినే భార్యగా స్వీకరించాను" అని హెఫ్నర్ చెప్పుకున్న అమ్మాయిని పోషించాల్సిన బాధ్యత అతనిమీద వుంది.ఆ సమయంలో హెఫ్నర్ తీసుకున్న నిర్ణయం అతని జీవితాన్నే కాదు ప్రపంచ పత్రికా రంగాన్ని ఒక మలుపుతిప్పింది.

మగవారికి కోరికలు వుండవా! వారుమాత్రం తాము కోరుకున్నవి చూడాలనుకోరా!

అటువంటి మగవారికోసం తానెందుకు కొత్త పత్రికపెట్టకూడదన్నది హెఫ్నర్ ఆలోచన. దాని ప్రతిరూపమే 'ప్లేబాయ్' పత్రిక.

సెంటర్ స్ప్రెడ్‌తో సంచలనం

ప్లేబాయ్ పత్రికలో సెంటర్ స్ప్రెడ్ ఒక సంచలనం. ప్రతి సంచికలో ఒక నగ్నసుందరి దర్శనమిచ్చేది. ఆ నగ్నసుందరి రూపం కొత్త. ఆమె ప్రదర్శించే భంగిమ భిన్నమైనది.

ప్రారంభంలో నగ్నసుందరిగా ఫోజు ఇవ్వటానికి ప్లేబాయ్ వారి వెంటపడింది. ఆ తర్వాత మేము పోజు ఇస్తాం అంటూ మోడల్స్ హెఫ్నర్ వెంటపడేవారు. వారిని కలిసి, తాను ఎంపికచేసిన తర్వాతే ఆ నగ్నసుందరి బొమ్మకు అనుమతి లభించేది.

ప్రఖ్యాత మోడల్ పమేలా అండర్‌సన్ ప్లేబాయ్ కవర్ పేజీమీద మొత్తం పదిహేనుసార్లు దర్శనమిచ్చింది.నగ్న సుందరిగాకూడా కనిపించింది. హాట్ మేట్‌గా నా జీవితం మారిపోయిందని పమేలా స్వయంగా చెప్పిన విషయం మరువకూడదు.

సమాజంలో 'ప్లేబాయ్' వంటి పత్రిక అవసరం వుందనిపించి ఈ పత్రిక ప్రారంభిస్తున్నాను అని చెప్పాడు. ప్రపంచంలోని సమస్యలను పరిష్కరించాలన్న యత్నంగాని, ప్రజలకు నీతిబోధ చెయ్యాలని గాని నేను అనుకోవటంలేదంటూ తొలి సంపాదకీయంలో చెప్పాడు హెఫ్నర్.

తనకు 16వ ఏటనే లైంగిక అనుభవంవైపు మనసు మళ్ళినా 22వ ఏటవరకు బలవంతంగా కోరికను, అనుభవాన్ని అదిమిపెట్టుకోవాల్సిన వాతావరణం తన తర్వాతి తరంవారికి వుండకూడదని హెఫ్నర్

అనుకున్నాడు. సెక్స్ శృంఖలాలు తెంచుకుని సరి కొత్త సెక్సీ లోకంలోకి విహరించేందుకు సిద్ధంకండి అంటూ తన తర్వాతి తరం వారిని ప్రోత్సహించిన పత్రికగా ప్లేబాయ్‌ని తీర్చిదిద్దాడు.

అమెరికాలాంటి దేశంలో కూడా సెక్స్, సెక్సీ అంశాలు ఆ కాలంలో నాలుగుగోడల మధ్యకే పరిమితమయ్యేవి. అటువంటి వాతావరణంనుండి ఆ ఇనుప ఆంక్షలను బద్దలుకొట్టి సెక్స్‌గురించి చర్చలు, సెక్స్ సందేహాల వివరణలు మాట్లాడుకునేలా అమెరికా సమాజంలో మార్పు తీసుకురాగలిగాడు హెఫ్నర్.

అది ప్లేబాయ్ చేసిన అమెరికన్ సామాజిక సేవ అంటాడు అతగాడు. బెర్‌ట్రెండ్‌రసెల్, జాన్‌పాల్‌సాత్రే వంటి మేధావులు, జిమ్మీకార్టర్ వంటి రాజకీయవేత్తలు ప్లేబాయ్‌కి ఇంటర్వ్యూలు ఇచ్చారు.

లైంగిక విప్లవవీరుడు

"నావన్నీ అసాధ్యమైన కలలే. అవి ఎవరికన్నా చెపితే నవ్వేవారు. కాని ఆశ్చర్యం ఏమిటంటే ఆ కలలన్నింటినీ నిజం చేసుకోగలిగిన అదృష్టవంతుడిని నేను" అని హెఫ్నర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పాడు. విచ్చలవిడి శృంగారం తనకు ఇష్టముండేది కాదు. కాని ఇష్టపడిన శృంగారంకోసం తాపత్రయపడేవాడిని అని మరోచోట ప్రకటించుకున్నాడు.

నలుగురిని పెళ్ళాడాడు. అందరూ రిటైర్ అవుదామనుకునే వయస్సైన 63వ ఏట పెళ్ళి వేదిక ఎక్కటమే ఒక ఆశ్చర్యమైతే, తాను పెళ్ళాడిన 38 ఏళ్ళ కింబర్లీ కాన్‌రాడ్‌తో ఇద్దరు పిల్లలను కనటం మరో ఆశ్చర్యం. అంతటితో అతని రొమాన్స్ ఆగలేదు. తన 85వ ఏట మరోసారి పెళ్ళిచేసుకున్నాడు.

హెఫ్నర్‌వెంట ఎప్పుడూ అమ్మాయిలు వుండేవారు. అందులో తాను ఇష్టపడినవారు, అతడిని ఇష్టపడినవారు వుండేవారు. ఆ మహిళాబృందమే తనకు వార్ధక్యం రానివ్వని అంశమని చెప్పేవాడు హెఫ్నర్.

తాను వెయ్యిమంది ఆడవారితో లైంగిక సంబంధంకలిగివున్నానని, వారందరితో లైంగిక ఆనందం పొందగలిగానని మొహమాటపడకుండా చెప్పుకునేవాడు హెఫ్నర్. అందులో సామాన్యులు, ప్రముఖులు కూడా వున్నారు. 'మిమ్మల్ని ప్రపంచం ఎలా గుర్తుపెట్టుకోవాలని' అని ఎవరో ప్రశ్నించినప్పుడు "రైట్ బ్రదర్స్ లేకుంటే మన ప్రయాణాలు ఎంతో కష్టంగా వుండేవి. ఎడిసన్ బల్బ్ కనుక్కోకపోయివుంటే లోకమంతా ఇంకా చీకటిలోనే వుండేది.

అలాగే హెఫ్నర్ లేకుంటే ప్రపంచంలో సరైన లైంగిక ఆనందం అంటే ఏమిటో తెలుసుకోలేకపోయేవారు" అని చెప్పాడు. ఎవరు అంగీకరించినా అంగీకరించకపోయినా హెఫ్నర్ లైంగిక విప్లవవీరుడన్నది అభిమానులు అందించిన బిరుదు.

చివరిక్షణంవరకు ఆనందంగా బతకగలిగిన అదృష్టవంతుడు హెఫ్నర్. సంపాదకుడిగా ఆయన మంచంమీద కూర్చునే పనిచేసేవాడు. ఆ మంచం నెమ్మదిగా గుండ్రంగా తిరుగుతుండేది. అందుబాటులో అన్ని రకాల పరికరాలు వుండేవి.

అక్కడినుండే తన పనిని ముగించేవాడు. అలా 'మంచమే నా వర్క్ టేబుల్, అదే నా సెక్సీ ఆనందపు వేదిక' అని నవ్వుతుండేవాడు హెఫ్నర్.

పురుషులకు అందించబడిన వరం వయాగ్రా అంటూ ఆ ప్రచారంలో పాల్గొన్నాడు. తాను ఉపయోగించి ఎండార్స్‌చేసిన వస్తువు వయాగ్రా.

91 ఏళ్ళ వయసులో మరణించేవరకు రొమాంటిక్‌గా జీవించిన ఎడిటర్, పబ్లిషర్ హెఫ్నర్.

టి.ప్రశాంత్‌కుమార్

సాహసమే థ్రిల్

పత్రిక తేవటానికి పదివేలడాలర్లు అవసరమవుతాయని భావించిన హెఫ్నర్ అతి కష్టంమీద 8 వేల డాలర్లు సేకరించగలిగాడు. అందులో తన ఇంటిలోని ఫర్నీచర్‌ని కుదవబెట్టి సేకరించిన ఆరువందల డాలర్లు.

"నువ్వు పెట్టబోయే పత్రికమీద నమ్మకం లేదు...కాని నీమీద నమ్మకముంది" అంటూ అతనితల్లి ఇచ్చిన వెయ్యిడాలర్లు తప్ప మిగిలినదంతా దాదాపు 50 మంది దగ్గరనుండి తీసుకున్నదే. తొలిగా తన ప్రతికకు 'స్టాగ్ పార్టీ' అనే పేరు అనుకున్నప్పటికీ చివరికి 'ప్లేబాయ్' అనే పేరు స్థిరపరచుకున్నాడు.

అదే తన ఇమేజ్ అని అప్పట్లో హెఫ్నర్‌కి తెలియదు. తొలి సంచికతోనే సంచనలం సృష్టించాలన్నది హెఫ్నర్ కోరిక. ఎలా అని ఆలోచిస్తున్నప్పుడు ఒక క్యాలెండర్ కోసం 'మార్లిన్ మన్రో' ఇచ్చిన నగ్న పోజుఫోటో గుర్తుకువచ్చింది.

ఆ ఫోటోను ఎన్నోసార్లు చూశాడు హెఫ్నర్. ఆ ఫోటోను ఆరువందల డాలర్లకు కొనుక్కున్నాడు. తొలిసారిగా పత్రిక పెడుతున్న వ్యక్తికి ఒక్కఫోటోకి అంత డబ్బు ఖర్చుపెట్టటం ఒక సాహసమే.

అయితేనేం సాహసంచెయ్యందే జీవితంలో థ్రిల్ వుండదు అని నమ్మిన హెఫ్నర్ ఆ మార్లిన్ మన్రో నగ్న దృశ్యాన్ని నమ్మాడు. ఫలితం తొలి సంచికే సంచలనం.అందుకుసాక్ష్యం 50వేల కాపీలు హాట్ హాట్‌గా అమ్ముడుపోవటాన్ని ప్రస్తావించాడు.



కాని హెఫ్నర్ తన జీవితకాలంలో మార్లిన్ మన్రోని ఒక్కసారికూడా కలవలేదు. కాని జీవితం చాలించిన తర్వాత ఆమెపక్కనే శాశ్వతంగా నిద్రించాలని,మార్లిన్ మన్రో సమాధి పక్క స్థలాన్ని చాలా దశాబ్దాల ముందే 75 వేల డాలర్లు ఇచ్చి కొనుక్కుని రిజర్వ్ చేసుకున్నాడు. అది మార్లిన్ మన్రోకి హెఫ్నర్ సమర్పించిన నివాళి.

తొలి క్లబ్ చికాగో నగరంలో ఏర్పడి ఆ తర్వాత అమెరికా అంతటా ఆపైన జపాన్, జమైకాల్లోకూడా ప్లేబాయ్ క్లబ్‌లు వచ్చాయి. మగవారికి మాత్రమే పరిమితంఅన్నట్టుగా సాగేవి ఆ క్లబ్‌ల్లో పనులు.

తమకు ఇష్టంవచ్చిన విషయాలు చర్చించుకోవటానికి, తమకు నచ్చిన సహచరితో రావటానికి ఆ క్లబ్‌లు వేదిక అయ్యాయి. ◆



Courtesy : THE TIMES OF INDIA



అనిల్ My family

This is my family.



I like being with my family.

Grandma tells me stories while she knits.



Grandpa always lets me win at checkers!




Sometimes, I help Mum cook.



Dad helps me when I want to build something.



Baby can't find me! Hee hee!



Best of all, I like to go exploring with my sister, Sue. Come with us!



Marshall Cavendish Education



చిత్రం : చందమామ రావే

మనదేశంలో అరణ్యప్రాంతాల్లో కర్షకగ్రామాలు విస్తరించే కాలంలో రత్నాకర దేశాన్ని మణికంఠుడనే రాజు సమర్థతతో పరిపాలించాడు. ఆయన పరిపాలనా దక్షత ఫలితంగా ఆ రాజ్యం నాలుగు దిక్కులా బాగా విస్తరించింది. మారుమూలల నివసించే ప్రజల కష్టసుఖాలను కేంద్రంలో ఉన్న రాజు విచారించటం కష్టసాధ్యమయింది.

ఈ సమస్యనుగురించి మణికంఠుడు మంత్రులతో విచారించగా, దేశాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించి, నాలుగు ప్రాంతాలనూ పాలించటానికి దక్షతగలరాజప్రతినిధులను నియమించమన్నారు.

వెంటనే రాజు తన రాజ్యాన్ని విభజించి,నాలుగు భాగాలకూ నలుగురు విశ్వాసపాత్రులైన రాజ ప్రతినిధులను నియమించాడు.

ఇందువల్ల చాలా మేలు కలిగినట్టు కనిపించింది. నలుగురు రాజప్రతినిధులూ నెలనెలా రాజుకు తమ ప్రాంతంలో ఉండే ప్రజలకుగల అసౌకర్యాలను గురించీ, వాటిని తొలగించటానికి తీసుకుంటున్న చర్యలనుగురించీ నివేదికలు పంపుతూ వచ్చారు.

రాజప్రతినిధులు రాజుపట్ల భక్తి విశ్వాసాలుగల వారనటానికి సందేహంలేదు.కాని అందువల్లనే కొన్ని చిక్కులు బయలుదేరాయి. వారిలో ప్రతి ఒక్కడూ తన రాజ్యభాగం మిగిలిన మూడింటికన్నా ఉన్నతంగా తయారుకావాలని తమలోతాము పోటీపడ్డారు.

ప్రజలను ఉత్సాహపరచటానికి వారు ప్రాంతీయాభిమానాలను రెచ్చగొట్టారు. రాజ్యం అంతటా ఉన్నవాళ్ళంతా ఒకే జాతివాళ్ళుకాదు. గణపరిపాలన ఉన్నప్పుడు ఒక జాతివాళ్ళు మరొక జాతితో చీటికీ మాటికీ తగాలాడుకునేవారు.

కాని ఒక పరిపాలన కిందికి వచ్చేసరికి జాతివైరాలు వెనకపడిపోయాయి. కొత్త రాజప్రతినిధులు తమలో తాము పోటీలుపడి ఈ జాతివైరాలు తిరిగి తల ఎత్తటానికి అవకాశం కలిగించారు.

ఇంతేగాక,ఏ ప్రాంతంలో అభివృద్ధి అయ్యే సంపద ఆ ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి పోకుండా రాజప్రతినిధులు కట్టుదిట్టాలుచేశారు. ఉత్తరభాగంలో పత్తి బాగా పండుతుంది. కాని నేతలో ప్రావీణ్యంగల జాతులు దక్షిణాన ఉన్నాయి.

ఒకే రాజ్యంగా ఉన్నప్పుడు ఉత్తర ప్రాంతపు పత్తి దక్షిణప్రాంతపు నేతగాళ్ళకు అందేది; దేశంలో మేలు రకం వస్త్రాల ఉత్పత్తి విస్తృతంగా సాగింది.

కాని ఇప్పుడు ఉత్తరప్రాంతపు రాజప్రతినిధి తన ప్రాంతంలో తయారయ్యేపత్తిని దక్షిణానికి పోనివ్వక, తన ప్రాంతంలో వారినే నేత నేర్చుకోమన్నాడు.

ఈ పరిస్థితిలో దక్షిణప్రాంత రాజప్రతినిధి, ఇతర పంటలు చక్కగా పండే పొలాలలో పత్తి పండించసాగాడు. ఈవిధంగా, మంచినేతగాళ్ళున్నచోట మంచి పత్తిలేకుండానూ, మంచి పత్తి ఉన్నచోట మంచి నేతగాళ్ళు లేకుండానూపోయి, వస్త్రాలవాణ్యం బాగా దెబ్బతిన్నది. ఇదేదుర్గతి లోహ పరిశ్రమలకూపట్టింది.

కేంద్రంలో ఉన్న రాజుకు రాజప్రతినిధులు పంపే నివేదికలు చూస్తే, వారంతా దేశాన్ని అభివృద్ధికి తేవటానికి శక్తివంచన లేకుండా పాటుపడుతున్నట్టు



దేవుడికంటె గొప్పవాడు

కనిపించేది. వాళ్ళ చర్యలన్నీ సమంజసంగానేఉన్నాయి. కాని దేశం అభివృద్ధి చెందటంలేదని ఆయనకు తెలుసును. రాజప్రతినిధులను ఏర్పాటుచేసి అయిదేళ్ళు అయింది. దేశం వెనకటిలాగా అభివృద్ధి కాకపోగా, పూర్వం ఉండిన అభివృద్ధి క్రమంగా క్షీణించి, చివరకు స్తంభించిపోయింది.

దీనికి కారణం తెలుసుకోగోరిన మణికంఠుడు రాజధానిలో మూడురోజులపాటుఉత్సవాలు ఏర్పాటు చేసి, అందులో రకరకాలగోష్ఠులు ఏర్పాటు చేశాడు. ఒకగోష్ఠిలో వర్తకులు ప్రసంగిస్తూ, గడచిన ఐదేళ్ళలో దేశంలోని వర్తకంచాలా అభివృద్ధి అయిందన్నారు.

అలాగే పరిశ్రమలవాళ్ళూ దేశమంతటా పరిశ్రమలు బాగా పెరిగాయన్నారు. ఇదంతా వింటున్న రాజుకు ఈ పెరుగుదలలు చూసి సంతోషించాలో దేశం అభివృద్ధి కాకపోవటానికి చింతించాలో తెలియలేదు. ఒకరోజు పండిత గోష్ఠికూడా జరిగింది. ఆ గోష్ఠిలో శశిభూషణుడనే పండితుడు అసాధారణ ప్రజ్ఞ చూపి, రాజుగారి నుంచి బహుమానం పొందాడు.

బహుమానం ఇస్తూ రాజు శశిభూషణుడితో, "పాండిత్యానికి సంబంధించిన విషయం కాదుగాని, నన్ను చాలా కాలంగా ఒక ప్రశ్న బాధిస్తున్నది.



దానికి సమాధానం ఇవ్వగలరా?" అన్నాడు.

"అడగండి, శక్తికొద్దీ ప్రయత్నిస్తాను" అన్నాడు.

"ఈ ప్రపంచాన్ని దేవుడు సృష్టించాడు. అందుచేత దేవుడే అందరికన్నా గొప్పవాడంటాం. కాని దేవుడికన్నా గొప్పవారు ఎవరైనా ఉన్నారా?"

"లేకేం. దేవుడికన్నా గొప్పవాడు మనిషి" అన్నాడు శశిభూషణుడు. రాజు తెల్లబోయి, "సమాధానం చెప్పగానే మీ బాధ్యత తీరదు. అది సరిఅయినదని నిరూపించుకోవాలి" అన్నాడు.

శశిభూషణుడు వినయంగా, "నేను అనుభవంతో ఈ సమాధానం చెప్పాను మహారాజా. దేవుడు నా నుదుట పాండిత్యం సంపాదించమని రాశాడు. దాని ఆధారంగా నేను ఉత్తరప్రాంతంలో బోధకుడుగా యువకులకు విద్య చెబుతూ ఉండేవాణ్ణి.

కాని నేను తూర్పుప్రాంతానికి చెందినవాణ్ణి కావటంచేత నా ఉద్యోగం ఊడింది. అందుచేత నేను నేర్చుకున్న విద్యను నలుగురికీ పంచిఇచ్చే పని మానుకుని, ప్రస్తుతం వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాను. దేవుడు గీసిన గీతను మనిషి చెరిపేశాడు. ఇద్దరిలో ఎవరుగొప్పో తమరే చెప్పండి" అన్నాడు.

శశిభూషణుడి మాటలతో రాజుకు కనువిప్పు అయింది.ఏకరాజ్యంగా ఉండవలసినది నాలుగుచిన్న దేశాలుగా మారిపోయింది. దీన్నిగురించి రాజు తిరిగి మంత్రులతో చర్చించాడు.మంత్రులు ఈ సమస్యను క్షుణ్ణంగాచర్చించి, "మహారాజా,పెద్దరాజ్యాన్ని చిన్న ఖండాలుగా విభజించటంలో తప్పులేదు. ప్రాంతీయ దురభిమానాలు పెరగటానికికారణం, ఏ ప్రాంతపు రాజప్రతినిధి ఆ ప్రాంతంవాడు కావటమే.


రాజప్రతినిధులు అసమర్థులు అనటానికి లేదు. కాని ఒక ప్రాంతంవాణ్ణి మరొక ప్రాంతానికి రాజప్రతినిధిగా వేస్తే ఈ దుస్థితి కలిగేది కాదు.వారికి స్థానచలనం కలిగించండి. సమస్య పరిష్కారమవుతుంది.

ప్రజలుతామంతా ఒకదేశం పౌరులమేనని తెలిసి మసులుకుంటారు. వివిధప్రాంతాలమధ్య పోటీపోయి, సఖ్యత ఏర్పడుతుంది" అన్నారు. రాజు అలాగే చేసి దేశం అభ్యున్నతిని సాధించేటట్టుచేశాడు.

ఆ బద్ధకాన్ని వదిలించండి

ఇబ్బంది కలిగించే మలబద్ధకం సమస్య చిన్నదే అయినా అస్సలు నిర్లక్ష్యం చెయ్యకూడదు. మలబద్ధకం అంటే బోవెల్ కదలికల్లో క్లిష్టత ఏర్పడడం. విరేచనం కష్టంగా, గట్టిగా అవుతుంది. మలబద్ధకంలో రెండు రకాలు ఉంటాయి.

ఒకటి స్పోరడిక్. అంటే అప్పుడప్పుడు లేదా ప్రయాణాలువంటి సమయాల్లో, డైట్‌లో అవాంతరాలు ఎదురయినప్పుడు కలిగేది. రెండోది దీర్ఘకాలికం. నెలలు, సంవత్సరాల తరబడి కొనసాగుతుంది. అసలెందుకు ఈ సమస్య తలెత్తుతుందో ముందుగా తెలుసుకోవాలి. జీర్ణప్రక్రియలో ఆహారం కలోన్‌ద్వారా కదులుతుంది.



నీరు డ్రైన్ అయిపోతుంటుంది. ఘన వ్యర్థపదార్థాలు మిగిలిపోతాయి. బాగా ఎక్కువ నీరు వెలికిపోతే లోపలి వ్యర్థం చాలా గట్టిగా అయిపోతుంది. పొడిబారి, వెలికిరావడం కష్టంగా, అసౌకర్యంగా వుంటుంది. తర్వాత ఇదే మలబద్ధకంగా పరిణమిస్తుంది. అయితే దీనికి చికిత్స చాలా సులువు. జీవనశైలి మార్పులతో సులువుగా సాధ్యపడుతుంది.

పీచు

మన ఆహారంలో పీచుపదార్థం తప్పనిసరిగా ఉండాలి.ఇది విరేచనంలో నీటిని పట్టివుంచుతుంది. దీనివల్ల స్టూల్ సులువుగా పాస్‌చేసే వీలుంటుంది. చాలామంది తగినంత పీచుపదార్థాలు తినరు.

నీరు

నీరు : చాలినంత నీరు తాగుతుంటే డైజెస్టివ్ ట్రాక్ట్‌లో కదలికలు చాలా బావుంటాయి.

రోజుకు ఎనిమిది గ్లాసుల నీళ్ళు అన్నదాన్ని నిక్కచ్చి నిబంధనగా పెట్టుకోకూడదు. ఓ నీటి సీసా పక్కన పెట్టుకుని రోజంతా సమంగా తాగుతుంటే చాలు.

వ్యాయామాలు

ఆహారాన్ని పక్కనపెడితే మలబద్ధకం సమస్యకు వ్యాయామాలుకూడా ఓ పరిష్కారం. శరీరం వెలుపలి కదలికలు, చురుకుదనం అంతర్గత కదలికలపై ప్రభావం చూపుతాయి. ఏ రకం వ్యాయామం చేస్తున్నామన్నది ముఖ్యం కాదు. ఎటువంటి ఎక్సర్‌సైజులు చేసినా ఫలితం వుంటుంది.

ఆహారం తిన్నతర్వాత పావుగంటపాటు వాకింగ్ చేసినా అద్భుత ఫలితాలుంటాయి. జీవనశైలి మార్పుల వల్ల ఆశించిన ఫలితాలు కనిపించకపోతే దీర్ఘకాలిక మలబద్ధకాన్ని ఎదుర్కొంటున్నట్లు లెక్క. దీనికి వైద్య సహాయం కావాల్సిందే. లాక్సాటివ్ లేదా స్టూల్ సాఫ్టెనర్ సిరప్‌లు వాడాల్సివుంటుంది. వీటిని ప్రయత్నించే ముందు వైద్యులను సంప్రదించాలి.

సరైన మోతాదు, మందులను వాళ్ళు సూచిస్తారు.

వేటిలో ఎంత పీచు



కిడ్నీ బీన్స్ ఉడికించినవి
ఒక కప్పు 16.5 గ్రా



రాస్ప్‌బెర్రీస్ పచ్చివి
ఒక కప్పు 8.0 గ్రా



స్ప్లిట్‌పీస్ ఉడికించినవి
ఒక కప్పు 16.3 గ్రా



యాపిల్ ఒకటి
చర్మంతో 4.4 గ్రా

పీచుపదార్థం ఒక్కోదానికి ఒక్కో విధంగా మారుతుంటుంది.

రోజుకు 25 నుంచి 30 గ్రాముల పీచువుండాలి. కాని, అనేకమంది సగటున 15 గ్రా. పీచుమాత్రమే తీసుకుంటుంటారు. బీన్స్, బఠాణీలు, యాపిల్స్, రాస్‌బెర్రీలలో పీచు అత్యధికంగా వుంటుంది. అలా అని పీచును మితిమీరికూడా తీసుకోకూడదు.

ఇలా ఒక్కసారిగా అతిగా తీసుకుంటే వ్యతిరేక ప్రభావం వుండి, మలబద్ధకానికి కారణం అవుతుంది. అతిగా ఫైబర్ తీసుకోవడంవలన గ్యాస్ట్రో ఇన్‌టెస్టినల్ ట్రాక్ట్‌లో పీచు బాల్‌మాదిరి పనిచేస్తుంది. ప్రతిదాన్నీ నెమ్మదింపజేస్తుంది.

పండ్లు, కూరగాయలు, బీన్స్, ఆహారధాన్యాలు నెమ్మదిగా డైట్‌లో భాగం చేసుకుంటూ తగిన మోతాదులో పీచును అందిస్తుండాలి.

అవసరమైన చికిత్సలు సిఫార్సు చేస్తారు. కొన్నిసార్లు మలబద్ధకం వాడే మందుల ప్రభావంవలన కూడా కలగవచ్చును.

పెయిన్ కిల్లర్లు,యాంటీ డిప్రెసెంట్స్, క్యాల్షియం-ఛానల్ బ్లాకర్లువంటి బ్లడ్‌ప్రెజర్ డ్రగ్స్, ఐరన్ సప్లిమెంట్లు,అల్యూమినియం,క్యాల్షియం ఉండే యాంటాసిడ్లు వాడుతున్నప్పుడు ఈ సమస్య తలెత్తవచ్చు.

ఈ మందులు డైజెస్టివ్ ట్రాక్ట్ నరాలపై పని చేస్తాయి లేదా స్టూల్స్‌ను గట్టిపరుస్తాయి. ఇటువంటి సందర్భాల్లో వైద్యులకు సమస్యను వివరించాలి.బాత్‌రూమ్‌కెళ్ళాలన్న అవసరాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు. స్టూల్స్ ఎక్కువసేపు లోపలే ఉండిపోతే మరింత గట్టిపడి, పాస్ చేయడం ఇంకా కష్టమవుతుంది.

Courtesy : HEALTH & NUTRITION

Sex AND సైకాలజీ

డా॥జి. సమరం



సి.ఎల్.ఎన్.ఆర్. సికింద్రాబాద్

నా భర్త నపుంసకుడు. ఎప్పుడో ఒకసారి గాని సెక్స్‌లో పాల్గొనడు. ఒకవేళ పాల్గొన్నప్పటికీ పరిపూర్ణంగా చేయడు.నేను సెక్స్ కోరికని తట్టుకోలేక పోతున్నాను. రాత్రుళ్ళు కామాన్ని తట్టుకోలేక నా చేతి వేళ్ళని యోనిలోకి పోనిచ్చి తెగరుద్దేస్తాను.అప్పుడు గాని మనస్సు శాంతించదు. దానివల్ల యోని దెబ్బ తినిపోతుందని భయం ఉన్నప్పటికీ, నా మొగుడు నపుంసకుడు కావడంతో ఇలా చేయక తప్పడంలేదు.

నేనలా చేయవచ్చో, చేయకూడదో చెప్పండి. నా భర్తకి సెక్స్ సామర్థ్యం వచ్చే మార్గం ఏమైనా ఉందా? ఏదైనా మెడిసిన్ వాడాలా? చెప్పండి.

మీవారు అప్పుడప్పుడు సెక్స్‌లో పాల్గొం టున్నారనీ చెప్పారు. దానినిబట్టి ఆయనలో కొంత సెక్స్ సామర్థ్యం ఉన్నట్లే. సెక్స్‌లో సమర్థవంతంగా పాల్గొనలేకపోవడానికి హార్మోన్ల లోపం కారణం కావచ్చు. నరాల పనితీరులో లోపం కావచ్చు. పురుషాంగానికి రక్తప్రసరణ సరిగా లేకపోవచ్చు. ఎంజైమ్స్ అస్తవ్యస్తతవల్ల పురుషాంగం లోని రక్తనాళాలు సరిగా వ్యాకోచించకపోవచ్చు.

షుగరు కంప్లైంట్, రక్తపోటు ఉన్నవాళ్ళల్లో కూడా పురుషాంగానికి సంబంధించిన రక్తనాళాలు తగిన విధంగా వ్యాకోచించక అంగం స్తంభించకపోవచ్చు. కొందరిలో ఇంతవరకుచెప్పుకున్న లోపాలు ఏవీ కన బడవు. అయినా అంగం సరిగా స్తంభించదు. సెక్స్‌మీద ఆసక్తి ఉండదు.

ఇటువంటి పురుషుల్లో డిప్రెషన్ ఉండవచ్చు లేదా సెక్స్‌కి సంబంధించిన భయాలు, అనుమానాలు ఉండవచ్చు. దాంతో వాళ్ళల్లో సెల్ఫ్ మోటివేషన్ ఉండదు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండదు. సైకలాజికల్ ప్రాబ్లమ్స్‌వలన అంగస్తంభనలు సరిగా లేనప్పుడు సైకలాజికల్ కౌన్సి లింగ్, సైకోథెరపీ చక్కగా తోడ్పడతాయి.

కొందరి విషయంలో స్పష్టమయిన కారణం కన బడకపోయినప్పటికీ సిలిడినాఫిల్, టాడాల్ఫిల్ బిళ్ళలు వాడటంతో మంచి సెక్స్ సామర్థ్యం కలుగుతుంది. అందుకని మీరూ, మీవారూ కలిసి డాక్టరుదగ్గరకు వెళ్ళండి.మీ సమస్య తేలికగా పరిష్కారమవుతుంది.

యోనిలోకి వేళ్ళు పోనిచ్చి రుద్దడంవలన నరాలు డ్యామేజ్ అవ్వవు. చేతులు శుభ్రంగా లేనప్పుడే యోని లోకి ఇన్‌ఫెక్షన్లు ప్రవేశించే అవకాశం ఉంది. మీ వేళ్ళు శుభ్రంగా ఉంటే అటువంటి సమస్య కూడా ఉండదు.

సి.ఎస్. శ్రీకాకుళం

నా వయస్సు ఇరవై సంవత్స రాలు. సెక్స్ కోరికలు అధి కంగా ఉంటాయి. దాంతో నేను విపరీతంగా హస్త ప్రయోగం చేస్తాను.హస్త ప్రయోగము చేయనిదే రాత్రిపూట నిద్ర కూడా పట్టదు. హస్తప్రయోగం తప్పని తెలుసు. అయినా

Who have difficulty maintaining an erection (erectile dysfunction) usually have a normal sex drive

భిన్నమైన సెక్సీ ఊహలు సహజమే

వయసు వచ్చినప్పటినుండి ఎంత అదిమిపెట్టా లని ప్రయత్నంచేసినా తన్నుకొస్తాయి సెక్సీ ఆలోచనలు. ఆరంభంలో అవి కేవలం ఆలోచనలే. అప్పుడప్పుడే విప్పుకుంటున్న శారీరక మార్పులు, కొత్తగా వచ్చిన అంగాలు, వాటి విన్యాసాలగురించి ఎవరికి వారు ఆలోచిస్తారు.

ఆరంభంలో కంగారుపడతారు. తొలిసారి నిద్ర లోనే స్ఖలనమైన కుర్రాళ్ళ కంగారు అంతా ఇంతా కాదు. అదేవిధంగా నెలవారీ వచ్చే బహిష్టుగురించిన భయాలు అమ్మాయిలను వెంటాడుతాయి. అటు వంటివాటికి అలవాటుపడినతర్వాత ఇక ఆ అంగాల వాడకంగురించిన ఊహలు మొదలవుతాయి.

సెక్సీ ఆలోచనలు లేవనిగాని, సెక్సీ కలలు కన మనిగాని ఎవరైనా చెపితే నమ్మకండి. అటువంటి వారు అబద్ధాలన్నా చెపుతుండాలి లేదా వారిలోఏదో లైంగికపరమైన లోపమైనా ఉండివుండాలి. అవేవీ లేనివారికి ఊహలు ఆగవు. కలలు తగ్గవు.

లైంగిక అనుభవంమీదికి వెంటనే మనసు పోతుంది కొందరికి. లైంగిక అనుభవంమీదకు పోకపోయినా తగిన తోడు గురించిన ఆలోచనలు మొదలవుతాయి.అవి నిరంతరం వుండకపోయినా తాము కలలుకనే భాగస్వామి లక్షణాలకు దగ్గరి లక్షణాలు కలిగినవారిని చూడగానే వారితో సెక్సీ అనుభవం గురించిన ఆలోచన వస్తుంది.

ఒకసారి మనసు ఒకరిమీద కేంద్రీకృతమైతే ఇక వారితో విహరించటం సహజం. అటువంటివారితో ఎటువంటి పనికైనా సిద్ధం. పడకగదిలో చేసుకునే ప్రతి పనినీ వారు ఊహల్లో పదేపదే చేస్తారు కలల్లో. ఇటువంటి ఊహలు కోరుకున్నవారితో వుండటంలో తప్పు లేదు.కాని కలలు, ఊహలు ఆ స్థాయిని మించి మరింత ముందుకు వెళతాయి.

ఒక్కరిని మించిఎక్కువమందితోలైంగికానందం కలలు కనటం కూడా సహజం. ఒకరోజు ఒకరితో అయితే మరుసటిరోజు మరొకరితో కలలో లైంగిక అనుభవాన్ని ఆనందించటం యవ్వనంలో దాదాపు ఇరవైశాతంమంది చేసే పనే.

పురుషులలో అధికంగా ఇటువంటి ఊహలు, కలలు వస్తాయి. అమ్మాయిలలో కొంచెం తక్కువగా వుంటాయి. అవి సామాజిక ఆంక్షలవల్ల, ఆడపిల్ల తప్పు చెయ్యకూడదన్న సాంప్రదాయ బోధనవల్ల బలవంతంగా ఆ ఊహలను అణుచుకోవటమే తప్పించి వాస్తవంలో వారిలోకూడా ఎక్కువమందితో అనుభవం కావాలనే వుంటుంది.

అందమైన మగవాళ్ళు అందునా సినీహీరోలు. ప్రముఖ క్రీడాకారులతో లైంగిక అనుభవం పొందుతున్న కలలు అమ్మా యిలలో అధికంగా వుంటాయి.


అవతలి హీరోకి వివాహం అయినా అమ్మాయిలకు పట్టింపు లేదు. వారితో లైంగిక కలలు కంటారు.

కాని మగవాళ్ళలోమాత్రం అందమయిన తార లతో లైంగిక ఆనందాన్ని వారికి పెళ్ళి కానంతవరకే ఊహించుకుంటారు.

ఒకసారి ఆ తార పెళ్ళి చేసుకుంటున్నట్టు ప్రక టించగానే ఆమె మరెవరికో సొంతమయిపోయింది. మనకు అందుబాటులో లేదనుకుని కలలోకి రాని వ్వరు. సెక్సీ కలల్లో అసందర్భ సెక్సీ కలలు అనేకం. ఇవి వివాహితులకూ వస్తుంటాయి.

తాము సెక్స్‌లో పాల్గొంటుండగా హఠాత్తుగాఎవరి కంట్లోనో పడినట్టు, బహిరంగ ప్రదేశాలలో సెక్స్‌లో పాల్గొంటూ దొరికిపోయినట్టు కలలుకనేవారున్నారు. కాని అబ్బాయిలుమాత్రం వారూహించుకున్న అమ్మా యిల ముఖాలను చూస్తూనే సెక్స్‌లో పాల్గొంటారు.

వివిధ రకాల భంగిమల్లో సెక్స్, నీటిలో నగ్నంగా విహరిస్తూ సెక్స్, హిమాలయాలలో, అడవుల్లో ఇలా అసలు విచ్చలవిడిగా వుంటాయి కలలు, ఊహలు, ఆలోచనలు. అవేవీ తప్పు కాదు అటువంటి కలలకు కంగారుపడనక్కరలేదు. ◆



Photography : RAJ CHATURVEDI, THE MAN

మానలేకపోతున్నాను. నేను చాలా వీక్ అయిపోయాను. కండరాలన్నీ సన్నబడ్డాయి.

కళ్ళు లోపలకి పోయాయి. నరాలు పైకి తేలాయి. ముఖంలో జీవం లేకుండాపోయింది. చదువులోకూడా వెనుకబడిపోయాను. నాకు చావు దగ్గరపడినట్లేనా? లేక హస్తప్రయోగం అలవాటు నుంచి బయటపడే మార్గం ఉందా? సలహా చెప్పండి.

హస్తప్రయోగం ఏమాత్రం హానికరం కాదు. దాని వల్ల ఎటువంటి నష్టాలు ఉండవు. మీరు చెప్పిన లక్షణాలన్నీ మీ భయంలో నుంచి పుట్టుకొచ్చిన భ్రాంతి లక్షణాలే. మీ ఆరోగ్యం పర్‌ఫెక్ట్‌గానే ఉంటుంది.

అయినా భయంవల్ల నీరసించిపోయినట్లు, కండరాలు క్షీణించినట్లు, ముఖంలో జీవం పోయినట్లు భ్రాంతి చెందుతున్నారు. ఏమీ అవకపోయినా, ఏమీ లేకపోయినా అలా అయిపోయినట్లు, అలా ఉన్నట్లు ఫీల్ అవడాన్ని 'డెల్యూషన్ డిజార్డర్' అంటారు.

మీలో అటువంటి డెల్యూషన్ డిజార్డర్ హస్తప్రయోగం భయంవల్ల ఏర్పడింది. మీకు సైకలాజికల్ కౌన్సిలింగ్, సైకోథెరపీ అవసరం. దాంతో పూర్తిగా మామూలైపోతారు.మీకు అనిపించే భ్రమలన్నీ తొలగిపోతాయి. భ్రాంతి లక్షణాలు ఏమీ ఉండవు.

మీ పిచ్చి ఆలోచనలు గుర్తుకువచ్చి మీరే నవ్వుకుంటారు. హస్తప్రయోగం నష్టం చేయదుకనుక ఎవరు ఎంతకాలం చేసినా ఏమీ అవదు. దానిగురించి భయపడటం, బుర్ర చెడగొట్టుకోవడం అనవసరం.

కె.కె. రాజోలు

నా వయస్సు ***30*** సంవత్సరాలు. పెళ్ళిసంబంధాలు చూస్తున్నారు. సెక్స్ అంటేనే భయం వేస్తోంది. శోభనం రాత్రి భర్తముందు పూర్తిగా బట్టలు తీసేయడమంటే అది ఒక భయంకరమైన కలగా అనిపిస్తోంది.

ఆ విషయం తలచుకుంటేనే జుగుప్స కలుగుతుంది. అలాగే భర్త ఏం చేసినా సహకరించాలంటే నావల్ల కానేకాదు. ఈ ఆలోచనలతో నా మనస్సు అంతా గందరగోళంగా ఉంది.

నాకంటే చిన్నవాళ్ళు పెళ్ళి చేసుకుని పిల్లలను కంటున్నారు, హాయిగా, ఆనందంగా కాపురాలు చేసుకుంటున్నారు. నేను ఎందుకు ఇలా ఉన్నానో అర్థంకావడంలేదు. వచ్చేవాడు మొరటువాడయితే ఇక నా పరిస్థితి ఏమిటని మరింత భయం కలుగుతోంది. నేను పెళ్ళిచేసుకోనా, వద్దా?

మీరు తప్పకుండా పెళ్ళి చేసుకోండి.

మీకు అనవసరంగా వైవాహిక జీవితం గురించి అర్థంలేని భయాలు ఉన్నాయి. చిన్న చిన్నవాటిని భూతద్దంలో చూసి భయపడుతున్నారు.

మీకు పెళ్ళికిముందు సైకోథెరపీ అవసరం. సైకోథెరపీద్వారా మీలోని భయాలన్నీ తొలగిపోతాయి. వైవాహిక జీవితం అంటే తీయని అనుభూతులు చిగురిస్తాయి. సైకోథెరపీ చేసే డాక్టరుని సంప్రదించండి. మీరు తప్పకుండా పెళ్ళిచేసుకుంటారు.

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com




కామెడీ కథ

2034

కొలను వేంకట దుర్గా ప్రసాద్

వీరన్న ఉత్తరాది ఈశాన్య రాష్ట్రాల్లో సైనికునిగా సేవలు చేసిన తర్వాత పదవీ విరమణ తీసుకుని విజయవాడ బయలుదేరాడు.

వీరన్న ఎప్పుడో ఇరవై ఏళ్ళక్రితం సైన్యంలోచేరాడు. అప్పటికి అమ్మానాన్న బ్రతికే ఉన్నారు. పదేళ్ళ తర్వాత వాళ్ళుపోయారు - చిన్న డాబా ఇల్లు వదిలేసి. అందులో ఇప్పుడు వీరన్న బాబాయి, పిన్నీ ఉంటున్నారు. వాళ్ళకి పిల్లలు లేరు.



"పదవీ విరమణ తర్వాత అక్కడే ఎవర్నో చేసుకుని ఉండిపోకు. ఇక్కడ నీకు ఇల్లు ఉంది.

ఆ ఇల్లు నీకు అప్పగించి నిన్ను ఒక ఇంటివాడ్ని చేసి మా బాధ్యత పూర్తిచేయాలి. నువ్వు రారా వీరన్నా! అనగా అనగా వీరన్న విజయవాడ బయలుదేరాడు. ఈ ఇరవై ఐదేళ్ళలో వీరన్న విజయవాడ వచ్చింది ఒకటి రెండుసార్లు మాత్రమే.

ఒక్కసారి మాత్రం వాళ్ళ అమ్మా నాన్న పోయినప్పుడు. అవును! వాళ్ళిద్దరూ ఒకటి రెండు రోజుల తేడాతో పోయారు. వస్తే పెళ్ళి చేసుకోమని గొడవ చేస్తారని రావడం మానేశాడు. అదే బెంగతో వాళ్ళు పోయారు. తర్వాత ఇక రావడం మానేశాడు.

వీరన్న ఆలోచన వేరు. సైనికుడుగా ఉండగా పెళ్ళి చేసుకోకూడదనుకున్నాడు. పదవీ విరమణ నాటికి తన వయసు 40 అవుతుంది. అప్పుడు పెళ్ళి చేసుకున్నా ఇబ్బంది లేదు. భార్య విధవరాలు అయ్యే ప్రమాదం లేదు.

రైలు విజయవాడలో ఆగింది. అప్పుడు రాత్రి 9 అయింది. వీపున, రెండు చంకల్లోనూ, మొత్తం మూడు సంచులు మోసుకుని స్టేషన్ బయటకొచ్చాడు. అక్కడ ఆటోలన్నీ కొత్త మోడల్లో ఉన్నాయి.

ఆటో కావాలా? అని ఎవరూ అడగటానికిరాలేదు. గతంలో ఆటోవాలాలు మనిషిచుట్టూ మూగేసేవారు. ఒక ఆటో దగ్గరికెళ్ళి 'సత్యనారాయణపురం వస్తావా?' అడిగాడు. ఆటోవాలాకి అర్థం కానట్టు మొహం పెట్టాడు. "టెల్ మీ ద డోర్ నెంబర్" అన్నాడు.

వీరన్న మరింత విస్తుపోయాడు. అప్పుడు అతను ఆటోవాలాని పరీక్షగా చూశాడు. అతనొక యూనిఫామ్‌లో ఉన్నాడు. టై ఉంది, టక్ చేసుకున్నాడు. పైన టోపీ ఉంది. వీరన్న డోర్ నెంబర్ చెప్పాడు. "గెటిన్" అన్నాడు ఆటోవాలా. సంచులు లోపల పడేసి ఆటోలో ఎక్కి కూర్చున్నాడు.

ఆటోవాలా వీరన్న చెప్పిన ఇంటినెంబర్‌ని ఆటోకి ఉన్న సిస్టమ్‌కి ఫీడ్ చేశాడు. అది దారి చూపించడం మొదలెట్టింది. అయిదు నిమిషాల్లో ఆటో ఇంటికి చేరింది. ఆటోవాలా మీటర్ రీడింగ్ మెషిన్ నుంచి బిల్లు తీసి ఇచ్చాడు. రూ. 750/-లు అని ఉంది.

పర్సు తీసి డబ్బులు ఇచ్చేశాడు. చాలా సంవత్సరాలు అయింది కదా. రేట్లు బాగా పెరిగినాయి. ఉత్తరాది ఈశాన్య రాష్ట్రాల్లో కూడా దాదాపు ఇంతే కదా అనుకున్నాడు. ఆటోవాలా పూర్తిగా ఇంగ్లీషులో మాట్లాడ్డం వీరన్నకు ముచ్చటేసింది.

"ఏం చదువుకున్నావు?" అడిగాడు మూడు సంచులు తీసుకుంటూ.

"మోటార్ మెకానికల్ ఇంజనీర్" అన్నాడు.

"ఇంజనీరు అయివుండి ఆటో తోలుతున్నావా?" ఆశ్చర్యంగా అడిగాడు వీరన్న.

"ఆటో డ్రయివర్‌కి అది మినిమమ్ క్వాలిఫికేషన్" అంటూ వెళ్ళిపోయాడు ఆటోవాలా. వీరన్న ఆశ్చర్యంలో ఉండిపోయాడు.

ఈలోగా ఇంటిముందు లైటువెలిగింది. "హూ..జ్ దట్?" (ఎవరది?) గొంతు వినబడింది వీరన్నకు. అది పిన్ని గొంతుగా గుర్తుపట్టాడు. వెనక్కి తిరిగి "నేను పిన్నీ" అన్నాడు. "హో! కం.. కం" అంది.

పిన్ని ఇంగ్లీషులో మాట్లాడుతోంది ఏమిటబ్బా! అనుకుంటూ సంచులతో సహా లోపలికెళ్ళాడు.

"పిన్నీ బాగున్నావా? ఏమిటి ఇంగ్లీషులో మాట్లాడేస్తున్నావు?" అడిగాడు బూట్లు విప్పుతూ.

"వీరన్నా! ఇప్పుడేనా రావడం. రైలు పదినిముషాలు లేటు అనుకుంటా... ఆటోవాలా సేఫ్‌గా తీసుకొచ్చేశాడా?" బాబాయి అడిగాడు లోపలినుండి వస్తూ.

"ఆ... డోర్ నెంబర్

రాశీఖన్నా

సర్దుకుపోయేతత్వం ఉన్నప్పుడు జీవితంలో చాలా సమస్యలూ సర్దుకుంటాయనేది రాశీఖన్నా అభిప్రాయం. "నటిగా పేరు తెచ్చుకోవడం ఆషామాషీ వ్యవహారం కాదు.

ఎంతో కష్టపడాలి. అనేక విషయాల్లో సర్దుకుపోవాలి. కథ విన్నప్పటికీ, ఆ తర్వాతకు మార్పులు జరగవచ్చు.

మొదట అనుకున్న చిత్రీకరణలు మారిపోవచ్చు. అప్పుడు అలా కాదు, కూడదు అంటే ఒక్కోసారి మంచిపాత్ర కోల్పోవాల్సి వస్తుంది. అందుకే నేను మార్పులకు ముందుగానే సిద్ధంగా వుంటుంటా. ఒక్క నిద్ర విషయంలో మినహా మరే విషయంలో అయినా సర్దుకుపోగలను" అని తెలిపింది.



అడిగాడు. చెప్పాను" అన్నాడు వీరన్న.

"అలా కాకుండా సత్యనారాయణపురం, పార్కు దగ్గర... ఇట్లా చెపితే వాళ్ళకి అర్థంకాదు. నీకొకటి చెప్పడం మరిచాను. ఇక్కడంతా ఇంగ్లీషే. ఎవరూ తెలుగు మాట్లాడరు. అంటే ఈ తరంవాళ్ళకి అస్సలు తెలుగురాదు. మాలాగా పాతవాళ్ళు ఇంట్లో తెలుగు మాట్లాడుకుంటూఉంటాం.ఈమధ్య మీ పిన్ని కూడా ఇంట్లో ఇంగ్లీషు మాట్లాడుతోంది" అన్నాడు.

"అదేమిటి బాబాయ్ ఇంతమార్పు. నాకెప్పుడూ చెప్పనేలేదే?" అన్నాడు వీరన్న.

"ఒరే! నువ్వు మాతో మాట్లాడిందెప్పుడు? ఎప్పుడో ఏడాదికోసారి. అదీ అయిదో పదినిముషాలు. సర్లే, ముందు స్నానంచేసి భోజనంచెయ్యి. తర్వాత మాట్లాడుకుందాం. ఈ ఊళ్ళోనేకాదు, ఈ రాష్ట్రంలో జరిగిన మార్పులు చూసి నువ్వే ఆశ్చర్యపోతావు.

నువ్వు 2014లో ఊరు వదిలి వెళ్ళావు. మధ్యలో ఒకటిరెండుసార్లు తప్ప ఇప్పుడు 2034లో వచ్చావు" అన్నాడు. వీరన్న స్నానాదులు ముగించాడు.

భోజనానికి కూర్చున్నాడు. వాళ్ళిద్దరి భోజనం ముందే అయిపోయింది. వడ్డన దగ్గర పిన్ని ఇంగ్లీషులో మాట్లాడ్డం మొదలెట్టింది.

"పిన్నీ! నీకు దండం పెడతాను. తెలుగులో మాట్లాడు. నేనిక్కడికి వచ్చింది తెలుగువాడిగా బతకడానికి" అన్నాడు వీరన్న.

పిన్నినవ్వింది "ఒరే!నేను దాదాపు తెలుగుమర్చిపోయే స్థితిలో ఉన్నానురా. నువ్వొచ్చావు. మళ్ళీ తెలుగు మాట్లాడతాను" అంది.

"మరి బాబాయి ఇంట్లో తెలుగు మాట్లాడడా?"

"కోపం వచ్చినప్పుడు తెలుగులో మాట్లాడతారు. ఇరుగుపొరుగు వాళ్ళకి అర్థం కాకుండా!" అంది.

"అంటే ఇరుగు పొరుగు వాళ్ళు కూడా తెలుగు మాట్లాడరా" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఒరే వీరన్నా! ఇక్కడ జనం తెలుగు భాష ఎప్పుడో మర్చిపోయారు. పాతవాళ్ళు తెలుగులో మాట్లాడితే మిగతా జనం వాళ్ళని గ్రహాంతర వాసులుగా వింతగా చూస్తారు. అయినా రేపట్నుంచి నువ్వు ఇక్కడే ఉంటావుగా. నీకే అన్నీ అనుభవం అవుతాయి. నేను చెప్పనక్కర్లేదు" అన్నాడు బాబాయి.

వీరన్న భోజనం ముగించి, పిన్నిబాబాయిలతో తెలుగులో ముచ్చటిస్తూ నిద్రలోకి జారుకున్నాడు. తెల్లవారింది. వీరన్న ముందే లేచాడు. ఆరుకల్లా తయారు అయిపోయాడు బయటకు వెళ్ళటానికి.

"వీరన్నా! ఇడ్లీనా, దోశా?" అడిగింది పిన్ని.

"ఏదోఒకటిపిన్నీ.నీకు ఏదిసులువైతే అది"అన్నాడు బాబాయిపక్కన కూర్చుంటూ. టిఫిన్ ముగించిలేచాడు"ఒరే వీరన్నా, బయట ఏవీ తినకు. ఇప్పుడు నువ్వు తిన్న ఈ టిఫిన్ ఆరొందలనుంచి ఏడొందల దాకా ఉంటుంది.

పైగా క్రెడిట్ కార్డు ఉంటే గానీ, నెగ్గుకురాలేవు. నీదగ్గర క్యాష్ చాలా జాగ్రత్తగా వాడుకో. నీకేం కావాలన్నా ఇంట్లోనే పిన్ని చేసి పెడుతుంది" అన్నాడు.

"సినిమాకి వెళ్దామని. తెలుగు సినిమా చూసి చాలారోజులయింది" అన్నాడు వీరన్న.

"నీదగ్గర క్యాష్ సరిపోదేమోరా? ఓ పని చెయ్యి. నువ్వు ఏ సిన్మాకి వెళ్ళదల్చుకున్నావో, ఆ హాలు పేరు మెసేజ్ ఇవ్వు. నీకు ఆన్‌లైన్‌లో సీటు ఏర్పాటు చేయిస్తాను" అన్నాడు బాబాయి.

"అలాగే బాబాయి!"అంటూ బయటకు వచ్చాడు. చుట్టూ చూశాడు. అన్నీ పెద్దపెద్ద భవంతులు. తమదే చిన్న డాబా ఇల్లు. అదీ బాబాయి కాస్త మోడ్రన్‌గా తయారు చేయించాడు కాబట్టి బాగుంది.

స్టేషన్ నుంచి సంచులతో ఊరు చూసుకుంటూ నడిచి వచ్చేద్దామనుకున్నాడు ఇంటికి.

ఇంకానయం. అలా చేసివుంటే ఇప్పటికీ తమ ఇల్లు కనుక్కొని ఉండకపోదును అనుకున్నాడు.

అలా నడుచుకుంటూ దగ్గరవున్న ఆధునిక సినిమా హాలుకి చేరుకున్నాడు.

ఈలోపు అతను గమనించింది ఏ ఒక్కరూ తెలుగులో మాట్లాడకపోవడం. అందరూ ఇంగ్లీషులోనే గడగడా మాట్లాడేస్తున్నారు. చిన్నచిన్న షాపువాళ్ళు ఇంగ్లీషే మాట్లాడుతున్నారు. రోడ్డుపక్కన నాలుగు చక్రాల తోపుడుబండి కనపడింది.

దానిలో రకరకాల పళ్ళున్నాయి. సరదాగా అతన్ని పలకరించాడు. అతనూ పూర్తిగా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నాడు. వీరన్నకి పరిస్థితి అర్థమవుతోంది.

ఇది ఇంగ్లీషు రాజ్యంఅనుకున్నాడు. సినిమా హాలులోకి చేరుకుని బాబాయికి మెసేజ్ ఇచ్చాడు. పది నిముషాల్లో వీరన్నకు సీటు నెంబర్ హాలు వాళ్ళనుంచి మెసేజ్‌వచ్చింది.వీరన్న హాల్లోకి వెళ్ళి కూర్చున్నాడు.

సినిమా మొదలయింది. అన్నీ తెలుగు మొహాలే. తెలుగువాతావరణమే. కానీ డైలాగులన్నీ ఇంగ్లీషులోనే పాత్రలు పలుకుతున్నాయి. వీరన్నకి ఒళ్ళు మండిపోయింది. చాలా ఏళ్ళకు ఏదో తెలుగు సిన్మా చూద్దామని వస్తే, ఇదేమిటీ అనుకున్నాడు.

అనుభవం కోసం, చుట్టూ వున్న కొద్దిమందిజనాన్ని పరిశీలించడం కోసం ఉండిపోయాడు. సినిమా వదిలేశారు. జనం బయటకొస్తున్నారు.ఒక పిల్లాడు ఏదో ఒక బిస్కట్‌పాకెట్ కవరు నలిపి పక్కనున్న డస్ట్‌బిన్ లోకివిసిరేశాడు.అది అందులోపడకపక్కనపడింది.

వెంటనే అక్కడ వున్న స్వీపర్ గబగబా వచ్చి ఆ పిల్లాడ్ని ఇంగ్లీషులో గట్టిగా మందలించింది.ఆ పిల్లాడి తల్లిదండ్రులు ఆమెకు సారీ చెప్పారు. ఇంగ్లీషు భాష ఇక్కడ బాగా ముదిరిపోయిందన్న మాట. బహుశా ఆ స్వీపర్ డిగ్రీ చదివి ఉంటుంది అనుకున్నారు.

ఓపిక వున్నంత వరకు ఆకలేసేవరకు తను చిన్నప్పుడు తిరిగిన ప్రదేశాలన్నీ, పాత రూపాలు గుర్తుచేసుకుంటూ నడిచాడు. నగరం పూర్తిగా మారిపోయింది. ఊరిని ధ్వంసం చేసి కొత్త నగరం కట్టినట్టుగా ఉంది వీరన్నకి.

చూసింది మార్నింగ్ షో. అందువల్ల భోజనంవేళకి ఇంటికి చేరుకున్నాడు దారిని గుర్తుపెట్టుకుని.

"ఏరా! ఎలా ఉంది మార్పు" బాబాయి నవ్వుతూ అడిగాడు.


వినూత్న ఆవిష్కరణలు ప్రతి ఒక్కరి జీవిత లక్ష్యంతోపాటు జాతీయ లక్ష్యం కావాలి... ఆ ఆవిష్కరణలే దేశాన్ని ముందుకు నడిపిస్తాయి.

-డా॥ మషేల్కర్, శాస్త్రవేత్త



"హాకీ టీమ్ మాజీ కెప్టెన్ సందీప్‌సింగ్ బయోపిక్‌లో నటిస్తున్న తాప్సీపన్ను హాకీ గేమ్ కిట్‌తో తెగ కుస్తీలుపట్టి పట్టుదలగా ప్రాక్టీస్ చేస్తోందట.

సందీప్ పంజాబీ కాబట్టి కీలక సన్నివేశాలను అక్కడే తీయడానికి ప్లాన్ చేశారు. "నా జీవితంలో ఆటలనేవి ముఖ్యమైన భాగం. ఇండియాలో నా ఫేవరెట్ ప్రదేశం పంజాబ్. అక్కడ జరగబోయే ఈ సినిమా షూటింగ్‌కోసం ఆత్రుతపడుతున్నా. ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఇంకొంచెం ప్రాక్టీస్ చేయాలి" అంటోంది తాప్సీపన్ను.



"అదేమిటి బాబాయ్! తెలుగు సిన్మా చూద్దామని వెళితే అంతా ఇంగ్లీషు డైలాగుల సినిమా చూపించావు!" అన్నాడు వీరన్న.

"నీకు మార్పు తెలియడంకోసం విషయంచెప్పలేదు. ఇప్పుడు అర్థమయిందా ఈ రాష్ట్రమంతా ఇంగ్లీషుమయం. చెత్తకుండీలో ఏరుకునేవాడికి కూడా ఇంగ్లీషు తప్ప తెలుగు తెలియదు.

భోజనం ముగించాడు.

"బాబాయి! సాయంత్రం అమ్మవారి గుడికి వెళ్ళి దర్శనం చేసుకువస్తాను!" అన్నాడు వీరన్న.

"సరే, దాన్ని గురించి సాయంత్రం మాట్లాడుకుందాం. విశ్రాంతితీసుకో!" అన్నాడు బాబాయి.

రైలు ప్రయాణం బడలికతో వున్న వీరన్నకి, కాస్త విశ్రాంతి అవసరం అనిపించింది.

సాయంత్రం లేచి స్నానంచేశాడు. గుడికి వెళ్ళటానికి తయారయ్యాడు. "గుళ్ళలో పూజారులకు కూడా ఇంగ్లీషు అలవాటయ్యింది. వాళ్ళు గోత్రనామాలు ఇంగ్లీషులో అడుగుతారు. మిగతాతంతు నీకు అర్థం కాదు. అనుభవం వున్నవాళ్ళు అర్చన, మంత్రపుష్పం చదవటం చేస్తారు. కొందరు అదీలేదు.

ఇంగ్లీషు భాషవల్ల మన సంస్కృతి సంప్రదాయాల మీద లక్ష్యం లేకుండా పోయింది. గుళ్ళకు కూడా భక్తులు వెళ్ళడం మానేశారు. వీరికి తెలుగు రాదు కనుక దేవుళ్ళని ఇంగ్లీషులోనే మొక్కుకుంటారు.

శుక్ర ఆదివారాల్లో మిగతా గుళ్ళలో సోమ, శని వారాల్లో కాస్త భక్తుల తాకిడి ఉంటుంది. కానీ పాపం, పూజ చేయించుకున్నామన్నా తృప్తి లేకుండాపోతోంది" అన్నాడు. "సరే బాబాయి! అమ్మవారి దర్శనం చేసుకుని వస్తాను.

వీలునుబట్టి మిగతా అర్చన కార్యక్రమం వున్నట్టయితే అదీ చేయిస్తాను" అన్నాడు వీరన్న.

వీరన్న గుడికి వెళ్ళి అమ్మవారి దర్శనం చేసుకున్నాడు. నగరంలో నాగరికతలో మార్పువుంది కానీ, ఆమెకు చేసిన అలంకారంలో ఆమె చూపులో మార్పులేదు. వీరన్నకు మనశ్శాంతి కలిగింది. అతనిలో ఏదో లక్ష్యం ఏర్పడింది.

ఇంటికి తిరిగివస్తుండగా దారిలో ఒక స్కూలు గ్రౌండ్‌లో ఏదో బహిరంగ సభ జరుగుతోంది. పార్టీ కార్యకర్తలు జనాన్ని సర్దుతున్నారు. వీరన్న అక్కడ కాసేపు నిలబడ్డాడు. వేదికమీద నేతలు, పెద్దలు అందరూ ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు.

కర్రలతో ఇంగ్లీషులో తిడుతూ జనాన్ని అదుపు చేస్తున్నారు కార్యకర్తలు.

అక్కడ మిర్చిబజ్జీలు, మసాలాలు, పల్లీలు అమ్ముకునేవాళ్ళు కూడా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు. అసలు తెలుగు అంటే ఏమిటో వారికి తెలియదు.

వీరన్న తలపట్టుకుని ఇంటికి చేరాడు.

"బాబాయ్! ఈ మార్పుని నేను జీర్ణించుకోలేక పోతున్నాను!" అన్నాడు ఆవేదనగా.

"నువ్వు ఈ మార్పుని ఒక్కసారిగా అనుభవించడం వల్ల బాధపడుతున్నావు. మేం అలా కాదు గడిచిన సంవత్సరాలతో పాటు మేమూ మార్పు చెందుతూ వచ్చాము. అలవాటుపడిపోయాము" అన్నాడు బాబాయి కాస్తంత బాధగా.

"బాబాయ్ ఇంతమార్పు నాగరికతలో పెరుగుదల వచ్చిందికదా. మరి అవినీతి, లంచ గొండితనం, అత్యాచారాలు, కబ్జాలు, హత్యలు, దోపిడీలు బాగా తగ్గాయా?" అని అడిగాడు వీరన్న.

"భాషమారితే, ఇవన్నీ తగ్గుతాయా? అవి అలాగే ఉన్నాయి. ఇంగ్లీషు భాషవల్ల ఇంకా నేరాలు పెరిగాయి. రౌడీలు లేరు. మాఫియాలున్నాయి. వారి సాహిత్యంలో అనేకదా ఎక్కువ.

నీ చిన్నప్పుడు అనేక ఆర్థికనేరాలు చేసిన వాళ్ళు వున్నారు. వాళ్ళంతా బాగా పెద్దపెద్ద చదువులు చదువు కున్నవారే. ఇంగ్లీషులో పండితులే. సామాన్యుడు ఆర్థికనేరాలకు పాల్పడే తెలివి తేటలు ఎక్కడ్నుంచి వస్తాయి?" ఎంత క్యాష్‌లెస్, ఆన్‌లైన్ వ్యవహారాలయినా, దుర్మార్గులు అవినీతికి అనేక మార్గాలు కనిపెడతారు" అన్నాడు బాబాయి.

"సరే బాబాయ్! మన ఇంటి ఎదురుగా ఉన్న ఇంట్లో మన దూరపు బంధువులు ఉండేవారు. వారికో అమ్మాయి ఉండేది. ఓ బడిలో టీచర్‌గా పని చేసేది. జీతం పదిహేనువేలకు సంతకం చేయించుకుని చేతికి ఐదువేల రూపాయలు మాత్రం ఇచ్చారని నీతో ఒకసారి చెప్పింది.

అప్పుడు నన్ను అమ్మాయికి తోడుగా బడికి పంపించి విషయం కనుక్కోమన్నావు. నేను వెళ్ళి అడిగితే, ఇక్కడ పద్ధతి ఇంతే, ఇష్టమయితే చెయ్యమను, లేకపోతే మానెయ్యమను అన్నాడు బడిలో పెద్దమనిషి. ఇప్పుడు ఆ అమ్మాయి ఎక్కడుంది బాబాయ్. పెళ్ళయ్యిందా?" అడిగాడు.

"పాపం ఆ అమ్మాయి వాళ్ళ నాన్నపోయాడు. తర్వాత ఇల్లు అమ్మేసి దగ్గర్లోనే అద్దెకుంటున్నారు. పిన్నికి బాగా తెలుసు. పెళ్ళికాలేదు. పెళ్ళికావాలంటే లక్షలు లక్షలు కావాలి. పెళ్ళి తంతు చేసే పురోహితులు ఇక్కడ దొరకరు. బయట రాష్ట్రాలనుంచి పిలుచుకురావల్సిందే. అందుకని అంతా రిజిష్టర్డు మ్యారేజ్ చేసుకుంటున్నారు. లేదంటే సహజీవనం. అదీ దుర్గతి" అన్నాడు బాబాయి.

"బాబాయ్! అమ్మాయి ఒప్పుకుంటే నేను పెళ్ళి చేసుకుంటాను!" అన్నాడు. బాబాయి, పిన్నీ సంతోషించారు. ఆ అమ్మాయి జ్యోతి కూడా పెళ్ళికి ఒప్పుకుంది. పెళ్ళి తెలుగు సంప్రదాయంగా వీరన్న జ్యోతిని చేసుకున్నాడు. అందుకు ఇతర రాష్ట్రాల్లో వున్న మిత్రులు అతనికి సాయపడ్డారు.

నాలుగు రోజుల తర్వాత వీరన్న, జ్యోతి ఇంటి ముందు ఒక బోర్డుపెట్టారు. ఇచ్చట తెలుగు నేర్పబడును. మాతృభాషతో మంచి పౌరుడిగా తయారు చేస్తాము" అని.

ఈ బోర్డు ఇంగ్లీషులోనే వ్రాయించాల్సిన అవసరం వుందని వేరే చెప్పనక్కర్లేదు.

(మాతృభాష స్థానాన్ని ఇంగ్లీషు భాష ఆక్రమిస్తే ఎలా ఉంటుందో ఊహించివ్రాసిన ఉదాహరణలు ఇవి. స్థలాభావం వల్ల మిగిలిన విషయాలు అనేకం పాఠకుల ఊహకు వదిలేస్తున్నాను.)

ఇప్పుడిక యు.పిలో నేరస్తులకు రెండే మార్గాలున్నాయి. ఒకటి లొంగిపోయి జైలులో వుండటం లేదా ఎన్‌కౌంటర్‌తో నరకానికి వెళ్ళటం.
-యోగి ఆదిత్యనాథ్, యు.పి. సి.ఎమ్.



Cell : 81860 00039 www.themoneyworkshop.com

సురేష్ పద్మనాభన్



మూఢనమ్మకాలకు స్వస్తి పలకండి. అవి మనల్ని బలహీనులుగా మారుస్తాయి. ఈ మూఢనమ్మకాలు, అర్థంలేని ఆలోచనలకి, మనకు డబ్బు రావడానికి లేదా కోల్పోవడానికి సంబంధం లేనేలేదు.

Each thing has beauty but not every one seesit

ఐ లవ్ మనీ

ఇది చదివినవారికి డబ్బు వశమవుతుంది

"నేను బయలుదేరుతుంటే సరిగ్గా రోడ్డుమీద నల్లపిల్లి వెళుతూ కనిపించింది. నల్లపిల్లి అంటే దురదృష్టం తెచ్చేది కదా! మరి అలా నల్లపిల్లి కనిపించినప్పుడు నేను ఏంచేయాలి?"

ఈ ప్రశ్న నన్ను ఎంతమంది వేశారో లెక్కలేదు. ఎంతమందికి సమాధానం చెప్పానోకూడా లెక్కలేదు. అయినా ఇప్పటికీ కొత్తవారు అడుగుతూనేవుంటారు. వారికోసం మళ్ళీ ఒకసారి వివరంగా చెపుతాను. నేను చెప్పే సూచనలను జాగ్రత్తగా అనుసరించండి.

నల్లపిల్లి మీకు ఎదురువచ్చినప్పుడు ముందుగా ఆగండి. ఆ తరువాత రెండు అడుగులు వెనక్కి వేయండి. పిల్లిని దాని దారిన దాన్ని రోడ్డుదాటి పోనివ్వండి. ఆ తర్వాత రెండునిమిషాలు మవునంగా నిలబడండి. రెండు నిమిషాలు ముగియగానే కుడి కాలుతో ముందుకు అడుగు వేయండి.

ఎప్పుడూ తొలి అడుగు కుడికాలుతోనే పడాలి. దానివెంటనే ఎడమ కాలు వేయండి. మూడడుగులు ముందుకు వేసి... తల కుడివైపు తిప్పిచూడండి. తర్వాత ఎడమవైపు తలతిప్పి చూడండి.

ఎదురుగా ఇంకా ఏమయినా నల్లపిల్లులు ఉన్నాయేమో ఒకసారి గమనించండి. ఏమీ రావటంలేదనుకున్నతరువాత మీ దోవన మీరు వెళ్ళండి.

నేను చెప్పిన సూచనలన్నీ తు.చ. తప్పక ఎప్పుడు పాటించాలంటే మీరుగనుక ఒక ఎలుకైతే పాటించాలి. అంతేకాని, మనిషి అయితే పాటించక్కర్లేదు.

భగవంతుడు మనిషికి అనేక శక్తులను అందించాడు. కాలంతోపాటు మనిషి వాటిని కోల్పోయాడు. అనేక మూఢనమ్మకాలతో తన జీవితం ముడివేసుకున్నాడు. ఫలితంగా అతను బలహీనుడయ్యాడు.

తనను వేధిస్తున్న అర్థంలేని మూఢనమ్మకాలను ప్రశ్నించటంకాని, హేతువుతో వాదించటంకాని మానేశాడు. ఈ మూఢనమ్మకాలు, అర్థంలేని ఆలోచనలలో ఏ ఒక్కదానికైనా మనిషికి డబ్బు రావడంతో లేదా మనిషి డబ్బు కోల్పోవడంతో సంబంధం ఉందా?

హుందాగా, గౌరవంగా జీవిద్దాం. భగవంతుడు మనకు ఇచ్చినటువంటి శక్తులలో కనీసం కొంత శాతం అయినా ఉపయోగిద్దాం.

(వచ్చేవారం వస్తా)

సీరియల్

వసంతసేనా చారుదత్తం

"ఎడ్లు తెగిపోలేదు గదా, పగ్గాలు చచ్చిపోలేదు కదా! నువ్వు చావలేదుగదా?"
"అంతేనండి, మీరెలా అంటే అలాగేనండి"

"బావా! రా! బండి చూద్దాం. బావా! నువ్వు నాకు గురువ్వి. పరమగురువ్వి. నా మీద ఆదరం గలవాడవని, నాలోనివాడవనీ గౌరవంగా చూస్తున్నాను. నువ్వు ముందు బండెక్కు" అని విటుడితో అన్నాడు శకారుడు. విటుడు బండి ఎక్కబోతుండగా, ఏదో గుర్తుకువచ్చినవాడిలా శకారుడు ఇలా అన్నాడు-

"కానీ,నువ్వుండు.అయితే ముందు ఎక్కబోతున్నావుగదా! నీ బాబుదా బండి, నాది. కనుక నేను ముందు బండెక్కు తాను"

"మరి ఇదివరకు అలా అన్నావేం?"
"నా ఇష్టం. నేను ఎలా అన్నా అంటాను. అలా అన్నా సరే,బాబూ, నువ్వే ముందు ఎక్కు అని నువ్వు అనాలి" నక్కలా గురగుర అన్నాడు శకారుడు.

అరే నీ పిండాకూడు కుక్కలకేయా అనుకుంటూ, పైకి "సరే, నువ్వే ఎక్కు" అన్నాడు విటుడు.

"ఇదే ఎక్కుతున్నాను. అబ్బీ బండి తిప్పు" బండివాడు బండి తిప్పి, "ఎక్కండి" అన్నాడు.

శకారుడు బండెక్కి లోన చూచి, గభీమని ఉరికి, విటుణ్ణి కౌగిలించుకొని, "బావా! చచ్చాను. చచ్చాను. రాక్షసో, దొంగవాడో బండిలో కూచున్నారు.

బండిలో ఉన్నది రాక్షసే అయితే, ఇద్దర్నీ దోచుకుంటుంది. దొంగైతే ఇద్దర్నీ తినేస్తాడు" అన్నాడు బెదురుతూ శకారుడు.

"భయపడకోయ్! ఈ ఎడ్లబండి లోకి రాక్షసో, దొంగో ఎలా వస్తారు?

ఈ ఎండవేడికి కళ్ళు బైర్లు కమ్మి, బండి వాడి చొక్కా చూసి, గాభరపడ లేదు గదా!" సముదాయిస్తూ అన్నాడు విటుడు.

"నాయనా! బండీ, బతికున్నావా?"
"ఉన్నానండీ!"

"బావా! బండిలో ఎవరో ఆడది ఉంది, చూడు" అన్నాడు శకారుడు.

"ఏమిటీ! ఆడదా? తిన్నగా కళ్ళు కనబడని ఎద్దుల్లాగ సాధారణంగా దారిలో తలవంచుకుపోతుంటాం.నలుగురిలో గౌరవభంగం అని నా చూపు కులస్త్రీ అని చూడడానికి కూడా భయపడుతుంది" అన్నాడు విటుడు.

ఖలందర్

వసంతసేన ఆశ్చర్యంగా తనలో- 'ఏమదీ! నన్ను బాధపెట్టే రాజశ్యాలకుడు సిద్ధమైనాడు.

దౌర్భాగ్యురాలిని. బెదురుగావుంది. చవిటి పఱ్ఱలో పడ్డ విత్తనాల గింజవలె నా రాక నిష్ఫలమైనది. ఇప్పుడేం చెయ్యను?" అనుకుంది.

"ఈ ముసలి బండివాడు భయపడిపోయి, బండిలోకి చూడ్డంలేదు.

బండిలోకి నువ్వు చూడు" అన్నాడు శకారుడు.

"అలాగేలే!" అన్నాడు విటుడు.

"ఏమిటీ! నక్కలెగురుతున్నాయి. కాకులు నడుస్తున్నాయి.రాక్షసి బావను కళ్ళతో తినేస్తుంది. పక్కలో చూస్తుంది. నేనింక పారిపోతాను" అన్నాడు శకారుడు. విటుడు బండి ఎక్కి వసంతసేనను చూశాడు.

ఆమె బెదిరిపోతూ చూస్తోంది. విచారంగా తనలో, "ఏమీ! ఆడ లేడి పెద్దపులి వెంటబడిందా?ఆహో ఎంతకష్టం? ఇసుకతిన్నెలపై శయనించి, శరత్కాలపు చంద్రుడిలా మెరిసే రాజహంసను విడిచి, ఈ ఆడు హంస కాకివద్దకు వచ్చిందా?" అనుకున్నాడు.

"వసంతసేనా! ఇది న్యాయమేనా? యుక్తంకాదే!

మొదట అభిమానం కొద్దీ తిరస్కరించి, డబ్బుకోసం తల్లికి లొంగిపోయావా?" అన్నాడు మెల్లగా.

"ఊహూఁ!" అని తల అడ్డంగా తిప్పిందామె.

"ఉదారస్వభావం లేని వేశ్యావృత్తిని బట్టి అట్లాగే అనుకోవలసివచ్చింది. నేను ముందే చెప్పానుగదా,అమ్మాయీ, ప్రియుడైనా, అప్రియుడైనా వీణ్ణి సేవించమని!"

"పొరబాటున ఈ బండివల్ల వచ్చాను. నిన్ను శరణుకోరుతున్నాను" వేడుకుంది వసంతసేన.

"భయపడవద్దులే" అని ఆమెకు అభయమిచ్చి బండి దిగాడు విటుడు.

వసంతసేనకు అభయమిచ్చిన విటుడు, శకారుడ్ని సమీపించి, "కన్యాకుమారా! నిజంగా బండిలో రాక్షసే కూర్చొని వుంది సుమీ!" అన్నాడు.

"బావా! రాక్షసి వుంటే నిన్నెందుకు దోచుకోలేదు? దొంగైతే నిన్నెందుకు తినెయ్యలేదూ?" అంటూ ఎదురు ప్రశ్నించాడు శకారుడు.

"ఆ పరీక్షలన్నీ ఎందుకయ్యా.ఈ తోటల్లోంచి కాలినడకనే ఉజ్జయినీలోకి పోతే తప్పేముంది?"

"అలా చేస్తే ఏమవుతుంది?"

"అలా చేస్తే,నీ భారీశరీరానికిన్యాయమవుతుంది, వ్యాయామం చేసినట్లవుతుంది! అలాగే ఎద్దులక్కూడా కష్టం తప్పుతుంది"

"సరే, అలాగే కానీ, బండి పోనీ! కాదు వుండనీ, దేవతలకీ, బ్రాహ్మలకి ఎదురుగుండా కాళ్ళతో నడుస్తానా! ఉహూ, పనికిరాదు. బండెక్కే వెళతాను.లేకపోతే నన్ను చూసి ఏమంటారో తెలుసా? 'ఇదిగో, రాజుగారి బామ్మర్ది నడిచి వెళ్తున్నాడు'అంటారు!" అన్నాడు శకారుడు.





జరిగిన కథ

11

ఆర్యకుడు తన ప్రియమిత్రుడైన శర్విలకుడివల్ల రాజుగారి చెరసాల నుండి బయటపడి వసంతసేన బండిలో తప్పించుకు వెళ్తాడు. చారుదత్తుడ్ని, వసంతసేనను వీరకుడి వద్ద పొగుడుతాడు చందనకుడు.

ఆర్యకుడికి అభయమిచ్చిన చందనకుడు మరో సేనాధిపతియైన వీరకుడితో గొడవపడతాడు. ఆర్యకుడి గొలుసులు తొలగించి అతడ్ని బంధవిముక్తుడ్ని చేస్తాడు చారుదత్తుడు.

చారుదత్తుడి స్నేహాన్ని కోరుతూ అతనికి కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోతాడు ఆర్యకుడు.

ఉద్యానవనంలోని చెరువుదగ్గర బట్టలు ఉతుక్కోవడానికి వచ్చిన బౌద్ధభిక్షువుని అటకాయించి దండిస్తాడు శకారుడు. పక్కనేవున్న విటుడు అడ్డంపడతాడు.

వసంత సేనను తీసుకువస్తున్న బండి, శకారుడి ముందు ఆగుతుంది. ఇక చదవండి.

విషాన్ని ఔషధంగా మార్చడంకష్టం కదా! కానీ... అనుకొని, "కన్యాకుమారా! ఇదిగో, వసంతసేన నీ దగ్గరకువచ్చింది" అన్నాడు విటుడు.

ఎంత పాపం! ఎంత పాపం! రక్షిస్తానని చెప్పి ఇతడు తనని మోసం చేశాడనుకుంది వసంతసేన. ఎలాగ ఈ ఆపద నుండి తప్పించుకునేదని ఆమె ఆలోచిస్తూ వుండిపోయింది.

"బావా! బావా! ఉత్తమ మగపురుషుణ్ణి! శ్రీకృష్ణుడ్ని! నా దగ్గరికే?" సంతోషంగా అన్నాడు శకారుడు. అతడి మొహం చింకి చాటంతయ్యింది!

"అవునయ్యా!"

"అయితే ఎప్పుడూ ఎరుగని భాగ్యం వచ్చిపడిందన్న మాట! అప్పుడు కోపం తెప్పించాను. ఇప్పుడు కాళ్ళమీద పడి సంతోషపడతాను"

"బాగా అన్నావు"

"ఇదిగో, కాళ్ళమీద పడుతున్నాను తల్లీ! అమ్మా! విను, నా విన్నపం! విశాలాక్షీ! నీ కాళ్ళ మీద పడుతున్నాను. తెల్లటిపళ్ళు, పదిగోళ్ళు గలదానా! దోసిలి ఒగ్గుతున్నాను.

కామినై నీ ఎడల తప్పు చేసివుంటే మన్నించు. నీకు దాసుణ్ణి!"

బండిలోనుంచి, కిందనున్న శకారుణ్ణి చూస్తూ,

"ఛీ!పో! నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నావ్!?" అని వసంతసేన శకారుణ్ణి ఒక్కసారిగా కాలితో తన్నింది. తనని కొట్టిన వసంతసేనని చూస్తూ,

"తల్లులు ముద్దుపెట్టుకున్నది, దేవతలక్కూడా నమస్కరించని నా



పూరీజగన్నాథ్ 'మెహబూబా' సినిమాతో తెలుగు పరిశ్రమలోకి వస్తున్న నేహాశెట్టి నటించడమన్నది తన చిన్ననాటి కల అంటున్నది.

"నాకు మూడేళ్ళ వయస్సునుంచి ఈ కల వుంది. చిన్నప్పుడే కొన్ని కమర్షియల్స్ చేశాను కూడా.

మోడలింగ్‌లోకి ప్రవేశించి, మిస్ మంగుళూర్, మిస్ సౌత్ ఇండియా వంటి పోటీల్లో పాల్గొన్నాను. కన్నడ సినిమాలో తొలిసారి నటించా.

పూరి సర్ సినిమాలో అవకాశం రావడం నాకో వరం లాంటిది. నెమ్మదిగా తెలుగు నేర్చుకుంటున్నా" అని చెప్పిందీ మంగుళూరు అమ్మాయి.

తలను నీ కాళ్ళముందు వంచితే, నేను చులకనైపోయాను కదూ! నీ కాలితో నక్క శవాన్ని తన్నినట్లు తన్నావు కదూ, ఒరే బండీ, ఈ సానిది నీకెక్కడ దొరికిందిరా?" గర్జించాడు శకారుడు.

"బాబూ! రాజవీధి ఊరి బళ్ళతో నిండిపోయింది.

అప్పుడు చారుదత్తుల ఇంటిదగ్గర బండి ఆపి, దిగి, చక్రం మార్చేటప్పటికి బండి మార్పిడివల్ల ఈమె ఇందులో ఎక్కిందనుకుంటాను" అని బండివాడు బెదిరిపోతూ అన్నాడు.

"ఈమె తల్లి అనుమతితో పిల్చుకొని రమ్మంటే, ఆ దరిద్రపు చారుదత్తుడి ఇంటి సంగతిమధ్యలోకి ఎందుకు దూరిందిరా!" అరిచాడు శకారుడు.

మళ్ళీ ఆలోచించి, తేరుకుంటూ, "ఏమిటీ ఇది బండి మార్పిడివల్ల వచ్చిందన్నమాట! తనైతే రాలేదు!

అయితే దిగు, దిగు, నా బండిలోంచి నువ్వు! ఆ దరిద్రుడు, బేహారియైన దొంగతొత్తు కోసమని బయలుదేరి వచ్చావు కదూ! నా యెడ్లు నిన్ను మోస్తున్నాయి. దిగు, దిగు గర్భదాసీ దిగు దిగు" హూంకరించాడు శకారుడు.

ఆర్య చారుదత్తులవారి వద్దకే వెళుతున్నానని చెప్పడమే నాకలంకారమనుకుంది వసంతసేన.

"కలువపువ్వువంటి పదిగోళ్ళు కల్గి, వంద మంచిమాటలతో నిన్ను లాలించవలసిన ఈ చేతులతో జటాయువు వాలిపెళ్ళాన్ని లాగివేసినట్టు, నాబండిలో నుంచీ జుట్టు పట్టుకొని లాగివేస్తాను" అంటూ అరిచాడు శకారుడు.

"బావా!గుణవంతులైన స్త్రీల జుట్టు పట్టుకోవడంతగదు!ఉద్యానవన లతల చిగుళ్ళు తెంపెయ్యగూడదు!

లే, ఆమెను దింపుతాను. వసంతసేనా దిగు!" అన్నాడు విటుడు.

వసంతసేన బండి దిగి, ఒకవైపు నిలుచుంది. వసంతసేన తనని అవమానించి, తనలో నిప్పులాంటి కోపాన్ని రాజేసింది, ఇప్పటి కాలి తోపుతో! అది మరింతగా మండుతోంది తనలో.

ఇప్పుడు ఈ సానిదాన్ని చంపెయ్యాలనుకున్నాడు శకారుడు.

"బావా! నూరు దారప్పోగులు పెట్టి నేసిన జామారు కావలిస్తే, తనివితీరా లాగు! చుహు చుహు మాంసం తినాలంటే..." అని ఆగాడు శకారుడు.

"ఐతే?" రెట్టించాడు విటుడు.

"నాకిష్టం వచ్చిన పని చెయ్యి"

"చెడ్డపని కాకపోతే తప్పకుండా చేస్తాను" అన్నాడు విటుడు.

"బావా! చెడ్డపని వాసన కూడా లేదు. నా మాటల్లో రాక్షసేమీ లేదయా!" అన్నాడు శకారుడు.

"అయితే చెప్పు!"

"వసంతసేనను చంపెయ్యి!"

విటుడు చెవులు మూసుకొని, "ఆడదానిని, అందులో నగర భూషణాన్ని, వేశ్యయినా, వేశ్యాస్వభావము లేనిదానిని, ఈ నిరపరాధిని చంపితే,నాకు పుట్టగతులుంటాయా?" అన్నాడు బాధతో.

"నేనిస్తాను కదూ పుట్టగతులు! ఈ మారుమూల ఉద్యానవనంలో చంపేస్తే, నిన్నెవరూ చూడరోయ్!" అని శకారుడు వికటంగా నవ్వాడు.

"పది దిక్కులు, వనదేవతలు, చంద్రుడు, భాస్కరుడు, ధర్మం, వాయువు, ఆకాశం, అంతరాత్మ, పుణ్యాపాపాలకి సాక్షీభూతమైన భూమి ఇందరు చూస్తారు"

"అయితే గుడ్డ కప్పేసి చంపెయ్యి!"

"ఏడిశావులే! ఈ వృద్ధ జంబూకానికి అధర్మ భయం పట్టుకుంది. బండివాడ్ని మంచి చేస్తాను" అంటూ,

"నాయనా! బండి, బంగారపు మురుగులిస్తాను"

"ఇవ్వండీ పెట్టుకుంటాను" అన్నాడు సంతోషంగా బండివాడు.

"బంగారపు పీట వేయిస్తాను నీకు"

"ఇవ్వండీ కూర్చుంటాను"

"సేవకులందరికీ పెద్దను చేస్తాను"

"చెయ్యండీ, అవుతా!"

"అయితే నేను చెప్పినట్టు విను"

"బాబూ, చేస్తాను, ఒక్క చెడ్డపని తప్ప!" అన్నాడు బండివాడు.

"చెడ్డపని వాసన కూడా లేదు"

"చెప్పండి"

"ఈ వసంతసేనను చంపెయ్యి"

"బాబూ! మన్నించండి, నేనాపని మాత్రం చేయలేను"

"ఒరేయ్, నేను నీచేత గూడా ఈ పని చెయ్యించలేనా?"

"ఈ శరీరానికి మీరే యజమానులు. కానీ శీలానికి కాదు. మన్నించండి.

బాబూ! మన్నించండి. భయం" అన్నాడు బండివాడు.

"నువ్వు నా సేవకుడై వుండీ ఎవడికిరా భయపడుతున్నావు!" అని క్రూరంగా నవ్వాడు శకారుడు.

"పరలోకానికి!"

"ఏమిటిరా ఆ పరలోకం!?"

"బాబూ! పాపపుణ్యాల ఫలం"

"ఏమిట్రా పుణ్యానికి ఫలం?"

"బాబుగారు ఇన్ని బంగారు నగలు పెట్టుకోవడం, ఇతరులకు మంచి చెయ్యటం పుణ్యానికి ఫలం"

"పాపమంటే?"

"నావంటివాడు ఒకరి అన్నంముద్దకి ఆశపడి చెడుపని చెయ్యడం. కనుక కానిపనిని నేను చెయ్యలేను"

"నీ శరీరానికి నేనే కదరా యజమానిని. కనుక నీ శరీరం నా యిష్టం" అంటూ బండివాడ్ని చితగ్గొట్టాడు శకారుడు. "బాబూ!కొట్టండి,కొట్టండి. కాని పని మాత్రం చెయ్యను. ఏ దురదృష్ట ఫలంగానో పుట్టుదాసీ వాణ్ణయ్యాను. ఇంకా పాపం కట్టుకోలేను. కాని పని చెయ్యను"

అది చూస్తూ వసంతసేన వణికిపోసాగింది. ఆమె చిగురుటాకులా వణికి పోతూ, "అయ్యా! నీవే శరణు" అని విటుడిని వేడుకుంది.

"కన్యాకుమారా! మన్నించు, మన్నించు. వీడు బండివాడైనా, దరిద్రుడయినా, సేవావృత్తిలో వున్నా, పరలోకానికీ, ధర్మానికీ భయపడుతున్నాడు. యజమానివైన నీకు వీడికున్న బుద్ధిలేదు. మీ రాజవంశీయులు కాని పనులు బాగా చేస్తారు.

మంచి పనులు విడిచిపెడతారు. వీరికి వినాశంకాక ఏం ఉంది? ఈ సృష్టి ఇంత అవకతవక కాబోలు. లేకపోతే వీడు సేవకుడూ, నువ్వు ప్రభువు ఎట్లా





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు సన్న, చిన్నకారు రైతులపైనే ఆధారపడివుంది. సమయానుసారం తగిన సూచనలు ఇస్తే రెండు అంకెల అభివృద్ధి సాధ్యమవుతుంది.

-బిల్‌గేట్స్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు

అయినారు? ఇంత బుద్ధి వున్నా వీడికి సంపద లేదు. ఇంత దుష్టబుద్ధివైన నీకు సంపద వుంది" కోపంగా అరి చాడు విటుడు.

ఈ వృద్ధజంబూకానికీ అధర్మ భయం, ఈ దాసీముండాకొడుక్కి పర లోకభయం. ఘనమైన మగపురుషుణ్ణి, రాజుగారి బామ్మర్దిని నాకు భయమే మిటి? ఒరే దాసి పుట్టుదాసీవాడా పో, నువ్వు చాటుగా వుండు పో!" అరిచాడు శకారుడు. ఆ బండివాడు వసంతసేన వద్దకు వెళ్ళి, "అమ్మా! ఇంతే నా అదృష్టం. నేనేమీ చెయ్యలేను తల్లీ!" అని వెళ్ళిపోయాడు.

శకారుడు నడుం బిగించుకొని, "వసంతసేనా! ఉండు నిన్ను చంపు తాను. నాకు దక్కని నువ్వు, ఆ తొత్తు కొడుకు చారుదత్తక్కూడా దక్కకూ డదు. నిన్ను చంపుతాను" పళ్ళికిలిస్తూ అన్నాడు శకారుడు. "ఏమిటీ! నా ఎదురుగుండానే!" అంటూ విటుడు, శకారుడి మెడపట్టుకున్నాడు.


Courtesy : MARWAR TRAVEL

"బావా! నన్ను చంపేస్తావా ఏం?" అంటూ నేలమీద పడి సొమ్మసిల్లినట్లు కిందపడిపోయాడు శకారుడు. విటుడు అటు పక్కకు తిరగగానే లేచి నిలుచున్నాడు.

'నిత్యం నా నెయ్యి తాగి, నేను పెట్టిన మాంసం తిని, బాగా బలిశావు. ఇప్పుడు నాకు అవసరం వచ్చినప్పుడు నేనునీకు విరోధినయ్యానా?

వృద్ధజంబూకమైన నీకే అంత బల మైతే, ఏనుగంత వున్న నా బలం ఏం చెయ్యను? ఉండు, ముందుగానిన్ను చంపి, ఆ తర్వాత దీనిని చంపుతాను' అని మనసులో అనుకొని,

పైకి, "బావా! ఈమె కులవేశ్య. నీ ఎదుట నాతో వలపుకు సిగ్గుపడి, అలా మాట్లాడుతోంది. నన్ను అంగీకరించ డం లేదు. ఈమె యవ్వనంలోకి వచ్చిం తర్వాత ఎన్ని గండు తుమ్మెదలు ఈమెలోని మకరందాన్ని పీల్చిపడే శాయో! నాతో మాత్రం మొండికే స్తోంది. డబ్బిచ్చయినా, కొట్టి బల వంతంగానైనా ఈ కులవేశ్యను సొంతంచేసుకోవచ్చు.

ఒక్కసారైనా ఈ వేశ్యను నేను అనుభవించి తీరాలి. ఏది ఏమైనా ఈ రోజు దీనిని నేను వదలను. ఇదెలా నాకు లొంగదో నేనూ చూస్తాను! నా చేత దెబ్బ తిన్న బండివాడు పారిపోతు న్నాడు. వెళ్ళి వాడ్ని పట్టుకొని రా" అన్నాడు శకారుడు.

'ఇంతదాకా వచ్చిన వసంత సేన, ఆభిజాత్యం గలది గనుక, నా ఎదుట వీడ్ని వరించడానికి జంకుతున్నదేమో! ఒంటరిగా విడిచి వెళతా. వలపు ఒంటరితనాన్ని కోరు తుంది కదా!' అని అనుకున్నవిటుడు అక్కడ్నించి వెళ్ళేందుకై సిద్ధమై నాడు. వసంతసేన విటుడి ఉత్త రీయపు చెంగుని పట్టుకొని, "అయ్యా! నన్నిట్లా వదిలి వెళ్ళొద్దు" అని అర్థించింది ఆమె.

"వసంతసేనా! భయపడకు, నీకు ప్రాణహాని జరగదు. కన్యాకుమారా! వసంతసేనను నీ చేతుల్లో పెడుతున్నాను, సుకుమారమైంది జాగ్రత్త!" అని అన్నాడు విటుడు.

"ఎంత మాట!ఊరికే అలా అన్నాను గానీ, ఈమె నా ప్రాణం! జాగ్రత్తగానే చూసుకుంటాను. శాశ్వతంగా నాకే దాసోహమైతే, నేను ఆమె నగ్న శరీరాన్ని చూస్తూ బ్రతికేస్తానంతే!"

విటుడు అక్కడ్నుంచి వెళ్ళిపోతాడు. ఐతే, వసంతసేనని శకారుడు చంపుతాడేమోనని చాటుగా నిలబడి, వాడి ఉద్దేశమేమిటో గమనిస్తూ వుంటాడు. సరే, ఇప్పుడు దీనిని చంపుతాను. కానీ ఈ వృద్ధ జంబూకం వట్టి మాయగాడు. నక్కలాగా పొంచి చూస్తుండవచ్చు.

వీడ్ని ఎలాగొలా తోకరా కొట్టించాలని అనుకున్న శకారుడు పువ్వులు కోసి, చెవుల్లో తలలో తురుముకున్నాడు. "పిల్లా! వసంతసేనా! ఇలారా!"అన్నాడు. సరే, వీడు కాముకుడే.అనుభవించి వదిలేస్తాడు.

ఇక భయంలేదనుకుంటూ విటుడు అక్కడ్నుండి నిష్క్రమించాడు.

"బంగారం ఇస్తాను. మంచిగానే వుంటాను. తలపాగతో నీ పాదాలు మొక్కుతాను. నామీద నీకెందుకిష్టం లేదు? నేను నీ సేవకుడ్నే.సేవకుడి విషయంలోనువ్వింతకఠినాత్మురాలవా?" అని వసంతసేనను వేడుకున్నాడు.

"సందేహమేమిటి? నువ్వు నీచుడవు. నీ చరిత్ర దుష్టమైనది. నేను శీలవతిని.కానిపనులు చేయడం నీకు అలవాటు. బంగారం, డబ్బులతో నువ్వు నాకు ఆశపెట్టే లోబరచుకోలేదు.

మంచిపేరు, నిర్మల రూపం వున్న పద్మాన్ని తుమ్మెదలు ఎన్నటికీ విడిచిపెట్టవు. కులం, శీలం గల పురుషుడు దరిద్రుడైై ప్రయత్నించి వరించాలి.

వేశ్యలైనా వలచిన పురుషుడ్నిచేరడంలోనే అందం వుంది. అంతేకాదు,తియ్య మామిడిచెట్టును ఆశ్రయించి, మళ్ళీ మోదుగచెట్టును అంగీకరించలేను" అంది వసంతసేన స్థిరంగా.

"తొత్తుకూతురా! ఆ దరిద్ర చారుదత్తుడు నీకు తీయ మామిడిచెట్టా? నేనేమో మోదుగ చెట్టునా? నన్ను తిరస్కరిస్తూ, ఇప్పటికీ ఆ దరిద్రుణ్ణే తలుస్తావా నా ఎదుట!" కోపంగా అన్నాడు శకారుడు."మనస్సును పట్టివున్న అతడ్ని తలచకుండా వుండలేను" స్థిరంగా అందామె.

"నీ మనస్సుకు పట్టుకున్నవాణ్ణీ, నిన్నూ కూడా ఒక్కసారే ఊడబెరికిస్తాను! ఆ దరిద్రుడే నీ ప్రియుడు గదూ! ఆగు, ఆగు! వాడొచ్చి నిన్ను రక్షించమను చూస్తాను"

"ఈ స్థితిలో నేనున్నానని ఆయనకు తెలిస్తే, ఆయన తప్పకుండా రక్షిస్తాడు" అంది వసంతసేన.

"వాడికెలా తెలుస్తుందీ!? వాడేమైనా ఇంద్రుడా? వాలి కొడుకా? రంభ కొడుకా? కాలనేమా? సుబంధువా? శివుడా? రాజా! అశ్వత్థామా? జటాయువా? చాణక్యుడా? త్రిశంకుడా? వాళ్ళు కూడా నిన్నిప్పుడురక్షించ లేరే? చాణక్యుడు సీతను చంపినట్లు, జటాయువు ద్రౌపదిని చంపినట్టు నేనునిన్ను హతమారుస్తాను" అని వసంతసేనని తన చేతిలోని కర్రతో కొడతాడు.

"అయ్యో! అయ్యో! అమ్మా! ఎక్కడున్నావు? ఆర్య చారుదత్తా!కోరికలు తీరకుండానే ఈ ప్రాణి నశించిపోతున్నది. నీకు నా వీడ్కోలు" అంటూ గట్టిగా ఏడ్వసాగిందామె.

"ఇప్పటికీ ఈ పుట్టుదాసీ, ఆ పాపాత్ముడ్నే తలుస్తుందే!" అంటూ ఆమె పీకను పట్టుకొని, "చావ్వే! చావు. పుట్టుదాసీ! ఆ దరిద్రుణ్ణి తలచుకోవే, తలచుకో!" అంటూ గట్టిగా నొక్కుతాడు. వసంతసేన అతడి చేతుల్లోనే సొమ్మసిల్లి, తలవాల్చేసింది.

"ఇది తప్పులకుప్ప! పొగరుబోతు! వాడిమీది వలపుతో చావుతెచ్చుకుంది. నా భుజబలాన్ని ఇక వృథా చెయ్యనవసరంలేదు.

ఇది చచ్చింది. నాకు దక్కని దీన్ని వేరొకరి సొత్తు కానిస్తానా? భారతంలో సీతలాగా ఊపిరిపోయి ఇది చచ్చింది. నేను వలచినా, నన్ను వరించనందుకు ఎవరూలేని ఉద్యానవనంలో బాహుపాశాలతో ఈ సాని దాన్ని చంపేశాను.

నా సోదరుడు,తండ్రి, ద్రౌపదివంటి నా తల్లి, పుత్రుడి ఈ పరాక్రమాన్ని చూడలేకపోయారుగదా!' అంటూ పైశాచికంగా అరవసాగాడు శకారుడు. ఇక ఇక్కడ వుండకూడదు.

ఆ వృద్ధ జంబూకం వచ్చి చూడగలడనుకుంటూ, చెట్లక్రింద రాలిపడిన ఎండుటాకులన్నీ తన రెండు చేతుల్తో తీసుకొచ్చి ఆమె శరీరం మొత్తాన్ని కప్పేసి,చేతులు దులుపుకున్నాడతను! ఐతే గాలికి ఆకులు చాలావరకుతొలగిపోతుండడంతో అటువైపే చూస్తుండిపోయాడు.


విటుడు బండివాడితో మాట్లాడి, అతడ్ని వెంటబెట్టుకొని వెనుదిరిగాడు. అతడి పాదాలు శకారుడున్న చోటికి సాగాయి. దారి మధ్యలో దారికడ్డంగా ఒక చెట్టు పడిపోయి వుంది. దానిక్రింద ఓ స్త్రీ చచ్చిపడి వుంది.

వసంతసేన గురించి ఆందోళన మొదలయ్యింది విటుడిలో. దేవతలు మేలుచేయాలని ముందుకు కదిలాడు విటుడు.

ఇంకా ఉంది

ఇష్టమున్నా లేకున్నా కారుణ్య ప్రపంచ సాధనకు భారత్, చైనాలు ఇరుగు పొరుగుగా కలిసివుండాల్సిందే.

-దలైలామా, బౌద్ధ గురువు



హెల్దీ నట్స్

మంచి విషయాలు చిన్నచిన్న ప్యాకేజీలలో వస్తాయన్నమాట విన్నప్పుడు నట్స్ స్ఫురణకు వస్తాయి.ప్రకృతి ప్రసాదించిన పవర్ హౌస్ ఈ నట్స్. డ్రైఫ్రూట్స్‌కు, నట్స్‌కు నడుమ ప్రాథమిక వ్యత్యాసం వుంటుంది. రెండూ ఒక్కటే అని భావించకూడదు. నట్స్ అనేవి పండు లోపలి గింజలు.

డ్రైఫ్రూట్స్ పండ్లను నిల్వబెట్టేందుకుగాను, సహజంగా ఎండబెట్టడం కాని, కృత్రిమంగా ఎండబెట్టడం కాని చేస్తారు. చాలామంది నట్స్‌ను డ్రైఫ్రూట్స్‌గా పేర్కొంటారు. కాని కావు.

నట్స్ నోటికి రుచిని అందించడమే కాదు- అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంటాయి. వీటిలోని ఫ్యాట్‌కూడా మంచిదే. క్రమంతప్పకుండా కొన్ని నట్స్‌ను స్నాక్స్‌గా తీసుకుంటుంటే ఎన్నో ఫలితాలుంటాయి.



బాదం :

నట్స్‌లో రారాజు. క్యాలరీలు తక్కువ. మిగతా నట్స్‌తో పోల్చితే ఫ్యాట్ కూడా తక్కువే. వీటిలో వుండే ఫ్యాట్స్ మంచివి. ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి.

కొలెస్ట్రాల్ లేని సమతులహారంగా పరిగణిస్తూ, కొన్ని రకాల అనారోగ్యాలలో వీటిని సిఫార్సు చేస్తుంటారు. ప్రతిరోజూ ఎనిమిదినుంచి పదహారు పప్పులవరకు నిరభ్యంతరంగా తినవచ్చు. నీళ్ళలోనానబెట్టి తోలుతీసేసి తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఇలా తినడంవల్ల పోషకాలు ఎక్కువగా అందుతాయి.

వాల్‌నట్స్ :



వీటి ఆకృతి ఆధారంగా చూస్తే వీటిని బ్రెయిన్ ఫుడ్‌గా పరిగణించాలి. గుండెకు, గుండె పనితీరుకు ప్రయోజనకరంగా ఉంటాయి.

మిగతా నట్స్‌మాదిరి వాల్ నట్స్‌కూడా గుండెకు ప్రయోజనకరమైన ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి.

అయితే వీటిలోఅదనంగా లభించే అల్ఫా-లిపోలిక్‌యాసిడ్(అల), అరచిడోనిక్ యాసిడ్‌లు గుండెకు మరింత మేలు చేయడంలో సహకరిస్తాయి. దైనందిన ఆహారంలో వాల్‌నట్స్‌ను భాగం చేసుకోవడంవల్ల కరోనరీ గుండెజబ్బులనుంచి పరిరక్షించుకోవచ్చని శాస్త్రీయ అధ్యయనాల్లో గుర్తించారు. ఇరవై గ్రాములు లేదా 14 వాల్‌నట్స్ మధ్యాహ్న భోజన విరామంలోని స్నాక్స్‌తో సమానమైన క్యాలరీలు, ప్రొటీన్లను అందిస్తాయి.

పిస్తా:



Courtesy : B+VE

మిగతానట్స్ అన్నింటిలోకీ పిస్తాపప్పుల్లో క్యాలరీలు,ఫ్యాట్ అతితక్కువ. ప్రొటీన్లు అత్యధికంగా లభిస్తాయి. ఈ గుణాలదృష్ట్యా పిస్తాపప్పులు బరువుతగ్గాలనుకునేవారికి, మెటాబాలిక్ సంబంధిత సమస్యలుగల రోగులకు మంచి ఆహారం. డయాబెటిస్, హైపర్ టెన్షన్‌గలవారికీ మంచి ఆహారం. వీటిలో లూటెన్, జియాక్సాంతిన్ ఉంటాయి కాబట్టి కళ్ళకుమంచిది. వయసుమళ్ళినవారిలో క్యాటరాక్ట్‌రిస్కును తగ్గిస్తాయి.

జీడిపప్పు :



వీటిని అత్యధిక కొవ్వు పదార్థంగా అపోహపడుతుంటారు. ఐతే బరువు తగ్గాలనుకునే వారి డైట్‌లో ప్రస్తుతం సిఫార్సుచేస్తున్నారు.తగుమోతాదులో వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల నట్స్‌లేని డైట్‌కంటేబరువు తగ్గడంలో అధికంగాఉపకరిస్తాయని అనేక అధ్యయనాల్లో గుర్తించారు. మిగతావాటితో పోల్చితే కార్బోహైడ్రేట్స్ అత్యధికంగా వుంటాయి కాబట్టి నిస్తృతమైన శారీరక చురుకుదనంగలవారికి అత్యధిక శక్తినిస్తాయి.

వేరుశనగపప్పు :



శాస్త్రీయంగా చూస్తే వేరుశనగపప్పు పప్పుజాతిలోకి వస్తాయి. ఐతే వాటిలోని గుణాల సారూప్యం రీత్యా వీటిని నట్స్‌గా పరిగణిస్తున్నారు. ఉప్పు, చక్కెర, మసాలాదినుసులనుఅద్దిన నట్స్ ఇష్టపడినా, నానబెట్టినా లేదా పొడిగావేయించిన సాదావేరుశనగపప్పు ఉత్తమ ప్రయోజనాలను అందించగలదు. వీటిలో లభించే ఫోలేట్, విటమిన్ ఇ మోతాదులవల్ల శాకాహారులకు మంచి ఛాయిస్. డైట్‌లో ఫోలేట్ తక్కువగా అందుకునేవారికిది సరైన ఆహారం. ముఖ్యంగా గర్భిణీలకు, చర్మసంబంధిత, శిరోజాల సమస్యలు గలవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. మిగతా నట్స్‌తో పోల్చితే చౌక కూడా.

ఆహారంలో భాగం : దైనందిన ఆహారంలో నట్స్‌ను ఏ విధంగా భాగంచేసుకోవాలన్న అవగాహన కూడా అవసరం. సాయంత్రంవేళ ఓ గుప్పెడు నట్స్‌తినడం వల్ల రాత్రివేళ భోజనం దాకా కడుపునిండుగావుంటుంది లేదా ఉదయం ఉపాహారానికి, మధ్యాహ్నంవేళ భోజనానికి నడుమ తినవచ్చు. చిరుతిండ్లస్థానే వీటిని ప్రత్యామ్నాయం చేసుకోవాలి.

- ఓట్స్, క్వినోవా వంటి వాటికి జతచేస్తే, చక్కని ఉపాహారం కాగలవు.
- రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు, గర్భందాల్చాలని భావిస్తున్నప్పుడు బాదం చిక్కీ తింటే పోషకప్రయోజనాలు దక్కుతాయి.
- డిజర్టులలో చక్కెరకు బదులు నట్స్ కలిపితే తీపి రుచి దక్కుతుంది.
- పాలఉత్పత్తులతో నట్స్‌కలుపుకుని ఉదయాన్నే లేదా పడుకునేముందు తింటే శరీరానికి రోజంతా చాలినంతశక్తి లభిస్తుంది. రాత్రివేళ గాఢమైన నిద్ర పడుతుంది. పడుకునేముందు పాలతో కలిపి నట్స్ తీసుకుంటే తేడా ఇట్టే తెలుస్తుంది. నట్స్‌తో తయారైన ఫ్రూట్‌బార్ తింటే శక్తి ఒనగూడుతుంది.

ప్రయోజనాలు : నట్స్ యాంటీ ఆక్సిడెంట్స్‌కు పవర్ హౌస్‌లాంటివి. ఇవి రోగనిరోధక వ్యవస్థకు ప్రయోజనకరమైనవి. ముఖ్యంగా బాదంపప్పులు బరువు తగ్గడాన్ని ఆరోగ్యపూరిత మార్గంలో ఉద్దీప్తం చేస్తాయి.

- నట్స్‌లోని అత్యుత్తమ పీచు అనారోగ్య రిస్కులు తగ్గించి జీర్ణవ్యవస్థ సక్రమ పనితీరును మెరుగుపరుస్తాయి.
- గుండెకు ప్రయోజనకరమైన కొవ్వు వీటిలో లభిస్తుంది.కొలెస్ట్రాల్‌ను, క్యాన్సర్ రిస్కును తగ్గించడంలో సహకరించే పోషకాలతో కూడిన స్నాక్స్.
- నట్స్‌లోని విటమిన్ 'ఇ' ఆర్టరీలలో పాచి పేరుకోకుండా అడ్డుకుంటుంది. ఉప్పు, ఇతర ఫ్లేవర్లు ఏవీ కలవని సాదా నట్స్ తినాలి.



హనుమద్ వ్రతం

(తేదీ : 1.12.2017)

మార్గశీర్ష శుద్ధ ద్వాదశినుండి హనుమంతుని పుట్టినరోజైన వైశాఖ బహుళ దశమి వరకు అంటే దాదాపు 130 రోజులపాటు చేయాల్సిన వ్రతం ఇది. ఒకప్పుడు అలానే చేస్తూండేవారు.

సుందరకాండ పారాయణం, నిత్యం సిందూర తిలకాన్ని ధరించడం, బ్రహ్మచర్యం, ఏకభుక్తం, క్షౌర నిషేధం,అలాగే దీక్షా ప్రారంభం ఆంజనేయుని ఆలయంలో ముగింపు ఏదో ఒక ప్రసిద్ధ హనుమంతుని ఆలయంలో చేస్తూండడం జరుగుతూ ఉండేది.

రోజూ ఉదయం సూర్యోదయానికి ముందూ, సాయంత్రం సూర్యాస్తమయం రాత్రి ప్రారంభంమధ్య వేళలో ఆంజనేయుని భజన, స్తోత్రం వంటివి చేస్తూ అర్చించడం ఈ వ్రత విధానం. దీనివల్ల అసాధ్య మనుకున్న కార్యాలన్నీ సులభంగా జరిగిపోతాయనేది అనుభవంలో కనిపించే సత్యం. ❐

పరశురామ జయంతి

(తేదీ : 4.12.2017)

మహాతపశ్శక్తిమంతుడైన జమదగ్నిని కార్తవీర్యార్జునుడనే వేయి చేతుల రాజు క్షత్రియాహంకారంతో వధించాడు.బ్రాహ్మణుడుకదా అనే చులకనభావంతో ఆ రాజు అలా తన తండ్రిని వధించాడనే కోపంతో పరశురాముడు (విష్ణువు దశావతారాల్లో ఒకరు) 21 మార్లు క్షత్రియులందర్నీ వెదికివెదికి వధించాడు.

ఆ పరశురాముని జయంతి ఈ రోజు అవుతోంది. ఎవరి జోలికీ పోని బ్రాహ్మణుణ్ణి చులకనభావంతో అలావధిస్తే(వధించడమంటే చంపడమనే అర్థంకాదు-అతని మనసుని గాయపరిస్తే) మహావిష్ణువు ఊరుకోడనీ వంశనాశనాన్ని చేస్తాడనీ దీని లక్ష్యం. ❐

శ్రీ దత్తాత్రేయ స్తుతి

దత్తాత్రేయం మహాత్మానం
వరదం భక్తవత్సలం
ప్రపన్నార్తి హరం వందే
స్మర్తృగామీ సనోవతు॥

వరదుడు, భక్తవత్సలుడు, ఆశ్రితుల బాధలు పోగొట్టువాడు మహాత్ముడునైన దత్తాత్రేయునికి నమస్కరించుచున్నాను. మనఃపూర్వకంగా తనను స్మరించువారిని ఆ దత్తాత్రేయుడు రక్షిస్తాడు. ❐

దత్తాత్రేయ జయంతి

(తేదీ : 3.12.2017)

అత్రి మహర్షికి పుత్రుడైన కారణంగా ఆత్రేయుడయ్యాడు. పుట్టిన వెంటనే అత్రి అనసూయా దంపతులకి తనని తాను దత్తతగా ఇచ్చుకుంటున్నానని పలకడంతో దత్తుడయ్యాడు. ఇలా దత్తుడూ, ఆత్రేయుడూ అయిన ఈయనే దత్తాత్రేయుడు.

సత్యాన్వేషణ

ఈయనకున్న మూడు శిరసులూ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులని సూచిస్తాయి. ఆరు చేతులూ వేదానికున్న ఆరు అంగాలని (శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం) తెలియజేస్తాయి.

ఆయన వెనుక ఉన్న గోవు భూమికి సంకేతంగా ఉంటుంది. ఆయన చుట్టూ ఉండే నాలుగు శునకాలూ క్రమంగా ఋగ్, యజుస్, సామ, అధర్వ వేదాలకి ప్రతీకలు.

మొత్తంమీద తెలిసేదేమంటే ఈ ప్రపంచమంతా త్రిమూర్తుల అధీనంలో ఉండి ఆయన చేత చూడబడుతూ ఆయన కనుసన్నలలో ఉంటుందనీ, వేదానికున్న ఆరు అంగాలతోనే వేదం అర్థమవుతుందనీ, త్రిమూర్తులూ ఒకరేననీ దీని భావం. ❐

{ నీ కర్తవ్యాన్ని చెయ్యి,
ఫలితాన్ని దేవుడు ఇచ్చి తీరుతాడు. }

విద్యాబుద్ధులు

పంచతంత్రమనే నీతికథల గ్రంథాన్ని విష్ణుశర్మ అనే పండితుడు రాశాడు. ఒక రాజుకున్న పుత్రులు ఎందుకూ కొరగాకుండా తిరుగుతూంటే ఈ పండితుడు వారికి ఆర్నెల్లపాటు నీతికథలని చెప్పాడు వివరంగా అర్థమయ్యేలా, వినసొంపుగా.

దాంతో వారి ప్రవర్తన మారి చదువుకోవడం మొదలెట్టి గొప్ప పరిపాలకులయ్యారు.

విద్య, దానితో బుద్ధీ రావాలంటే నీతికథలని తల్లులూ తండ్రులూ చెప్తూ ఉండాలి.విద్య మాత్రం వచ్చి ప్రయోజనం లేదు. బుద్ధి ఉండాలి. ❐

సప్తాహం

వారం అనగానే 7 రోజులు అని మన అర్థం. సంస్కృతంలోఐతే 'వారం' అనే మాటకి 'ఒకసారి' అని అర్థం. తెలుగులోకూడా 'వారం'అనే పదం ఆదివారం,శుక్రవారం... అంటూ ఇలా మరో పదంతో చేరితే 'ఒకే ఒక్కరోజు'అనే అర్థాన్నే ఇస్తుంది.7 రోజులు అని చెప్పాలంటే 'సప్త+అహం-సప్తాహం' అనాల్సిందే.

ఫర్ U

The older I grow, the more everything seems to me to lie in manliness. This is my new gospel

కంటి ఆరోగ్యానికి

ఖర్జూరాలను వీలయినంత తరచుగా తింటుంటే, వాటిలోని జియాక్సిథిన్, టూటిన్స్ కంటి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చుతాయి. వీటిలోని ఐరన్ ఎర్ర రక్తకణాల పెరుగుదలకు సహాయపడుతుంది.

రోజుకు మూడు చొప్పున ఖర్జూరాలు తింటుంటే శరీరానికి కావాల్సినంత మోతాదులో ఐరన్ లభిస్తుంది. క్యాల్షియంకూడా ఎక్కువగానే లభిస్తుంది. పరగడుపున ఖర్జూరాలు తినడంవల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతౌల్యంగా వుంటాయి.రాత్రివేళ గ్లాసు నీళ్ళలో మూడు ఖర్జూరాలు నానబెట్టి వాటిని ఉదయాన్నే పరగడుపున తింటుండాలి. ◆



Courtesy : MARWAR INDIA BUSINESS

ఆవిరితో హుష్

ఉదయం లేస్తూనే ఈ సీజన్‌లో ముక్కులు పట్టేయడం చాలామందికి జరుగుతుంటుంది. రాత్రివేళ చల్లని గాలిలో బయటకు వెళ్ళినా అంతే. ముక్కుదిబ్బెడ వేస్తుందికాబట్టి ఒక్కోసారి నోటితో గాలి పీల్చుకోవలసివస్తుంది. అటువంటప్పుడు గొంతు పొడిబారిపోతుంది. దీనికి వేడినీళ్ళ ఆవిరి మంచి మందు.

పాత్రలో పసుపు, తులసి ఆకులు, వెల్లుల్లి పొట్టు వేసి బాగా మరిగించి, రెండు చుక్కలు యూకలిప్టస్ ఆయిల్ లేదా కొద్దిగా విక్స్ లేదా జండూబామ్ వేసి తలను నీటి ఆవిరి తగిలేలా ఉంచి, దుప్పటి ముసుగు వేసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

ఆవిరివల్ల ముఖంపై పేరుకుపోయిన దుమ్ము, మురికి, జిడ్డుకూడా వదిలిపోతాయి. చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి కాబట్టి, ఆవిరి పెట్టుకున్న వెంటనే ముఖాన్ని చన్నీళ్ళతో కడుక్కోవాలి. ◆

క్రిములకు దూరంగా

శ్వాస సంబంధిత ఇన్‌ఫెక్షన్లు చుట్టూ పాకిపోవడానికి అత్యంత సాధారణ మార్గం తుమ్ములు,దగ్గులు. ఎదుటివారు తుమ్మినా, దగ్గినా గాలిలో క్రిములు కలిసిపోయి ఇంకొకరికి సులువుగా పాకిపోతాయి.

ఇలా వ్యాపించకుండా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకుంటుండాలి. చేతులు తరచూ శుభ్రంగా కడుక్కోవాలి. ముఖ్యంగా వైరస్‌లు వుండే ప్రదేశాన్ని తాకినా లేదా అనారోగ్యంతో ఉన్నవారికి సన్నిహితంగా వున్నా తగినవిధంగా శ్రద్ధ వహించాలి.

సబ్బు, నీళ్ళు అందుబాటులో లేవనుకున్నప్పుడు ఆల్కాహాల్-ఆధారిత శానిటైజర్లు ఉపయోగించాలి. అనారోగ్యంతో ఉన్నవారికి మరీ సమీపంగా వెళ్ళకపోవడం సరయిన చర్య.

టవల్స్, ఇతర వస్తువులు షేర్ చేసుకోకూడదు. ఇంట్లో వాడతగిన డిస్‌ఇన్‌ఫెక్టెంట్లు ఉపయోగిస్తే పరిసరాలు పరిశుభ్రంగా వుంటాయి. ◆

కూర్చునే ఉండొద్దు

ఉదయం లేచింది మొదలు రాత్రిదాకా కదలకుండా కూర్చుని పనులు సాగించడంవల్ల శారీరక విశ్రాంతి లోపించి ఒత్తిడిగా, అలసటగా వుంటుంది.

ఉద్యోగినులు ఉదయంవేళ హడావిడిగా పనులు పూర్తిచేసుకుని, ఆఫీసుకు వెళ్ళిపోయి ఆరేడుగంటలు కుర్చీలో ఉండిపోతుంటారు. ఇది ఎంతమాత్రం మంచిది కాదు.

మధ్యమధ్యలో లేచి ఓ రెండు, మూడు నిమిషాలు అటూ ఇటూ తిరుగుతుండాలి. లంచ్‌బ్రేక్‌లో భోజనం ముగించేశాక పనిలో పడడానికి ముందు కొద్దిసేపు వాకింగ్ చేయడాన్ని అలవాటుచేసుకోవాలి.

కూర్చుని పనిచేసుకుంటున్నప్పుడు సైతం పాదాలను మధ్యమధ్యలో గుండ్రంగా అటూ ఇటూ తిప్పుతుండాలి. దీనివలన కండరాలు పట్టేయడంలాంటి సమస్యలు ఉండవు. అంతేకాక రక్తసరఫరా సాఫీగా జరిగి రిలాక్సింగ్‌గా, ఉల్లాసంగా వుంటుంది. ◆

తక్షణ శక్తినిస్తాయి

నట్స్ ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైనవనే సంగతి అందరికీ తెలిసిందే. వీటిని ఏయే సమయాల్లో తినాలన్న విషయంలో సందేహాలుంటుంటాయి.

ఉదయంవేళ బాదంపప్పులు తినడానికి సరయిన సమయం. ఇవి తక్షణ శక్తి ఇస్తాయి. వీటిలోని విటమిన్ ఇ, రైబోఫ్లేవిన్‌లు, మాంగనీస్‌లు రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లనుంచి పరిరక్షిస్తాయి.

రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే తినడం మంచిది. రోజుకు పదిదాకా తినొచ్చు. సాయంత్రం వేళ జీడిపప్పులు, పిస్తాపప్పులు తినాలి. నోటిలోని చెడు బ్యాక్టీరియాను నశింపజేస్తాయి. నోటిలో తలెత్తే ఇతర అనారోగ్య సమస్యలనూ తగ్గిస్తాయి.

రోజుకు 3 జీడిపప్పులు, 3 పిస్తాపప్పులు తింటే చాలు. రాత్రివేళ ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష తింటుండాలి.వాల్‌నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్స్, ఎండుద్రాక్షలో పీచుపదార్థం వుంటాయి. ఈ మూడూ ఆహారం త్వరగా జీర్ణంకావడానికి ఉపకరిస్తాయి. రోజుకు 3, 4 వాల్‌నట్స్ తింటే చాలు. ◆

సుగుణాల గని

ఫూల్‌మఖాన్‌గా వ్యవహరించేవి తామరపువ్వుల నుంచి వచ్చే తామరగింజలు. వీటిని అనేక విధాలుగా తినవచ్చు. వేయించి, ఉడకబెట్టి కూరలు తయారుచేసుకోవచ్చు. తామరగింజలనుంచి అనేక పోషకాలు లభిస్తాయి. గర్భిణీలు, బాలింతలు వీటిని తింటుంటే నీరసం ఉండదు.

డయాబెటిస్‌గలవారికి మంచి ఆహారం. సోడియం చాలా తక్కువగా వుండి, పొటాషియం అత్యధికంగా ఉంటుందికాబట్టి, రక్తపోటుగలవారు తరచూ తింటే బి.పి. నియంత్రణలో వుంటుంది. కీళ్ళనొప్పులు గల వారికి కూడా మేలుచేసే ఆహారం. తామరగింజల్లో డయేరియాను నివారించగల గుణం ఉంది.

"ఓకే. మీకు వారంరోజులు గడువిస్తున్నాను. ఈలోగా మీ కమిట్‌మెంట్స్ అన్నీ పూర్తిచేసుకోండి. మా మనిషి మిమ్మల్ని పికప్ చేసుకుంటాడు. విమానంలో మిమ్మల్ని ఎక్కించేంతవరకు మీకు తోడుగా ఉంటాడు. బీజింగ్‌లో మా అధికారి మిమ్మల్ని రిసీవ్ చేసుకుంటాడు" అని చెప్పాడు ఆ అధికారి.

"అలాగే" అన్నాడు ప్రద్యుమన్.

"ఇదిగో మీ అపాయింట్‌మెంట్ ఆర్డర్" అని డ్రాయర్‌లోంచి ఒక కాగితం తీశాడు. దానిమీద తన సంతకం, తన డిజిగ్నేషన్ స్టాంపువేసి ప్రద్యుమన్‌కు ఇచ్చాడు. ప్రద్యుమన్ అందుకుని దానిలో ఏముందో చూశాడు.

హై భారత్





అందులో అతన్ని 'ఇంగ్లీష్‌ట్యూటర్'గా అపాయింట్ చేస్తున్నట్టు, నెలకు జీతం రెండు లక్షలు అని ఉంది. జీతంతోపాటు మిగతా అలవెన్సుల గురించి కూడా వివరంగా రాసివుంది. "కొంచెం అడ్వాన్స్ కూడా ఇస్తున్నాం. ప్రతి నెలా మీ జీతంలోంచి కొంచెంకొంచెం కట్ చేసుకుంటాం" అని చెక్ ఇచ్చాడు.

"ఇక మీరు వెళ్ళవచ్చు మిస్టర్ ప్రద్యుమన్. ఈ రోజు తారీఖు పన్నెండు. సరిగ్గా పందొమ్మిదవ తారీఖున మా మనిషి మీ ఇంటికి వచ్చి మిమ్మల్ని పికప్ చేసుకుంటాడు. రెడీగా ఉండండి. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అని అభినందించాడు అధికారి.

అతనికి థ్యాంక్స్ చెప్పి అపాయింట్ ఆర్డర్ తీసుకుని గదిలోంచి బయటపడ్డాడు ప్రద్యుమన్.

అతనికి ఇప్పుడు చాలా సంతోషంగాను, ఉద్వేగంగాను ఉంది. తను తప్పకుండా సెలక్ట్ అవుతాడని అనుకున్నాడు కాని ఇంత తేలికగా అవుతాడని మాత్రం ఊహించలేదు.

ఏ మాత్రం కష్టపడకుండా ఆ అధికారి అతనిని సెలెక్ట్‌చేశాడు. కేవలం ఇంగ్లీష్‌లో రాసిన పది వాక్యాలు చదివి ఆయన ఇంప్రెస్ అవ్వటం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నాడు ప్రద్యుమన్. ఆటోలో వెళుతూనే సిన్హాకు కాల్ చేశాడు ప్రద్యుమన్.

"అంతా విజయవంతంగా పూర్తయింది. నేనే సెలెక్ట్ అయ్యాను. ఇంకో వారంరోజులలో నేను చైనా బయలుదేరాలి" అన్నాడు ప్రద్యుమన్.

"గుడ్‌వర్క్. ఇంకేమయినా అడిగాడా" అడిగాడు సిన్హా. "నా కుటుంబం వివరాలు అడిగాడు. మీరు

చిత్ర వెంకటేష్



చెప్పమన్నట్టుగానే చెప్పాను. నాకు ఒక తల్లి, పెళ్ళి కాని చెల్లెలు ఉందని చెప్పాను. అధికారి నమ్మినట్టుగానే కనిపించాడు"

"ఆ అధికారిని తేలికగా అంచనా వెయ్యకు. వాళ్ళు తప్పకుండా నీ కుటుంబం గురించి ఎంక్వైరీ చేస్తారు. ఐనా ఏం ఫర్వాలేదు. దానికి తగిన ఏర్పాట్లుకూడా పూర్తిచేశాను" అన్నాడు సిన్హా.

"అయితే నేను తిన్నగా అప్లికేషన్‌లో రాసిన అడ్రసుకు వెళతాను. నాకు తల్లిగా, చెల్లెలుగా నటిస్తున్న వాళ్ళను పరిచయం చేసుకుంటాను... తరువాత వాళ్ళకు చెప్పవలసిన కొన్ని జాగ్రత్తలు చెపుతాను" అన్నాడు ప్రద్యుమన్.

"ఆ విషయం నేనే నీకు చెప్పాలనుకున్నాను. ఈలోగా నువ్వే చెప్పావు. తొందరగా వెళ్ళు. వాళ్ళ నడవడికలో కాని, మాటలలో కాని, ఎవరికీ అనుమానం రాకూడదు. చిన్న అనుమానం వచ్చినా చైనీస్ ఏజెంట్లు పట్టేస్తారు.

ఈలోగా మన కంప్యూటర్ డేటాబేస్‌లోంచి నీ పేరు, వివరాలు ఫోటోలు డిలీట్ చేస్తాను. చైనీస్ అధికారులు ముందు మన డేటాబేస్‌ను హ్యాక్‌చేసి నీ గురించి వివరాలు తెలుసుకోవటానికి ప్రయత్నిస్తారు. అలా జరగవచ్చు, జరగకపోవచ్చు.

కాని మనం ముందుగా జాగ్రత్తపడటం చాలా అవసరం. అందుకే నీ గురించిన వివరాలన్నీ డిలీట్ చేసేస్తాను" అన్నాడు సిన్హా.

సిన్హాతో మాట్లాడినతరువాత తిన్నగా అప్లికేషన్‌లో రాసిన ఇంటి చిరునామాకు వెళ్ళాడు. ఆఇల్లు సిటీలో ఒక మిడిల్ క్లాస్ ఏరియాలో ఉంది. అక్కడ ఉన్నవన్నీ రెండు గదులు ఉన్న ఇళ్ళుమాత్రమే.

జరిగిన కథ 2

చైనాలోని 'బ్లాక్ కోబ్రా' విమానం తయారయ్యే చోటుకి వస్తాడు కెప్టెన్ మావో.

అనేక కేసుల్లో క్రిమినల్ అయిన యాదవ్‌ని ఓ చెట్టుమీద కూర్చుని తన టెలిస్కోప్ రైఫిల్‌తో మట్టుబెడతాడు ప్రద్యుమన్.

ప్రద్యుమన్‌ని కలుస్తాడు సిన్హా. దేశానికి నీ సేవలు కావాలి, నువ్వు ఒప్పుకుంటే నీకు శిక్ష లేకుండా చేయడమేకాక తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంటామని ఓ ప్రపోజల్ పెడతాడు సిన్హా. అందుకు ఒప్పుకుంటాడు ప్రద్యుమన్.

ఒక అండర్ కవర్ ఏజెంట్‌గా చైనాలోకి ప్రవేశించేందుకు నిర్ణయించుకుంటాడు ప్రద్యుమన్. తను ఉద్యోగం వదిలివేయడానికి గల కారణాన్ని గుర్తుకుతెచ్చుకుంటాడు అతను.


ఒక ఇంగ్లీష్ ట్యూటర్‌గా చైనాలోకి లీగల్‌గా ప్రవేశించే అవకాశాన్ని కల్పిస్తాడు సిన్హా. చైనాలో ఇంగ్లీషు చెప్పే ట్యూటర్‌గా సెలక్ట్ అవుతాడు ప్రద్యుమన్. ఇక జరిగేది చదవండి.

సీరియల్

తెలుగులో 'సాహో' చేస్తున్న శ్రద్ధాకపూర్ ఈమధ్య హైదరాబాద్‌లో ప్రభాస్‌తో కలిసి మాంసాహార వంటకాలను ఆంధ్రా స్టైల్‌లో రుచిచూసే ఫోటోలు బోల్డన్ని పోస్ట్‌చేసింది.

భలేగా ఉన్నాయంటూ సంబరపడింది. ఇప్పుడు వీటికి చెక్ పెట్టేయబోతున్నట్లు చెప్పింది. 2018 నుంచి నాన్-వెజ్ మానేస్తాను అంటూ ఈ మాంసాహార ప్రియురాలు సోషల్ మీడియాలో పేర్కొన్నది.

తనలోని ఈ మార్పుకు కారణం 'పెటా' సంస్థ అని పేర్కొన్నది. నాన్‌వెజ్‌కు ధీటుగా వుండే వంటకాల పుస్తకాన్ని పెటా సంస్థ శ్రద్ధాకపూర్‌కు పంపిందట.



వరుసగా ఇంటి నెంబర్ చూసుకుంటూ ఒక ఇంటిముందు ఆగాడు. గేటుమీద, నేమ్ ప్లేట్‌మీద ప్రద్యుమన్ అని ఇంగ్లీష్‌లో రాసివుంది.

ఇంటిచుట్టూ చిన్న గార్డెన్‌లాంటిది ఉంది. అందులో అందమయిన పూలచెట్లు కనిపించాయి. మెల్లగా తలుపుదగ్గరికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాడు. ఎవరో వస్తున్నట్టు లీలగా అడుగుల చప్పుడు వినిపించింది. క్షణం తరువాత మెల్లగా తలుపు తెరుచుకుంది.

గుమ్మందగ్గర ఒక అందమైన అమ్మాయి కనిపించింది. "ప్రద్యుమన్ అన్నయ్యా నువ్వా" అంది, ఆ అమ్మాయి అందంగా నవ్వుతూ.

"అవును నేనే... నేను వస్తానని నీకు ముందే తెలుసా చెల్లాయ్" అన్నాడు ప్రద్యుమన్.

"ఇప్పుడే పెద్దాయన కాల్‌చేసి చెప్పారు. రా లోపలికి. నీ కోసం అమ్మ స్పెషల్ వంటచేసింది"

"నా కోసం స్పెషల్ వంట చేసిందా, నాకేది ఇష్టమో ఆమెకు ఎలా తెలుసు" అని ఆశ్చర్యంగా అడిగాడు ప్రద్యుమన్.

"ఆ విషయం కూడా పెద్దాయన చెప్పారు" అంది నవ్వుతూ, స్వాతి అనబడే ఆ అమ్మాయి. చిన్నగా నవ్వుతూ ఇంట్లోకి అడుగుపెట్టాడు ప్రద్యుమన్.

ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్. ఒక కారు వచ్చి వేగంగా ఎయిర్‌పోర్ట్ పార్కింగ్ లాట్ ముందు ఆగింది. అందులోంచి ముందు ఒక చైనీస్ అధికారి దిగాడు. తరువాత ప్రద్యుమన్ దిగాడు. అతని భుజం మీద ఒక ఎయిర్ బ్యాగ్‌కూడా ఉంది.



నా పక్కన ఏ హీరోయిన్ నటించినా తగిన జోడీ అనిపించనంత చిత్రమైన రూపం దేవుడు నాకెందుకు ఇచ్చాడో అర్థం కావటంలేదు. -ఇర్ఫాన్‌ఖాన్, నటుడు

అందులో రెండుజతల బట్టలు, కొన్ని ఇంగ్లీష్‌పుస్తకాలున్నాయి. ఇద్దరూ ఎయిర్‌పోర్ట్ లోపలికి వెళ్ళారు.

ఆ రోజు ఎందుకోకాని ఎయిర్‌పోర్ట్‌లో రష్‌గా ఉంది. వచ్చే ప్రయాణీకులతో, వెళ్ళే ప్రయాణీకులతో చాలా హడావిడిగా, గోలగా ఉంది. ప్రయాణీకులు గుంపులు గుంపులుగా నిలబడి మాట్లాడుకుంటున్నారు.

ప్రద్యుమన్ తనకు సెండాఫ్ ఇచ్చిన అధికారి పక్కన నిలబడి చుట్టూ చూస్తున్నాడు. అతని కళ్ళు సిన్హాకోసం చూస్తున్నాయి. ఇది అఫీషియల్ అసైన్‌మెంట్ అయినా సిన్హా అతనికి సెండాఫ్ ఇవ్వటానికి వచ్చే అవకాశం లేదు. అయినా ప్రద్యుమన్ ఆశతో ఆయనకోసం చూస్తున్నాడు.

అప్పుడే చైనీస్ అధికారి సెల్ రింగ్ అయింది. అతను ప్రద్యుమన్‌తో ఎక్స్‌క్యూజ్‌మీ అనిచెప్పి అవతలకి వెళ్ళాడు. రింగ్ చేసింది ఎవరో కాని అధికారి మర్యాదగా అతనికి జవాబు చెబుతున్నాడు.

అప్పుడప్పుడు మాటిమాటికీ ప్రద్యుమన్‌వైపు చూస్తూ మాట్లాడుతున్నాడు. సెల్‌లో మాట్లాడినతర్వాత అతను తిరిగి ప్రద్యుమన్ దగ్గరికొచ్చాడు. "ఎవరు కాల్ చేసింది" అని అడిగాడు ప్రద్యుమన్.

"నా పై ఆఫీసర్. మీ గురించి అడిగారు... చెప్పాను. మీతో ఇంకెవరయినా వచ్చారా అనడిగారు. రాలేదని చెప్పా. మీ తల్లి-చెల్లెలు రాలేదనితెలిసి ఆయన చాలా ఆశ్చర్యపోయారు. ఎందుకు రాలేదో కారణంతెల్సుకోమని చెప్పారు"అన్నాడు అధికారి.

"మా చెల్లెలుకు ఈ రోజు కాలేజీలో పరీక్ష ఉంది. అందుకే తను రాలేకపోయింది. అమ్మ చెల్లెలుకు తోడుగా ఇంట్లో ఉండిపోయింది. అందుకే తనుకూడా రాలేకపోయింది" అన్నాడు ప్రద్యుమన్.

అతను నమ్మాడో లేదో తెలియదుకాని నవ్వి ఊరుకున్నాడు. ప్రద్యుమన్ అటూ ఇటూ చూస్తున్నాడు. అతని కళ్ళు సిన్హాకోసం చూస్తున్నాయి.

అప్పుడే లోపలికి వస్తున్న ఒక వ్యక్తిప్రద్యుమన్‌దృష్టిని ఆకర్షించాడు. పొడుగ్గా, బలంగా ఉన్నాడు అతను. బిస్మార్క్ మీసాలు. నల్లరంగు సూటు వేసుకున్నాడు. సాఫీగా వెనక్కి దువ్విన జుట్టు. నోట్లో పైప్.

ఆయన సిన్హా. సిన్హాకు పైప్ కాల్చటం అలవాటు. అందుకే తనగురించి పరోక్షంగా ప్రద్యుమన్‌కు చెప్పటానికి పైప్‌కాలుస్తూకనిపించాడు.

"రండి వెళ్ళి కాఫీ తాగుదాం..." అన్నాడు ఆ అధికారి.ప్రద్యుమన్ వెంటనే చూపులు మరల్చుకుని అధికారివైపు తిరిగాడు.

ఇద్దరూ ఎదురుగా ఉన్న కెఫిటేరియన్‌దగ్గరికి వెళ్ళి కాఫీ ఆర్డర్ ఇచ్చారు. అప్పుడే సిన్హాకూడా అక్కడికి వచ్చి కాఫీ ఆర్డర్ చేశాడు.

ముగ్గురికీ కాఫీ సర్వ్ చేశాడు వెండార్.

"నేను చెప్పేది జాగ్రత్తగా వినండి" అని అంటూ సంభాషణ మొదలుపెట్టాడు చైనీస్ అధికారి.

"చెప్పండి" అన్నాడు ప్రద్యుమన్.

"బీజింగ్‌లో దిగినవెంటనే ఎయిర్‌పోర్ట్ లాంజ్ దగ్గర ఉన్న పుస్తకాల షాపుదగ్గర నిలబడివుండండి. మా అధికారి గుర్తుపట్టి మీ దగ్గరికొస్తాడు.మీ ఫోటో అతనికి మేం ముందే పంపించామనుకోండి.

ప్రోటోకాల్‌ప్రకారం మీ పేరు, ఉద్యోగం అడుగుతాడు. తర్వాత మిమ్మల్ని ఎయిర్‌పోర్ట్ బయటకు తీసుకువెళ్ళి అఫీషియల్ కారులో కూర్చోపెడతాడు. అతను మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు వేస్తాడు.

మీరు చిరాకుపడకుండా వాటికి మర్యాదగా జవాబు చెప్పండి. అంతే... తర్వాత మీకే ఇబ్బందీ ఉండదు" అన్నాడు అతను.

"అలాగే మీరు చెప్పినట్టుగానే చేస్తాను" అన్నాడు ప్రద్యుమన్.

అధికారి ఏదో మాట్లాడబోయాడు. అప్పుడే పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లో బీజింగ్ బయలుదేరుతున్న ఎయిర్ ఇండియా విమానం రన్‌మీదసిద్ధంగా ఉన్నదని ప్రకటన వినిపించింది.

"నేను బయలుదేరతాను..." బ్యాగ్‌ను అందుకుంటూ అన్నాడు ప్రద్యుమన్.

"జాగ్రత్తగా వెళ్ళండి. విష్ యూ బెస్టాఫ్‌లక్" అంటూ అభినందించాడు చైనీస్ అధికారి.

అతనికి థ్యాంక్స్‌చెప్పి క్యాజువల్‌గా పక్కకు తిరిగిచూశాడు ప్రద్యుమన్.కొంతదూరంలో సిన్హా నిలబడివున్నాడు. ఆయన ప్రద్యుమన్‌వైపు చూసి



వెళ్ళిరా అన్నట్టు చిరునవ్వు నవ్వాడు. ఆదే తనకు వీడ్కోలుగా భావించి బ్యాగ్ తీసుకుని ముందుకు నడిచాడు ప్రద్యుమన్.

పావుగంటలో సెక్యూరిటీ చెకింగ్ ముగించుకుని విశాలమైన హాలులోకి అడుగుపెట్టాడు ప్రద్యుమన్. హాలుచుట్టూ గ్లాస్ డోర్స్ ఉన్నాయి. వాటిలోంచి రన్‌వే మీద సిద్ధంగా ఉన్న విమానం కనిపించింది.

ఇద్దరు టెక్నీషియన్స్ చివరి క్షణంలో దాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అయిదునిమిషాలు తరువాత చెకింగ్ పూర్తిచేసుకుని టెక్నీషియన్స్ వెళ్ళిపోయారు. వెంటనే విమానం సిబ్బంది వచ్చి విమానానికి లాడర్స్ తగిలించారు.

ఇద్దరు అందమైన ఎయిర్ హోస్టెస్‌లు విమానం తలుపు దగ్గర నిలబడి ప్రయాణీకులకు స్వాగతం



చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు. అంతవరకు మూసివున్న గ్లాస్ తలుపులు మెల్లగా తెరుచుకున్నాయి.

ఇద్దరు ఎయిర్‌పోర్ట్ అధికారులు తలుపు దగ్గర నిలబడ్డారు. టికెట్ చెక్‌చేసి లోపలికి పంపిస్తున్నారు. ప్రద్యుమన్ కూడా తన టికెట్ చూపించి విమానం దగ్గరికి చేరుకున్నాడు.

తలుపుదగ్గర ఉన్న ఎయిర్‌హోస్టెస్ అతని టికెట్ మీద నెంబర్ చూసి సీటు చూపించింది.

ప్రద్యుమన్ తన బ్యాగ్‌ని లగేజ్ కంపార్ట్‌మెంట్‌లో పెట్టి కూర్చున్నాడు. అప్పుడే ఒక యువకుడు వచ్చి ప్రద్యుమన్ పక్కన కూర్చున్నాడు. అతను భారతీయుడు. "మీరు బీజింగ్ వెళ్తున్నారా" అతనితో మాటలు కలుపుతూ అడిగాడు ప్రద్యుమన్.

"అవునండి. నా పేరు రాజేష్. బీజింగ్‌లో ఒకపెద్ద కంపెనీలో పనిచేస్తున్నాను. దాదాపు మూడు సంవత్సరాలనుంచి చైనాలో ఉంటున్నాను. పదిహేనురోజులు సెలవుపెట్టి ఇక్కడికి వచ్చాను. సెలవులు అయిపోవటంతో బయల్దేరుతున్నాను" అన్నాడు అతను.

"నా పేరు ప్రద్యుమన్. నాకు ఇంగ్లీష్ ట్యూటర్‌గా ఉద్యోగం వచ్చింది. అందుకే వెళుతున్నాను" అని అన్నాడు ప్రద్యుమన్.

"అందరూ ఏదో అంటుంటారుకాని చైనా చాలా చక్కని దేశమండీ. ఆ దేశంలో క్రైమ్ రేటు చాలా తక్కువ. అర్ధరాత్రి అయినా ఆడవాళ్ళు నిరభ్యంతరంగా ఏ భయంలేకుండా రోడ్డుమీద నడవవచ్చు.

అక్కడ రూల్స్, రెగ్యులేషన్స్ చాలా కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్‌గురించి చెప్పటానికి లేదు. చిన్న తప్పుచేసినా చాలా పెద్ద ఫైను వేస్తారు. మన దేశంలోలాగా వందరూపాయలు లంచం తీసుకుని విడిచిపెట్టరు.

ఆ దేశంలో ఉన్న ప్రతి ప్రభుత్వ అధికారి చాలా నిజాయితీగా, డిసిప్లిన్‌గా తన డ్యూటీ నిర్వహిస్తారు. పైగా అందరికీ దేశభక్తి ఎక్కువ. తమ దేశంకోసం ఏమయినా చేస్తారు. ఎంత త్యాగమయినా చేస్తారు. మనలాగే వాళ్ళకు



స్వేచ్ఛ ఉన్నా దాన్ని దుర్వినియోగం చేసుకోరు. అందుకే ఆ దేశం ఆసియాలో అగ్రరాజ్యంగా నిలబడుతోంది" అన్నాడు రాజేష్.

నిజమే అని తలూపాడు ప్రద్యుమన్. ఆ తర్వాత వాళ్ళమధ్య ఎలాంటి సంభాషణా జరగలేదు. సీటు వెనక్కివాలి కళ్ళుమూసుకున్నాడు ప్రద్యుమన్. జరిగినదంతా తలుచుకుంటే అతనికి చాలా విచిత్రంగానూ, విడ్డూరంగానూ ఉంది. ఆ రోజు డిపార్ట్‌మెంట్ మీద కోపంతో ఉద్యోగం మానేశాడు.

ఏంచెయ్యాలా అని ఆలోచిస్తుంటే అనుకోకుండా పండరీనాథ్ దగ్గరనుంచి ఆఫర్ వచ్చింది. పండరీనాథ్ పెద్ద బిజినెస్ మాగ్నెట్. పండరీనాథ్ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు యజమాని. ఆ గ్రూపులో దాదాపు ఇరవై అయిదు కంపెనీలు ఉన్నాయి. అన్ని కంపెనీలు మంచి లాభాలతో నడుస్తున్నాయి.

ఆయనకు ఒక్కగానొక్క కొడుకు సామంత్. మంచి తెలివైన కుర్రవాడు.



ప్రతి అంశంమీదా సోషల్ మీడియాలో స్పందించాల్సిన అవసరం ఏమీ లేదు.

-దీపికా పడుకొనే, నటి

ఇప్పుడు చిత్రసీమలో మెహరీన్ మాట చెబితే లక్కీ గాళ్ అంటున్నారంతా.

ఆమె ఈమధ్య నటించిన సినిమాలన్నీ వరుస విజయం అందుకోవడమే ఇందుకు కారణం. వరుస హిట్లు దక్కడంతో ఆఫర్ల వరుసా అలాగే వుంది.

లక్కీస్టార్ అన్న ముద్ర పడడంతో మెహరీన్ మెరుపులు ఎక్కువైపోయాయి. గోపీచంద్ సరసన ఓ అవకాశం వచ్చింది. ఈ సినిమాలో ఎన్నో పేర్లు పరిశీలించాక మెహరీన్‌కు ఓటు వేయడం విశేషం.



చిలిపి

అన్నీ తెల్సికూడా తెలియనట్లు అడిగేది ఎవరు?
ఉపాధ్యాయుడు.

అందమైన ఆడపిల్లల చేతులు సుతారంగా నొక్కాలనుంది గురూ!
మంచి సెంటర్ చూసి గాజుల వ్యాపారం పెట్టుకో శిష్యా!

ఈ దేశంలో ఏమాత్రం అభివృద్ధిచెందని ప్రదేశం ఎక్కడ ఉంది?
రాజకీయనాయకుల టోపీకింద!

మగాళ్ళందరూ శ్రీరామచంద్రులైతే?
ఆడవాళ్ళందరూ అడవులపాలవుతారు.

ఒక రకం దురదృష్టం?
లాటరీలో మారుతీ కారు గెల్చి, పెట్రోల్‌కోసం పక్కనోడి జేబులో చెయ్యిపెట్టడం.

అభిమాన సంఘాలెందుకు?
ఎన్నికల కార్యాలయాలు పెట్టుకునేందుకు.

అదృష్టవంతుణ్ణి సముద్రంలో పారవేస్తే?
నోట్లో చేపతోపాటు ఒడ్డుకు చేరుకుంటాడు.

బుగ్గలు ఎరుపెక్కాలంటే ఏం చెయ్యాలండీ?
సిగ్గుతో తలవంచుకోండీ...!!!

దానికి తగినట్టుగా అహ్మదాబాద్‌లో యం.బి.ఏ. మంచి మెరిట్‌తో పాసయ్యాడు.

కొడుకు విజయం చూసి పండరీనాథ్ మురిసిపోయాడు. ఒకరోజు మంచి ముహూర్తం చూసి తన బిజినెస్ బాధ్యతలు సామంత్‌కు అప్పగించాడు.

ఒకరోజు సామంత్ వ్యాపారం పనిమీద పాకిస్తాన్ వెళ్ళాడు. అక్కడ అన్ని వ్యవహారాలు చూసుకుని నాలుగు రోజులతరువాత విమానంలో బయల్దేరాడు. కొంచెంసేపు విమానం మామూలుగానే ప్రయాణం చేసింది. తరువాతేమైందోకాని ఒక్కసారిగా విమానమటూ ఇటూ వూగిపోయింది. ఎవరో బలవంతముగా ఊపినట్టు చిగురుటాకులా కంపించిపోయింది. ప్రయాణీకులు అందరూ భయంతో అల్లాడిపోయారు. తమ పనైపోయిందని అందరూ మానసికంగా, శారీరకంగా ఫిక్స్ అయిపోయారు.

కాని అందరూ ఊహించినట్టు ఏం జరగలేదు. నిమిషంతరువాత విమానం యథాస్థితికి వచ్చింది. మామూలుగా గాలిలో ప్రయాణించసాగింది. సరిగ్గా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో దిగే సమయానికి ఊహించని అనర్థం జరిగిపోయింది.

అంతవరకు మామూలుగా ప్రయాణం చేస్తున్న విమానం ఒక్కసారిగా ఢాం అంటూ పేలిపోయింది. ఆ ఇంపాక్ట్‌కు విమానం రెండుగా చీలిపోయింది. ఒక్కసారిగా పెట్రోల్ ట్యాంకు అంటుకుంది. అంతే, ఆ తర్వాత ఏంజరిగిందో చెప్పటానికి వీలులేదు. విమానం పూర్తిగా కాలిపోయింది. దాంతోపాటు అందులో ప్రయాణం చేస్తూన్న నూటయాభైమంది సజీవంగా దహనం అయిపోయారు.



సామాజిక మాధ్యమాల్ని వినియోగించే ప్రజలు తమ పోస్టింగ్‌లు పెట్టే సమయంలో స్వీయ నియంత్రణ కలిగివుండాలి. -గౌతమ్ సవాంగ్
విజయవాడ పోలీస్ కమీషనర్

ఒక్కరి అవశేషాలు కూడా దొరకలేదు. జరిగింది తెలుసుకున్న పండరీనాథ్ నిర్ఘాంతపోయాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు అర్ధాంతరంగా చనిపోవటంతో తట్టుకోలేకపోయాడు. ప్రపంచమంతా అర్థరహితంగా శూన్యంగా తోచింది అతనికి.

ఆ షాక్‌నుంచి దాదాపు నెలరోజులవరకు కోలుకోలేకపోయాడు పండరీనాథ్. విమానంలో బాంబ్‌బ్లాస్ట్‌లకు కారకులు ఉగ్రవాదులని పేపర్‌లోపడింది.

ఆ వార్త చూడగానే పండరీనాథ్ కోపంతో ఊగిపోయాడు. కసి, ద్వేషం అతని నరనరంలో ప్రవేశించింది. తన కొడుకుని చంపి తన జీవితాన్ని నాశనం చేసినవాళ్ళను ప్రాణాలతో వదలకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

వాళ్ళు ఎవరైనా సరే, ఎక్కడున్నా సరే విడిచిపెట్టకూడదని తీర్మానించుకున్నాడు. ఆ క్షణం నుంచి తన డబ్బు, ఆస్తి అలాంటి ముష్కరులను ఏరిపారెయ్యటానికి ఉపయోగించాడు.

ఆయనకు డబ్బు, పలుకుబడి నెట్‌వర్క్ ఉంది. దాని సహాయంతో ఉగ్రవాదుల గురించి, నేరస్థుల గురించి తెలుసుకుంటూ వుండేవాడు. ఆ సమయంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా ప్రద్యుమన్ పండరీనాథ్ కంపెనీలో చేరాడు.

కారణం ఏమిటో తెలియదుకాని ప్రద్యుమన్‌ను చూడగానే పండరీనాథ్‌కు ఎందుకో సదభిప్రాయం కలిగింది. అతనితో చాలకాలంనుంచి పరిచయం ఉన్నట్టుగా తోచింది. ఒకరోజు పండరీనాథ్ ప్రద్యుమన్‌ను తన పర్సనల్ ఛాంబర్స్‌లోకి పిలిచాడు.

సాధారణంగా ఉద్యోగస్థుల్ని ఎవరినీ తన పర్సనల్ ఛాంబర్స్‌లోకి పిలిచి మాట్లాడడు పండరీనాథ్. ఏ విషయం చెప్పాలని అనుకున్నా తన మేనేజర్‌తో చెప్పిస్తాడు. అందుకే ఆశ్చర్యపోయాడు ప్రద్యుమన్. పిలిచింది యజమానికనుక వెళ్ళాడు.

ఉపోద్ఘాతం లేకుండా అసలు విషయానికి వచ్చేశాడు పండరీనాథ్."నేను చెప్పబోతున్న విషయం మన ఇద్దరిమధ్య మాత్రమే ఉండాలి. మూడో మనిషికి తెలియటానికి వీల్లేదు" అన్నాడు.

"అలాగే ఈ విషయం బైటకు పొక్కదని హామీ ఇస్తున్నాను" అన్నాడు నమ్మకంగా ప్రద్యుమన్.

"నా కొడుకు గురించి నేను ఎన్నో మధురమైన కలలుకన్నాను. వాడికి నా బిజినెస్ అప్పగించి చక్కగా మంచి అమ్మాయినిచూసి పెళ్ళిచెయ్యాలనుకున్నాను. వాడు పిల్లాపాపలతో సంతోషంగా ఉంటే చూడాలని ఎంతో ఆశపడ్డాను. నా శేషజీవితం నావాళ్ళతో గడపాలని ఎంతో ఆశపడ్డాను.కాని నా ఆశలన్నీ ఆ ఉగ్రవాదులు కల్లలు చేశారు. నా ఒక్కగానొక్క కొడుకుని చంపి నాకు దూరం చేశారు. వాడితోపాటు వందలమంది అమాయకులను బలి తీసుకున్నారు.

ఇంకా ఉంది





'చిన్న' చూపు

సృజన్ సేన్

పెళ్ళివారి ఇల్లు సందడిగా ఉంది. బంధువులందరూ బృందాలు బృందాలుగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. అప్పుడు కస్తూరి రావటాన్ని చూశారు. "ఏం కస్తూరీ... ఒక్క దానివే వచ్చావా?" అంది ఒకావిడ.

అవునన్నట్లు తలూపింది."అన్నయ్యగారికి తీరిక లేదనుకుంటా" అందో చెల్లెమ్మ.

"మీ అన్నయ్యకి తీరిక కావాలను కుంటే దొరుకుతుంది. ఇంత దూరం రావ టానికి చాలా ఖర్చులవుతాయి. అందుకని రాలేదు" అంది కస్తూరి.

"కస్తూరి తమాషాగా మాట్లాడుతుంది" అందామె.

"ఇందులో తమాషా లేదు. ఉన్నది చెప్పాను"

"బంధువులందరం కలుసుకునేది ఇలాంటి సందర్భాలప్పుడే. ఏదోక వెసులుబాటు చూసుకోవాలి. కనీసం పిల్లల్నయినా తీసుకువస్తే బాగుండేది.

ఈ రోజుల్లో ఎవరికి ఏమవుతారో కూడా తెలియటంలేదు. మన చుట్టరికాలు మనతోనే ముగిసి పోకూడదు కస్తూరీ" అందో పెద్దావిడ.

"నేను కాదనటంలేదు. పెళ్ళిళ్ళు, పుట్టినరోజులు, ఇంకా చాలాచాలా సందర్భాలు వస్తున్నాయి. అన్నిటికీ రావాలంటే కష్టం. వాటికోసం చేసే అప్పులు తీర్చటానికి సంవత్సరాలు పడతాయి.

అయినా పెళ్ళికి వచ్చి మా గోల ఎందుకు? అత్తయ్యని కలిసివస్తాను" అని వెళ్ళింది. అక్కడున్నవారు ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు.

"ఎన్ని అప్పులవుతాయేంటి... అయినా మనుషుల మధ్య బంధాలు పోతున్నాయి. ఏవో వంకలు చెప్పటం నేర్చుకున్నారు" గొణిగింది పెద్దావిడ.

కస్తూరి తన బ్యాగ్‌ని గదిలోపెట్టి అత్త వరసయ్యే లలితమ్మదగ్గరికి వెళ్ళింది. "ఏం కోడలా మీ ఆయన వాళ్ళతరపున బంధువుల పెళ్ళిళ్ళకే వెళ్తాడా! మన వాళ్ళు కూడా ఆయనకి బంధువులే అని చెప్పు" అంది నవ్వుతూనే. "అందుకే నన్ను పంపించారత్తయ్యా, ఈ పెళ్ళికి నువ్వు వెళ్ళొద్దు అంటే నేను చేయగలిగింది లేదు" అంది కస్తూరి.

"మా ఆర్థిక పరిస్థితులు చక్కబడేదాకా ఎవరి తరపు బంధువుల ఇంటికి వారు వెళ్దాం అనుకున్నాం. ఒక్కోసారి అలా జరగకపోవచ్చు కూడా. ముందు ముందు ఎలా ఉంటుందో తెలియదు"

"అలా కాదులే అవసరాలూ, బాధలూ ఎప్పుడూ ఉంటాయి. సందర్భాలే రావు ముందు నువ్వు స్నానం చెయ్యి. కాఫీతాగాక మాట్లాడుకోవచ్చు" అంది లలితమ్మ. కస్తూరి మాటలు పెంచదు.స్నానంచేసి కాటన్ చీర కట్టుకుంది. కాఫీ తాగి పనిలో పడింది.

కస్తూరి ఎవరింటికి వచ్చినా అతిథిలా కూర్చోదు. ఏదొక పని కల్పించుకుంటుంది లేదా అడుగుతుంది. బ్రహ్మాండం బద్దలవుతోందన్నంతగా నవ్వులు వినిపించే చోటుకి టీలు తీసుకువెళ్ళింది.

"కస్తూరక్కా, ఎప్పుడు వచ్చితీవు"అని రాగం అందుకుంటూ టీ అందుకుంది రాగిణి. ఇంకొకరు రామ్ గురించి అడిగారు. సమాధానం చెప్తుంటే కొన్ని జతల కళ్ళు కస్తూరి చీరకేసి 'చిన్న'చూపు చూస్తున్నాయి.

"కస్తూరీ ఈ చీరలో నువ్వు చాలా డిగ్నిఫైడ్‌గా ఉన్నావు. నిన్నో లెక్చరర్‌వను కుంటారు" అంది శారద.

"అక్క ఎనిమిదో తరగతి మధ్యలో మానేసింది" గుర్తుచేసింది కిరణ్మయి చిన్నగా నవ్వులు. "ఈ చీర ఎంత కస్తూరీ"

"డెబ్బై అయిదు రూపాయలు"

"సున్నా తగ్గించి చెబుతోంది"

"కాదు. రెండు సున్నాలు తగ్గించి చెబుతున్నాను" అంది కస్తూరి. అందరూ నవ్వారు.

"అంటే రాత్రికి కస్తూరి కట్టబోయే చీర ధర ఏడున్నరవేలు. ప్లీజ్‌ప్లీజ్ నీ చీర చూపించవా!" అని అంది లక్ష్మి కాస్త వ్యంగ్యంగా.

"ఇప్పుడే చూపిస్తే అందంగా ఉండదు. రాత్రికి చూద్దురుగాని..." అని కస్తూరి వెళుతుంటే... "టీలో కాస్త పంచదార ఉంటే బాగుండేది. సరస్వతత్తయ్యదే కదా పంచదార" అన్నారెవరో. "అత్తయ్యే టీ కలిపింది" అని వెళ్ళిపోయింది కస్తూరి.

రాత్రి పన్నెండుగంటలుదాటాక పెళ్ళి. ఇంకా సందడి మొదలవలేదు, ఎనిమిదిగంటలనుండీ భోజనాలు మొదలయ్యాయి.మనసులో పెద్దవారిని ఓచోట కూర్చోబెట్టి ఏమేంకావాలో అడిగి ప్లేట్‌లో తీసుకొస్తోంది కస్తూరి. మిగతావారు బృందాలుగా భోజనాలు చేస్తున్నారు. వంటకాలమీద కామెంట్లు చేస్తున్నారు.


తమ ఇళ్ళల్లో ఎన్నిరకాలు చేస్తోందీ చెబ్తున్నారు. పెద్దవారి భోజనాలు అయ్యాక వారు వేసుకోవాల్సిన మందుబిళ్ళలు ఇచ్చి,చివర్లో భోజనం చేసింది కస్తూరి.



ఒకనాడు సినీ తెరను ఊపేసిన డ్రీమ్‌గాళ్ శ్రీదేవి కూతురి అరంగేట్రమంటే మజాకానా? కానేకాదంటున్నారు అభిమానగణం.

శ్రీదేవి కూతురు జాహ్నవి 'ధడక్'సినిమాతో తెరకు పరిచయమవుతూ సోషల్‌మీడియాను దడదడలాడించేస్తున్నది. ఇటీవల సినిమా ఫస్ట్ లుక్ కూడా విడుదలైంది.

రకరకాల హావభావాలను ముప్పిరి గొలిపించేలా కొన్ని ఫోటోలు పోస్ట్ చేసింది. వీటికి మహా క్రేజ్ పెరిగింది. పోస్ట్‌చేసిన క్షణాల్లోనే వేలవేల షేర్లు, లైకులు వచ్చిపడిపోతున్నాయి.



అప్పటికి అందరూ చీరలు మార్చుకునే పనిలో ఉన్నారు. కస్తూరి తన బ్యాగ్‌నుండి చీర బయటకు తీస్తుంటే లక్ష్మి వచ్చింది. "ఇదేనా చీర" అంది.

కస్తూరి తలూపింది.

"ఇది బాగుండదు. నా దగ్గర పట్టుచీర ఉంది. అది కట్టుకో. నా దగ్గర ఇంకా ఉన్నాయి"

"మంచిది లక్ష్మీ. పెళ్ళి జరుగుతోంది నాక్కాదు. నన్ను చూడటానికి ఎవరూ రావటం లేదు. ఈ చీరే కట్టుకుంటాను"

"నీకు చెప్పలేమే" అంటూ వెళ్ళింది. మగవారికి చెంది ఇలాంటివి తక్కువ. అయితే ఎవరికివారు దర్పాన్ని చూపిస్తున్నారు. ఒకరికి ధీటుగా ఇంకొకరు మెడలో గొలుసులూ, పులిగోర్లు, బ్రాస్‌లెట్లూ, చేతిలో ఖరీదయిన సెల్‌ఫోన్లతో హడావిడిగా ఉన్నారు.

కస్తూరి భర్త రామ్‌కుమార్ వస్తే ఎలా ఉండేదో. ఓ ఫంక్షన్‌లో అతని బట్టలమీద ఎవరో వ్యంగ్యంగా మాట్లాడితే అంతే వ్యంగ్యంగా సమాధానం చెప్పాడు. అప్పట్నుంచీ అతడికి తలబిరుసు అనుకుంటారు.

కస్తూరి కళ్యాణమంటపం దగ్గరకు వస్తుంటే ప్రియ ఎదురయింది.

"అత్తా నువ్వు గొలుసు మరిచిపోయావు" అంది.

"అది తాకట్టులో ఉంది" అంది కస్తూరి.

"పసుపుతాడు వేసుకుంటే బాగుండదు. ఏమీ అనుకోవద్దు. నాదగ్గర హారం ఉంది. వేసుకో"

"అది పోయిందనుకో అస్సలు బాగుండదు... పసుపుతాడు పెళ్ళయింది అనటానికి గుర్తుకదా... పైగా శుభం అంటారు" అంది కస్తూరి.

ప్రియ మాట్లాడలేకపోయింది.

"ఇంతకుముందోసారి బలవంతం చేసి మెడలో వేశారు. తర్వాత నాకే అనిపించింది. నేను కట్టుకునే చీరలూ, అరువు నగలూ చూసి ఇచ్చే గౌరవం నాకవసరమా అని.అప్పట్నుంచి ఎవరివీ తీసుకోటంలేదు"

ప్రియ ముఖం మాడిపోయింది.

"ప్రియా... నీ మనసుని నేను అర్థంచేసుకున్నాను. ఇప్పుడు నేను కొత్త చీర కట్టినా, నగలు వేసినా దాని మీద చర్చ జరుగుతుంది. ఇలా ఉన్నాననుకో ఓసారే నవ్వుకుంటారు. ఏమీ అనుకోకు"

ఆ అమ్మాయి ముఖం వెలిగిపోగా "నీదగ్గర చాలా నేర్చుకోవాలి అత్తా" అని అంటూ వెళ్ళింది.

పెళ్ళి ఘనంగా జరిగిపోయింది.

కస్తూరి ఇంటికి వచ్చేముందు వాళ్ళ అమ్మమ్మ అంది- "ఈ కాలం పిల్లల్ని చూస్తున్నానే. చాలా మారిపోతున్నారు. ఒకే రక్తం పంచుకుపుట్టిన పిల్లల్లోనే కొందరికి అదృష్టం కలిసివస్తుంది. ఇంకొకరికి రాదు.

మన అందరం కలుసుకునేది చీరలూ, నగలూ, ఆస్తులగురించి చెప్పుకోవటానికి కాదు. ఎంతమంది అమ్మానాన్నల్ని బాగా చూస్తున్నారు. ఎంతమంది అత్తామామల్ని పట్టించుకుంటున్నారు. బంధమంటే ఇలాంటప్పుడు వచ్చిపోవటం కాదు. తరువాతా ఉండాలి. ఉత్తరంముక్క రాయనివారు,పలకరింపులు లేనివారిప్పుడు వాటేసుకుంటే సరిపోయిందా!



'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన బెంగళూరు భామ నిధి అగర్వాల్ తెలుగులో నటించబోతున్నది.

కాగా, తాను తెలుగు తెరకు కొత్తకాని, తెలుగు నేలకుకాదంటూ నిధి ఓ స్టేట్‌మెంట్ విసిరింది. "నేను బెంగళూరులో పెరిగినా నా మూలాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. మా అమ్మ స్వంత ఊరు హైదరాబాద్. కాబట్టి హైదరాబాద్ నగరం నాకు సెకండ్ హోమ్ టౌన్" అని తెలిపింది నిధి అగర్వాల్.

మనకి డబ్బుండొచ్చు. అదెట్లా వచ్చింది. అందరూ కష్టపడే సంపాదిస్తున్నారా? అవినీతితో వచ్చిన డబ్బు చూసుకుని నీకు గర్వంగా ఉండొచ్చు. అందుకని ఎదుటివాళ్ళని చిన్నబుచ్చుతారా!"

"నన్నెవరూ ఏమీ అనలేదు అమ్మమ్మా" అంది కస్తూరి. "అది నీ మంచితనం ఎవరేమన్నా పట్టించుకోవు. నిన్ను ముఖంమీద ఏమంటారో, వెనకాలేమంటారో నాకు తెలియదా. వాళ్ళు నిన్ను అవమానపరచి సంతోషపడతారు. నీకు పేదరికం ఉండొచ్చు. అది నీ తప్పా! నేను మంచంమీద పడి ఉండవచ్చు. చాలా బతుకుని చూశాను" అని కొంతసేపు ఆగి...

"చుట్టరికాలకన్నా 'అప్పు' చాలా ప్రమాదం. మిమ్మల్ని ఎక్కడికన్నా రాలేదనే అనుకుంటారు. అదే అప్పులైతే నవ్వుకుంటారు.

"సరేలే... మీరైతే మంచిపని చేస్తున్నారు. కష్టాలు ఎల్లకాలం ఉండవు. మీకూ మంచిరోజులు వస్తాయి. పిల్లలకి మంచి చదువులు చెప్పించండి. అందుకోసం అవసరమైతే అప్పులు చేయండి. ముందు పిల్లలకి మంచి మాటలను చెప్పండి. ఇంకొకటి గుర్తుపెట్టుకో, ప్రేమ అనేది మనసులో ఉండాలి. అదుంటే ఎవరూ ఎవరికీ దూరం కారు. చల్లటేల మనుషులు ఎదురుగా ఉన్నా లేకపోయినా వాళ్ళను తలచుకుంటే చాలు. దానికిమించిన ప్రేమాభిమానాలు ఉండవు. మీరు అప్పులుమాత్రం చేయవద్దు" అంటూ ఇంకా చాలా విషయాలు చెప్పింది.

ఇంటికి వచ్చింది కస్తూరి. అమ్మమ్మ మాటలు గుర్తువస్తున్నాయి. తనెప్పుడూ అందరికీ పోస్ట్‌కార్డులే రాస్తుంది. కవర్‌లో రాయవచ్చుకదా అన్నవారున్నారు. చిన్నగా నవ్వి ఊరుకుంటుంది. నువ్వు కార్డు ముక్కయినా రాస్తున్నావు. మమ్మల్ని పట్టించుకునే తీరిక మా పిల్లలకి లేదు అన్నవారున్నారు. ఆ రాత్రి రామ్ కుమార్‌కి పెళ్ళి విశేషాలు చెప్పింది.

"అమ్మమ్మ మిమ్మల్ని మరీ మరీ అడిగింది. మళ్ళీ ఎప్పుడు చూస్తానో తెలియదు మనవణ్ని చూడాలని వుంది. నేను ప్రయాణం చేయలేను. ఏదో మమతని వదులుకోలేక అన్నాను. పనులు చెడగొట్టుకునిరావద్దు. నా కోసం అప్పులు చేయవద్దు. ఇంతమందికి చాకిరీ చేశాను. నాకంటూ నాలుగురూపాయలు అట్టిపెట్టుకోలేదు. నీకు వందరూపాయలు చేతిలో పెట్టలేకపోతున్నాను. పిల్లల్ని అడగటం నాకిష్టంలేదు అంది"

రామ్ చిన్నగా తలూపాడు.

"ఎప్పుడన్నా పనిమీద ఇటొస్తే ఓసారి చూసెళ్ళమను కస్తూరీ" అంది అమ్మమ్మ.

"తప్పకుండా..." అన్నాడు రామ్. రామ్‌కుమార్ ఇంటికి కంగారుగా వచ్చాడు.

కస్తూరి కన్నీళ్ళతో ఉంది. "అమ్మమ్మ చనిపోయింది" అంది. ఆ తర్వాత మాట్లాడలేకపోయింది. అప్పుడు అయిదున్నరైంది. చీకట్లు మొదలవుతున్నాయి. కొద్ది క్షణాలు ముఖం రెండు చేతులతో కప్పుకుని ఉండిపోయాడు. "ఇప్పుడే వస్తాను" అని బయటకు వెళ్ళాడు. గంటతర్వాత ఇంటిముందు ట్యాక్సీ ఆగింది.

"ఇదేంటి కారు తీసుకువచ్చారు" అంది కస్తూరి.

"బస్‌లో టికెట్ దొరకలేదు. పదిగంటలు దాటాక ఇంట్లో శవాన్ని ఉంచరు. కనీసం చివరి చూపయినా దక్కాలి కదా" అన్నాడు. పిల్లలిద్దరితో బయల్దేరాడు. ముసలామెను చూడటానికి చాలామంది రాలేదు.

పిల్లల చదువులు, ఇంకొంతమందికి పరీక్షలు, మరికొందరు పెద్దకర్మకి వస్తామన్నారు ఫోన్లో. కస్తూరి వాళ్ళను చూడటంతో వాళ్ళు కదిలిపోయారు.

అమ్మమ్మతో జ్ఞాపకాలను తలుచుకుని కస్తూరి కుమిలికుమిలి ఏడ్చింది. పిల్లల్తో అమ్మమ్మకి నమస్కారాలు చేయించింది. రామ్ పాడెని మోశాడు. పెద్దకర్మ రోజు కస్తూరివాళ్ళు వెళ్ళలేదు.

ముసలామెకు ఇష్టమైన వంటకాలు చేయించుకుని తింటున్నప్పుడు కస్తూరివాళ్ళు కారులో రావటం మీద చర్చ జరిగింది. "డబ్బులు లేవంటారు. ఇప్పుడెలా వచ్చారు. ఇదంతా నాటకం కాక ఇంకేంటి" అన్నవారు ఉన్నారు. పెద్దకర్మరోజు కస్తూరి నలుగురికి భోజనాలు పెట్టింది.

రోజులు గడుస్తున్నాయి. ఆ రోజు కస్తూరిని చూడటానికి వాళ్ళ నాన్న వచ్చాడు.


భోజనం అయ్యాక కూతురితో మాట్లాడటం మొదలుపెట్టాడు. "నీ గురించే నాకు బాధమ్మా. నా పిల్లల్లో అందరికీ గవర్నమెంట్ ఉద్యోగాలు. పెన్షన్లు వస్తాయి. నీకు కనీసం నాలుగు సెంట్ల స్థలం లేదు. అల్లుడిది ప్రైవేట్ ఉద్యోగం. రేపు మీరు ఎలా బతుకుతారా అని దిగులు" అన్నాడు.

"నాన్నా మమ్మల్ని ఇప్పటిదాకా చాలామంది అవమానించారు. అవన్నీ నేనుగాని, ఆయనగాని పట్టించుకోలేదు. చివరికి మీరుకూడానా" అంది బాధగా.


"మనసులో మాటంటే అవమానించినట్లా!" అన్నాడాయన. "నువ్వు మా పెళ్ళిచేసి పంపించాక డబ్బు సర్దమనిగాని, ఈ వస్తువు కావాలని గాని నేను ఎప్పుడైనా అడిగానా?" అనగానే నిర్ఘాంతపోయాడు.

"నువ్వు ఏడుగురికి జన్మ ఎందుకు ఇచ్చావని నేను అడగను నాన్నా... అప్పటి పరిస్థితి అది. మా పెళ్ళిళ్ళు చేయటానికి మీరు ఇబ్బందులు పడ్డారు. మీకు నా బతుకు గురించి బాధవుంటే అది పెళ్ళిచేయకముందు ఉండాలి. ఇంతకంటే గొప్ప సంబంధం చేయగలిగే స్థితిలో మీరు లేనప్పుడు దిగులు ఎందుకు?"

అతను మాట్లాడలేకపోయాడు. "మీ నాన్నని డబ్బు లడుగు. మీ అన్నయ్యలనడుగు, మీ అక్కలనడుగు అని మీ అల్లుడు ఎప్పుడూ నన్ను ఒత్తిడి చేయలేదు. మనకు బంధువులు చాలామంది ఉన్నారు. వాళ్ళని మేం రూపాయి కావాలని అడగలేదు. మాకు ఉన్న దాంట్లోనే మేము తింటున్నాం. అద్దె ఇంటిలోనే ఉంటున్నాం. మా పిల్లలకి



నా పెళ్ళిగురించి ఎందుకు అడుగుతారు! నేను పెళ్ళి చేసుకుంటే మీకు వచ్చే లాభం ఏమిటి. -సల్మాన్‌ఖాన్, నటుడు



జీహాదీలు చేస్తున్న తప్పులను లౌకికవాదులు కప్పిపుచ్చే యత్నం చేస్తున్నారు. -సురేంద్ర జైన్
వి.హెచ్.పి. ప్రధాన కార్యదర్శి

మేం చేతనయిన చదువులు చెప్పించుకుంటున్నాం. సాధ్యమైనంతవరకు అప్పు చేయకుండా ఉండటానికి ప్రయత్నం చేస్తున్నాం... మాకులేని దిగులు మీకు ఎందుకు నాన్నా" అని అంది.

"తోటివారంతా...." అని ఆగిపోయాడు.

అమ్మమ్మ చెప్పింది నాన్నా ఇతరులతో పోల్చుకో వద్దని. దేశంలో చాలామందికి స్వంత ఇల్లులేదు. ఇంకా చెప్పాలంటే బతుకే లేదు. వాళ్ళు మమ్మల్ని అదృష్టవంతులనుకుంటారు. అసలు సుఖం అంటే ఏంటో చెప్పగలరా?" అంది.

అప్పటికీ ఆయన మాట్లాడలేదు.

"సుఖానికి ఎవరి అర్థాలు వారికుంటాయి నాన్నా. నాయనమ్మ కూడాను అందరినీ చాలా కష్టపడి పెంచింది. ఆమెనుండి నేను నేర్చుకుంది ఒకటే.

మనకంటే బాగున్నవారిని చూసి అసూయపడక పోవడం. మనకంటే తక్కువ వున్నవారిని అవహేళన చేయకపోవటం. మనం మన బతుకు బతకాలి. ఇంకొకరి కోసం బతకకూడదు. అందులో ఎన్ని కష్ట నష్టాలున్నా" అంది దృఢంగా.

"మంచిది కస్తూరీ ఈరోజు నుంచి నీ గురించి దిగులుపడను. బతుక్కి అర్థం తెలిసినవారి గురించి బాధపడటంలో, దిగులుపడటంలో ఏమాత్రం విలువ లేదు" అన్నాడాయన. అంతకుమించి ఇంకేదో చేయ గల స్థితిలో ఆయన లేడు.

ఆ రాత్రి కస్తూరి తనలో తాను నవ్వుకుంటోంది. "ఏంటి కస్తూరీ ఒక్కదానివే నవ్వుకుంటున్నావు!" అన్నాడు రామ్‌కుమార్.

పిల్లలు కస్తూరిని చూస్తున్నారు ఏం చెబుతుందాని. "మా అమ్మమ్మ గుర్తొచ్చింది. మీకూ మంచిరోజులు వస్తాయి అనేది. అవెప్పుడు వచ్చి మీదపడిపోతాయా అనుకుంటుంటే నవ్వు వచ్చింది"

"మంచి రోజులు అకస్మాత్తుగా అందరికీ మీద పడవు. అందుకు ఏదో ప్రయత్నం చేయాలి. అప్పుడు మంచి రోజులు రావచ్చు. చెడ్డ రోజులు రావచ్చు" అన్నాడు రామ్‌కుమార్. "చెడ్డ రోజులా?"

"అవును. మనం చేసే పనులన్నీ విజయం పొందుతాయని ఎందుకనుకోవాలి. మామూలుగా కష్టాలు కలకాలం ఉండవంటారు. నిజానికి సుఖాలు కలకాలం ఉండవు.అది ఒప్పుకోవాలనిపించదు. ఇవేవీ లేకపోతే బతుకులో మజా ఏంవుంటుంది" అన్నాడు.

"అంటే అవమానంలోనూ ఆనందం ఉంది"

"అంతేకదా!"

అప్పుడు కస్తూరి ఆనందంగా నవ్వింది.

పదిహేను సంవత్సరాలు గడిచిపోయాయి. పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి కొత్త కోర్సులు చేస్తున్నారు- చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ.

ఈ మధ్య కాలంలో కస్తూరి కుటుంబం పడిన కష్టాలు బయటి వారి దృష్టిలో అనంతం. కొంతమంది ఏ పద్ధతుల్లో అయినా కోట్లకి ఎగబాకారు. ఇంకొంత మందికి ఓడలు బండ్లు అయ్యాయి.

అప్పులు చేసి ఇల్లు కట్టినవారున్నారు. కార్లు కొన్నవారున్నారు. వాటికి ఇన్‌స్టాల్‌మెంట్ కట్టలేకపోవటంతో కళ్ళముందే వేలం వేయటం, తీసుకుపోవటం చూసి కుమిలిపోయారు.

తెలుగు నచ్చేసింది

తొలి తెలుగు సినిమాకు సంతకాలు చేసిన రష్మికామండన్నా తెలుగు భాషతో తనకు సౌకర్యంగానే వుందంటూ ఎంతో ఉత్సాహపడుతున్నది.

"నా మాతృభాష కొడవటక్‌తో సారూప్యం వుండడంతో మొదట్లో తెలుగు మాట్లాడ్డానికి కన్‌ఫ్యూజ్ అయ్యాను. తెలుగు పదాలను మా భాషలోమాదిరి ఉచ్చరించేదాన్ని.

ఇప్పుడు తెలుగు భాష బాగా ఫెమిలియర్ అయిపోయింది. బాగా మాట్లాడుతున్నాను. దీంతో సినీబృందం నాకు డబ్బింగ్ చెప్పే అవకాశం ఇస్తున్నది. తెలుగువారితో పని సంతోషంగా ఉంద"ని హుషారుగా తెల్పింది.



వస్తువులకంటే బంధువులు తమను చూసే చూపులోనే వారికి అవమానాలు కనిపిస్తున్నాయి. అలాంటి వారికి కస్తూరి ఇప్పుడు అర్థమవుతున్నట్లనిపిస్తోంది.

ఎప్పుడన్నా కలిసినప్పుడు కస్తూరి మాటలోగాని, చూపులోగాని వారికి సాంత్వన దొరకటం విశేషం. అయితే కస్తూరి పిల్లల పెళ్ళిళ్ళు జరగటం లక్ష్మికి మాత్రం ఎందుకనో జీర్ణంకాలేదు.

"అసలు ఇన్ని ఆస్తులు వుండి మా మగపిల్లలకు పెళ్ళికావటంలేదు. ఏం పెద్ద ఉద్యోగాలు చేస్తున్నారని ఇచ్చారు. అయినా దాని బుద్ధిపోనిచ్చుకోలేదు.

మూడు సెంట్లలో చిన్నకొంపేదో కట్టారంట. గృహప్రవేశానికి ఎవరినీ పిలవలేదు. పోనీ పెళ్ళికయినా పిలుస్తుంది అనుకుంటే రిజిస్టర్ మ్యారేజ్ చేశారు. ఇంత ఘోరంగా బతకటం నావల్ల కాదు..." అంది కస్తూరికి వరసయ్యే అక్క.

"వాళ్ళ అబ్బాయిలకు చేసుకున్న అమ్మాయిలను నువ్వు చేసుకుంటావా కోడళ్ళుగా" అంది లక్ష్మి వాళ్ళ అత్త. "ఛ... ఛ..." అంది వెంటనే లక్ష్మి.

"మరి నీకు ఎందుకు బాధ. వాళ్ళ బతుకు నువ్వు బతకలేవు. మనం చూస్తూనేవున్నాం... వైభవంగా పెళ్ళిళ్ళు చేసి అప్పులు తీర్చలేక ఏడుస్తున్నవాళ్ళని. కస్తూరివాళ్ళు ఉండటానికి ఇల్లు కట్టుకున్నారు.

నీకోసం, దేశంకోసం కాదు, కలిసి బతకటానికి పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అయినా వారికి, నీకూ ఏ శత్రుత్వం ఉందని వాళ్ళగురించి ఆలోచిస్తావు నిత్యం మేం బాధలు పడుతున్నాం. కష్టాలు పడిపోతున్నాం అని కనిపించినవారందరిముందూ గోడు వెళ్ళబోసుకునేవారిగురించేమన్నా అనవచ్చు.

గుట్టుగా, హాయిగా బతికేవారిమీదే రాళ్ళు వేయకూడదు. చేతనైతే వారినుండి నేర్చుకోవాలి అంది" లక్ష్మి అత్తగారు.

ఓ వెన్నెల రాత్రి....

రామ్‌కుమార్ - కస్తూరి మనవరాలితో ఆడుకుంటున్నారు. చందమామకేసి చూపించి 'మామ నాది' అంది.

"నీదే" అన్నాడు రామ్.

"కోసుకురా తాతా" అంది.

రామ్ కస్తూరికేసి చూశాడు.

"మనవరాలికోసం చందమామని, నక్షత్రాలను తెంపుకురండి" అంది నవ్వుతూ.

"నా వల్లకాదమ్మా... నన్ను వదిలెయ్" అన్నాడు రామ్‌కుమాం మనవరాలితో.

"తాత బ్యాడ్... ఏమీ చేతకాదు..." అని అంది మనవరాలు.

"ఇంత అవమానమా!" అంది కస్తూరి.

"అవమానంలో ఇంత ఆనందం ఉందని ఇప్పుడింకా అర్థమైంది..." అని అన్నాడు, మనవరాల్ని ముద్దుపెట్టుకున్న రామ్.

సినిమా కుటుంబ నేపథ్యంలేకుండా పరిశ్రమలోకొచ్చే అమ్మాయిలకు సినీపెద్దల చేతిలో లైంగిక వేధింపులు తప్పవు. -లక్ష్మీరాయ్, నటి











నో ఎక్స్‌పోజింగ్

నిండుగా, ఒద్దికగా కనపడే నవతరం తార కీర్తిసురేష్. తక్కువ సినిమాలతో ఎక్కువ 'కీర్తి' దక్కించుకోగలిగిన నటి. ఎట్టి పరిస్థితుల్లోనూ గ్లామర్, ఎక్స్‌పోజింగ్‌లతో రాజీపడే ప్రసక్తే లేదని అవకాశం వచ్చినప్పుడల్లా పదేపదే చెప్తుంటుంది. ఆమెతో ఇంటర్వ్యూ.

తోటి తారల పోటీ నడుమ ఎక్స్‌పోజింగ్‌కు పూర్తిగా వ్యతిరేకం అని పదేపదేచెప్తున్నారే?

ఎక్స్‌పోజింగ్ అనేది ఎవరిష్టం వారిది. ఎక్స్‌పోజింగ్ చేయనంతమాత్రాన అవకాశాలు రావని అనుకోకూడదు కదా. ఉదాహరణకు నిత్యామీనన్‌నే తీసుకోండి. ఆమె ఎక్స్‌పోజ్ చెయ్యదు. అయినా మంచి అవకాశాలు పొందగలుగుతున్నది కదా.

అంటే అసలు గ్లామర్ పాత్రలు చెయ్యరా?

ఏ పాత్ర చేసినా భవిష్యత్‌లో నా భర్తతో, నా పిల్లలతో కలిసి కూర్చుని చూడగలగాలి. అంతే కాని, వారి ముందు తల దించుకునేలా వుండకూడదు.


ఈ విషయంలో మీకెవరు స్ఫూర్తి?

మా అమ్మ. తన కెరీర్‌లో తను ఏనాడూ ఎక్స్‌పోజింగ్ చెయ్యలేదు.మితిమీరిన గ్లామర్ ప్రదర్శించలేదు. తన పాత సినిమాలను మా కుటుంబ సభ్యులందరం కలిసి కూర్చుని చూస్తుంటాం.

సినిమాల ఎంపికలో మీ అమ్మగారి పాత్ర?







మొదట్లో నాతోపాటు అమ్మకూడా కథలు వినేది. నాకు కొంత అనుభవం వచ్చాక మానేసింది.

సినీ ఎంపికలో మీ ప్రాధాన్యం?

నా పాత్రకు తొలి ప్రాధాన్యం. అలాగే కథ ముఖ్యం. నా పాత్ర, కథ, పూర్తి సినిమా ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందో లేదోనని విశ్లేషించుకుంటాను.

ఫ్యాషన్ డిజైనింగ్ బాగా చేస్తారా?

ఫ్యాషన్ డిజైనింగ్ చాలా ఇష్టం. నా సినిమాల్లో నా దుస్తులు, వాటి డిజైన్లు నేనే చూసుకుంటాను. కాకపోతే నేను పర్ఫెక్ట్ కాదు. ఫ్యాషన్ డిజైనింగ్‌లో చేరాను కాని, కొనసాగించలేకపోయాను.

స్విమ్మింగ్ బాగా చేస్తుంటారా?

స్కూలు రోజుల్లో బాగా చేసేదాన్ని. అదిప్పుడు పనికొస్తున్నది. కుదిరినప్పుడల్లా ప్రతిరోజూ కొద్దిసేపు స్విమ్మింగ్ చేస్తుంటా.

మీరు అభిమానుల్ని కలవడానికి ఇష్టపడతారా?

సోషల్ మీడియా అందుబాటులో లేనప్పుడు బయట అభిమానులను తరచూ కలిసేదాన్ని. ప్రస్తుతం ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు సామాజిక మాధ్యమంద్వారా అభిమానుల్ని పలుకరిస్తుంటా. ఎప్పటికప్పుడు విషయాలు వారికి చేరిపోతూనే ఉంటాయి కదా.

మీరు నటి కాకపోయి వుంటే?

ఏమో-ఎప్పుడూ ఏదీ ఊహించుకోలేదు. మా అమ్మ నటి కావడంవల్ల ఆవ ప్రభావం నా మీద ఎక్కువ. బాలనటిగా కొన్ని సినిమాల్లో నటించా.

ఇంట్లో అప్పట్లో ఇష్టపడేవారా?

లేదు. చదువుకు ఆటంకం కలుగుతుందని అమ్మ ప్రోత్సహించలేదు. ప్లస్ టూ తర్వాత మలయాళంలో అవకాశం వచ్చింది. మంచి అవకాశం కావడంతో అమ్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలా అక్కడ వెంట వెంటనే రెండు, మూడు సినిమాలు చేసేశా. తర్వాత తమిళం, తర్వాత తెలుగు- అలా వరుసగా చేస్తున్నా.

మీకు నటనంటే బాగా ఇష్టమా?

(నవ్వేస్తూ) నిజానికి, మొదట్లో హాబీగా వుండేది. తర్వాత నటనను సీరియస్‌గా తీసుకున్నా.

మీరు తమిళంలో ఎక్కువ చిత్రాలు చేస్తున్నారే?

అక్కడ అవకాశాలు అనుకోకుండా అలా వచ్చాయి. మంచికథలు, స్టార్ హీరోల సరసన అవకాశాలు రావడంతో వరుసగా ఆ సినిమా చేస్తున్నా.

భాష సమస్య ఎప్పుడైనా ఎదురైందా?

లేదనే చెప్పాలి. సహనటుల నుంచి, టెక్నీషియన్ల దాకా అందరూ సహకరించారు. వీళ్ళందరికీ తమిళం బాగా రావడంతో తెలుగుడైలాగుల్ని తమిళంలో చెప్పేవాళ్ళు. ఇప్పుడు తెలుగు బాగానే వస్తుందనుకోండి అంటూ ముగించింది కీర్తి సురేష్.

అయినపూరి సుజాత



సీరియల్

ఈషిక సమస్యని అర్థంచేసుకున్న మృదుల వినాయకరావు పక్కకెళ్ళి ఆయనకి మాత్రమే వినిపించేటట్లు,"ఈషికని అలా ఒంటరిగా వాళ్ళతో ఎలా పంపుతారు తాతయ్యగారూ!..." అంది. వినాయకరావు కూడా 'నిజమే...' అన్నట్లు తల నిలువుగా ఊపాడు. "అమ్మాయిని ఒంటరిగా అంత దూరం ఎలా పంపుతాం?" అన్నాడు. ఈషిక మెచ్చుకోలుగా మృదులవైపు చూసింది.

వరసిద్ధి మళ్ళీ కల్పించుకున్నాడు- "ఒంటరిగా పంపమని ఎవరన్నారు? నువ్వుకూడా రారా! మన చిన్ననాటి జ్ఞాపకాలు ఒకసారి రివైండ్ చేసుకున్నట్లు ఉంటుంది. వాళ్ళ పనిలో వాళ్ళు ఉంటే, మన పని మనం చూసుకోవచ్చు" అన్నాడు.

వినాయకరావుకి చిన్ననాడు తిరిగిన ప్రదేశాలు మళ్ళీ ఒకసారి చూడాలన్న కోరిక మొలకెత్తింది.

ఆయన మాటలు విన్న ఈషిక మారుమాట్లాడలేదు.ఆమె బలహీనత అదే!తన తాతయ్యమాటకి ఎదురుచెప్పలేకపోవటం. కళ్ళెత్తి ఆయనవైపు చూసింది. ఆయనకి కనుక ఆ కళ్ళలో భావాన్ని చదవగలిగే శక్తి ఉంటే అవి ప్రతిఫలింపచేస్తున్న అయిష్టాన్ని అర్థంచేసుకునేవాడే... కానీ అలా జరగలేదు. "ఇదీ జరిగింది"చెప్పింది ఈషిక.



అఆఇఈ

పుట్టగంటి గోపీకృష్ణ

"ఇదీ బానే ఉంది..." అన్నాడు ఈషికవైపు తిరిగి.

"నో..." అంది ఈషిక. "మీరు ఉంటే ఏమి లాభం తాతగారూ! మనసులో మాట చెప్పుకోవాలంటే ఒక ఆడతోడు అవసరం..." అంది.

"అయితే నువ్వుకూడా రా మృదులా..." అన్నాడు మురారి. మురారివైపు కోపంగా చూశాడు వరసిద్ధి. అది పట్టించుకోనట్లు నటించాడు మురారి.

తను కూర్చున్నచోటునుండి లేచి ఈషిక దగ్గరకు వచ్చాడు వినాయకరావు. ఆమె తలనిమురుతూ చెప్పాడు. "అమ్మా! నేను ముందే చెప్పినట్లు నీకు బలవంతంగా పెళ్ళిచేయుటం నా లక్ష్యం కాదు. ఏ మనిషినీ కూడా కారణంలేకుండా నిరాకరించటం మంచి పద్ధతి కాదు. అతను తాగాడని తెలిసి కోప్పడ్డాను.

అది ఒకపొరపాటని తెలిసి సర్దుకుపోవటంలేదూ!... అంతే! మురారిని అర్థంచేసుకోవటానికి ఈ ట్రిప్ నీకు ఉపయోగపడుతుంది. ఏ మనిషినైనా దూరం నుండి చూడటం వేరు. దగ్గరగా చూడటం వేరు. అలా కాదూ!... అతనితో ఒక వారం సాన్నిహిత్యం కూడా అతనిమీద నీ అభిప్రాయం మార్చలేకపోతే అప్పుడు నేను నిన్ను బలవంతపెట్టను..."

"అయితే ఏంటంటావ్? నక్కలదొడ్డి వెళ్తున్నానని ఇన్ఫార్మ్ చేయటానికి వచ్చావా?" అన్నాడు ఆదిత్య. ఆదిత్య మాటల్లో అసహాయత ధ్వనించింది.

"ఊరికినే ఇన్ఫార్మ్ చెయ్యటానికి రాలేదు. మొదటి ఫేజ్ ఫెయిల్ ఐనంత మాత్రాన నెత్తిన చెంగేసుకుని కూర్చోనవసరం లేదు. ఏదో ఒక ప్లాన్‌వేసి మురారీని మృదులకి కలిపితే వాళ్ళ కథకే కాకుండా మన కథకి కూడా శుభంకార్డు పడుతుంది. నాలాంటి అమ్మాయిని పువ్వులోపెట్టి,

'తీసుకో బాబూ...'అని ఎవరూ ఇవ్వరు. కాస్త కష్టపడి సంపాదించుకోవాలి... ఏడుపు మొహం పెట్టటం ఆపి దానికి కావలసిన ప్లాను ఆలోచించు"

"అదికాదు ఈషికా! మాయలఫకీరు తనప్రాణాలు ఏడు సముద్రాల అవతల దాచినట్లు, నిన్ను తీసుకు వెళ్ళి నక్కలదొడ్లో దాస్తున్నారు. ఆ ఊరికి ఎలా రావాలి?" అన్నాడు ఆదిత్య.

"అది మీ బాబాయ్ వ్యాఘ్రం ఊరేకదా? ఏమీ తెలియనట్లు మాట్లాడతావే?"

"ఇప్పుడు మేమిద్దరం విడిపోయాం కదా!"



"మీదో రిలయన్స్ కంపెనీని తల తన్నే మహా సామ్రాజ్యం... అది చాలదన్నట్లు దాంట్లో విడిపోవటాలు, భాగాలు పంచుకోవటాలూ... ఎవరన్నా వింటే నవ్వుతారు. ఏదో ఒక ప్లాన్ వేసి ఎలా విడిపోయారో అలా కలవండి" అంది ఈషిక.

"మీరు ఎప్పుడు వెళ్తున్నారు?"

"ఇంకాసేపట్లో బయలుదేరుతున్నాం... ఇక జరగబోయే కథ నీ మీదే ఆధారపడిఉంది" అని ఫోన్ పెట్టేసింది ఈషిక.

"ఒకరకంగా ఈషిక ఇక్కడకి పర్సనల్‌గా రాకపోవటం మంచిదయింది..." అనుకున్నాడు ఆదిత్య. ఆమె వచ్చివుంటే, తను ఇంకా ఆమెని ప్రేమిస్తున్న విషయం గుంటకాడ నక్కలా తనమీద నిఘాపెట్టిన వ్యాఘ్రానికి తెలిసిపోయేది.

తన తదుపరి ఎత్తులు ఎలా ఉండాలో ఆలోచించుకుంటూ, దీర్ఘాలోచనలో పడ్డాడు ఆదిత్య.

ఇరవై అయిదు అంతస్తుల భవనం రూఫ్‌మీద ఒక టీపాయ్ వేసివుంది. దాని ఎదురుగా ఒక కుర్చీ వేసి ఉంది. టీపాయ్‌మీద రెండు మూడు రకాల డ్రింక్ సీసాలు పెట్టివున్నాయి. అన్నిటిలోనూ అడుగూ బొడుగూతప్ప ఏమీ మిగల్లేదు.

అయిదు గంటలుగా ఆగకుండా తాగుతున్నాడు కిరణ్. జీవితంలో ఆఖరి రోజు తనకి అన్నిట్లోకీ ఇష్టమైన బాటిల్తో గడపాలనుకున్నాడు.ఒక బాటిల్ అనుకున్నది రెండు బాటిల్స్ అయింది. కానీ, చావటానికి తగిన ధైర్యంమాత్రం రావటంలేదు.

మధ్యలో ఒకసారి రూఫ్ అంచువరకూ వెళ్ళి కిందకు చూసివచ్చాడు. కళ్ళుతిరిగాయితప్ప దూకాలనిపించలేదు. బాటిల్లో మందు ఎలానూ అయి

జరిగిన కథ

15

నువ్వు ప్రేమించిన అమ్మాయి పేరు చెప్పమని కొడుకు ఆదిత్యకి ఫోన్ చేసి అడుగుతాడు రంగారావ్. ఈషికతో మాట్లాడతాడు రంగారావు.నువ్వు ప్రేమించిన అమ్మాయి వద్ద సువాసనలు రావట మేమిటని ఆదిత్యను అడుగుతుంది ఈషిక.

'ఈషిక తన ప్రేమను ఒప్పుకుంది' అని రమేష్‌కు ముద్దుపెట్టి మరీ చెబుతాడు ఆదిత్య. సౌందర్య, మురారి చెల్లెలని తెలుస్తుంది ఆదిత్యకు. మురారి తాగలేదని అదంతా డ్రామా అని అతనికి ఆ అలవాటు లేదని ఈషికతో చెబుతాడు వినాయకరావు.

మురారి, ఈషికను ఎవరో విడగొట్టే ప్రయత్నంలో వున్నారు, వారిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు నక్కలదొడ్డికి తీసుకువెళ్తానంటాడు వరసిద్ధి. నేను రానంటుంది ఈషిక. తరువాత జరిగేది చదవండి.



'ఒకలైలాకోసం', 'ముకుంద' సినిమాల్లోని క్యూట్ గాళ్ ఇమేజ్ దువ్వాడ జగన్నాథం తర్వాత పూజా హెగ్డెకు హాట్, సెక్సీగా మారి పోయింది. ఈ విషయాన్ని ఆమెను కదిలిస్తే, ఇదో వెల్‌కమ్ ఛేంజ్ అంటూ కాంతులీనే కళ్ళతో నవ్వుతుంది.

"ప్రేక్షకులు కొత్త అవతారంతో నన్ను చూస్తున్నారు. ఎగ్జయిట్ అయ్యాను. ఎల్లవేళలా క్యూట్ గాళ్ ట్యాగ్‌తోనే కొనసాగాలనుకోవడంలేదు. సెక్సీ అనేది ఓ దృక్పథం. కేవలం తెల్లని సాదా టీషర్ట్, బ్లూడెనిమ్స్‌వేసి కూడా సెక్సీగా కనపడవచ్చు" అంటున్నది.

పోయింది, ఇంకాసేపు వుంటే ఒంట్లో మత్తుకూడా దిగిపోతుందేమో అని భయంవేస్తోంది. మరోపక్క చావ లేకపోతున్నాడు.

'ఎవడన్నా వచ్చి తోస్తేతప్ప నా అంతట నేను దూకటం నావల్ల అయ్యే పనికాదు' అనుకున్నాడతను. తనకి ఆ సహాయం చేయగలిగిన స్నేహితులెవరన్న ఆలోచనలు ఆదిత్యదగ్గరకి వచ్చి ఆగాయి. వెంటనే అతనికి ఫోన్ చేశాడు.

"చెప్పరా కిరణ్" నీరసంగా వినిపించింది ఆదిత్య గొంతు. "నేను చచ్చిపోవాలనుకుంటున్నాను" చెప్పాడు కిరణ్.

"నా పరిస్థితి కూడా పెద్ద తేడాగా లేదు. ఎక్కడున్నావో చెప్పు. నేనుకూడా వస్తాను. ఇద్దరం కలిసి ఏదో ఒక నిర్ణయం తీసుకుందాం..."

అడ్రస్ చెప్పాడు కిరణ్. అరగంటలో అక్కడ ఉన్నాడు ఆదిత్య. ఈలోపు టీపాయ్ ఎదురుగా ఆ చుట్టుపక్కల ఉన్న పది ఇటుకరాళ్ళు పెట్టి ఒక టెంపరరీ కుర్చీ , తయారు చేశాడు కిరణ్.వచ్చి దానిమీద కూర్చున్నాడు ఆదిత్య. కిరణ్‌తో ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఎదురుగా ఉన్న బాటిల్లోని ద్రవం ఏమీ కలపకుండాఎత్తి గటగటా తాగాడు. నాలుగైదు గుక్కలు ఆపకుండా వేసి కానీ బాటిల్ దించలేదు అతను. కాకర కాయ రసం తాగినట్లు మొహం చిట్లగించాడు.

"ఏం చేస్తున్నావ్?" అతని హడావుడి చూసి ఆశ్చర్యంగా అడిగాడు కిరణ్.

"ఈ రోజు నేనూ మందు తాగాలనుకున్నాను"

"ఎవడొద్దన్నాడు?" అన్నాడు కిరణ్.

"కానీ ఇంత ఘాటుగా ఉంటే ఎలా తాగుతార్రా?" అన్నాడు ఆదిత్య.

"నువ్వు తాగింది మందు కాదు. సోడా..." చాలా కామ్‌గా చెప్పాడు కిరణ్.

ఒకసారి బాటిల్‌వైపు అనుమానంగా చూశాడు ఆదిత్య. తరువాత అనుమానం తీర్చుకోవటానికి మరో గుక్క తాగిచూశాడు-

"నిజమేకిరణ్!ఇది సోడానే... ఎక్కడైనా మందు తాగేవాళ్ళకి మందు మిగిలి సోడా అయిపోతుంది, నీకేంటి బ్రదర్ సోడా మిగిలి మందైపోయింది"

"సోడా కలిపితే కదా, అయిపోవటానికి..."

"ఐ.సీ!... చెప్పు బ్రదర్!!! చావబోయేముందు ఈ ఇంటర్వ్యూ తీసుకునే అవకాశం నాకెందుకు ఇచ్చావ్?"

ఆ మాట అనటం ఆలస్యం ఆదిత్య భుజం మీద తలపెట్టి భోరున ఏడ్చాడు కిరణ్.కాసేపు చూసిన ఆదిత్య అతను ఎంతకీ ఆపేట్లు కనపడకపోవటంతో తనే మాట్లాడాడు."త్వరగా చెప్పాలిబ్రదర్! అవతల నా ఏర్పాట్లు నేనుకూడా చేసుకోవాలి"

"నిన్ను నేను అపార్థంచేసుకున్నానురా ఆదిత్యా"

"అసలు నువ్వు ఎవరినయినా అర్థంచేసుకున్నది ఎప్పుడు, అపార్థం చేసుకోవటానికి?"

"నిన్నూ, నీ పనినీ ఎగతాళి చేశాను. ప్రేమా,గీమా ట్రాష్ అన్నాను..."

"అంటే అన్నావులే బ్రదర్! ఇప్పుడు చావబోయే ముందు ఆ ట్రాష్ అంతా ఎందుకు?"

"నాకు చావాలని లేదురా! నిజంగా చావాలని ఉంటే నిన్ను పిలిచేవాడిని కాదు"

"మరి నన్ను ఎందుకు పిలిచావ్?"

"నేను కూడా ప్రేమలోపడ్డానురా..." మళ్ళీ భోరుమంటూ అన్నాడు కిరణ్.

"నువ్వు ప్రేమలో పడ్డావా?" చేతిలోని సోడా తాగటం పూర్తిచేస్తూ అన్నాడు ఆదిత్య.

"అదెలా జరిగింది?"

"ఎప్పుడో కలిగే దుఃఖం గురించి ఆలోచించకుండా ఇప్పుడు సుఖపడటానికి ప్రయత్నించేవాడు సంసారి. ఎప్పుడో దుఃఖం కలుగుతుందని ఇప్పటినుండి తనని తాను దుఃఖపెట్టుకునేవారు బ్రహ్మచారి. ఆ నిజం ఇప్పుడే నాకు తెలిసింది. కనీసం ఇప్పుడైనా సుఖపడదామనుకుంటున్నాను"

"సుఖపడటానికి ప్రేమ, పెళ్ళి అవసరంలేదని వాదించావుకదరా!..."

"అప్పుడు గౌరి నాకు పరిచయంకాలేదుగా?"

"గౌరి ఎవరు?"

"కార్పొరేట్ సోషల్‌రెస్పాన్సిబిలిటీకింద మాకంపెనీ జిల్లాకో ఊరు దత్తత తీసుకుంది. ఊరికో ఇన్‌ఛార్జ్‌ని వేశారు. మారుమూల అడవుల్లో ఉండే ఊరికి వెళ్ళటానికి ఎవరూ ఇష్టం చూపించలేదు. ఎవరికి తప్పినా ఓనర్‌కి తప్పదుగా... నేనే వెళ్ళాను"

"నువ్వుమాత్రం ఎందుకు వెళ్ళావు?"

"వారంరోజులు ఆఫీసు గొడవ లేకుండా హాయిగా ఎంజాయ్ చేయటానికి ఏ ఊరయితే ఏమనుకున్నాను. ఆ ఊరి ప్రెసిడెంట్ కూతురు గౌరి. చదువు తక్కువ, అందం ఎక్కువ. దానిని అందం అని కూడా అనకూడదేమో... షి ఈజ్ సో క్యూట్..." అని ఊహల్లోకి వెళ్ళి మళ్ళీ కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

"ఇక్కడ ఇంత పెద్ద నగరంలో ఇంతింత పెద్ద పెద్ద కంపెనీలలో పనిచేసే అమ్మాయిలలో కనపడనిది అక్కడ ఆ గౌరిలో ఏమి కనిపించిందో?"

"ఒకటైతే చెప్పవచ్చు. ఉదాహరణకి ఆ అమ్మాయి ఉదయాన్నే లేచి ముగ్గులు వెయ్యటానికి ముందు కళ్ళాపి చల్లుతుంది. అప్పుడు గేదెలూ, ఆవులూ ఆనందంగా అరుస్తుంటాయి. కోళ్ళు కూడా నెమళ్ళలాగా అటూఇటూ డ్యాన్స్ వేస్తూ తిరుగుతుంటాయి. మధురమైన సువాసన పరిసరాలను చుట్టుముడుతుంది..." చెప్పుకుపోతున్నాడు కిరణ్.

"నువ్వెప్పుడయినా జీవితంలో తెల్లవారుజామున నిద్ర లేచావా?" అడిగాడు ఆదిత్య.

"చిన్నప్పటినుండి హ్యాంగోవర్ సమస్య ఉండటంతో తెల్లవారుజామున లేవటం కుదరలేదు"

"మరి అక్కడ ఎలా లేచావ్?"

"అక్కడ డ్రింక్ దొరకలేదు"

"మైగాడ్! వారంరోజులు తాగకుండా ఉన్నావా"

"ఇండియన్ పల్లెలు ఎంత ఇంప్రూవ్ చెందాయో ఒకసారి వెళ్తేకదా ఎవరికైనా తెలిసేది. హ్యాంగోవర్



'మూడీస్' ప్రభుత్వ రేటింగ్‌ని పెంచినంతమాత్రాన దేశ ఆర్థిక వ్యవస్థ గట్టెక్కిందనుకునేందుకు వీలు లేదు. -మన్మోహన్‌సింగ్, మాజీ ప్రధాని

రాని డ్రింక్ తయారుచేయటం అమెరికా, రష్యావల్ల కూడా కాలేదు. కానీ అలాంటి డ్రింక్ అక్కడ మ్యాను ఫ్యాక్చర్ చేస్తున్నారు. ఎవరికీ కనపడకుండా దానిని నిటారుగా ఉండే చెట్లచివర దాస్తారు. అది తాగితే ఉదయాన్నే హ్యాంగోవరే ఉండదు... అందుకని అక్కడ తెల్లవారుజామునే లేచేవాడిని"

"అందుకే నీకు కళ్ళాపి చల్లటం అనే ప్రక్రియ అంత అందంగా కనిపించింది. ఇంతకీ కళ్ళాపి చల్లే ఆ నీళ్ళు ఎలా తయారుచేస్తారో తెలుసా?..."

"నాకేం తెలుసు? సీల్డ్ బాటిల్స్ టౌన్‌నుండి కొనుక్కొచ్చుకుంటారేమో?"

"కాదురా వెధవా... కౌడంగ్ నీళ్ళలో కలిపి తయారు చేస్తారు. అదే నీకు వచ్చిన సువాసన"

"అవునా!..." అంటూ ఆశ్చర్యపోయాడు కిరణ్. "ఇండియా ఒక మిశ్చీవియస్ కంట్రీ అనేది అందుకే నేమో! కౌడంగ్ నుండి అంత మంచి వాసన క్రియేట్ చెయ్యటం ఎంత గొప్ప ఆవిష్కరణో?..."

"నాకిప్పుడు నువ్వు ప్రేమలో పడ్డావని అర్థమైంది. సరే! ఒకవేళ పడితే పడ్డావ్. దానికి ఈ చావు ప్రీమియర్ ఎందుకు?" అడిగాడు ఆదిత్య.

"ఎందుకంటే నా ప్రేమని ఆ గౌరి నాన్న ఒప్పుకోవటంలేదు"

"ఒప్పుకుంటే ఆశ్చర్యం కానీ ఒప్పుకోకపోవటంలో ఆశ్చర్యం ఏముంది?" అడిగాడు ఆదిత్య.

"నిన్ను పిలిచింది నాకు సహాయంచేస్తావని. అంతే కానీ ఇలా మాటలతో కుళ్ళబొడవటానికి కాదు"

"సారీరా! ప్రస్తుతం నేను నీకు సహాయం చెయ్యలేను" సూటిగా చెప్పాడు ఆదిత్య.

"అదేం? ఫీజు ఎంతయినా ఇస్తాను"

"నోర్మ్మయ్యహోయ్! ఇచ్చావు కానీ పెద్ద ఫీజు. నువ్విచ్చకపోయినా అవసరమైతే నేనే తీసుకుంటాను. అది కాదు విషయం. నేనే కొన్ని పర్సనల్ సమస్యల్లో ఉన్నాను. బయటి ఊరికి వెళ్తున్నాను. అందుకని నీ సహాయానికి రాలేను..." అన్నాడు ఆదిత్య.

"అవునా?..." నిరాశగా అన్నాడు కిరణ్.

"... ఏ ఊరు వెళ్తున్నావే మిటి?"

"నక్కలదొడ్డి వెళ్ళాలి. వెళ్ళేమార్గం వెతుకుతున్నాను" అన్నాడు ఆదిత్య.

"మరింకేం? నా గౌరి ఉండేది కూడా నక్కలదొడ్డిలోనే. నీ పనీ నా పనీ ఒకేసారి అవుతుందేమో చూడు" అన్నాడు కిరణ్. అతను మాట్లాడింది అర్థంచేసుకోవటానికి ఒక క్షణం పట్టింది ఆదిత్యకి. ఆ తరువాత, 'యాహూ...' అంటూ అతను పెట్టిన కేక పాతిక అంతస్తుల కింద పార్కింగ్ ప్లేస్ వరకూ వినిపించింది.

ఆగమేఘాలమీద ఆదిత్యతిరిగి తన ఆఫీసుకు వచ్చాడు. సరాసరి తన 'ఇఈ' వైపుకాకుండా 'అఆ' వైపు వెళ్ళాడు. గోలగోలగా ఏదో మాట్లాడుతున్న వ్యాఘ్రం తన మాటలు ఆపేశాడు. బ్రహ్మం, భ్రమరం మొహాలు ఆనందంగా వెలిగిపోయాయి. "రండి సార్! రండి..." అన్నారు. వచ్చి కూర్చున్నాడు ఆదిత్య.

"విడిపోయి వెళ్ళిపోయావుగా? మళ్ళీ ఎందుకు వచ్చావ్?" అడిగాడు వ్యాఘ్రం.

"జరిగిందేదో జరిగిపోయింది. మనం విడిపోవటం వలన లాభం జరిగిందనుకుంటున్నారా? నష్టం జరిగిందనుకుంటున్నారా?" అన్నాడు ఆదిత్య.

"వెళ్ళిపోయింది నువ్వే కానీ, నేను కాదు..."

"నిజమే! ఒక కేసు విషయంలో నేను బయటకు వెళ్ళాను. ఇప్పుడది సమసిపోయిందిగా" అన్నాడు ఆదిత్య.

"అంటే ఈషిక కేసు విషయం నువ్వు వదిలేసినట్లేనా?" అడిగాడు వ్యాఘ్రం.

"నేను వదిలేసేదేముంది? మీరే మీ కేసు గెలిపించుకున్నారుగా..." అన్నాడు ఆదిత్య.

"మరి ఈషికతో నీ ప్రేమ విషయం?"

"నా సంగతి నీకు తెలియదా? ఆ అమ్మాయిని ప్రేమించిన మాట వాస్తవం. దాన్ని పండించుకోవటానికి ప్రయత్నించిన మాట వాస్తవం. కానీ కుదరలేదుగా? ఆ అమ్మాయి తన ఫియాన్సీతో కలిసి ఏదో ఊరు వెళ్ళిపోతుందంట. ఇక మనం విడి పోయి ఉపయోగం ఏముంది? అసలే కొత్త కేసులు వచ్చాయి.

బ్రహ్మం, భ్రమరం లేకుండా నేను ఒక్కడ్నే ఏమి చెయ్యగలను? తిరిగి మనం కలిస్తే కనీసం బిజినెస్ అన్నా ఇంప్రూవ్ అవుతుంది" అన్నాడు ఆదిత్య.

"కొత్త కేసు వచ్చిందా?" ఆశగా అడిగాడు వ్యాఘ్రం.

"అవును. కిరణ్ అని నా ఫ్రెండు మరొకడు ఉన్నాడుగా... వాడు కూడా ప్రేమలో పడ్డాడు"

"నీ ఫ్రెండా?" నీరసంగా అన్నాడు వ్యాఘ్రం. "స్నేహితుల దగ్గర ఫీజే తీసుకోనివ్వవుగా? ఇక లాభం వచ్చేది ఎక్కడ?"

"వీడు అందరి లాంటి ఫ్రెండు

ఓర్పు అలవడింది

సినీ పరిశ్రమలో నెగ్గడానికి అవసరమైన కీలక విషయాలను తాను ముందే నేర్చుకున్నానంటున్నది అనుఇమ్మానుయేల్.

అనేక సినిమాలతో ఆమె ఇప్పుడు వెరీ బిజీ. "సైకాలజీలో యుజి చేశా. దానివల్ల ఎన్నో ఉపయోగాలున్నాయి. ఎదుటివారిని బాగా అర్థంచేసుకోగలుగుతున్నాను.

ఏ విషయాన్ని అయినా ఎదుటివారి స్థానంలో ఉండి ఆలోచించడంవల్ల అనేక సమస్యలు తీరతాయనేది నా నమ్మకం. ఓర్పుగా వ్యవహరించడం కూడా అలవడింది. చిత్రసీమలో నేర్పుగా వ్యవహరించాలంటే ఓర్పు కీలకం" అంటున్నది.





Courtesy : HAIR

యు.పి.ఎ. మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి. అవినీతికి ప్రధాన కారణం ఎన్నికల ఖర్చులకు సమకూర్చుకోవాల్సిన నిధులే.

-పి.చిదంబరం, కాంగ్రెస్ నేత



కాదు. పేరు కిరణ్! కోటీశ్వరుడు. డబుల్ ఫీజు తీసుకున్నా ఒప్పుకుంటాను" అన్నాడు ఆదిత్య.

"డబుల్ ఫీజా?" అవునన్నట్లు తల ఊపాడు ఆదిత్య. "ఏమిటంట వాడి ప్రాబ్లమ్?"

"వాడు ఒక పల్లెటూర్లో అమ్మాయినిచూసి ప్రేమించాడంట. దానికి ఆ అమ్మాయి వాళ్ళ నాన్న ఒప్పుకోవటంలేదంట. మన సహాయం అడుగుతున్నాడు"

"అవునా? ఇంతకీ ఏ ఊర్లో?"

"మీ ఊర్లోనే... నక్కలదొడ్డిలో"

ఉలిక్కిపడ్డాడు వ్యాఘ్రం. "నువ్వేదో ప్లాను వేసి వచ్చావు.నీ ఫ్రెండు నక్కలదొడ్డి ఎప్పుడు వెళ్ళాడు? ఎందుకెళ్ళాడు? అక్కడ వీడు ప్రేమించదగ్గ అమ్మాయెవరు ఉంది?" అడిగాడు వ్యాఘ్రం.

"నాకు తెల్సునువ్వు అనుమానిస్తావని. కానీ నాకు అబద్ధం చెప్పాల్సిన అవసరమేముంది చెప్పు"

"ఎందుకు లేదు? ఈషిక, మురారి నక్కలదొడ్డి వెళ్తున్నారు. ఏదో ఒక వంకతో అక్కడకి చేరి అక్కడ కూడా నీ కుట్రలు పన్ని ఆ ప్రేమని భగ్నం చెయ్యటానికి ఈ ప్లాను"

"అవునా?..." మరింత ఆశ్చర్యపోయినట్లు నటించాడు ఆదిత్య. "వాళ్ళు ఆ ఊరు వెళ్తున్న విషయమే నాకు తెలియదు. ఐనా ఒకవేళ తెలిసిందే అనుకో... ఆ నిర్ణయం ఎప్పుడు తీసుకున్నారు?"

"ఈ రోజే..."

"మరి వారంముందే కిరణ్ ఆ ఊరెలా వెళ్తాడు? అక్కడ అమ్మాయి ప్రేమలో ఎలా పడతాడు?"

వ్యాఘ్రం కూడా ఆలోచించాడు. "నీ మాటల్లో నిజం ఇప్పుడే తేల్చేస్తాను. ఆ ఊర్లో నీ ఫ్రెండు ప్రేమించింది ఎవరిని?"

"కాంతారావు కూతురు గౌరి అంట..."

వెంటనే ఫోన్‌తీసి రింగ్ చేయబోయాడు వ్యాఘ్రం. "మా ఊర్లో కాంతారావు నాకు తెలిసినవాడే!..."

"అంటే నా మాటల్ని నమ్మవా?" కాస్త కోపంగా

జీవితంలో సర్వం కోల్పోయినా ఒకటి మాత్రం మిగిలేవుంటుంది. అదే భవిష్యత్తు.

అన్నాడు ఆదిత్య. "నీ మాటలు నిజమైతే నీకు భయమెందుకు?" "నాది భయం కాదు, బాధ" గుండెల మీద ఉన్న టీషర్ట్ పిండినట్లు గట్టిగా పట్టుకుని అన్నాడు ఆదిత్య. "ఇంతకాలం నుండి కలిసి ఉన్న నన్ను నువ్వు అర్థంచేసుకుంది ఇంతేనా... అన్న బాధ"

"నేను నిన్ను నమ్మను.నువ్వు ఎంతకైనా తెగిస్తావు" అని కాల్ కంటిన్యూ చేశాడు వ్యాఘ్రం.ఆదిత్య లేచి వెళ్ళిపోబోయాడు. భ్రమరం అతన్ని ఆపింది. "అంత కోపం చేసుకోకండి బాబూ! ఒక్క ఫోన్ చేస్తే చేసుకోని వ్వండి. చివరికి ధర్మమే జయిస్తుంది..." బ్రహ్మం కూడా ఆదిత్యభుజంమీద చెయ్యివేసి జాలిగాచూశాడు. తప్పనట్లు తిరిగి కూర్చున్నాడు ఆదిత్య.

"ఆ!... కాంతారావుగారూ ఏం చేస్తున్నారు?" ఫోన్లో నక్కలదొడ్డివాసిని పలకరిస్తున్నాడు వ్యాఘ్రం.

అటునుండి కాంతారావు ఏమంటున్నాడో వినపడటం లేదు. "......"

"అదేం లేదండీ!... మీరు ఎప్పుడూ గుర్తువస్తూనే ఉంటారు. పనుల ఒత్తిడివలన నేనే ఆలస్యంచేశా"

"......" "నిజమేనండీ! నేను మన ఊరు వస్తున్నాను. ఒక వారం ఉంటాను" "......"

"ప్రత్యేకంగా పనేం లేదండీ! కాస్త రెస్టు తీసుకున్నట్లు ఉంటుంది కదా అని..." "......."

"ఇంక ఎవరెవరు వస్తున్నారో అనుకోలేదండీ" వంకరగా ఆదిత్య వైపు చూసి అన్నాడు. "......."

"అవునండీ! నాకూ ఇప్పుడే తెలిసింది. వరసిద్ధి గారు కొంతమంది ఫ్యామిలీ ఫ్రెండ్సుని తీసుకుని వస్తున్నారంట" "......"

"మన ఊర్లో మీ అందరితో కలసి పండుగ చేసుకునే అవకాశం వచ్చి ఎన్నో ఏళ్ళు అయింది. ఇలాంటి అవకాశం మాటమాటకీ రాదు. ఇంతకీ మీ గౌరి ఏం చేస్తుంది?" "... ..."

"ఔనా! మరి సంబంధాలేమన్నా చూశారా?"

"... ..."

"అందుకే ఊర్లోకి ఎవర్ని పడితే వాళ్ళని రానివ్వకూడదు.ఆశ్రయం ఇచ్చామన్న కృతజ్ఞతకూడా లేకుండా తిన్న ఇంటివాసాలు లెక్కపెడతారు. సరే! ఉంటానండీ..." అని ఫోన్ పెట్టేశాడు. **ఇంకా ఉంది**

నౌకాదళ సాహసాలు

స్వతంత్ర భారతదేశం చేసిన తొలి రెండు యుద్ధాలలో నౌకాదళానికి పాత్ర లేదు. శక్తివంతమైనదే అయినా యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనాల్సిన అవసరం రాలేదు.

వైమానికదళం ముఖ్యపాత్ర పోషించింది 1965 విజయంలో. 1971 వచ్చేసరికి యుద్ధం తీరు, యుద్ధ అవసరాలు మారాయి.

నౌకాదళం పాత్ర కీలకమైంది. 1971లో పాకిస్తాన్‌ని కోలుకోలేని విధంగా దెబ్బతీసి, పాకిస్తాన్‌ని చీల్చి బంగ్లాదేశ్ అనే ఒక కొత్త దేశాన్ని ఏర్పాటు చెయ్యటం వెనుక భారతదేశపు ఎత్తుగడ వుంది. ఆ ఎత్తుగడను అమలుచేసింది నౌకాదళం.

భారతీయ నౌకాదళం చరిత్రలో డిశంబర్ 4, 1971 సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఆ రోజు భారత నౌకాదళం పాకిస్తాన్ కీలక నౌకాదళ కేంద్రమైన కరాచీని చుట్టుముట్టింది. ఆపరేషన్ 'ట్రెడెంట్' పేరున జరిగిన ఆ ఎత్తుగడలో విద్యుత్ క్లాస్ మిసైల్ బోట్స్ మూడు, ఒక ట్యాంకర్, రెండు యాంటీ సబ్ మెరీన్‌లు పాల్గొన్నాయి.

ఆ దాడిలో పాకిస్తాన్ మైన్ స్వీపర్, ఆయుధాల సరఫరా నౌక, డిస్ట్రాయర్‌లను ముంచివేయగలిగాయి. కరాచీ నౌకా కేంద్రాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాయి.పాకిస్తాన్‌కి ఇతరులనుండి సైనికసహాయం అందకుండా అరేబియా సముద్రాన్ని దిగ్బంధించాయి. అందుకే ఆ కీలక విజయం అందించిన **డిశంబర్ 4ని దేశం నౌకాదళ దినోత్సవంగా** జరుపుకుంటున్నది.

1971 యుద్ధంలో నౌకాదళం సాధించిన మరో ఘనవిజయం పాకిస్తాన్ జలాంతర్గామి 'ఘాజీ'ని సముద్రంలోనే ధ్వంసంచేయటం.

సుదీర్ఘ సముద్ర తీరం కలిగిన భారత్‌కి నౌకాదళం అవసరం. అయితే ఏ దేశంమీదికి దాడికి వెళ్ళని చరిత్ర భారత్‌ది. విదేశీయులు మన దేశం మీదికి దాడులుచేశారేగాని మనం మరో దేశంమీద దాడి చెయ్యలేదు. అయితే కాలంతో వచ్చిన మార్పులకు నౌకాదళాలు అవసరమయ్యాయి.

ఆ విషయంగుర్తించి భారతదేశంలో తొలిసారిగా నౌకాదళాలను, యుద్ధనౌకలవంటివాటిని నిర్మించి, దేశ రక్షణకు ఉపయోగించినవాడు శివాజీ మహారాజ్. ఆయన అందించిన స్ఫూర్తితోనే నేటికీ నౌకాదళం పనిచేస్తున్నది. సముద్రంమీదనుండి శత్రు సైన్యాలు రాకుండా కాపాడుతుంది నౌకాదళం.

అందుకు అనుగుణంగా మనదేశంలోని విశాఖపట్నం, కొచ్చి, ముంబయి, చెన్నైలలో నౌకాదళ స్థావరాలున్నాయి. కర్ణాటకలోని కార్వార్‌లోకూడా నౌకాదళ స్థావరం ఏర్పాటైంది.



తూర్పునౌకాదళ ప్రధాన కార్యాలయం కలిగిన విశాఖపట్నమే దేశ నౌకాదళ దినోత్సవానికి వేదిక అవుతుంది ప్రతి ఏటా.

నౌకాదళం విదేశాలతో సంబంధాలకు మెరుగు పరచడంలోనూ పాలు పంచుకుంటుంది.

మన యుద్ధనౌకలు విదేశీ రేవులకు వెళుతుంటాయి. ఆ యా దేశాల నౌకలు భారత రేవులకు వస్తాయి. పలు విదేశీ నౌకాదళాలతో కలిపి సంయుక్తంగా యుద్ధ ప్రదర్శనలు నిర్వహిస్తుంది.

అంతర్గతంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నౌకాదళం ప్రజలను ఆదుకుంటుంది. నౌకాదళ ఉత్సవాలు దాదాపు ఒక పక్షంరోజులు జరుగుతాయి. నౌకాదళం తన శక్తియుక్తులను ఆ రోజుల్లో ప్రదర్శిస్తుంది.

ప్రపంచంలోని శక్తివంతమైన నౌకాదళాలలో ఒకటి భారత నౌకాదళం.

నరేంద్రమోడీ ప్రభుత్వ ప్రతిపాదిత 'సాగరమాల' పథకంలో నౌకాదళానిదే ప్రధాన పాత్ర.

చైనా మన దేశపు చుట్టుపక్కల దేశాలలో నౌకా స్థావరాలు నిర్మించి హిందూ మహాసముద్రంలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో వారి యత్నాలను నిలవరించేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న పథకాలను అమలుచేసేది నౌకాదళమే. సాగర జీవ సంపద, సాగర భౌతిక సంపదలు అపారమైనవి. ఆ సాగర సంపదను వెలికితీసి దేశ సంక్షేమంకోసం ఉపయోగించే యత్నంలో నౌకాదళ మద్దతు తప్పనిసరిగా అవసరమవుతుంది.

భారతదేశానికి ప్రధాన భూభాగానికి ఆవల వున్న 1200 ద్వీపాలను, భారతదేశపు 2.4 మిలియన్ చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఎక్స్‌క్లూజివ్ ఎకనమిక్ జోన్‌లను, సముద్ర మార్గంగుండా రావాలని ప్రయత్నించే విదేశీ శక్తులను నియంత్రించగలిగిన అత్యంత సమర్థవంతమైన సైనిక విభాగంగా నౌకాదళం రూపుదిద్దుకుంది.

ప్రస్తుతమున్న రెండు ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్స్‌కి అదనంగా మరొక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కావాలని, కాలంతీరిన జలాంతర్గాములస్థానంలో కొత్తవి కావాలని నౌకాదళం కోరుతున్నది.

నౌకాదళంలో పనిచేసేందుకు సమర్థులైనయువకులు అవసరం. దేశసరిహద్దులని రక్షించే బాధ్యతను తీసుకున్న సైనికులకు ఏమాత్రం తీసి పోనిది నౌకాదళ బాధ్యత. బాధ్యతాయుత విభాగంలోకి యువకులనుఆకర్షించే లక్ష్యంతో నేవీడే రోజు నౌకాశ్రయాలు, యుద్ధనౌకల మీదకు యువకులను ఆహ్వానిస్తారు. విన్యాసాలతో ఆకట్టుకుంటారు.

విశాఖపట్నంలో జరిగే ప్రధాన నౌకాదళవిన్యాసాలు తిలకించేందుకు సుదూర ప్రాంతాలనుండి వీక్షకులు వస్తారు. ఆ విన్యాసాలు చూసిన తర్వాత నేవీమీద గౌరవం పెరుగుతుంది. నౌకాదళంలో చేరాలన్న కోరికపెరుగుతుంది యువతలో.

దేశ తీరపరిరక్షణ బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తున్న సేవను అభినందించాలి.

కదిలే బొమ్మల కబుర్లు







Review

'అయోమయం' సినిమా

అటుచూస్తే బాదంహల్వా... ఇటు చూస్తే సేమ్యా ఇడ్లీ అంటాడు శ్రీశ్రీ తన సంధ్యా సమస్యలు కవితలో. అక్కడ వున్నది ఇదా అదా అన్నది తేల్చుకోవడం. కానీ అస్సలు తేల్చుకోకపోవడమే సమస్య అయితే, అదే కాన్సెప్ట్ అయితే, అదే ఈ వారం విడుదలైన 'మెంటల్ మదిలో'... ఈ టైటిల్‌కు మనవి ఆలకించరాదటె అన్నది ఉప శీర్షిక. ఈ మధ్య అవ లక్షణాలే కాన్సెప్ట్‌లు అయ్యాయి.

మతిమరుపు, అతిమంచితనం, అతిశుభ్రత ఇలా ఇవే హీరో లక్షణాలుగా తీసుకుని సినిమా కథలు అల్లుతున్నారు.ఇప్పుడు ఈ సినిమాలో హీరోది అదో ఇదో తేల్చుకోలేని సందేహాస్పద మనస్తత్వం. ఈ కాన్సెప్ట్‌తో అల్లుకున్న కథ.

ఇంతకీ ఆ కథేంటంటే... అరవింద్ కృష్ణ (శ్రీవిష్ణు) చిన్నప్పటినుంచీ ఆట కావాలా...పాట కావాలా? అనే టైపు ఛాయిస్ ప్రశ్నలు అడిగితే తేల్చుకోలేని టైపు. రెండు చొక్కాలు వుంటే ఏది వేసుకోవాలో అని కిందా మీదా అయిపోవడం దగ్గరనుంచి, స్కూల్లో

కొంచెం తగ్గించు

'లోఫర్'తో చిత్రసీమకు పరిచయం అయిన హాటెస్ట్ తార దిశాపటానీ సినిమాలకంటే సోషల్ మీడియాలో సంపాదించుకున్న ఇమేజ్ ఎక్కువ.

అభిమానగణం బాగా పెరిగింది కాబట్టి వారిని మరింతగా అలరించాలనుకుంటున్నదేమో పరిమితులు దాటేసి రెచ్చిపోయి ఇప్పుడున్న గ్లామర్ హద్దులు చెరిపేస్తున్నది.

చూసే వాళ్ళకూ వెగటుపుట్టేసిందేమో ప్రతికూల వ్యాఖ్యలు ఆరంభించారు. "కొంచెం తగ్గించమనేదే" ఈ వ్యాఖ్యల సారాంశం. ◆

ఛాయిస్ ప్రశ్నలు అడిగితే తెల్లకాగితం ఇచ్చేంతవరకు వస్తుంది ఆ సమస్య.

దీనికి తోడు చిన్నప్పటి చిన్న సంఘటన కారణంగా అమ్మాయిలు అంటే భయం. ఇంకేముంది... ఎన్నిసంబంధాలు చూసినా, పెళ్ళికానేకాదు.

అలాంటి టైమ్‌లో స్వేచ్ఛ (నివేధా సేతురాజ్)తో పెళ్ళి సంబంధం కుదురుతుంది.

ఆ అమ్మాయి అరవింద్‌ను కరెక్ట్‌గా అర్థంచేసుకుని, మెల్లమెల్లగా మార్చుకుంటూ వస్తుంది. ఇలాంటి టైమ్‌లో అరవింద్‌కు ముంబయిలో ఆఫీసు పనిపడుతుంది.అక్కడ రేణు(అమృత శ్రీనివాసన్)పరిచయం అవుతుంది. స్వేచ్ఛ సెలయేరుఅయితే, రేణు అణువు అణువునా అలజడి నింపుకున్న కడలి లాంటిది.

దీంతో అనుకోకుండా అరవింద్ అటు మొగ్గుతాడు. ఇలా ముక్కోణపు ముడిపడిన కథ ఏ తీరానికి చేరిందన్నది మిగిలిన సినిమా.

దర్శకులు హీరో కాన్సెప్ట్ ముందు అనేసుకుని, ఆపై దానిచుట్టూ కథ అల్లుతున్నాడు. ఈ కథ,కథనం పండితే, ఆ కాన్సెప్ట్ తోడై సినిమా రక్తికడుతుంది. కానీ అక్కడ చాలావరకు ఫెయిల్ అవుతున్నారు. 'మెంటల్ మది' కూడా అలాంటి సినిమానే. కొత్త దర్శకుడు, కొత్త నటులు, కొత్త సాంకేతిక వర్గం కలిసి బాగానే కష్టపడ్డారు.

సినిమాకు నవ్యతను తీసుకురాగలిగారు. కానీ సినిమా కథనంమాత్రం ఆకట్టుకునేలా తయారుచేసుకోలేకపోయారు. దర్శకుడు తను అనుకున్న కాన్సెప్ట్ చుట్టూ సరైన చిక్కని కథ అల్లుకోలేకపోయాడు.

అలా అనిచెప్పి బలమైన ఎమోషన్లనుకూడా పండించలేకపోయాడు. సినిమా ప్రథమార్థం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో, హీరోయిన్లు, వాళ్ళ కుటుంబాలు, వాళ్ళపరిచయం ఇవన్నీ పక్కాగా లెక్కప్రకారం కొలిచినట్లు సరిపోయి, ప్రథమార్థం అంతా పర్‌ఫెక్ట్ అనిపిస్తాయి.

ప్రథమార్థం ముగిసే వేళకు కథ ఏ టర్నింగ్ తీసుకుంటుందన్నది ప్రేక్షకుడి ఊహకు అందనంత దూరంలో ఏమీ వుండదు. కానీ ఆ టర్నింగ్ తీసుకోవడానికి దారితీసిన సన్నివేశాలు ఎంత బలంగా వుంటాయన్న విషయంలో ప్రేక్షకుడి అంచనాలనుమాత్రం దర్శకుడు అందుకోలేకపోయాడు.

హీరోయిన్‌లో తెచ్చిపెట్టిన జోష్‌వుంటుందితప్ప, సన్నివేశాల్లో ఆ జోష్ కనిపించదు.మలిసగంలో నిర్మొహమాటంగా కోసేయాలంటే, సగానికి సగం సరి కేయవచ్చు. అన్ని వృధాసీన్లు అల్లుకున్నారు. సినిమాకు కీలకమైనది క్లైమాక్స్, ప్రీ క్లైమాక్స్.

ఆ రెండింటి విషయంలోకూడా దర్శకుడు దారుణంగా విఫలమయ్యాడు. ప్రీక్లైమాక్స్‌లో సెకెండ్ హీరోయిన్‌కు, హీరోకు మధ్య, క్లైమాక్స్‌లో హీరోకు, హీరోయిన్‌కుమధ్య బలమైన ఎమోషన్ సీన్లు పండాలి. అలాగే తొలి హీరోయిన్‌కు, హీరోకి మధ్య కాన్‌ఫ్లిక్ట్ బలంగా వుండాలి.

ఇవన్నీ కలిపి ప్రేక్షకుడిలో ఉత్కంఠ రేకెత్తించాలి. ఆ విషయంలో దర్శకుడి అనుభవరాహిత్యం క్లియర్‌గా కనిపించింది.

షార్ట్ ఫిలిమ్ మేకర్లు తక్కువ నిడివిలో ఎక్కువ పాయింట్లు చెప్పి పేరు తెచ్చుకుంటున్నారు. కానీ వాళ్ళే పెద్ద స్క్రీన్‌మీదకు వచ్చి మెయిన్ స్ట్రీమ్‌సినిమా తీస్తేమాత్రం లెక్కతప్పుతున్నారు.ఎంత తీస్తున్నాం? ఎంత తీయాలి? అన్నది తెలియడంలేదు. ఈ సినిమాలో ఆ సమస్య క్లియర్‌గా కనిపిస్తుంది.

ద్వితీయార్థంలో నిడివి చూసి, ప్రేక్షకుడు పరమ బోరింగు సినిమా అనే జంధ్యాల డైలాగును గుర్తు తెచ్చుకుని థియేటర్ నుంచి బయటకు వస్తాడు.

సినిమాలో కీలకమైన పాత్రలు నాలుగు. హీరో, ఇద్దరు హీరోయిన్లు, హీరో తండ్రిగా శివాజీ రాజా. వీళ్ళలో మొదటి హీరోయిన్ నివేధా సేతురాజ్ అందరి కన్నా మంచి మార్కులు సంపాదిస్తుంది.

హీరో శ్రీ విష్ణుకు మూడీగా ఉండే ఇలాంటి పాత్రలే వస్తున్నాయి వరుసగా. కాస్త చూసుకోవాలి. రెండో హీరోయిన్ విద్యాబాలన్‌లా ఉందని ఎంచుకుని వుంటారు. కానీ ఆమెలో చలాకీతనంకన్నా, కాస్త ముదురుతనం తొంగిచూసింది. శివాజీ రాజా ఓల్డ్ స్కూలుటైపు నటనే అయినా ఫరవాలేదు.

సాంకేతికంగా సినిమా మరీ అద్భుతంగా ఏమీ లేదు. నేపథ్య సంగీతం బాగుందికానీ పాటల్లో ప్రయోగాలు ఎక్కువై సరిగ్గా క్లిక్ కాలేదు.

దర్శకుడు కథనంమీద, ఎడిటింగ్‌మీద మరింత దృష్టి, అనుభవంకనుక చూపించివుంటే మంచి సినిమా అయివుండేది. ఇప్పుడుమాత్రం రాజుగారి దేవతా వస్త్రాలు కనిపించలేదంటే, బాగుండదేమో అన్నట్లు, వాళ్ళు బాగుంది అన్నారు, మనం బాగాలేదు అంటే మనకు టేస్ట్ లేదనుకుంటారేమో అని తందాన తాన అనేవాళ్ళకు తప్ప, పక్కాగా సినిమా లవర్స్‌కు అంతగా నచ్చదు.

ప్లస్‌పాయింట్స్...
ఫస్ట్ హాఫ్, ఫస్ట్ హీరోయిన్

మైనస్‌పాయింట్స్...
సెకండ్ హాఫ్, సినిమా నిడివి

పంచ్‌లైన్
'మెంటల్' సెకండాఫ్ ◆





◎ లిప్‌లాక్‌కు సై

గతంలో కమల్‌హాసన్‌తో పెదవులు కలిపి అందరినీ అబ్బురపరిచిన ఆండ్రియా మరిన్ని లిప్‌లాక్‌లకు సై అంటున్నది. తాజాగా ఆమె నటించే సినిమాల్లో పెదవి కలపాల్సివుంటే నిస్సంశయంగా సరే అనేస్తున్నదట. తెరపై అధరాల మధురాన్ని చూపితే వచ్చే హైప్‌తాలూకూ రుచిని చవిచూసిందేమో.

మళ్ళీ మళ్ళీ ఓకే అంటున్నది. తాజాగా 'గృహం' అనే సినిమాలో సిద్ధార్థ్ పెదాలు అందుకున్నదట. లిప్‌లాక్ సన్నివేశాలైనా కెరీర్‌ను గట్టెక్కిస్తాయని ఆశపడుతున్నది కాబోలు! ◆

◎ భిన్న పాత్ర

ఇప్పటిదాకా విభిన్నపాత్రలుచేసిన మిష్టిచక్రవర్తి ఐటి ప్రొఫెషనల్‌గా కనపడబోతోంది. "ఈ పాత్ర నాకు తాజా గాలి పీల్చుకున్నట్లుగా ఉంది. యాక్షన్, రొమాన్స్‌లతో మిళితమైన ఫ్యామిలీ డ్రామా.

కొలంబస్‌లోని పాత్రకు పూర్తిగా భిన్నమైనది. నేను ఇప్పటిదాకా చాలా పాత్రలు పోషించాను. ఈ పాత్ర మరింత భిన్నంగా వుంటుంది" అంటున్న మిష్టి 'శరభ' షూటింగ్ పూర్తిచేసింది. ◆

◎ చిన్నపాత్రే అయినా...

'పద్మావతి' సినిమా గురించి ఓపక్క వివాదం కొనసాగుతుంటే ఈ చిత్రంలో తనది చిన్నపాత్రే అయినా పెద్ద ప్రభావం వుంటుందని ఆనందపడుతున్నది అదితిరావ్ హైదరి. ఇందులో ఆమె రణవీర్‌సింగ్ భార్యగా నటించిన విషయం తెలిసిందే.

"ఇది మేజర్ రోల్ కాదు. నేను 'పద్మావతి'కి సంతకాలు చేసినప్పుడు నాది చాలా చిన్న పార్ట్ అని తెలుసు. కాని, సంజయ్‌లీలా భన్సాలి సర్ మహిళలను చక్కగా ప్రెజెంట్ చేస్తారు.

నేను చేసిన పని చాలా సంతోషాన్నిచ్చింది. ప్రతికూల భావాలు విస్తరింపజేసేవారితో కలిసి పని చెయ్యలేను" అని చెప్పింది. ◆





◎ భిన్న కోణాలు

ఒక్క క్షణంలోని తన పాత్ర భిన్న కోణాలుగలదంటూ ఉత్సాహపడుతున్నది సురభి. "నా పాత్రకు ఆర్టిస్టిక్ టచ్ వుంటుంది. రూపం కూడా సంప్రదాయ, ఆధునికుల కలయికతో కనపడుతోంది.

కాస్ట్యూమ్స్ కూడా అంతే. ఫోటో షూట్స్‌లో అనేక రకాలు ప్రయత్నించి, తుది రూపం ఇచ్చారు.

సహ నటుడు అల్లు శిరీష్‌తో షూటింగ్ సరదాగా వుంది. చాలా హుషారుగా, అల్లరిగా వుంటాడు" అని చెప్పుకొచ్చింది సురభి. ◆

◎ గుర్తిస్తే చాలు


రెండేళ్ళనాటి దుబాయ్ మిస్ ఇండియా నివేదా పెతురాజ్ ప్రస్తుతం 'మెంటల్ మదిలో' చిత్రంలో 'స్వేచ్ఛ'గా తెలుగు ప్రేక్షకులకు పరిచయంఅయింది. ఈ పిల్ల పుట్టింది తమిళనాడులోనే అయినా, పెరిగింది దుబాయ్‌లో.

"తమిళ సినీరంగంలోకి అడుగుపెట్టకముందు దుబాయ్‌లో కొన్ని కంపెనీలకు మోడలింగ్ చేశా. మా అమ్మ తమిళియన్. నాన్న తెలుగువారు. తమిళంలో ఇప్పటికీ నాలుగు సినిమాల్లో నటించా. తెలుగులో ఇది తొలిచిత్రం. నటిగా నన్నుఅంతా గుర్తించాలన్నది నా ప్రయత్నం" అని చెప్పింది. ◆



◎ ఎలా ఆడుతున్నాయి?

- 'మనం' సినిమా కలెక్షన్లు స్టడీగా పుంజుకుంటున్నాయి. తొలివారం 19 కోట్లవరకు షేర్ సాధించింది. ఓవర్సీస్‌లో ఫాస్ట్‌గా కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డులకెక్కింది. రానురాను మరింత పుంజుకునే అవకాశం ఉంది. ఈ వారం సరైన సినిమా లేకపోవడం కూడా కలిసివచ్చింది.
- 'కొత్త జంట' సినిమా మూడువారాలకు ఏడు కోట్ల రూపాయల వరకు వసూలుచేసి, చిన్న సినిమాగా మంచి హిట్ సాధించింది.
- 'గ్రీన్ సిగ్నల్', 'బ్రోకర్ 2' సినిమాలకు ఓపెనింగ్‌లు కూడా అంతంత మాత్రమే.
- 'గ్రీన్ సిగ్నల్', 'బ్రోకర్ 2' సినిమాలకు ఓపెనింగ్‌లు కూడా అంతంత మాత్రమే.



సలీమ్ (1936-2011)

చివరి రోజుల్లో...

సినిమా సక్సెస్ అయితే క్రెడిట్ మొత్తం హీరోలు కొట్టేస్తుంటారు. కాని ఆ సినిమా సక్సెస్‌కోసం ఎంతోమంది టెక్నీషియన్స్ కృషిచేసివుంటారు.

అందులో కొందరు టెక్నీషియన్స్‌ని హీరోలు ఏరి కోరి పెట్టుకుంటారు. అలా ఒక దశాబ్దంపైగా టాప్ హీరోలందరూ తమకు కావాలని కోరుకున్న కొరియోగ్రాఫర్ సలీమ్.ఎమ్.జి.ఆర్., ఎన్టీఆర్, జయలలిత వంటివారందరిచేత స్టెప్‌లు వేయించింది సలీమే.

అలా ముగ్గురు ముఖ్యమంత్రులను ఆడించిన వాడిని అనుకునేవాడు సలీమ్. ఎ.ఎన్నార్‌కి స్టెప్‌లు నేర్పాడు.చిరంజీవి సినిమాలో స్టెప్‌ల వెనుకున్న హీరో సలీమ్. తెలుగు సినీరంగంలో ఎన్టీఆర్‌కి రీఎంట్రీ లాంటి 'అడవిరాముడు', 'వేటగాడు'వంటి సినిమాలలో చేసిన డ్యాన్స్‌లు గుర్తుండేవుంటాయి. అటువంటి డ్యాన్స్‌లు చేయించింది సలీమ్ మాస్టర్.

ఎన్నో వందల సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా పని చేసిన సలీమ్ సాంప్రదాయంగా నృత్యం నేర్చుకున్న కళాకారుడు కాదు. అసలు డ్యాన్స్ గురించిన ఆలోచన కూడా లేనివాడు. అటువంటివాడు సినీరంగంలోకి వచ్చి మెగాస్టార్‌ద్వారా ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు.

ఆ తర్వాత ఒక దశలో నేను డ్యాన్స్‌లు నేర్పుతాను అని బోర్డు పెట్టుకుని, ఒక్కడన్నా వచ్చి తనదగ్గర డ్యాన్స్ నేర్చుకుని పదిరూపాయలు ఇవ్వకపోతాడా! నా ఆకలి తీరకపోతుందా! అని దీనంగా ఎదురు చూస్తూ గడపాల్సివచ్చింది.

అసలు ఆయనే ఒకనాటి గ్రేట్ కొరియోగ్రాఫర్ సలీమ్ అని చెప్పినా నమ్మలేని పరిస్థితికి దిగజారింది ఆయన జీవితం. 'విధిని నమ్మ'మనే ముస్లిమ్ కుటుంబంలో పుట్టాడు సలీమ్. అతనిది పుట్టుకతో మలయాళీ కుటుంబం. జీవితంలో చాలా చిన్నవయసులోనే ఒక బలమైన కోరిక కలిగింది సలీమ్‌కి. అది చాలా మంది ముస్లిమ్‌లకు వుండేదే.

మక్కా వెళ్ళి అక్కడి బాబా మసీదును చూడాలన్నది బాలుడిగా సలీమ్ కోరిక. దానితో తన జన్మ తరిస్తుందనుకున్నాడు. కాని మక్కా ఎక్కడ వుందో తెలియదు. ఎలా వెళ్ళాలో కూడా తెలియదు.

అయినా వెళ్ళాలి అన్న కోరిక సలీమ్‌ని ఇంటినుండి పారిపోయి మద్రాసు చేరేలా చేసింది.

మహానగరం మద్రాసులో బతకటం ఎలా! అందుకోసం సలీమ్ ఒక దర్జీ దగ్గర సహాయకుడిగా చేరాడు. గుండీలు కుట్టటం,తర్వాత మిషన్ కుట్టటం చేసేవాడు. ఆ దర్జీకి సినిమా కాస్ట్యూమ్స్ కుట్టే అవకాశం వచ్చింది. ఆయన దుకాణానికి చాలామంది సినిమావాళ్ళు వచ్చిపోతుండేవారు. అలా వచ్చేవారిలో కాస్ట్యూమ్స్ డిజైన్ చేసేవారు, కొరియోగ్రాఫర్స్ వుండేవారు. వారిలో గోపీకృష్ణ అనే ఆయన సినీరంగంలోకి తీసుకువెళ్ళాడు.

> **సినీరంగంలోకి వచ్చి మెగాస్టార్ ద్వారా ప్రేక్షకులను ఉర్రూతలూగించిన సలీమ్, ఆ తర్వాత ఒక దశలో నేను డ్యాన్స్‌లు నేర్పుతాను అని బోర్డు పెట్టుకుని, ఒక్కడన్నా వచ్చి తనదగ్గర డ్యాన్స్ నేర్చుకుని పదిరూపాయలు ఇవ్వకపోతాడా! నా ఆకలి తీరకపోతుందా! అని దీనంగా ఎదురుచూస్తూ గడపాల్సివచ్చింది.**

ఒక కొరియోగ్రాఫర్‌దగ్గర అసిస్టెంట్‌గా చేర్చాడు. అలా అలా కష్టపడి సినిమా డ్యాన్స్‌లు నేర్చుకుని **1965** నాటికి కొరియోగ్రాఫర్ అయ్యాడు. తొలి సినిమా అవకాశం ఎమ్.జి.ఆర్‌తో. ఇక ఆ తర్వాత సలీమ్ తిరిగిచూసుకోవాల్సిన అవసరం రాలేదు.

1970ల్లో అత్యధిక పారితోషికం అందుకున్న కొరియోగ్రాఫర్ సలీమే. తన కెరీర్‌లో 5000పైగా డ్యాన్స్‌లను సినిమాలకోసం రూపొందించాడు.

తాను సంపాదించినదానిలో ఎన్నో ఆస్తులు సంపాదించాడు. టి.నగర్‌లో కట్టుకున్న ఒక భవంతి అంటే ఆయనకు చాలా ఇష్టం. 500 మంది ఒకేసారి డ్యాన్స్ ప్రాక్టీస్ చెయ్యటానికి వీలైనంత హాలుకూడా ఒకటి వేరే కట్టించాడు. అంత సంపాదిస్తున్న రోజులలో ఆయనకు తన చిరకాల వాంఛ మక్కా వెళ్ళేందుకు తీరిక దొరకలేదు. కాని సినీరంగంలో పనిచేసే ఏ ముస్లిమైనా 'మక్కా వెళతాను సలీమ్ భాయ్' అంటే వెంటనే వారికి డబ్బులిచ్చి వెళ్ళిరమ్మనేవాడు.

నాకు అవకాశం వస్తుందిలే అని వాళ్ళని పంపించేవాడు. సలీమ్‌కున్న ఒక షాపుని అద్దెకు తీసుకున్న వ్యక్తి అద్దె సరిగా ఇవ్వటంలేదని వాగ్వివాదానికి దిగాడు. కోపంలో చేతికి అందిన ఇనుపరాడ్ అతనిమీదికి విసిరివేశాడు. అది అతని తలకి తగిలి మరణించాడు. ఫలితం సలీమ్ నేరస్తుడయ్యాడు.

సుదీర్ఘ జైలు జీవితంగడిపివచ్చిన సలీమ్‌కి తాను దిక్కులేనివాడినని అర్థమయింది. తన సొంతవాళ్ళే మోసంచేసి, అన్నీ అందుకుని వెళ్ళిపోయారు.

చేతిలో చిల్లిగవ్వ లేదు. సినిమారంగం అతన్ని మరచిపోయింది. తాను డ్యాన్స్‌లు చేయించినవారు చాలా ఉన్నత స్థానాలలో వున్నారు. కాని వారినుండి నామమాత్రంగానే సహాయం లభించింది.

ఈలోగా తెలుగు ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్‌కి వెళ్ళిందని తెలిసి అక్కడికి వచ్చాడు. హైదరాబాద్‌లో ఒక చోట చిన్నగది అద్దెకు తీసుకుని డ్యాన్స్ నేర్పబడును అని బోర్డు పెట్టుకున్నాడుకాని వచ్చినవాళ్ళెవరూలేరు. బతకలేక తిరిగి చెన్నపట్నం వెళ్ళిపోయాడు.

ఏవో కాగితాలు సూట్‌కేసులో పెట్టుకుని దానిని గట్టిగా పట్టుకుని తిరుగుతుండేవాడు. అవి తన ఆఫీస్ పేపర్లని, అవి ఎవరి చేతిలోనయినా పడితే తన ఆస్తి పోతుందని ఎవరినీ దగ్గరకు రానిచ్చేవాడు కాదు.

జుట్టు దువ్వుకోవటం ఆపేశాడు. గడ్డం పెరిగింది. గుడిమెట్లమీద కూర్చుని ఎవరైనా ఏదైనా పెడితే అది తిని కడుపు నింపుకునేవాడు. ఎక్కడ పడితే అక్కడ పడుకునేవాడు. ఒకరోజు ఒక సినీపత్రికా విలేకరి బిచ్చగాడిగా వున్న సలీమ్‌ని గుర్తించి, తనను తాను పరిచయంచేసుకుని చేయిపట్టుకు నడిపించుకొచ్చాడు.

ఆ రోజు ఆ విలేకరి పెట్టించిన భోజనం ఆత్రంగా తింటున్న సలీమ్‌ని చూస్తే ఎంతటివారికయినా కళ్ళ వెంట నీరు తిరగకమానదు. ఆ విలేకరి సహాయం చేద్దామనుకున్నాడు. ఆయన ఎక్కడ వుంటున్నది తెలుసుకునేందుకు వెనకాలే వెళ్ళాడు.

మురికివాడలో ఒక చిన్నపాకలో, కంపుకొడుతున్న వాతావరణంలో సలీమ్ జీవిస్తున్నాడు. పక్కనే టాయిలెట్స్. వేసుకున్న డ్రెస్ తప్పించి మరొక డ్రెస్ లేదు. రాయపురం ప్రాంతంలో టాయిలెట్స్ పక్కన నిద్రపోతుండేవాడు. ఇంటిలో ఒక పాత రేకుడబ్బా పెట్టె. అదిమాత్రమే తన ఆస్తిగా కాపాడుకునేవాడు.

ఎప్పటికైనా తన ఆస్తులన్నీ తన సొంతమవుతాయని, మోసం చేసినవారంతా నాశనమవుతారని సణుగుతుండేవాడు. సలీమ్ స్థితి కథనం వెలుగులోకి వచ్చిన తర్వాతకూడా చలనచిత్ర పరిశ్రమవారిలో చలనం రాలేదు. సలీమ్ స్థితిలో మార్పు లేదు.

మక్కా దర్శనంకోసం ఇంటినుండి బయటకొచ్చిన సలీమ్, ఎందరినో మక్కా యాత్రకు పంపిన లక్షాధికారి, చివరికి తానుమాత్రం మక్కాకెళ్ళకుండానే 2011, అక్టోబర్‌లో ఒక శుక్రవారం మరణించాడు.

ఉత్తమ ప్రశ్నకు ₹500
ప్రతి ప్రశ్నకు ₹300 బహుమతి

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

* ఎస్.శంకరయ్య, కోసిగి
సృష్టి విచిత్రమంటే?
మనిషి సృష్టించుకున్న 'సంతకం'ను ఫోర్జరీ చేయవచ్చు కానీ దేవుడు సృష్టించిన 'వేలిముద్ర'ను ఫోర్జరీ చేయలేకపోవడం.

* ఆర్.ప్రశాంతి, విజయనగరం
'మార్కెట్' కామెంట్?
అమ్మేవారికి వరం. కొనేవారికి క్షవరం.

* ఎల్.వి.ఎస్.మూర్తి, మార్టేరు
'నివేదన' అంటే?
నీ వేదన ఓపిగ్గా వినడానికి దేవునికి ఇచ్చే ఆహార పదార్థం.

* యు.చిట్టిబాబు, న్యూపాల్వంచ
మనం- వేరే రాష్ట్రాలకి వెళితే ఎక్కడ దొరికిపోతాము?
'కట్టు, బొట్టు, వేషం భాష'ల్లో.

* ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
మనిషి తన కాళ్ళమీద తాను నిలబడేదెప్పుడు?
కూర్చోడానికి ప్లేస్ లేనప్పుడు.


* ఆర్.ప్రశాంతి, విజయనగరం
'పక్కా' ప్లానింగ్‌తో జరిగేది?
శోభనం.

* డి.వి.చంద్రశేఖర్, కర్నూలు
చేయని పనికి శిక్షపడడం అంటే?
హోమ్‌వర్క్.

* ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్
ఓటరు, రాజకీయ నాయకుడి మధ్య తేడా?
ఓటరు రెండుచోట్ల ఓటు వెయ్యలేడు కానీ రాజకీయ నాయకుడు రెండుచోట్ల పోటీచేయగలడు.

* బి.ఎ.ఎస్.ప్రసాద్, చాగల్లు
'చేదు' నిజం?
కాకరకాయ ఆరోగ్యానికి మంచిది.

ఈ కార్టూన్ మీదే



B హ్యాపీ

ప్రభుత్వం విడుదల చేసిన నాణాలలో మీకు బాగా నచ్చిన నాణం ఏది అని అడిగితే-
లాల్‌బహదూర్ శాస్త్రిగారు "నయా పైస నాణం" అని అన్నారు.
అదే ఎందుకని మళ్ళీ అడిగితే-
"మనుషుల్లో నా ఎత్తు ఎలాంటిదో నాణాలలో దాని ఎత్తు అలాంటిది కాబట్టి" అని చమత్కరించారు లాల్ బహదూర్.

"ఏరా మీ అమ్మాయికి పెళ్ళిచేశావుగా కట్నం కింద అల్లుడికి ఏమిచ్చావు" అంటూ అడిగాడు ఒక బిచ్చగాడు మరొకరిని.
"నాలుగో వార్డు రాసిచ్చానురా. ఇకనుండి అక్కడ అడుక్కునే హక్కులన్నీ వారివే..." అంటూ నింపాదిగా చెప్పాడు రెండో బిచ్చగాడు.

మావారు తప్పిపోయారంటూ ఛాయాదేవి పోలీస్ స్టేషన్‌కి వచ్చింది.
అంతా విన్న ఇన్‌స్పెక్టర్ ఇరవైరోజులక్రితం కనిపించకుండాపోతే ఇప్పుడటమ్మా ఫిర్యాదు చేసేది అని గద్దిస్తే- "ఏం చెయ్యను... ఆయన తెచ్చిపెట్టిన బియ్యం, పప్పులు నిన్నటితో అయిపోయాయి మరి" అని చెప్పింది ఛాయాదేవి.

"అందమైన పల్లెటూరి అమ్మాయిని ప్రేమించానన్నావు... రోజూ ఒక లవ్ లెటర్ రాసి మెప్పిస్తున్నానన్నావు... ఏమైందిరా... "
ఆ ఉత్తరాలు సంతకంచేయకుండా పంపానురా.
"పంపితే...."
"ఆ ఉత్తరాలు పోస్ట్‌మేన్ రాస్తున్నాడనుకుని అతడిని పెళ్ళాడిందిరా ఆ పిల్ల"

శంకర్రావు తాగివచ్చి తలుపు తడితే తలుపు తీసిన భార్య "ఇది మీ ఇల్లు కాదు, పోండి..." అంటూ తలుపు వేసింది.
"అదేంటమ్మా అలా అబద్ధం చెప్పావు...?" అని పిల్లలు అడిగితే-
"ఆయన మత్తు దిగినతర్వాత మళ్ళీ వస్తాడులే... ఆ మూడుగంటలు మనం హాయిగా వుందాం" అంటూ పిల్లలను లోపలికి తీసుకువెళ్ళింది.

"మనం ఇలా రోజూ పార్క్‌లో ఏకాంతంగా కలవటం నీకేమనిపిస్తోంది ప్రియా" అడిగాడు శరత్.
"అంతా ఆనందమే కాని... మా ఆయన ఇటు వస్తాడేమోనని చాలా భయంగా వుంది డియర్" అని చెప్పింది ప్రియ.

"మా ఆయన పిసినారితనానికి తగినట్టే జరిగిందే..."
"ఏమైంది..."
"రెండు కాన్పుల ఖర్చెందుకంటాడని ఒకేకాన్పులో కవలపిల్లలు పుట్టారే"

ఒక ఆఫీసర్ తన స్టెనోని ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. ఆ తర్వాత కలిసినప్పుడు తోటి ఆఫీసర్ ఎలాగుంది సంసారం అని అడిగితే-
ఏముంది. "అప్పుడు డిక్టేషన్ తీసుకునేది. ఇప్పుడు డిక్టేట్ చేస్తోంది" అన్నాడు పెదవి విరుస్తూ.

ఆలోచనలు ఉన్నతమైతే ఆచరణలు మహోన్నతమవుతాయి.

SWATI SAPARIVARA PATRIKA PRINTED AT ANIL SWATI PRESS AUTONAGAR VIJAYAWADA
RNI 38008 / 1984 REGD NO.VJ / 025 / 2015-17 L.NO.PMG/VJA/PWPP/2/2015-17